ఈనాడు
కడప

ఆదివారం 7 జనవరి 2018 | 16 పేజీలు

పందెంకోళ్లు రెడీ



డేగ రకం



పోరులో కోళ్లు

నెమలి, కాకి నెమలి, డేగ, పండు డేగ, ఊరగ, పడ, గరుడ వేగ.. ఏంది అన్నీ అడవి పక్షుల పేర్లు చెప్పుకొని పోతున్నారని అనుకుంటున్నారా? ఇవన్నీ పందేలకు సై అంటే సై అనే కోడి పుంజుల్లో రకాలు. మీకు కావాలంటే వాటి సత్తా చూశాకే కొనుగోలు చేసుకోవచ్చు. వందలాది పందెంకోళ్లను ప్రదర్శనగా ఉంచుతున్నారు. జిల్లా వ్యాప్తంగా సంక్రాంతికి కోడిపందేలు ఆడటం సరదా. వాటికోసం ఏడాది పొడవునా ఈ రకం పందెం కోడి పుంజులను పెంచుతారు. ప్రస్తుతం సీజన్ కావడంతో శనివారం మైదుకూరు మార్కెట్ కమిటీ వద్ద సంతలో అమ్మకాలకు పెట్టారు. పలువురు పోటీపడి రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకూ వెచ్చించి ఈ పందెం కోళ్లను కొన్నారు. పండగకు నాటుకోళ్లకూ గిరాకీ పెరిగింది. మాంసం ప్రియుల కోసం నాటుకోళ్లను పెద్దఎత్తున విక్రయాలకు తెచ్చారు. పెట్టల నుంచి పుంజుల వరకు అన్నింటినీ అందుబాటులో ఉంచారు. విక్రయాలు కూడా జోరుగా సాగాయి.

-న్యూస్‌టుడే, మైదుకూరు

తెర వెనుక దోపిడీ!

- జిల్లాలోని సినిమాహాళ్లలో అడ్డగోలు ధరలు
- తినుబండారాల నుంచి పార్కింగ్ వరకు అంతా వాతలే
- టిక్కెట్ల మొత్తం రెట్టింపు.. ఖాళీ స్లిప్పులతో బాదుడు
- భద్రత ప్రశ్నార్థకం.. 'ఉన్నతాధికారుల' ఆదేశాలే బేఖాతర్

కడపకు చెందిన శ్రీనివాస్ పది రోజుల కిందట ఆటవిడుపుగా స్థానికంగా ఓ సినిమా హాలుకు కుటుంబంతో కలిసి వెళ్లారు. అక్కడి ధరలు విని విస్తుపోయారు. ఒక్కో టిక్కెట్టు రూ.100 చెప్పారు. ఆ మొత్తం టిక్కెట్టుపై ముద్రించలేదు. తప్పనిసరై రూ.400 చెల్లించి నాలుగు టిక్కెట్లు తీసుకొని లోనికెళితే అధ్వానంగా ఉన్న కుర్చీలే దిక్కయ్యాయి. విరామ సమయంలో తినుబండారాల కొనుగోలుకు వెళ్తే అక్కడా దోపిడీనే. బయట రూ.5 ధర పలికే పాప్‌కార్న్ అక్కడ రూ.10 కాగా.. కూల్‌డ్రింక్ రూ.30 చెప్పారు. బండి పార్కింగ్ పేరుతో మరో రూ.10 బాదేశారు. మొత్తంగా రూ.600 చెల్లించి ఆవేదనకు గురవ్వాల్సిన దుస్థితి.

ఈనాడు, కడప

వినోదం మాటున దోపిడీకి తెరతీశారు.. సినిమాల పేరు చెప్పి సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలో కొత్తరకం వసూళ్లకు తెరలేపారు. అసలు ధరలే ముద్రించకుండా టికెట్లు విక్రయిస్తూ అడ్డంగా వాతలు పెడుతున్నారు. రెట్టింపు ధరలకు తినుబండారాలు విక్రయిస్తున్నారు. నాణ్యతా ప్రమాణాలు గాలికొదిలేశారు. అంతంతమాత్రంగా ఆటవిడుపు ఉండే కడప జిల్లాలో సామాన్యులకు సినిమాలు తప్ప మరో దారి లేదు. ఇదే థియేటర్ వారికి అవకాశంగా మారుతోంది. జిల్లాలో మొత్తం 60 పైబడి సినిమా థియేటర్లు ఉండగా కడప నగరంలోనే 10 ఉన్నాయి. ప్రొద్దుటూరులో 8, జమ్మలమడుగులో 6, బద్వేలులో 5, మైదుకూరులో 4.. ఇలా హాళ్ల జాబితా ఉంది. వీటిలో చాలాచోట్ల ఇదే పరిస్థితి ఉంది. ముఖ్యంగా సినిమా టిక్కెట్టుపై

- మిగతా 7లో



ఈ చిత్రంలోని మగ్గం కార్మికురాలి పేరు లక్ష్మీదేవి. ప్రొద్దుటూరులోని ముక్తియార్ ఆయిల్‌మిల్లు వద్ద పాడుబడిన ఒక పూరిగుడిసెలో నివాసముంటున్నారు. భర్త అనారోగ్యంతో మృతి చెందారు. ఒక్కగానొక్క కూతురును చదువు మాన్పించి తన పనికి చేదోడుగా పెట్టుకున్నారు. బోద కొట్టం అవడంతో ఇప్పటికే సగం గుడిసె పడిపోయింది. పగలు మాత్రం ఇంట్లో ఉండి మగ్గం నేసుకుంటున్నా బయట ఉన్నట్లే ఉంటుంది. ఇటీవల భారీగా పెరిగిన పట్టును కొనుగోలు చేసే శక్తి లేక తన మగ్గం ద్వారా చీరలను మగ్గం నేసి వచ్చిన కూలీలో కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. కేంద్రం పెంచిన ధరలను తక్షణమే తగ్గించాలని కార్మికులు కోరుతున్నారు.

పట్టు పెరిగింది.. గిట్టుబాటు తగ్గింది

జిల్లాలో వివిధ వృత్తిదారులు, వినియోగదారులపై వస్తు సేవల పన్ను (జీఎస్టీ) ప్రభావం క్రమంగా ప్రభావం చూపుతోంది. జిల్లాలో 60 వేల కుటుంబాలు, లక్షల మంది ఆధారపడిన చేనేత కార్మికుల జీవనంపై ప్రభావం చూపే విధంగా పట్టు ధర పెరగటం ఆ వర్గాల్లో ఆందోళనకు కారణమవుతోంది. కిలో పట్టుపై కొద్ది రోజుల వ్యవధిలోనే రూ.700 వరకు పెరిగింది. దీనికి తోడు పట్టుగూళ్ల ఉత్పత్తి తగ్గటం కారణమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

- భారీగా పెరిగిన ధరలు
- విదేశాల్లో దిగుబడి తగ్గడం, పన్నులు పెరగడమే కారణం
- జిల్లాలో జీవనం కోల్పోతున్న వేలాది మంది చేనేత కార్మికులు

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే

జిల్లాలో వేల మంది చేనేత వృత్తిదారుల జీవితాలను ప్రభావితం చేసే విధంగా పట్టు ధర కొద్దిరోజులుగా పెరుగుతోంది. దీంతో చేనేత కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో పట్టుదారం ఆధారంగా పని చేసే మగ్గాలు 15 వేలకు పైగా ఉన్నాయి. వీటిపై వేల మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. రోజుకు రెండు వేల కిలోల పట్టును వినియోగించి కార్మికులు పోగుపోగును నేసి అందమైన

- మిగతా 7లో



ఈ చిత్రంలో చీర తయారీ దారాన్ని వార్పు వేస్తున్న కార్మికుడి పేరు శీలా రమేష్. ప్రొద్దుటూరులోని రామేశ్వరం చేనేత కార్మికుడు. 40 ఏళ్లుగా మగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవిస్తున్నారు. గత ఏడాది కేంద్ర ప్రభుత్వం దేశమంతా ఒకే పన్ను (జీఎస్టీ) విధానాన్ని అమలు చేయడంతో దుస్తుల తయారీకి ఉపయోగించే పట్టు, దారం తగ్గుతుందని చేనేత కార్మికులు భావించారు. జీఎస్టీ అమలయ్యాక పట్టు ధరలు పెరగడంతో మగ్గం నేయడం మానుకుని చీరల తయారీకి వార్పును తయారుచేసే కూలిపనికి చేరారు. ఇలా పలువురు నేతన్నల పరిస్థితి దయనీయంగా తయారైంది.

డబ్బు కోసం బరితెగించి అపహరణ - 2లో

వామ్మో!! ఈ చలానా - 3లో

ఈనాడు క్లాసిఫైడ్స్ - 6లో

చిరుసందేశం.. వాహన సమాచారం | గ్యాస్ రాయితీ చెక్ చేసుకోండిలా!! - మధ్యపేజీల్లో



వాగేటికోన గేట్‌వాల్వ్ దుస్థితి ఇది..

- వాగేటికోన రిజర్వాయర్ అభివృద్ధిలో ఏళ్లతరబడి నిర్లక్ష్యం
- నీళ్లొచ్చినా నాలుగునాళ్లే.. లీకేజీలతో నీరంతా వృథా
- ప్రారంభం కాని పనులతో కష్టం
- తాజాగా రూ.12 కోట్ల నిధులు మంజూరు

నీళ్లు తాగేసి.. నిజం దాచేసి!



"నీళ్లున్నా కన్నీళ్లు తప్పడం లేదు సార్.. వాగేటికోన మాకు ఉందన్న పేరు కానీ ఏనాడూ చుక్క నీరు ఆయకట్టుకు పారలేదు. 60 ఏళ్లుగా నిర్లక్ష్యం చేస్తూనే ఉన్నారు. పలుమార్లు టెండర్లు పిలిచామన్నారు. అదైతే బాగుపడింది లేదు.. కోనలోకి వచ్చిన అరకొర నీళ్లు చేజారిపోతున్నాయి. ఇప్పుడు డబ్బులు మంజూరైనా పనులు జరగడం లేదు. వాగేటికోన బాగుపడితే రైల్వేకోడూరు, చిట్వేలి రెండు మండలాల్లోని రైతులు బాగుపడతారు. అధికారులు మా బాధ అర్థం చేసుకోవాలి.

–రైల్వేకోడూరు మండలం మాధవరంపోడు సర్పంచి రామరాజు ఆవేదన



ధ్వంసమైపోతున్నా పట్టించుకుంటే కదా!

ఈనాడు, కడప
– న్యూస్‌టుడే, రైల్వేకోడూరు

ప్రభుత్వాలు మారిపోతున్నాయి.. పాలకులు వచ్చిపోతున్నారు.. ఆ రిజర్వాయర్ అభివృద్ధికి నోచడం లేదు.. ఆరు దశాబ్దాలవుతున్నా అధ్వానస్థితిలోనే దర్శనమిస్తోంది.. గుత్తేదార్లకు గుప్తనిధిగానే కనిపిస్తోంది.. కడప జిల్లాలోని రైల్వేకోడూరు నియోజకవర్గంలో గల వాగేటికోన రిజర్వాయర్‌కు సంబంధించి ఏళ్ల తరబడి నిర్లక్ష్యం నెలకొంది. శేషాచలం

- మిగతా 7లో

'పైసా' చికం

డబ్బు కోసం బరితెగించి అపహరణ
కోలుకుంటున్న చిన్నారి దేవేందర్‌రెడ్డి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: 'కళ్లెదుట ఎవరైనా చిన్నారి కిందపడితేనే అయ్యో.. అంటాం.. అతన్ని పైకిలేపి సపర్యలు చేస్తాం.. సాంత్వన కలిగించేలా నాలుగు మాటలు చెప్పి పంపిస్తాం.. అదే తెలిసిన వారైతే మరింత బుజ్జగిస్తాం.. కానీ బాగా తెలిసిన వ్యక్తే డబ్బు కోసం తన యజమాని కుమారున్నే అపహరించాడు.. రాయితో తల పగలగొట్టాడు.. రక్తం మడుగులో చిన్నారి విలవిల్లాడుతున్నా చలించలేదు. ఇంతకంటే 'పైసా' చికత్వం మరొకటి ఉంటుందా..? కడప నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో శుక్రవారం జరిగిన కిడ్నాప్ ఉదంతం ఇది. పోలీసుల చొరవతో బాలుడు మృత్యుంజయుడిగా బయటపడగా నిందితుడి నుంచి పోలీసులు పూర్తి వివరాలు సేకరించారు. ఆ వివరాలివి..'



కోలుకుంటున్న బాలుడు దేవేందర్‌రెడ్డి

★ కడప హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన పవన్‌కుమార్‌రెడ్డి బ్యాటరీ ఏజెన్సీ నిర్వహిస్తున్నాడు. ఇతని వద్ద అనంతపురం జిల్లా గుత్తికి చెందిన వినోద్ రెండేళ్ల నుంచి పని చేస్తున్నాడు. వినోద్ పాలిటెక్నిక్ వరకు చదువుకున్నాడు. గతంలో హైదరాబాదులోని ఓ ప్రైవేటు కంపెనీలో పని చేస్తుండే వాడు. అక్కడ ఉద్యోగం మానుకుని కడపకు వచ్చాడు. తన తండ్రికి మాత్రం కడపలో ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నానని నెలకు రూ.12 వేలు జీతం వస్తోందని అబద్ధం చెప్పాడు. ఇదిలా ఉండగా కొద్ది రోజుల క్రితం వినోద్ తండ్రి తనకు డబ్బులు అవసరంగా ఉందని జీతం రాగానే పంపమని కుమారున్ని అడిగాడు. తన వద్ద డబ్బులు లేకపోవడంతో యజమాని కుమారుడు దేవేందర్‌రెడ్డిని కిడ్నాప్ చేస్తే డబ్బులు వస్తాయని భావించి శుక్రవారం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో రామాలయం వద్ద ఆడుకుంటున్న ఆరేళ్ల చిన్నారి దేవేందర్‌రెడ్డిని అపహరించాడు. తెలిసిన వ్యక్తే కావడంతో వినోద్ ద్విచక్ర వాహనంపై దేవేందర్‌రెడ్డి ఎక్కి కూర్చోవడంతో ఎవరికీ అనుమానం రాకుండా అక్కడి నుంచి తీసుకెళ్లాడు. కొద్ది సేపటికి బాలుడి తండ్రికి (తన యజమాని) ఫోన్ చేసి నీ కొడుకును కిడ్నాప్ చేశాం. . రూ.4 లక్షలు ఇస్తే వదిలిపెడతామని బెదిరించాడు. అన్ని డబ్బులు ఇచ్చుకోలేనని చెప్పిన పవన్‌కుమార్‌రెడ్డి విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఫోన్ నంబరు ఆధారంగా కిడ్నాపర్ ఆచూకీ కనుగొన్నారు. నేరుగా నిందితుడి వద్దకు వెళ్లి విచారించగా తొలుత ఒప్పుకోలేదు. అయితే మరొకరు కిడ్నాప్ చేసినట్లు చెప్పిన వినోద్ మొదట రిమ్స్ వద్దకు అనంతరం రామచంద్రయ్యకాలనీలోని నంది బొరుగుల ఫ్యాక్టరీ వద్దకు తీసుకెళ్లాడు. ఎట్టకేలకు ముళ్ల పొదల్లో ఉన్న బాలున్ని పోలీసులు గుర్తించారు. నిందితుడు రాయితో తలపై కొట్టడంతో బాలుడు అక్కడే స్పృహ తప్పి రక్తపు మడుగులో పడిపోయి ఉన్నాడు. వెంటనే పోలీసులు బాలున్ని నగరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకొచ్చారు. పోలీసులు సకాలంలో స్పందించడంతో బాలుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ఓ నిండు ప్రాణాన్ని కాపాడామనే ఆనందం పోలీసులకు మిగిలింది. చిన్నారి తల్లిదండ్రులకు గర్భశోకాన్ని తప్పించారు. నిందితున్ని అరెస్టు చేయాల్సి ఉంది.

కుటుంబ కలహాలే హత్యకు కారణం

- పథకం ప్రకారమే కిరాతకం
- అనుమానాస్పద మృతి కేసును ఛేదించిన పోలీసులు
- ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: పట్టణ శివారులోని కోవెలకుంట్ల రోడ్డులో డిసెంబరు 26న జరిగిన వివాహిత అనుమానాస్పద మృతి కేసును జమ్మలమడుగు పోలీసులు ఛేదించారు. ఈ హత్యకు కుటుంబ కలహాలే కారణమని తేల్చారు. ఈ కేసు విషయంలో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు జమ్మలమడుగు డీఎస్పీ కృష్ణన్ తెలిపారు. శనివారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కోవెలకుంట్ల రోడ్డులో బొరుగుల బట్టీ ఆవరణలో ఓ కుటుంబం నివాసముంటోంది. ప్రకాశం జిల్లా పామూరు మండలం వగ్గంపల్లె గ్రామానికి చెందిన అమూల్యకు అదే జిల్లా పెద్దచెర్లోపల్లె మండలం జంగాలపల్లె గ్రామానికి చెందిన ఓబులరెడ్డితో ఐదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి లక్ష్మీభవిత(4), యశ్వంత్‌రెడ్డి(2) ఇద్దరు పిల్లలున్నారు. వ్యాపార నిమిత్తం జమ్మలమడుగు శివారులోని కోవెలకుంట్ల రోడ్డులో బొరుగుల బట్టీ ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. దంపతులైన ఓబులరెడ్డి, అమూల్య తరచూ కుటుంబ విషయాలతో గొడవపడేవారని చెప్పారు. ఎలాగైనా సరే అమూల్యను చంపేయాలని భావించి తండ్రీ కుమారులైన కసిరెడ్డి కొండారెడ్డి, ఓబులరెడ్డి పథకం పన్నారన్నారు. ఓబులరెడ్డిపై కేసు రాకుండా బెంగళూరుకు పంపించి డిసెంబరు 25న రాత్రి కొండారెడ్డి, తమ బొరుగుల బట్టీలో పనిచేస్తున్న తొర్రివేముల నాగేంద్రతో కలిసి అమూల్యను తీవ్రంగా గాయపరచి, గొంతునులిమి హత్య చేసినట్లు తెలిపారు. హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు అమూల్యను స్తంభానికి ఉరేసి వేలాడదీసినట్లు పేర్కొన్నారు. హత్యకు సహకరించిన తొర్రివేముల నాగేంద్రకు రూ.లక్ష ఇస్తామని ఒప్పుకుని అడ్వాన్సుగా రూ.20 వేలు చెల్లించినట్లు డీఎస్పీ చెప్పారు. హత్య జరిగినప్పట్నుంచి నిందితులు కసిరెడ్డి ఓబులరెడ్డి, కసిరెడ్డి కొండారెడ్డి పరారీలో ఉండగా శనివారం వారిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు వివరించారు. ఈ కేసు పరిశోధనలో డీఎస్పీ కృష్ణన్‌కు సహకరించిన జమ్మలమడుగు పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్, పెద్దముడియం ఎస్ఐ హరిప్రసాద్, సిబ్బందిని అభినందించారు.



హత్యకు దారితీసిన కారణాలను వివరిస్తున్న డీఎస్పీ కృష్ణన్

రోడ్డు ప్రమాదంలో నూలివీడు వాసి మృతి

మృతిపై అనుమానాలు

గాలివీడు, న్యూస్‌టుడే: గాలివీడు-నూలివీడు ప్రధాన మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉస్సేన్‌ఖాన్(25) అనే యువకుడు మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. నూలివీడు పంచాయతీ వడ్లపల్లికి చెందిన ఉస్సేన్‌ఖాన్ శనివారం సాయంత్రం నూలివీడు- గాలివీడు మార్గంలో గాలివీడు వైపు ఆటోలో వెళ్తుండగా బుర్జుపల్లి మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో ఆటో చోదకుడు ఉస్సేన్‌ఖాన్ తీవ్రంగా గాయపడి ప్రాణాపాయస్థితిలో ఉండటంతో అదే మార్గంలో వెళ్తున్న పోలీసులు క్షతగాత్రుని చికిత్స నిమిత్తం మరో ఆటోలో ఆసుపత్రికి పంపారు. గాలివీడులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువచ్చారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధరించారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇటీవల కుటుంబ సమస్యలు తలెత్తడంతో భార్యా పిల్లలతో పాటు చిత్తూరు జిల్లా వాయిల్పాడులోని తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. భార్య, బంధువులు ప్రమాద విషయం తెలుసుకుని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ స్టేషను ఎదురుగా ఉన్న ఆసుపత్రి వద్ద మృతదేహం ఉండటంతో జనం గుంపులుగా వచ్చి చర్చించుకున్నారు. అయితే సమాచారం ఇవ్వలేదని పోలీసులు మిన్నకుండిపోయారు. ఆసుపత్రి నుంచి కొందరు మృతదేహాన్ని ఆటోలో తీసుకువెళ్లడంపై బంధువులు ఆరా తీశారు. మరోవైపు మృతుని భార్య బంధువులు ప్రమాదంపై అనుమానం వ్యక్తం చేశారు. మృతిపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఏఎస్సై రెడ్డెయ్య తెలిపారు.



మృతిచెందిన ఉస్సేన్‌ఖాన్

రిమ్స్‌లో ఎన్ఏబీహెచ్ అధికారులు పరిశీలన

కడప రిమ్స్, న్యూస్‌టుడే: నేషనల్ అక్రిటియేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్‌కేర్ అధికారుల పరిశీలన శనివారంతో ముగిసింది. దిల్లీ నుంచి వచ్చిన వైద్యుల బృందం డాక్టర్ ముక్తా, యాంటోనియాలు మూడు రోజుల పాటు రిమ్స్‌లోని అన్ని విభాగాలను పరిశీలించిన అనంతరం శనివారం రిమ్స్ సూపరింటెండెంట్ కార్యాలయంలో అధికారులు, వైద్యులతో సమావేశం నిర్వహించారు. రిమ్స్‌లో గతంలో గుర్తించిన సమస్యలపై చర్చించారు. ఎన్ఏబీహెఎచ్ నిబంధనల మేరకు రిమ్స్‌లో ఉన్న వసతులు, సేవలు పరిశీలించి నివేదికలు ఉన్నతాధికారులకు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ గిరిధర్, ఆర్ఎంవో డాక్టర్ వెంకటశివ, విభాగాధిపతులు డాక్టర్ విజయానందబాబు, డాక్టర్ సునీల్, డాక్టర్ విజయచంద్రా రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ దానమ్మ తదితరులు పాల్గొన్నారు.



రిమ్స్ అధికారులతో సమావేశమైన ఎన్ఏబీహెచ్ అధికారులు



బంధువులతో మాట్లాడుతున్న హైకోర్టు జడ్జి నాగార్జునరెడ్డి

యడబల్లిని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి

గడికోట (వీరబల్లి), న్యూస్‌టుడే : మండలంలోని గడికోట గ్రామం యడబల్లికి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి శనివారం విచ్చేశారు. ఆయన తండ్రి శ్రీరాములరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా గ్రామానికి వచ్చిన న్యాయమూర్తి తండ్రి సమాధి వద్ద, ఇంట్లో చిత్రపటనికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం బంధుమిత్రులు, ఆయా ప్రాంతాల న్యాయమూర్తులు, న్యాయవాదులతో మాట్లాడారు. అనంతరం మాజీ ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి గృహానికి వెళ్లి అత్త రామలక్ష్మమ్మ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఎస్సై లక్ష్మీప్రసాద్‌రెడ్డి, పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

పాఠశాలలకు ఆదివారం పనిదినం

కడప విద్య: కడప జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు జన్మభూమి కార్యక్రమం సందర్భంగా యథావిధిగా పని చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారి శైలజ ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన యాప్ పనిచేస్తుందన్నారు. ప్రతి మండల పరిధిలో మండల విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో జన్మభూమి సందర్భంగా ఐదు కిలోమీటర్ల పరుగును ఆదివారం ఉదయం 6.30 గంటలకు నిర్వహించాలని తెలిపారు.

బావిలో పడి మహిళ మృతి

సిద్దవటం, న్యూస్‌టుడే : సిద్దవటం మండలంలోని మాచుపల్లెకు చెందిన పెసల హేమలత (24) శనివారం గ్రామ శివారులోని బావిలో పడి మృతి చెందారు. పొలం గట్టుపై నడిచివెళుతూ అదుపుతప్పి పక్కనే ఉన్న బావిలో పడిపోయినట్లు స్థానికులు తెలిపారు. వల్లూరు మండలం కొత్తపల్లె గ్రామానికి చెందిన హేమలతకు ఆరేళ్ల కిందట మాచుపల్లె గ్రామానికి చెందిన శివారెడ్డితో వివాహం జరిగింది. శివారెడ్డి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించేవారు. వీరికి అయిదేళ్ల కుమారుడు, మూడేళ్ల కుమార్తె ఉన్నారు. శనివారం ఉదయం హేమలత మాచుపల్లె శివారులో ఉన్న పొలంలో నీరు పెట్టేందుకు వెళ్లిందని భర్త శివారెడ్డి తెలిపారు. పొలం గట్టు మీద నడిచి వెళుతుండగా అదుపుతప్పి పక్కనే ఉన్న పురాతన బావిలో పడిపోయి ఉంటుందని పేర్కొన్నారు. ఆ సమయంలో ఎవరూ గమనించకపోవడంతో ఆమె నీటిలో మునిగి మృతి చెంది ఉంటుందని చెప్పారు. స్థానికురాలైన ఓబులమ్మ రోడ్డుపై నడిచి వెళుతూ బావిలో చూడగా మృతదేహం తేలుతూ కన్పించడంతో గ్రామస్థులకు సమాచారం అందించారు. అనంతరం సిద్దవటం ఎస్సై అరుణ్‌రెడ్డి, స్థానికులు వచ్చి మృతదేహాన్ని వెలికితీశారు. తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఇంకా ఆమె కొన ఊపిరితో ఉందన్న నమ్మకంతో వైద్యం కోసం ఆటోలో తీసుకెళ్లారు. మార్గమధ్యంలోనే ఆమెలో ఎలాంటి కదలికలు లేకపోవడంతో మృతిచెందినట్టు నిర్ధరించారు. ఆమె మృతిని జీర్ణించుకోలేక కుటుంబసభ్యులు, బంధువులు బోరున విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించామని ఎస్సై తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.



మృతి చెందిన హేమలత

9న జిల్లాస్థాయి పోటీ పరీక్ష

కడప విద్య, న్యూస్‌టుడే: రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ (ఎస్ఎల్‌టీఏ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా జనవరి 9వ తేదీన కడప నగరంలోని సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో పదో తరగతి విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీ పరీక్ష నిర్వహించనున్నట్లు ఎస్ఎల్‌టీఏ జిల్లా అధ్యక్షుడు పల్లా భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాదర్‌బాషా ప్రకటనలో పేర్కొన్నారు. 80 మార్కులకు వ్యాకరణాంశాలు, 20 మార్కులకు పాఠ్యాంశాలపైన మొత్తంగా వంద మార్కులకు జరగనుందనీ ఈ పరీక్ష కుండలీకరణం విధానంలో ఉంటుందని తెలిపారు. ఈ పరీక్షకు జిల్లాలోని (ప్రభుత్వ, పురపాలక, ఎయిడెడ్, జిల్లాపరిషత్, ఆదర్శ, గురుకుల (ప్రైవేట్ పాఠశాలలు తప్పా) పాఠశాలల్లోని విద్యార్థులు ఇద్దరు చొప్పున పాల్గొనాలన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.1500, రెండో బహుమతి రూ.1000, మూడో బహుమతి రూ.500 విలువ చేసే బహుమతులు, పది మందికి ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసా పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

వామ్మో!! ఈ చలానా





'కడపకు చెందిన రాంకిశోర్ అతని భార్య కుమారుడు (7) కలిసి కృష్ణా కూడలి మీదుగా దేవునికడపకు ద్విచక్ర వాహనంలో వెళ్తున్నారు. అతను దేవునికడపకు వెళ్లొచ్చే లోపే అతని చరవాణికి సంక్షిప్త సమాచారం వచ్చింది. మీరు ద్విచక్ర వాహనంలో ముగ్గురు వెళ్తున్నారు, రూ. 235 అపరాధ రుసుం చెల్లించాలని అందులో ఉంది. దీంతో ఖంగుతినడం ఆయన వంతయింది. పోలీసులు తనను ఎక్కడ ఆపారంటూ తికమక పడ్డారు. తరువాత ఆలోచిస్తే సీసీ కెమెరాల ద్వారా రికార్డైన దృశ్యాలను కమాండ్ కంట్రోల్ గదిలో కూర్చున్న పోలీసు సిబ్బంది వాహన నంబరు ద్వారా వాహనదారుని చరవాణి నంబరు, చిరునామా తెలుసుకుని పంపించారు. ఏడేళ్ల తన కుమారుడిని ముందు కూర్చోబెట్టుకున్నందుకు చలానా రావడం లబోదిబోమంటున్నారు'

ఆన్‌లైన్‌లో జరిమానాల బాదుడుపై అసంతృప్తి

సంక్షిప్త సందేశాలతో ఖంగుతింటున్న వాహన చోదకులు

'ప్రొద్దుటూరుకు చెందిన నరసింహ కడపకు పని మీద కుటుంబ సభ్యులతో కలసి ద్విచక్ర వాహనంలో వచ్చాడు. పని ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్లాడు. వాహనంలో నరసింహతో పాటు అతని భార్య, కొడుకు ఉన్నాడు. తాను ఇంటికి వెళ్లే లోపే అతని చరవాణికి సమాచారం వచ్చింది. మీరు ముగ్గురు వెళ్తున్నారు, రూ.235 అపరాధ రుసుం చెల్లించాలంటూ రావడంతో అతను ఆందోళన చెందాడు. తనను దారి మధ్యలో ఏ పోలీసు పట్టుకోలేదు మరీ అపరాధ రుసుం ఎలా విధించారు. పైగా అతని కొడుకుకు ఆరేళ్లు వయస్సు ఉంది.

'కడపకు చెందిన నాగరాజు కోటిరెడ్డి కూడలి వద్ద సిగ్నల్ పడినప్పుడు చరవాణిలో మాట్లాడి చరవాణిని జేబులో పెట్టుకుని వాహనం స్టార్ట్ చేసి వెళ్లాడు. కొద్ది దూరం వెళ్లిన తరువాత అతని చరవాణికి సమాచారం వచ్చింది, మీరు చరవాణిలో మాట్లాడతుతూ డ్రైవింగ్ చేశారంటూ రూ.1035 అపరాధ రుసుం చెల్లించాలని రావడంతో ఖంగుతిన్నాడు. ఏ పోలీసు ఆపలేదు, తాను ఎప్పుడు చరవాణిలో మాట్లాడాను, జరిమానా ఎలా విధించారంటూ తికమకపడ్డాడు. అంతలో కోటిరెడ్డి సర్కిల్‌లో అతను ఆగినప్పుడు చరవాణిలో మాట్లాడుతూ ముందుకు కదిలిన చిత్రం కూడా ప్రత్యక్షమైంది'

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: వీరు వాహనాల్లో వెళ్తున్న దృశ్యాలు నగరంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఆ దృశ్యాలను కమాండ్ కంట్రోల్ గదిలో కూర్చున్న సిబ్బంది 24 గంటలు గమనిస్తుంటారు. వారు దృశ్యాలను గమనిస్తూ ఎవరైతే ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారో వారందరికీ చలానాలు పంపుతున్నారు. వాహనంపై ముగ్గురు వెళ్లినా, సిగ్నల్ పడినప్పుడు కదిలినా, చరవాణిలో మాట్లాడుతూ వెళ్లినా ఇలా ఏ ఒక్క ఉల్లంఘన కన్పించినా వెంటనే ఈ చలానా ద్వారా జరిమానా జారీ చేస్తున్నారు. వాహనానికి సంబంధించిన నంబరు ఆధారంగా ఆన్‌లైన్‌లో చరవాణి నంబరు, చిరునామా తెలుసుకుని జరిమానా పంపిస్తున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉంది. చిన్న పిల్లలను ఎక్కించుకుని వెళ్లినా ట్రిబుల్ రైడింగ్ అని చలానాలు రావడం, కొన్ని చిన్న తప్పులకు వేలల్లో జరిమానాలు విధిస్తుండడంతో వాహనదారులు బెంబేలెత్తుతున్నారు.

❑ ఈచలానాలతో నగర వాసులు లబోదిబోమంటున్నారు. కనీసం కుటుంబ సభ్యులతో కూడా బయటికి వెళ్లలేని పరిస్థితి నెలకొని ఉందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పిల్లలను వాహనంలో కూర్చుబెట్టుకుని గుడికి వెళ్తుంటే జరిమానా విధించడంతో ఆందోళన చెందుతున్నారు. వాహనంలో ఎంత మంది ఉన్నారో, వారిలో పిల్లలు ఎంత మంది, పెద్దలు ఎంత మంది అని గమనించి జరిమానాలు వేస్తే బాగుంటుందని చెబుతున్నారు. కంటికి కనిపిస్తే చాలు జరిమానాలు వేయడం సరికాదంటూ వాహనదారులంటున్నారు.

❑ పోలీసులు లేరు కదా.. అని ఒకే వాహనంలో ముగ్గురు వెళ్లడం.. చరవాణిలో మాట్లాడుతూ వాహనం నడపటం లాంటివి చేస్తే అడ్డంగా దొరికిపోతారు. కొద్ది సేపటికి మన చరవాణికు సంక్షిప్త సమాచారం వస్తుంది. మీరు ముగ్గురు వెళ్తున్నారు.. చరవాణిలో మాట్లాడుతూ వాహనం నడుపుతున్నారంటూ, కావున జరిమానా చెల్లించాలంటూ సమాచారం వస్తుంది. సీసీ కెమెరాల ద్వారా మన దృశ్యాలు రికార్డవుతాయి, వాటి ద్వారా జరిమానాలు విధిస్తున్నారు. అలానే చాలా మంది సిగ్నల్ లైట్ల వద్ద పూర్తి సిగ్నల్స్ సంఖ్యలు అయిపోక ముందే వెళ్తుంటారు. అలా వెళ్తే కూడా ఈ-చలానా విధిస్తున్నారు. చాలా మంది ఐదు సంఖ్య వచ్చిన వెంటనే వెళ్తుంటారు. పూర్తిగా ఒకటి పడేంత వరకు ఉండాలి. ట్రాఫిక్ పోలీసులెవరూ లేరు కదా అని వెళ్తే సీసీ కెమెరాల్లో రికార్డవుతుంది. కొద్ది సేపటి ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించారంటూ చరవాణికి సమాచారం వస్తుంది. కావున వాహనదారులు జాగ్రత్తగా ఉండాలి.

❑ కడప నగరం మొత్తం 62 సీసీ కెమెరాలున్నాయి. మనం రోడ్డు ఎక్కినప్పటి నుంచి తిరిగి ఇంటికి వచ్చేంత వరకు మార్గమధ్యంలో ఎక్కడో ఓ చోట సీసీ కెమెరాల్లో మన దృశ్యాలు రికార్డవుతాయి. సీసీ కెమెరాల వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంది. ముఖ్యంగా వాహన దొంగలు, గొలుసు దొంగలు, ఈవ్‌టీజింగ్, ట్రాఫిక్ స్తంభించడం, రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలు పార్కింగ్ చేస్తే కమాండ్ కంట్రోల్ ద్వారా ఆ దృశ్యాలను చూసి అక్కడున్న పోలీసులను అప్రమత్తం చేస్తారు. వీటితో పాటు ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చాలూ కమాండ్ కంట్రోల్‌లో ఉన్న సిబ్బంది దృశ్యాలను చూసి అతను చేసిన తప్పిదానికి అతని చరవాణికి ఆన్‌లైన్ ద్వారా ఈ-చలానా విధిస్తున్నారు. ఇటీవల కాలంలో భార్యాభర్త కొడుకు ముగ్గురు వాహనంలో వెళ్తుంటే ఆన్‌లైన్ ద్వారా ఈ-చలానా విధించారు. చిన్న పిల్లలను కూడా తీసుకెళ్లే హక్కు లేదా అంటూ వాహనదారుల్లో వ్యతిరేకత వస్తుంది. నిజంగా ఒకే వాహనంలో ముగ్గురు పెద్దలు వెళ్తుంటే జరిమానా విధించిన ఫర్వాలేదు. చిన్న పిల్లలను తీసుకెళ్తుంటే ముగ్గురు వెళ్తున్నారని జరిమానా విధిస్తున్నారు. చరవాణి అయితే ఏకంగా వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తున్నారు.



కోటిరెడ్డి కూడలి విహంగ వీక్షణం

ప్రజల ప్రాణాలు ముఖ్యం



నిబంధనలకు వ్యతిరేకంగా ఈ-చలానా విధిస్తే సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించవచ్చు. ఒకే వాహనంలో ముగ్గురు పెద్దలు వెళ్తుంటే ఈ-చలానా వేస్తారు. వాహనంలో భర్త, భార్యతో పాటు చిన్న పిల్లలు వెళ్లొచ్చు. ఒకవేళ అలాంటి చలానా వస్తే పోలీసులను సంప్రదించి విషయం వివరించవచ్చు. ఏదిఏమైనప్పటికీ మాకు ప్రజల ప్రాణాలు ముఖ్యం. నిబంధనల ప్రకారమే జరిమానాలు విధిస్తాం.

-బాబూజీ, ఎస్పీ, కడప

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

చక్రాయపేట మండలాన్ని దత్తత తీసుకున్నా : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ బాబూరావునాయుడు

కె.రాజుపల్లె(చక్రాయపేట), న్యూస్‌టుడే: పేద ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ బాబూరావునాయుడు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కె.రాజుపల్లె గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి కలెక్టర్ బాబూరావునాయుడు, ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌కుమార్‌రెడ్డి పాల్గొని మౌలిక సదుపాయాల కల్పన అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాబురావునాయుడు మాట్లాడుతూ చక్రాయపేట మండలాన్ని దత్తత తీసుకున్నానని, ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. విద్యతోనే గ్రామీణులు అభివృద్ధి చెందుతారని చెప్పారు. పిల్లలను చదివించాల్సిన బాధ్యత తల్లితండ్రులదే అన్నారు. ప్రతి ఇంటా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. బిల్లుల చెల్లింపుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. జిల్లాలో కృష్ణా జలాల ద్వారా 40 టీఎంసీల నీరు ఉందని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ పేదలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తోందని, అందని వారు మాకు తెలిపాలని ప్రజలను కోరారు. కృష్ణా జలాల ద్వారా పులివెందుల నియోజకవర్గానికి నీరు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనన్నారు. అనంతరం సతీష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన చక్రాయపేట మండల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని చెప్పారు. జిల్లాకు తాగు, సాగునీరు అందించేందుకు సీఎం చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కె.రాజుపల్లె గ్రామంలో 203 మంది రైతులకు రూ.91 లక్షలు రుణమాఫీ జరిగిందన్నారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న 3600 పింఛన్లను మంజూరు చేశామన్నారు. అనంతరం సంక్రాతి కానుకలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దారు నాగేశ్వరావు, ఎంఈవో రవీంద్రనాయక్, మండలాధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు వెంకటమలప్పనాయుడు, జగన్‌మోహన్‌రెడ్డి, మాధవరెడ్డి, రామాంజుల్‌రెడ్డి, వెంకటేశ్వర్లనాయుడు, వెంగల్‌రెడ్డి, ఎరికల్‌రెడ్డి, ఏపీవో ఆదెప్ప, ఏపీఎం వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

గండి అంజన్నను దర్శించుకున్న కలెక్టర్ : ప్రసిద్ధిగాంచిన గండి వీరాంజనేయస్వామిని కలెక్టర్ బాబూరావునాయుడు శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌కుమార్‌రెడ్డితో కలసి శనివారం గండి క్షేత్రంతో దర్శించుకున్నారు. ఈవో గురుప్రసాద్, ఆలయప్రధాన అర్చకుడు కేసరిస్వామి, పాలకమండలి సభ్యులు కలెక్టర్‌కు స్వాగతం పలికి సన్మానించారు. కలెక్టర్ స్వామివారికి పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాముఖ్యత అడిగి తెలుసుకున్నారు. పాలకమండలి సభ్యులు సుబ్బరాయుడు, వెంకటస్వామి, ఆలయ ఇన్‌ఛార్జి రవిచంద్రారెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తులాహ్వానం




కాశినాయన ,న్యూస్‌టుడే: జిల్లాలోని ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు అధికారులు దరఖాస్తులు ఆహ్వానించారు. కాశినాయన, వల్లూరు, ఖాజీపేట, చిన్నమండెం, రాయచోటి, రామాపురం, లక్కిరెడ్డిపల్లె, పెనగలూరు, సంబేపల్లి, పుల్లంపేట మండలాల్లో మోడల్ పాఠశాలలున్నాయి. ఇందులో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రకటనను పథక సంచాలకురాలు సంధ్యారాణి విడుదల చేశారని స్థానిక పాఠశాల ప్రిన్సిపల్ శ్యామలాదేవి తెలిపారు. ఈ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందని చెప్పారు. మీసేవల్లో అంతర్జాలం విధానం కింద దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులకు సంబంధిత పాఠశాలలో ప్రవేశ పరీక్ష ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు సంబంధిత అంతర్జాల దరఖాస్తు పత్రాన్ని పాఠశాలలో సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

వివరాలు

అర్హత : 5వ తరగతి ఉత్తీర్ణులైన వారు
దరఖాస్తులు ప్రారంభతేదీ : 16.1.2018
దరఖాస్తునకు చివరితేదీ : 16.2.2018
వయస్సు : ఓసీ,బీసీ అభ్యర్థులు 1.9.2006 నుంచి 31.08.2008 మధ్య జన్మించి ఉండాలి. ఎస్సీ,ఎస్సీలైతే 1.09.2004 నుంచి 31.08.2008 మధ్య జన్మించి ఉండాలి.
దరఖాస్తు విధానం : ఆన్‌లైన్ విధానం కింద మీ సేవలో
పరీక్ష రుసుం : ఓసీ,బీసీలకు రూ. 100, ఎస్సీ,ఎస్టీలు రూ. 50
ప్రవేశ పరీక్ష : 08.04.2018 (సంబంధిత పాఠశాలలో)
ఎంపిక విధానం : ప్రతిభ, కులం ప్రాతిపదికన

జాసేప వలంటీర్లకు యువజనోత్సవాలు





యువజనోత్సవాలలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

యోవేవి (కడప), న్యూస్‌టుడే: జాతీయ యువజనోత్సవం సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలల్లో జాతీయ సేవా పథక వాలంటీర్లకు పోటీలు నిర్వహించారు. శనివారం యోగి వేమన విశ్వవిద్యాలయంలోని కేంద్రియ గ్రంథాలయ భవన సముదాయంలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించినట్లు జాసేప కో-ఆర్డినేటర్ ఆచార్య టి.రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. పోటీలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చర్చా కార్యక్రమం, వ్యాసరచన, క్విజ్, దేశభక్తి గీతాలు, చిత్రలేఖనం, ముగ్గుల పోటీలు, ఏకపాత్రాభినయం, వాయిద్యం, శాస్త్రీయ నృత్యం, అనుకరణ, బృంద గానం, బంద నృత్యం వంటి వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఎంపికైన వారు జనవరి చివరి వారంలో తిరుపతిలో జరిగే జాసేప రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో పాల్గొనే అవకాశముందని ఆచార్య రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. పోటీలను యోవేవి అధ్యాపకులు డాక్టర్ ఈశ్వరరెడ్డి, డాక్టర్ జి.విజయభారతి నిర్వహించారు. కార్యక్రమాలను యోవేవి ఉపకులపతి ఆచార్య ఎ.రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ప్రారంభ సమావేశానికి యోవేవి కుల సచివులు ఆచార్య చంద్రయ్య, ప్రిన్సిపాల్ కె.సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ పోటీలలో యోవేవి పరిధిలోని అనుబంధ కళాశాలల్లో పనిచేస్తున్న 30 జాసేప యూనిట్ల విద్యార్థులు పాల్గొన్నారని రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు.

రైల్వేకోడూరు

ప్లెక్సీలకు అనుమతి తప్పనిసరి

పెనగలూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలో వివిధ రాజకీయ పార్టీలు, యువకులు, ఇతరులు ఏర్పాటు చేసుకున్న చిత్రపటాలు(ప్లెక్సీ, బ్యానర్ల)కు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై బి.శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలవ్యాప్తంగా బ్యానర్లు ఏర్పాటు చేసుకున్న వారు వెంటనే గ్రామపంచాయతీ, రెవెన్యూ, పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ కరపత్రాల విడుదల

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ఈనెల 30, 31న ప్రొద్దుటూరులో జరగనున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంస్థ జిల్లాకార్యదర్శి నరసింహ, కమిటీ సభ్యుడు సందీప్‌కుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని లీలా స్పోకెన్ ఇంగ్లీష్ కేంద్రంలో శనివారం ఈ మేరకు ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో మణి, హరి, శివ, శ్రీను పాల్గొన్నారు.

బ్యాంకుల్లో నగదు కొరత..!

- పని చేయని ఏటీఎంలు



డబ్బులు లేకపోవడంతో ఖాళీగా ఉన్న బ్యాంకు

పెనగలూరు, న్యూస్‌టుడే: నోట్ల కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. పెద్ద నోట్ల రద్దు నుంచి తరచూ ఈ అవస్థలు తప్పడం లేదు. కొద్ది రోజుల్లో సంక్రాంతి పండగ ఉండడంతో, ప్రజలు నగదు కోసం బ్యాంకులను ఆశ్రయిస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా రైల్వేకోడూరు, రాజంపేట, రాయచోటి ప్రాంతాల నుంచి ఎక్కువ మంది జీవనోపాధి కోసం కువైట్, ఖతార్, దుబాయ్, మస్కాట్, సౌదీ తదితర దేశాలకు వలస వెళ్లారు. వీరంతా అక్కడ సంపాదించిన డబ్బును... వారి కుటుంబసభ్యుల అవసరాలకు ఖాతాల్లో జమ చేస్తుంటారు. ఇప్పుడు పర్వదినాలు ఉండడంతో వివిధ అవసరాలకు డబ్బు అవసరం ఎక్కువగా ఉంటుంది. ఖాతాల్లోంచి నగదు తీసుకోవాలని బ్యాంకులకు వెళితే...అక్కడ నో క్యాష్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. అధికారులను అడిగితే నగదు లేదని సమాధానం చెబుతున్నారు. ఏటీఎం కేంద్రాల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. పెనగలూరులో ఏటీఎం నగదు ఉన్నా యంత్రం పని చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై ఎస్బీఐ పెనగలూరుశాఖ మేనేజర్ రవీంద్రసింగ్‌ను వివరణ కోరగా, పై బ్యాంకుల నుంచి నగదు రావడం లేదన్నారు. మరో రెండు రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందన్నారు.

సర్కారు కరుణించినా..

- గుంజనేటి వంతెన నిర్మాణానికి జాప్యం

- రూ.6.90 కోట్లు మంజూరు చేసిన సీఎం

అధికారులు వరమివ్వడం లేదు



ఈమె పేరు రాములమ్మ. 2016 ఆగస్టు 10న ఈమె ఒక్కగానొక్క కొడుకు లక్ష్మయ్య గుంజనేటి వంతెనపై నుంచి ఏట్లోపడి చనిపోయాడు. ప్రమాదమో, మద్యంమత్తో కారణం కావచ్చు. కానీ, వంతెనకు రక్షణ గోడ లేకపోవడం ఓ కన్నతల్లి కడుపులో చిచ్చుపెట్టింది. ఇలాంటి సంఘటనలు అప్పుడప్పుడు చోటుచేసుకుంటున్నాయి.



2015 నవంబరు నాటి వరదలకు వంతెన పరిస్థితి ఇలా మారింది. ఇక్కడి వారు ఇక్కడే- అక్కడివారు అక్కడే.

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: గుంజనేటిపై రైల్వేకోడూరు- చిట్వేలి మండలాలను కలిపే వంతెన ఉంది. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీష్ పాలకులు నిర్మించిన వంతెన ఇది. ముఖ్యంగా ప్రయాణం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఈ వంతెనను వినియోగిస్తుంటారు. నిర్మించి దశాబ్దాలు గడచిపోతుండడంతో ఈ వంతెన తన సామర్థ్యాన్ని కోల్పోతోంది. అప్పుడప్పుడు తలెత్తే వరదల కారణంగా కుంచించుకుపోతోంది. ఈ వంతెన మీదుగా మండల పరిధిలోని గాంధీనగర్, ఓబనపల్లె, గుండాలపల్లె, బయనపల్లె, తిమ్మిశెట్టిపల్లె, కొత్తపల్లె గ్రామాలతో పాటు చిట్వేలి మండలానికి ప్రయాణించడానికి ఇదొక్కటే దారి. ఈ వంతెనపై ప్రతిరోజు సుమారు రెండువేలకుపైగా వాహనాలు, ఐదు వేలమంది వరకు జనాభా ప్రయాణిస్తుంటారు. 2015 నవంబరులో కురిసిన భారీ వర్షాలకు, పోటెత్తిన వరదలకు వంతెన బాగా దెబ్బ తింది. రక్షణ స్తంభాలతో సహా నీటిలో కొట్టుకుపోయాయి. అదే నెల 20న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇక్కడ పర్యటించారు. వరద ప్రభావాన్ని తెలుసుకున్నారు. కోడూరు- చిట్వేలి వంతెనను హైలెవల్ బ్రిడ్జిగా మార్చడానికి వెంటనే ప్రతిపాదనలు పంపాల్సిందిగా అధికారులను ఆదేశించారు. వారి ప్రతిపాదనల మేరకు రూ. 6.90 కోట్లు మంజూరు చేశారు.

జాప్యం ఎక్కడ..?

సర్కారు నిధులు మంజూరు చేసినా పనులు మాత్రం నత్తనడకనే నడుస్తున్నాయి. ఈలోపు వంతెన మరింత ప్రమాదకరంగా మారుతోంది. మనుషులు పొరపాటున ఏట్లో పడి చనిపోవడం, ద్విచక్రవాహనాలపై ప్రయాణించే విద్యార్థులు, ఆటోలు, ఇతర వాహనాలు పట్టుతప్పి గుంజనేటిలో పల్టీలు కొట్టడం ఇక్కడ పరిపాటిగా మారుతోంది. నిధులు సిద్ధంగా ఉన్నాయి కాబట్టి వంతెన నిర్మాణ పనులకు టెండర్లను పిలిచి పనులు మొదలుపెట్టడమే తరువాయి. కానీ, రోడ్లు, భవనాల శాఖ అధికారుల నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రెండునెలల క్రితమే టెండర్ల ప్రక్రియ పూర్తయినా అడుగు ముందుకు పడడంలేదు. ప్రస్తుతం వేసవి సమీపిస్తోంది. ఈ తరుణంలో నిర్మాణ పనులకు అనువుగా ఉంటుంది. ఇప్పటికే రెండేళ్లు గడచిపోతున్నందున ఇకనైనా నిధులను సద్వినియోగం చేసుకుని వంతెనను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదాలు ఎక్కువవుతున్నాయి



చిట్వేలిరోడ్డు వంతెన ఎంతో ప్రాముఖ్యమైనది. అనేక గ్రామాలతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణా జరగాలన్నా ఇక్కడి నుంచే వెళ్లాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రి అప్పట్లో హామీ ఇచ్చారు. నిధులు కూడా సమకూరుస్తామన్నారు. కానీ, ఇంతవరకు పనులు ప్రారంభం కావడం లేదు. ఈసారి పెద్దగా వర్షాలు లేవుకాబట్టి ఇబ్బంది లేదు. కానీ, వరదలు వస్తేమాత్రం ఈసారి వంతెన మొత్తం కొట్టుకుపోతుంది. విద్యార్థులు, ఇతరులు ఏట్లో పడిపోతున్నారు. అధికారులు వీలైనంత త్వరగా స్పందిస్తే మంచిది.

- రాగిపాటి మోతీలాల్, గ్రామస్థుడు, గుండాలపల్లె

మరో నెలలో పనులు



ప్రభుత్వం వంతెన నిర్మాణానికి రూ. 6. 90 కోట్లు మంజూరు చేసింది. టెండర్లు పూర్తి చేశాం. 7. 29శాతం లెస్‌తో కడపకు చెందిన గుత్తేదారులు పనులు దక్కించుకున్నారు. తదుపరి ప్రక్రియ కోసం దస్త్రాలను పంపించాం. అగ్రిమెంటు పూర్తయితే మరొక్క నెల రోజుల్లో పనులు ప్రారంభమవుతాయి. ఉన్న వంతెనను పూర్తిగా కూల్చివేయాల్సి ఉంది. ప్రయాణికులకు వేరొక దారిని ఏర్పాటు చేయిస్తాం. నీటిని మోటార్లతో తోడేసి పనులు మొదలుపెడతాం.

- ప్రభాకర్‌నాయుడు, రోడ్లు, భవనాలశాఖ డీఈ, రైల్వేకోడూరు

చదువులమ్మ గుడిముందు తాగుబోతు గురకలు



రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్‌ఎస్ రోడ్డులో ఉన్న ఓ ప్రైవేటు జూనియర్ కళాశాల ముందు శనివారం మధ్యాహ్నం ఓ మందుబాబు ఇలా పడిపోయాడు. ఎంతమంది లేపినా గుర్రుపెట్టి మత్తులో జోగుతున్నాడు. ఒంటిపై దుస్తులు కూడా జారిపోతుండడంతో అక్కడివారు వాటిని సర్దిపెట్టారు. కళాశాలలోకి వెళ్లడానికి ఆడపిల్లలు ఇబ్బంది పడ్డారు. ఇలా కళాశాలలు, నివాసాల మధ్యలోకి మద్యం దుకాణాలను తీసుకురావడంతో ప్రతిరోజు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తోందని విద్యార్థులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్వచ్ఛత పాటించాలి



స్వచ్ఛతే సేవపై ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు స్వచ్ఛత సేవలో భాగస్వాములు కావాలని ఓబులవారిపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్‌స్వామి అన్నారు. శనివారం స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో పలు చోట్ల స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. రోడ్ల పక్కన ఉన్న చెత్తను తొలగించారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ కడప' ర్యాలీ

రైల్వేకోడూరు: వ్యక్తిగత మరుగుదొడ్ల ప్రాముఖ్యతను తెలియజేస్తూ శనివారం స్థానిక హెచ్‌ఎంఎం ఉన్నత పాఠశాల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ సర్పంచి తిప్పన కృష్ణయ్య, ఉపసర్పంచి నార్జాల హేమరాజ్, వీఆర్వో ఈశ్వరయ్య, ప్రధానోపాధ్యాయురాలు పద్మజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో మహిళల ఆత్మగౌరవం, ఇంటింటా మరుగుదొడ్డి ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివశంకర్‌రాజు, చందు, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


కార్మికులకు దుస్తుల పంపిణీ



పంచాయతీ సిబ్బందికి దుస్తులను పంపిణీ చేస్తోన్న ఉపసర్పంచి ఉమామహేశ్వరరెడ్డి


చిట్వేలి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా చిట్వేలి ఉపసర్పంచి ఉమామహేశ్వరరెడ్డి తన సొంత డబ్బుతో 15 మంది పంచాయతీ కార్యాలయ సిబ్బందికి దుస్తులను కార్యదర్శి శ్రీకారం ప్రసాద్ చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏడాది దస్తులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది కృష్ణంరాజు, వెంకటేష్, శివకుమార్‌యాదవ్, వెంకటరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరులో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
బెండకాయలు	30
మటిక్కాయలు	30
వంకాయలు	20
బీట్‌రూట్	40
బంగాళదుంప	25
కాకర	30
టమోటాలు	10
పచ్చిమిరప	30
క్యాలీఫ్లవర్	30
అల్లం	60
చిక్కుడు	40
క్యారెట్	80
ఎర్రగడ్డలు	50
క్యాబేజీ	40
మునక్కాయలు	140
బీన్స్	60
దొండ	40
ముల్లంగి	30

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	480
చికెన్	140
చికెన్ (స్కిన్‌లెస్)	180
100 గుడ్లు	565
డజను గుడ్లు	62
చేపలు	130

తెరపై ఈనాడు

శ్రీ లక్ష్మీ ప్యారడైజ్ : హలో
శ్రీ కృష్ణా :2 కంట్రీస్
లవ : మళ్లీరావా
సిద్ధేశ్వర : ఎంసీఏ
ఎవ్ఎస్ఆర్ : ఒక్కక్షణం

వ్యాపారులు సంఘంగా ఏర్పడాలి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మాంసం వ్యాపారులు సంఘంగా ఏర్పడి తగిన గుర్తింపును పొందాలని... వ్యాపారాలకు అనుమతులు(లైసెన్సు) తప్పనిసరని రాష్ట్ర మాంస ఉత్పత్తుల అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో శనివారం ఆయన సర్పంచి తిప్పన కృష్ణయ్య, పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్‌బాబుతో కలసి కోళ్లఫారాల యజమానులు, మాంసం వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన మాంసాన్ని అందించాలన్నారు. త్వరలో డ్వాక్రా మహిళలకు మాంసం విక్రయం, మాంసంతో తయారు చేసే ఊరగాయల వంటి వాటిని కేటాయించాలని ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. కల్తీ, కుళ్లిపోయిన మాంసం విక్రయిస్తే అలాంటి వారిపై కేసులు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచి నార్జాల హేమరాజ్, పంచాయతీ కార్యదర్శి శివశంకర్‌రాజు పాల్గొన్నారు.

అన్యాయంపై దళితుల ఆందోళన

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నారని ఇదేమని ప్రశ్నిస్తే మాపై దాడులు చేస్తున్నారంటూ చిట్వేలి మండలం రాజుగుంట గ్రామానికి చెందిన పలువురు దళితులు, గిరిజనులు ఆరోపించారు. శనివారం ఆ గ్రామానికి చెందిన దళితులు, గిరిజనులు కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరసయ్య, రామసుబ్బన్న, వెంకటేష్, శివయ్య, చెంగయ్య తదితరులు మాట్లాడుతూ.. గ్రామంలో సుమారు 25 కుటుంబాల దళితులు, గిరిజనులు నివశిస్తున్నామని అయితే మాకు ఎలాంటి ఆధారం లేదని కూలి చేసుకుని జీవిస్తున్న నేపథ్యంలో సమీపంలోనే సుమారు 40 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని కొంతమంది అగ్రవర్ణానికి చెందిన నాయకులు అన్యాయంగా ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. అనంతరం డీఆర్వో బాబయ్యకు వినతి పత్రం ఇచ్చి సమస్యను వివరించారు.

ఘనంగా త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం



పాత చిట్వేలిలోని త్యాగరాజస్వామి మూలవిరాట్టు

చిట్వేలి, న్యూస్‌టుడే: స్వర సంగీత పితామహుడు త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలను మండలంలోని పాతచిట్వేలి త్యాగరాజస్వామి ఆలయంలో ఘనంగా మొదలయ్యాయి. ప్రాతఃకాలమే ప్రత్యేక పూజలను సంగీత ప్రియులు నిర్వహించారు. మండలంలోని సంగీత విద్వాంసులు, సంగీతాభిలాషులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు, ప్రత్యేక సంప్రదాయ సంగీత విభావరీని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పాటూరి వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు డి.రమణయ్య, కార్యదర్శి పి.సుబ్రమణ్యం, ఉపకార్యదర్శి యు.మునిరావు, కోశాధికారి పి. సుబ్బరాయుడు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు

సంప్రదాయ ఆహారంతోనే ఆరోగ్యం

పుల్లంపేట, న్యూస్‌టుడే: సంప్రదాయ ఆహారంతో మంచి ఆరోగ్యాన్ని పొంద వచ్చని ఓరియంటల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఓరియంటల్ పాఠశాలలో రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లి వచ్చిన వారి కోసం అభినందన సభను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీచర్ వరదారెడ్డి, విద్యార్థి శివ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జన్మభూమి తెలుగు ప్రజల పండగ



పెనగలూరు: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



చిట్వేలి: సి.కందులవారిపల్లెలో జన్మభూమి కార్యక్రమానికి హాజరైన యువతులు, మహిళలు

చిట్వేలి, న్యూస్‌టుడే: రంగవళ్లులు, సంప్రదాయ తోరణాలతో అలంకరించి జన్మభూమి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సి.కందులవారిపల్లె గ్రామస్థులను బాధ్య మండలాధ్యక్షుడు గుండయ్యనాయుడు అభినందించారు. శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని గ్రామంలోని రామాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శివ రుద్రగౌడ్, మండల అభివృద్ధి అధికారి ఎస్.మస్తాన్ వల్లీ, సర్పంచి మల్లీశ్వరి, రామాంజులనాయుడు, గృహ నిర్మాణశాఖ ఈఈ పద్మనాభం తదితరులు పాల్గొన్నారు. * జన్మభూమి ప్రజానీకానికి పండగ లాంటిదని మండల తెదేపా అధ్యక్షుడు కేకే చౌదరి అన్నారు. శనివారం మైలపల్లె గ్రామంలో సర్పంచి సుబ్బలక్షుమ్మ అధ్యక్షతను జన్మభూమి కార్యక్రమం జరిగింది. వైఎస్సార్ ఎస్టీ కాలనీ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ప్లకార్డులతో గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దారు ప్రభాకరరావు, బాధ్య మండలాధ్యక్షుడు గుండయ్యనాయుడు, ప్రత్యేకాధికారి శివ రుద్రగౌడ్, చిట్వేలి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.చంద్రశేఖర్, కో-ఆప్షన్ సభ్యుడు గులాంబాషా శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె: ప్రభుత్వం జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందని రాజంపేట డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగరాజు పేర్కొన్నారు. చిన్నంపల్లెలో శనివారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. గొబ్బూరివారిపల్లె జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు. పెద్దఓరంపాడులో కూడా జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి రవీంద్రనాథ్‌రెడ్డి, తహసీల్దార్ నరసింహులు, మండల అధ్యక్షులు వెంకటేశ్వరాజు, జడ్పీటీసీ రమణ, సర్పంచులు పాపిరెడ్డి, ఏనుగుల శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లపురెడ్డిపల్లి(పెనగలూరు): జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని తప్పకుండా పరిష్కరిస్తామని మండల ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి భాస్కర్ తెలిపారు. శనివారం పొందలూరు సర్పంచి శివయ్య, నల్లపురెడ్డిపల్లి ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ కె.వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జన్మభూమి- మా ఊరు గ్రామసభలు జరిగాయి. నల్లపురెడ్డిపల్లి, పొందలూరు పంచాయతీలలో ప్రధానంగా తాగునీటి సమస్యపై పెద్ద ఎత్తున ప్రజలు అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్రమణ్యంరెడ్డి, ఎంపీడీవో ప్రతాప్, మండల జన్మభూమి కమిటీ సభ్యుడు కొత్త బాలకృష్ణ, కోఆప్షన్ షామీర్ బాషా, పుచ్చకాయల వెంకట రమణ, చిగురుపాటి ధనంజయనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జాగువారిపల్లె(పుల్లంపేట): రాష్ట్ర అభివృద్ధే సీఎం చంద్రబాబునాయుడి ధ్యేయమని రైల్వేకోడూరు జన్మభూమి బాధ్యుడు ప్రకాష్‌నాయుడు పేర్కొన్నారు. శనివారం పుల్లంపేట మండల పరిధిలోని అనంతయ్యగారిపల్లె, జాగువారిపల్లె పంచాయతీల్లో జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామసభలను ఆయన పరిశీలించారు. గ్రామసభల్లో సర్పంచులు నాగేశ్వరి, శ్రీనివాసులు, ఎంపీటీసీ వెంకటమ్మ, ప్రత్యేక అధికారి సుబ్రమణ్యం, తహసీల్దారు గౌరీశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు గ్రామీణ: సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తహసీల్దారు చంద్రాయుడు అన్నారు. శనివారం మండలంలోని ఉర్లగట్టుపోడు, రాఘవరాజుపురం పంచాయతీలలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనసూయమ్మ, తెదేపా మండలాధ్యక్షుడు సురేష్‌రాజు, ఏవో మల్లిక, రాఘవరాజుపురం సర్పంచి సుబ్బమ్మ, డిప్యూటీ తహసీల్దారు మోహన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఓబులవారిపల్లె: మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచవో నాగరాజు



పుల్లంపేట: మాట్లాడుతున్నరాష్ట్ర మాంస ఉత్పత్తుల చైర్మన్ ప్రకాష్‌నాయుడు



రైల్వేకోడూరు గ్రామీణ: మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసులు

మౌలిక సదుపాయాలు కల్పించాలి

నల్లపురెడ్డిపల్లి(పెనగలూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని జన్మభూమి కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు వినతిపత్రం అందించారు. శనివారం నల్లపురెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్‌కు అర్జీని ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు బి.హరిప్రసాద్, సతీష్, సుబ్రమణ్యం, మహమ్మద్ రఫీ, గంగాధర్ బాబు, ప్రదీప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



పాఠశాల ఆవరణలో కలుపు మొక్కలకు పిచికారీ చేస్తున్న ఉద్యాన కళాశాల విద్యార్థులు

ఓబులవారిపల్లె: అనంతరాజుపేట ఉద్యాన కళాశాల విద్యార్థులు శనివారం చిన్నఓరంపాడు, బి.కమ్మపల్లె గ్రామాలలో ఎన్ఎస్ఎస్ ద్వారా కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నఓరంపాడు పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలు ఎండిపోయేందుకు పిచికారీ చేశారు. అనంతరం పాఠశాల ప్రహరీ పక్కన మొక్కలు నాటి డ్రిప్‌తో నీటిని సరఫరా చేశారు. మధ్యాహ్నం చిన్నఓరంపాడు అంగన్‌వాడీ కేంద్రం వద్ద డా.రత్నం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. అలాగే బి.కమ్మపల్లెలో దేవాలయం ఆవరణలో మొక్కలను నాటారు. ఎన్ఎస్ఎస్ డా.బి.తనూజప్రియ, డా.వి.న్.పి.శివరామకృష్ణ, కె.ఎం.యువరాజు, డా.పి.శ్యాంసుందర్‌రెడ్డి, డా.అమర్‌నాథ్, డా.హేమశరత్ చంద్ర పాల్గొన్నారు.

EENADU THE WAY CLASSIFIEDS



MUSHROOMS

ఫ్రెష్ పుట్టగొడుగుల డీలర్‌షిప్. మష్రూమ్స్ పెంపకం ద్వారా రోజూ ఇంట్లో పనిచేస్తూ 10 వేలు ఆపై ఆదాయం. శిక్షణ ఇచ్చి మష్రూమ్స్ కొంటాం. విత్తనాలు లభించును. ✆ 9966158007.



VEHICLES FOR SALE

Sale-A Brand New-2016 Model Eicher Body Type Bag Cement Vehicles- Reg. In Andhra Pradesh. Ct: 9912395688

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabirbanik@sugunafoods.co.in Ph: 76809 01127, 040-30923000

55 సీటర్ నర్సింగ్ స్కూల్ బస్సు 2004 అమ్మబడును. ✆ 9885132577

ప్రకాశం జిల్లాలోని ఒక ప్రముఖ స్కూలు నందు 2014 మోడల్ రన్నింగ్ కండీషన్ గల 36 సీట్ల టాటా మార్కోపోలో స్కూలు బస్సు అమ్మబడును. Cont: 9642164119, 9666042243.



"Pioneers" **ఫైనాన్షియల్** సర్వీసెస్ యొక్క నూతన బ్రాంచ్ కొరకు Working Partners కావలెను. Q: 10+2, Investment అవసరం లేదు. ✆ 8297851663.

WANTED DEALERS/AGENTS

Wanted Dealers for Automobile Equipment (for Mileage) Neoplatron India Pvt. Ltd. Contact Ph: 7337441146.

Wanted Distributors For New Andhra Coffee Industrial Leading in Hyderabad Since-25 Years ✆ 9394957575/ 9394930008

Wanted Distributors. ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353, 9849777717.

B-Marts, Schools, Collegess 160 పైగా Softwares గల కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ఆసక్తి గల వారు సంప్ర: 9494093932, 9121091270.

BUSINESS OFFER

Work With Global Garner App In Your Home Town & Earn Monthly Income. Contact: 9100 050814

Wanted Finance for well Established Organization in Hyderabad for Monthly Interest Basis ✆ 9581435689/ 9441395689.

Are You Looking for Investors to Develop your Business we will do Agents also Contact Call: 8838928406

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

శ్రీ అన్వయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేస్తూ రోజూ మంచి ఆదాయం. అచ్చు, మైనము మేమే ఇస్తాము. No Charges. 09791195576, 097908 52975.

శ్రీవారి క్యాండిల్స్: మైనపు వత్తులు తయారుచేసి రోజుకు 1,000/- దాకా సంపాదించుకోవచ్చు. అచ్చు, మైనము మేమే ఇచ్చెదము. క్యాండిల్స్ మేమే కొంటాము. TPT. ✆ 83743 75503, 97005 78299.

శ్రీమారుతి క్యాండిల్స్: మైనపు ఒత్తులు మీ ద్వారా తయారు చేయించి By Back తీసుకోబడును. రోజుకు 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 89397 01408, 73580 90036.

మంచి ఆదాయం సంపాదించండి. కాగితం ప్లేట్లు/ కప్పులు తయారీ ద్వారా తిరిగి కొనుగోలు. ముడి పదార్థం ఉచితం. కొత్త సంవత్సరం డిస్కౌంట్ అందుబాటులో ఉంది. వాసు ఎంటర్‌ప్రైజెస్. ✆ 8587844784, 9899108864.

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org

సొంతంగా ఫైర్ & సేఫ్టీ ఇనిస్టిట్యూట్ పెట్టాలనుకునేవారికి మంచి అవకాశం తక్కువ ధరకే ఫ్రాంఛైజీ లైసెన్స్, సపోర్ట్ ఇవ్వబడును. ✆ 96666 96796 / 9666696085.

కార్తికేయ ఏజెన్సీస్, ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. RJY., ✆ 94918 55236, 94914 57236.

గొప్ప బిజినెస్ ఆఫర్: చాయ్ బాబు చాయ్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ & టీస్టాల్స్ కొరకు సంప్ర॥ ✆ 93935 25252, 99855 55532, 70137 14142, 90141 42345.

2 లక్షల పెట్టుబడితో మీ ఆఫీసు/ఇంటివద్దే కోల్డ్ ప్రెస్డ్ టెక్నాలజీ(మెషినరీ) ద్వారా అన్నిరకాల వంటనూనెలు తయారుచేసి మాకు రెగ్యులర్‌గా సప్లైచేయడానికి స్త్రీ/పురుష జాబ్‌వర్క్ కాంట్రాక్టర్లు/బిజినెస్ అసోసియేట్స్ కావలెను. ఫిక్స్‌డ్ జీతం+ మేకింగ్ ఛార్జెస్ ఇవ్వబడును. సంప్ర: 7993981306/ 9885494846/ 9493967959/ 9493966328.

FOR SALE

అమ్మబడును. జీరో మెయింటెనెన్స్ వాటర్ స్టానర్స్ e-వాటర్ హార్మోనైజర్ ఉప్పునీటి సాంద్రత తగ్గించే గృహ అవసరాలకు అవసరమయ్యే వాటర్ ప్యూరిఫైర్స్, సాఫ్ట్‌నర్స్ లభించును. డీలర్స్ ఫోన్: 9849960842, 9491736644.



అందరికి ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.

DISTANCE EDUCATION

BNYS, BPT, B.Sc, MLT, DMLT, all Para Medical Cources and all Degrees & P.G 100% pass ✆ 89773 59598.



FINANCIAL PLANNER

CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 89778 00014, 040-40020011. www.fortune-creditservices.com



MACHINERY FOR SALE

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.



ASTROLOGY

సాయిదుర్గ జ్యోతిష్యాలయం. ఉచితంగా జ్యోతిష్యం చెప్పబడును. ఒక్క ఫోన్ కాల్ ద్వారా పరిష్కారం చూపబడును. Cont: 8073032626



OLD AGE HOME

సత్యనారాయణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవచేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96035 47766, 96035 87766.

విజయ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

భవాని ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99120 68855, 99121 08855.



A Special Feature on ఆరోగ్యమే మహాభాగ్యం

GENERAL

డా॥మహబూబ్‌భాషా, MS, DNB, FAIS, FAGES. కడుపునొప్పి, లివర్ అల్సర్ వ్యాధుల స్పెషలిస్ట్. ఎండోస్కోపిక్ - కొలనోస్కోపిక్, ల్యాప్రోస్కోపిక్ సర్జన్. NTR సర్కిల్, కడప. Ph: 08562-274459.

సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

- అత్యాధునిక ఫ్లాట్‌ప్యానల్ "క్యాథ్‌ల్యాబ్" సదుపాయం
- 24 గంటలు ప్రైమరీ యాంజియోప్లాస్టీతో "గుండెపోటుకు" చికిత్స
- 7 సూపర్ స్పెషాలిటీ వైద్య విభాగాలు
- 9 స్పెషాలిటీ వైద్య విభాగాలు
- 24 గంటలు అన్ని మెడికల్ & సర్జికల్ ఎమర్జెన్సీ వైద్యసేవలు

తుడా రోడ్డు, తిరుపతి. ఫోన్: 0877 -2243222, 2227722

అపాయింట్‌మెంట్ కొరకు సెల్: 8886696040

శ్రీ రమాదేవి హాస్పిటల్ తిరుపతి

రైల్వే ఉద్యోగులకు నగదు రహిత వైద్యం

APSRTC ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు, ఆర్మీ, ESI,ECHS ఉద్యోగులకు నగదు రహిత వైద్యం

EHS పథకం ద్వారా ఫ్రీగా మోకాళ్ళు, తుంటి, కీళ్ల మార్పిడి ఆపరేషన్లు చేయబడును.

ఎముకలు - నరాల వ్యాధుల నిపుణులు

98496 77970

ENT

డా॥ కలికిరి అశోక్‌రెడ్డి, M.S. (ENT): చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు. శ్రీ సురక్ష హాస్పిటల్, 490 'ఎ', రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 91602 38669.

HOMEOPATHY

50% Discount on Consultation

Dr.INDU'S HOMEOPATHY

Opp.Yamaha Showroom, Air Bypass Road, Tirupati

94914 57407, 0877-6562233

EYE

సప్తగిరి ఐ కేర్ సెంటర్, 746-F, తిరుమల బైపాస్ రోడ్, తిరుపతి. డా॥ పి.ఎ.ఎస్.చలపతిరెడ్డి, M.S. (Opth), కంటి వైద్య నిపుణులచే కంటిపరీక్షల ఆపరేషన్లు మరియు జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుచున్నవారికి లాసిక్ లేజర్ చికిత్స చేయబడును. వీరు Madurai, Banglore, Chennai, ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి, హైదరాబాద్‌లలో ప్రత్యేక శిక్షణ పొందినారు. గవర్నమెంటు ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సం॥ ✆ 98490 12366, 0877-2280488. సం॥ వేళలు: సా॥ 3 to 9 P.M.

CHEST PHYSICIAN

డా॥ గండికోట గురుప్రసాద్, M.D. (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, #18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), K.T.రోడ్డు, తిరుపతి. ✆ 0877 2223070, 80999 37397.

డా॥ ఎస్.సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశవ్యాధుల నిపుణులు, వీడియోబ్రాంకోస్కోపి, Sleep Study (గురకవ్యాధి), RICU 24 గంటలు అత్యవసర కేసులు చూడబడును. రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V. కంప్యూటరైజ్డ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877-2254208, Cell: 94414 86168.

డా॥ ఎస్.సూర్యప్రకాష్ DNB, DTCD, FCCP

ఊపిరితిత్తులు, ఆస్తమా, నిద్ర స్పెషలిస్ట్

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు.

సూర్య మల్టీస్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్

10-13-516, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877-2280567

SKIN

హెచ్.ఐ.వి./ ఎయిడ్స్, చర్మ, సుఖ వైద్య నిపుణులు. Dr. M.శ్రీనివాసరావు, MBBS, D.V. శ్రీసాయి హాస్పిటల్, ఎస్.వి.నగర్, వెస్ట్ చర్చి దగ్గర, Opp. వెస్ట్ రైల్వేస్టేషన్, తిరుపతి. ✆ 0877- 2243016, 6451389.

CARDIOLOGY

డా॥ సి.వెంకటరమణ, M.D., D.M. (కార్డియాలజి), ప్రముఖ గుండె వైద్యనిపుణులు. సంపూర్ణ గుండె చికిత్స, 2D ఇకో, చిన్నపిల్లల గుండె స్కానింగ్, అంజియోగ్రామ్, అంజియోప్లాస్టి, వెంటిలేటర్ సదుపాయం, 24 గం॥ ఇంటెన్సివ్ కేర్ సదుపాయం, APSPDCL, గవర్నమెంటు ఉద్యోగస్తులకు రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర॥ వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్, 10-3-206/A3/A, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 94901 09100, 0877-2258183.

GYNOCOLOGY

డా॥ ఐ.ఇందిర, M.D., D.G.O. స్త్రీల వైద్య నిపుణులు: సాధారణ కాన్పులు, గర్భిణీ స్త్రీల సమస్యలు, పిల్లలు లేనివారికి ప్రత్యేక చికిత్స. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, #18-1-50, రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన, K.T.రోడ్డు, తిరుపతి. ✆ 0877 2223070, 93936 23070.

NUERO

Dr. T.M.NAGESH, M.D. D.M. (Neuro) 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యు., పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సం॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ క్లినిక్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్, తిరుపతి. ✆ 0877 2230331, 2231599.

సుధాకర్ న్యూరో క్యూర్

డా॥ ఎం.సుధాకర్ రావు


M.D.(Gold Medalist), DM-Neurology

Ex- Assistant Professor, SVIMS,TPT

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 195/- మాత్రమే Contact: KDP: 9989997626 KDP: 8008513011 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.



హైదరాబాద్‌లో తూప్రాన్‌పేట్, గ్రీన్‌సిటీ, హయత్‌నగర్, కుంట్లూరు, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, తుర్కయాంజాల్, మంగలపల్లిలలో ప్లాట్లు కొనబడును. ✆ 9849688626

విశాఖపట్నంలో ఇండ్లు / స్థలాలు / Flats కొనాలన్నా / అమ్మాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా / తీసుకోవాలన్నా కన్‌స్ట్రక్షన్ & ఇంటీరియర్ వర్క్స్ కొరకు సంప్ర. @ Sunil ✆ 7993034455.

FLAT FOR SALE

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రూ.15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

ప్రొద్దుటూరు టౌన్ Y.M.R.కాలనీ బాలాజీ టవర్స్ నందు 1050 Sqft గల 2 బెడ్‌రూం ప్లాటు అమ్మకమునకు కలదు. Cont: 9849083670.

LAND FOR SALE

తిరుపతి నుండి 7 Km అన్ని కార్ల షోరూంల దగ్గర & NH.18Aకు 295 మీటర్ల దూరంలో 1 ఎకరం (రెసిడెన్షియల్ & కమర్షియల్) చుట్టూ 33 అ॥ రోడ్‌తో అమ్మకం. 95739 97225, 85000 59810.


PLOT FOR SALE

శంషాబాద్, షాద్‌నగర్, కొత్తూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో Open Lands, Plots అమ్మబడును/ కొనబడును. ✆ 98485 89182/ 93923 03122

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, ఆ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990



మంచి కండీషన్‌గల నోట్‌బుక్ తయారీ మిషన్ అమ్మకానికి కలదు. Note Book Making Machine for Sale. ✆ 8179220108.



Wanted Sales Executives for Aayu Copper Bottles. Exp in Home Appliances. CV to krishna_machiraju@yahoo.co.in ✆ 8096688198

AMARAVATHI HOSPITALS Required for Pharmacist, Nurses, Marketing Staff, Lab Technicians. Rayachoti. N.V.S.- A.O. Cell: 70752 16628.

వృద్ధాశ్రమంలో మంచానవున్న వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు, స్త్రీ /పురుషులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీతం: 8 to 10 వేలు. ✆94936 36855, 89779 27555.

కడపలో నూతనంగా ప్రారంభిస్తున్న స్కూలులో పని చేయుటకు అనుభవం గల PRO'S కావలెను. సంప్రదించండి. ✆ 99000 41111.

ప్రముఖ సంస్థలలో మెయింటెనెన్స్ ఇంజనీర్స్, DEO, Jr. అసిస్టెంట్స్, అటెండర్స్, సూపర్‌వైజర్స్ M/F. max994466@gmail.com. ✆ 7660097618, 7995913818.

పనివారు కావలెను. హైదరాబాద్‌లో ఉండి ఇంటి, వంట పని వృద్ధుల సేవ పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. ✆ 8019222989/ 040-48555762/ 763

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి, 100 మంది ఆడ / మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

నర్సులు కావలెను. హైద్రాబాదుకు దగ్గర్లోని అందమైన వృద్ధాశ్రమానికి ANM (8వేలు), GNM (10 వేలు), BSC (13 వేలు) కావలెను. వసతి, భోజనం ఉచితం రిటైర్డ్ నర్సులు కూడా సంప్ర: ✆ 9010922214.

కో-ఆపరేటివ్ సొసైటీ నందు ఉద్యోగ అవకాశాలు కలవు. అ: 10-మాస్టర్ డిగ్రీ. Techno Finit Solutions, లక్ష్మీపురం, గుంటూరు. ✆ 90303 15618, 90303 15620.

జాబ్ కలదు. కడపలో ఫ్రీగా కంప్యూటర్ ఆపరేటర్, 2 & 3 వీలర్ రిపేరింగ్ కోర్సుతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ కంప్యూటర్ శిక్షణ ఇవ్వబడును. హాస్టల్ ఫ్రీ. అర్హత 10 - డిగ్రీ. ✆ 9100448452.

కపిల్ చిట్స్‌లో ఫీల్డ్‌స్టాఫ్ ఉద్యోగ అవకాశాలు. డిగ్రీ & ఇంటర్ చదివి డ్రైవింగ్ లైసెన్స్ కల్గిన 29 సం॥ల లోపు వయసు ఉన్న వారు వెంటనే కావలెను. ✆ 9948312025.

Wanted T.S.I for Nandana Foods (Spices) minimum Experience required in This field. ✆ 94926 62624, nandanafoodsmanagement@gmail.com

జిల్లాఅంతటా చిత్తూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట, కడప, ప్రొద్దుటూరు, రాజంపేట నందు రూమ్, మంచి ఆదాయంకు సంప్రదించగలరు. తిరుపతినందు జాబ్- భో॥, రూం, జీ॥, కమీషన్ కలదు. ✆ 91218 26715.

సమతా హిందీ ప్రచారవిభాగ్‌కు జిల్లాలోని అన్ని ప్రాంతాలలో DHOగా చేయుటకు ఇంటర్ ఆపైన అభ్యర్థులు 73826 44910కు SMS/ samatahindi.webplus.net ఆన్‌లైన్‌లో అప్లై చేయగలరు. జీ: 9 వేలు+.

Hyd కోఠిలో లేడీస్ హాస్టల్‌కై లేడీవార్డెన్, లేడికుక్, వాచ్‌మెన్ ఫ్యామిలి కావాలి. ఏజ్: 35సం॥లోపు. భోజనం + వసతి సౌకర్యం. ఆసక్తిగలవారు మాత్రమే సంప్ర: ✆ 7893218380

కడప టౌన్ నాగరాజుపేటలో షాపులో పనిచేయుటకు సేల్స్‌బాయ్స్ /గర్ల్స్ కావలెను. కడప టౌన్ వారికి ప్రాధాన్యత. ✆ 9440651666, 9700907033.

తిరుపతిలోని ప్రముఖ వ్యాపార సంస్థయందు ఉద్యోగములు కలవు. 1) ఎలక్ట్రీషియన్ (ఎలక్ట్రికల్‌లో డిప్లొమా/ ఐటిఐ). 2) వర్క్ సూపర్‌వైజర్స్ 10th/ Inter. 3) ఆఫీస్ బాయ్స్ 10th Pass/ Fail. ఆసక్తికలవారు మీ పూర్తి బయోడేటాను ఫోన్ నెంబరు తప్పనిసరిగా వ్రాసి పోస్టు బాక్స్ నెం. 126, ఎస్.వి.యూనివర్సిటీ పోస్ట్ ఆఫీస్, తిరుపతి అడ్రస్‌కు పంపగలరు.

వెంటనే కావలెను. ప్రముఖ షాపింగ్ మాల్, డ్రస్ సర్కిల్, కోటిరెడ్డి సర్కిల్, కడప నందు పనిచేయుటకు ఆసక్తిగల సేల్స్‌మెన్స్, సేల్స్‌ఉమెన్స్, కంప్యూటర్ ఆపరేటర్లు & క్యాషియర్స్ వెంటనే కావలెను. అనుభవం గలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. నేడు ఇంటర్వ్యూకు ఉదయం 10 గంటల నుండి సాయంత్ర 6 గంటల వరకు సంప్రదించగలరు.

Save Money and Time by booking Eenadu Classified

కావలెను. ప్రముఖ కంపెనీ వాటర్ ఫిల్టర్లు, చిమ్నీలు, గీజర్లు ప్రొద్దుటూరులో అమ్ముటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ అర్జెంటుగా కావలెను. సంప్ర: 9246946424, 85000 70005.

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకొండి. Ph: 9701763388

ప్రొద్దుటూరు టౌన్‌లో ట్విన్నెట్స్ క్రీడా వస్తువులను డోర్ టు డోర్ సేల్స్ చేయుటకు యువకులు కావలెను. జీతం 10వేలు పైబడి. ✆ 9676385492, 8464028480.



1/2 & 20/2 గంగా సాగర్ + కామాఖ్యా 6/2 & 6/3 కాశి 2/3 & 30/3 రామేశ్వరం 19/2 & 10/4 పంచ ద్వారా॥ 20/2 & 6/3 దివ్యదేశ॥ 5/2 & 13/3 కేరళ+శబరి 26/4 & 10/5 చార్‌ధాం. 19/2 రాజస్థాన్. సాయిచరణ్. ✆ 93983 36779.

కోదండరాముడికి పసిడి కిరీటం!

త్వరలో అందజేసేందుకు ముందుకొచ్చిన పారిశ్రామికవేత్త

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఒంటిమిట్ట కోదండరాముడికి పసిడి కిరీటాన్ని కానుకగా సమర్పించాలని మండలానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కుటుంబం ముందుకొచ్చింది. ఇప్పటికే రెండుసార్లు కొలతలు తీశారు. శనివారం హైదరాబాద్ నుంచి తయారీ సంస్థ ప్రతినిధులు ఆలయానికి నమూనాను తీసుకొచ్చారు. గర్భాలయంలో శ్రీరామచంద్రమూర్తి శిరస్సుకు సరిపోతుందా లేదా అని చూశారు. తాజాగా తెచ్చిన నమూనా సరిపోలేదు. దీంతో మళ్లీ కొలతలు తీసుకొన్నారు. ఆభరణాల వ్యాపారంలో గుర్తింపు పొందిన వ్యాపారవేత్తకు కిరీటం తయారీ చేసే బాధ్యతలను అప్పగించారు. ముంబయికి చెందిన నిపుణులతో కిరీటాన్ని చక్కటి ఆకృతితో రూపకల్పన చేయించారు. రామాలయంలోని రంగమండపంలో ఉన్న ఓ శిల్పాన్ని ఎంపిక చేసి.. అందులో ఉన్నట్లుగానే కరీటాన్ని చేయించి రఘురాముడికి త్వరలో కానుకగా ఇవ్వనున్నట్లు సమాచారం. జగదభిరాముడితో పాటు సీతమ్మ, లక్ష్మణుడికి కూడా బంగారు ఆభరణాలు చేయిస్తున్నట్లు తెలిసింది.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

చిట్వేలి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని నాగవరం పంచాయతీలోని దేవరాయపల్లెకు చెందిన కూని చిన్నమ్మ(56) తన ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్సై డాక్టర్ నాయక్ తెలపారు. శనివారం సమాచారం తెలుసుకున్న ఎస్సై దేవరాయపల్లెలోని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. రెండు మూడు రోజుల క్రితమే చిన్నమ్మ మృతి చెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఆస్తి తగాదాలే ప్రధాన కారణమని గ్రామస్థులు చెబుతున్నారు. మృతురాలి కుమార్తె కాసాని అరుణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తన చిన్నాన్న కూని శ్రీనివాసులే హత్య చేసి ఆత్మహత్యగా సృష్టించారని ఆరోపించారు. అనంతరం మృతదేహాన్ని రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

'తెర' వెనుక దోపిడీ!

(మొదటిపేజీ తరువాయి) తప్పనిసరిగా ఏ తరగతి.. ఎంత ధర అన్నది ముద్రించాలి. దీన్ని తుంగలో తొక్కారు. ధర ముద్రించకుండానే రూ.70-రూ.100 మధ్యన విక్రయిస్తున్నారు. అందులో కేవలం సినిమా హాలు పేరు, తరగతి మాత్రమే ఉంటోంది. మరికొన్ని చోట్ల రూ.20-40 మధ్య ధర ముద్రించి ఉన్నా రూ.70-100 మేర వసూలు చేసేస్తున్నారు.

'కొత్త'గా పెంచేస్తారు : కొత్త సినిమా విడుదలైతే సంగతి సరేసరి. ఒక్కో టిక్కెట్టు మీద రూ.200 వరకు వసూలు ఉండటం.. ఫ్యాన్సీషోలకైతే అంతకు మించి బాదేస్తుండటం కీలకంగా మారింది. కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయి. హాలులో ఖాళీ ఉన్నా హౌస్‌ఫుల్ బోర్డు పెట్టేస్తున్నాయి. బయట బ్లాక్‌మార్కెటింగ్ మొదలవుతోంది. రూ.100 టిక్కెట్టును రూ.150-200 మధ్య విక్రయిస్తున్నారు. కుటుంబ సభ్యులతో హాలుకు వచ్చిన వ్యక్తులు వెనుదిరిగి వెళ్లలేక, కౌంటర్‌లో ప్రశ్నించలేక భారీగా నష్టపోతున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే థియేటర్ల నిర్వాహకులు దూషణలకు దిగుతున్నారు.

తిండిలోనూ అంతే : థియేటరు లోపలికి అడుగు పెట్టినప్పటి నుంచి బయటకు వచ్చే వరకు బాదుడు పలు విధాలుగా ఉంటోంది. టిక్కెట్లపై అదనపు బాదుడు ఓ ఎత్తయితే.. థియేటర్ లోపల దొరికే ఆహారం, తినుబండారాల పరంగా మరో సమస్య ఏర్పడింది. ప్రతి పదార్థానికి సంబంధించీ ధరల పట్టిక ప్రదర్శించాలి. ఆ మేరకే విక్రయాలు జరపాలి. ఇది అమలు జరగడం లేదు. బయట రూ.5 పలికే పాప్‌కార్న్ థియేటర్‌లో రూ.10 ఉంటోంది. కడప, ప్రొద్దుటూరు తదితర నగరాల్లో అయితే రూ.20 పైమాటే. కూల్‌డ్రింక్‌పై ఎమ్మార్పీ ధర రూ.12-రూ.15 వరకు ఉండగా.. హాలు లోపల రూ.20-40 మధ్యన వసూలు చేస్తున్నారు. కొన్ని నాణ్యత ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నా తనిఖీలు లేవు. ఎప్పుడో తయారుచేసిన వాటినీ తెచ్చి అమ్మేస్తున్నారు. బయటి నుంచి తినుబండారాలను లోపలికి అనుమతించడం లేదు. పార్కింగ్‌లోనూ ఇదే పరిస్థితి.. టిక్కెట్టుపై ధరే ముద్రించకపోగా రూ.10-రూ.20 మధ్యన వసూలు ఉంటోంది. అగ్ని ప్రమాదం జరిగినా వీక్షకులు బయటకొచ్చే అవకాశం లేని థియేటర్లు ఉన్నాయి.

ఎవరికీ పట్టదా : సినిమా హాళ్లలో పరిస్థితులను చూడాల్సింది రెవెన్యూశాఖ వారే. చాలా ప్రాంతాల్లో ఈ విషయమే ఆ అధికారులు మరచిపోయారు. ఒకవేళ తెలిసినా కేవలం వసూళ్లకు ఉపయోగించుకుంటున్నారన్న విమర్శలున్నాయి. ఆహార పదార్థాలను కల్తీ నాణ్యత విభాగం అధికారులు విచారించి చర్యలు చేపట్టాలి. ఆ శాఖ ఉందో లేదో కూడా తెలియనిస్థితిలో కాలం వెళ్లదీస్తోంది. పారిశుద్ధ్య నిర్వహణపై స్థానిక పుర, నగరపాలిక లేదా గ్రామపంచాయతీ దృష్టి సారించాలి. భవన భద్రతపై అగ్నిమాపకశాఖ అధికారుల దృష్టి ఉండాలి. థియేటర్లలోకి అసాంఘికశక్తులు ప్రవేశించకుండా భద్రతా ప్రమాణాల బాధ్యతను పోలీసు శాఖ పర్యవేక్షించాలి. ఇలా ఎవరికీ పట్టకుండా సమస్య తయారైంది. రెండు నెలల కిందట జేసీ శ్వేత దోపిడీ అరికట్టాలని జిల్లావ్యాప్తంగా రెవెన్యూ వర్గాలకు ఆదేశాలిచ్చారు. అవి అమలు కావడం లేదు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉంది.

కల్లుగీత కార్మికుల సంక్షేమమే లక్ష్యం



మాట్లాడుతున్న కార్పొరేషన్ ఛైర్మన్ జయప్రకాష్‌నారాయణ. వేదికపై డీసీ చైతన్యమురళి తదితరులు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో ఉన్న కల్లుగీత కార్మికుల సంక్షేమమే తమ లక్ష్యమని ఏపీ కల్లుగీత కార్మికుల కార్పొరేషన్ ఛైర్మన్ జయప్రకాష్ నారాయణ అన్నారు. కడప పాత కలెక్టరేట్‌లోని ఎక్సైజ్ డీసీ కార్యాలయంలో శనివారం జిల్లాలోని ఎక్సైజ్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్లుగీత కార్మికులకు కావాల్సిన పథకాలను అమలు పరుస్తున్నామని చెప్పారు. జిల్లాలో 450 మంది కల్లుగీత కార్మికులు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్లుగీత కార్మికుల కోసం రూ.70 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. రాయితీ ద్వారా రుణాలు ఇస్తున్నామని చెప్పారు. 50 సంవత్సరాలు నిండిన కల్లుగీత కార్మికులకు నెలకు రూ.1000 పెన్షన్ సౌకర్యం ఉందన్నారు. చంద్రన్న బీమా పథకంలో సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాదంలో మరణిస్తే రూ.5 లక్షలు ఇస్తారని చెప్పారు. కల్లుగీత కార్పొరేషన్ ద్వారా పలు రకాల పథకాలున్నాయని, వాటిన్నింటినీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చంద్రన్న బీమాను ప్రజల్లోకి తీసుకోవాలన్నారు. కల్లుగీత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. అనంతరం అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ డీసీ చైతన్యమురళీ, ఏసీ రాధయ్యతో పాటు పలువురు ఎక్సైజు అధికారులున్నారు.

పట్టు పెరిగింది.. గిట్టుబాటు తగ్గింది

(మొదటిపేజీ తరువాయి) చీరలు, ఇతర వస్త్రాలు తయారు చేస్తున్నారు. కిలో పట్టుపై రూ.700 వరకు ధర పెరిగింది. గత ఏడాది సుమారు రూ.4300 పలికిన కిలో పట్టు ధర జీఎస్టీ 5 శాతం కలిపి ప్రస్తుతం రూ.5 వేల వరకు చేరింది. దీంతో చేనేత కార్మికులు విలవిలలాడుతున్నారు. జిల్లావ్యాప్తంగా 60 వేల చేనేత కుటుంబాలున్నాయి. దాదాపు 115 చేనేత కార్మిక సంఘాలున్నాయి. 80 శాతం మంది కార్మికులు వారి అవసరాలు తీర్చుకోవడానికి కూడా ఆదాయం సమకూరటంలేదు. పట్టు ధర పెరగడంతో చీరల ధరలకు రెక్కలొచ్చాయి. రూ.500 పలికిన చీరల ధర ప్రస్తుతం రూ.800 వరకు పలుకుతోంది. నూలు వస్త్రాల పరిస్థితి కూడా అదే విధంగా ఉంది. దీంతో వినియోగదారులు కొనలేక వెనుదిరుగుతున్నారు. రెండేళ్ల కిందట నాటి వ్యాపారాలు ప్రస్తుతం లేవని వ్యాపారులు వాపోతున్నారు. ప్రస్తుతం కిలో పట్టుగూళ్లు (పచ్చవి) రూ.350 నుంచి రూ.500 పలుకుతున్నాయి. తెల్ల పట్టుగూళ్లు కిలో రూ.600 నుంచి రూ.950కి చేరాయి.

● చైనా, జపాన్ దేశాల్లో వస్త్రం తయారీకి అవసరమైన పట్టుగూళ్ల ఉత్పత్తిపై అక్కడి రైతులు అనాసక్తి చూపుతున్నారు. కూలీలకిచ్చే ధరలు ఎక్కువగా ఉండటంతో పంటను పండించడానికి రైతులు ముందుకు రావడం లేదు. దీంతో దేశీయంగా ఉత్పత్తి అయ్యే పట్టుగూళ్లకు గిరాకీ బాగా పెరిగిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వాలు ఆదుకోవాలి

చేనేత కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయి. పట్టు ధర అమాంతంగా పెరగడంతో ఎలా బతకాలనేది తెలియడం లేదు. ఇంటిల్లిపాది కష్టపడితే తప్ప పూటగడవని పరిస్థితి. ఇప్పటికే చాలా మంది కార్మికులు వృత్తిని మానేసి కూలీ పనులకు వెళ్తున్నారు. ప్రభుత్వాలు అదుకుంటే తప్ప బాగుపడే పరిస్థితి లేదు.


-దశరథరామయ్య చేనేత కార్మికనాయకుడు

ధరలు పెరిగింది వాస్తవమే

ప్రస్తుతం పట్టుగూళ్ల ధరలు పెరిగాయి. ఫలితంగా కార్మికులకు కొంత ఇబ్బందిగా ఉంది. కిలో పట్టుకు రాయితీని గత ఏడాది జూన్ నెల వరకు ఇచ్చాం. జిల్లా వ్యాప్తంగా జులై నుంచి జనవరి వరకు రాయితీని ఇవ్వాల్సి ఉంది. ప్రభుత్వం త్వరలో రూ.4.5 కోట్ల నిధులను మంజూరు చేయనుంది. రానున్న రోజుల్లో పట్టుధరలు తగ్గే అవకాశముంది.

-రాజశేఖర్‌రెడ్డి పట్టుపరిశ్రమ శాఖ ఏడీ కడప

నీళ్లు తాగేసి.. నిజం దాచేసి!



రాళ్లతో నిండిపోయి అధ్వానంగా ఇలా..

(మొదటిపేజీ తరువాయి) అటవీప్రాంతంలో పడే వర్షపునీరు ఈ కోనలోకి వచ్చి చేరుతుండటంతో 1960లో రిజర్వాయర్ నిర్మాణానికి అడుగులు పడ్డాయి. ఆ పరిధిలో కె.బుడుగుంటపల్లి, మాధవరంపోడు, శెట్టిగుంట, ఎస్.కొత్తపల్లి తదితర పంచాయతీల్లోని 30 గ్రామాలు పైబడి ఆధారడ్డాయి. ఎంతో ప్రాధాన్యం ఉన్న ఈ రిజర్వాయర్‌కు ఏళ్ల తరబడి ఓ సమస్య వెంటాడుతోంది. అక్కడి చేరిన నీటితో కొంత భూమిలోకి ఇంకిపోవడం, మరికొంత లీకేజీల ద్వారా బయటకు వచ్చేస్తోంది. చుక్కనీరు ఆయకట్టుకు ఉపయోగపడటం లేదు. 2 వేల ఎకరాలకు పైగా భూమి దీనిపైనే ఆధారపడగా.. ప్రస్తుతం అది ఎండబెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.

పరిశీలించినా ఫలితమేదీ : వాగేటికోన రిజర్వాయర్‌కు లీకేజీల సమస్య ఉండటంపై నాలుగు దశాబ్దాల కిందటే అప్పటి అధికారులు స్పందించారు. ప్రభుత్వానికి నివేదించగా 1985లో ఇంజినీర్ల బృందం క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించి వెళ్లింది. అవసరమైన మార్పులను సూచించింది. రెండుసార్లు ఇక్కడ అరకొరగా అభివృద్ధి పనులు జరగడం. అందులో నాసిరకం రాజ్యమేలడంతో వచ్చిన వరద ధాటికి కొట్టుకెళ్లిపోవడం పరిపాటయ్యాయి. ఈ కోన నుంచే గుంజినేరు ప్రారంభమవుతుండగా.. సుమారు 83 కిలోమీటర్లు ప్రవహించి నెల్లూరు-కడప సరిహద్దులోని సోమశిలలో కలుస్తోంది. అంతటి కీలకమైన కోనలో ఇప్పటికీ నిర్లక్ష్యం రాజ్యమేలుతుండటం ప్రస్తావనార్హం. తెదేపా అధికార పగ్గాలు చేపట్టాక వాగేటికోనపై దృష్టి సారించింది. అభివృద్ధి పరచేందుకు నిర్ణయించి రూ.12 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఇవి కేవలం టెండర్ల దశకే పరిమితమై ఎంతకూ నిర్మాణం దిశగా అడుగులు లేకపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆయకట్టు రైతులు తమకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి పనుల ప్రారంభానికి కృషి చేయాల్సి ఉంది.

మాటలతో గడిపేస్తున్నారు


-జయన్న, మాధవరంపోడు వాసి



ఏ ప్రభుత్వం వచ్చినా, ఏ నాయకులు ఉన్నా మాటలతో గడిపేయడం తప్ప వాగేటికోన మాత్రం బాగుపడటం లేదు. ఏళ్ల తరబడి పనులు చేయడం.. అవి కొట్టుకుపోవడంతో మళ్లీ పనులు చేయడం రివాజుగా మార్చారు. ఒకేసారి నాణ్యతతో చేస్తే ఈ పరిస్థితి ఉండేది కాదు. ఎన్నాళ్లిలా. ఆయకట్టుకు నీరందకపోవడంతో చాలా బాధగా ఉంది. పక్కనే నీరున్నా ఉపయోగించలేకపోతున్నాం.

వానొస్తే వెలుస్తోంది

-గంగురాజు, స్థానికుడు



ఎక్కడైనా వానొస్తే చెరువుకు, ప్రాజెక్టుకు నీళ్లు వస్తాయి. కానీ మా కోనలో మాత్రం చుక్కనీరొచ్చినా బయటకు వెలుస్తాయి. దీంతో నీరొచ్చిందన్న ఆనందం కంటే అవి బయటకు వెళ్లిపోతున్నాయన్న బాధే ఎక్కువగా ఉంది. రెండువేల ఎకరాల ఆయకట్టు ఉన్న కోనలో రెండు ఎకరాలకూ నీరు పారకపోవడం చూస్తే చాలా బాధగా ఉంటుంది. ప్రభుత్వం స్పందించి కాస్త అభివృద్ధి చేసినా మేమూ బతకడానికి అవకాశం ఏర్పడుతుంది.

నీళ్లు తగ్గాక పనులు

-మురళీకుమార్, జలవనరులశాఖ డీఈ

ప్రస్తుతం వాగేటికోనలో నీళ్లు ఉన్నాయి. అవి తగ్గిన తర్వాత అభివృద్ధి పనులు చేపడతాం. ప్రస్తుతం బాగు చేయడానికి అవసరమైన నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది. త్వరలోనే పనులు చేపడతాం.

చిరుసందేశం.. వాహన సమాచారం


ఎస్‌ఎంఎస్‌తో వివరాలు తెలుసుకోవచ్చు

నంబరు తెలిస్తే చాలు వాహనం కనిపెట్టవచ్చు



బద్వేలుకు చెందిన దుర్గాప్రసాద్ ఒక ఫైనాన్స్ సంస్థ నుంచి రుణం తీసుకుని ద్విచక్ర వాహనం కొనుగోలు చేశారు. నెలవారీ వాయిదాలు చెల్లించడం పూర్తవడంతో రుణం తీరిపోయింది. అయితే అతను తన పేరిట వాహనం రిజిస్ట్రేషన్ చేయమని ఫైనాన్స్ సంస్థను అడిగితే.. వారు చేశామని చెప్పారు. దుర్గాప్రసాద్‌కు అనుమానం వచ్చి తన వాహనం ఎవరి పేరున ఉందో తెలుసుకొనేందుకు ఈ-వాహన్‌కు సంక్షిప్త సమాచారం పంపాడు. తన వాహనం ఇంకా సంబంధిత ఫైనాన్స్ సంస్థ పేరునే ఉందని తెలుసుకొని సంబంధిత యజమానులను నిలదీశాడు. దీంతో వారు చేసేది లేక వాహనం యజమాని పేరు మీద మార్చారు.

ఎన్జీవో కాలనీ (కడప క్రీడలు), న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలోని ఎన్జీవో కాలనీకి చెందిన నాగేంద్ర ఉపాధ్యాయుడు. తన నివాసం ఉంటున్న వీధిలో ఒక ద్విచక్ర వాహనం వారం రోజులుగా ఉండిపోయింది. ఎవరిదో తెలియలేదు. అతనికి ఠక్కున ఓ ఆలోచన వచ్చింది. ఈ-వాహన్‌కు సంక్షిప్త సమాచారం పంపించారు. క్షణాల్లో వివరాలు తెలిశాయి. తెలిసిన వారి వాహనమేనని తెలియడంతో వీధి వాసులంతా ఊపిరి పీల్చుకున్నారు.



❖ సిద్దవటం మండలం దిగువపేట చెందిన వెంకట సుబ్బయ్య తన పాత ద్విచక్ర వాహనాన్ని వేరొకరికి విక్రయించారు. వాహనం విక్రయించినట్లు అవసరమైన పత్రాలపై సంతకాలు పెట్టి ఇచ్చేశారు. రెండు నెలల తరువాత 'ఈ-వాహన్'కు సంక్షిప్త సమాచారం పంపితే ఇంకా తన పేరునే వాహనం ఉందని తెలుసుకున్నాడు. కొనుగోలు చేసిన వ్యక్తి తన పేరు మీద వాహనం మార్చుకోలేదు. ఆ వాహనంతో ఏదైనా ప్రమాదం జరిగితే తనకే ఇబ్బందని వెంకట సుబ్బయ్య తెలుసుకున్నారు. వెంటనే కొనుగోలుదారు పేరున మార్పించే చర్యలు తీసుకున్నారు.

❖ ఇది ఈ-వాహన్ ప్రత్యేకత. ఒక్క సంక్షిప్త సమాచారంతో వాహనాల వివరాలు తెలుసుకొనేలా కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సదుపాయమిది. దీని వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయి. ఎస్‌ఎంఎస్ పంపిన క్షణాల్లోనే చరవాణికి వివరాలు వస్తుండడంతో సమాచారం తెలుసుకోవడం సౌలభ్యంగా ఉందని వినియోగదారులు అంటున్నారు. ప్రస్తుతం జిల్లా వాసులు అతి తక్కువగా దీనిని ఉపయోగిస్తున్నారు.

❖ ఒకప్పుడు జిల్లాలో ఏదైనా వాహనం వివరాలు తెలుసుకోవాలంటే వినియోగదారులు ఆర్టీఏ కార్యాలయాలకు పరుగులు తీయాల్సి ఉండేది. ఎక్కడైనా చోరీలు జరిగినా, ఇతరత్రా సమయాల్లో పోలీసులు సమాచారం తెలుసుకొనేందుకు తమకు అందించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారానే వీలయ్యేది. ముఖ్యంగా సాధారణ జనం కూడా కేవలం సంక్షిప్త సమాచారం పంపి వాహనాల వివరాలు తెలుసుకొనే వెసులుబాటు లభించింది. జిల్లాలో సువిశాలమైన జాతీయ రహదారి ఉంది. పట్టణాలు, పల్లెలు అన్న తేడా లేకుండా గుర్తు తెలియని వాహనాల ఎక్కడంటే అక్కడ భారీగా నిలిచిపోతున్నాయి. ఏటా భారీగా రహదారి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదాలకు కారణమైన వాహనాలను నిలపకుండా చోదకులు పరారవుతున్నారు. అయితే వాహనాల నెంబరు ఎవరైనా చూస్తే చాలు. సంబంధిత నంబరుతో ఒక సంక్షిప్త సమాచారం పంపితే ఆ వాహనం ఎవరిదన్నది తెలిసిపోతుంది.

ప్రతి ఒక్కరికీ ఉపయోగకరం

ఈ-వాహన్ విధానం జిల్లా ప్రజలకు చాలా ఉపయోగకరం. స్మార్ట్‌ఫోన్ లేకుండానే ఫీచర్ ఫోన్ ద్వారా ఒక్క ఎస్‌ఎంఎస్‌తో ఏ వాహనం సమాచారమైనా చిటికెలో కనుక్కోవచ్చు. అంతేగాకుండా దీని ద్వారా ఎవరినీ అడగకుండానే దొంగలించిన వాహనాన్ని కూడా గుర్తు పట్టచ్చు. అయితే దీని గురించి తగిన ప్రచారం నిర్వహించాలి.

-రెడ్డయ్య, ఉపాధ్యాయుడు

అవగాహన కల్పిస్తాం...

ఈ విధానంలో ఒక్క సంక్షిప్త సమాచారం (ఎస్‌ఎంఎస్) ద్వారా వాహనం వివరాలు తెలుసుకొనే వీలుంది. గుర్తు తెలియని వాహనాలు రోడ్ల మీద, వీధుల్లో ఉండిపోయినప్పుడు, ప్రమాదాలు చేసి వాహనాలు నిలపకుండా వెళ్లిపోయినప్పుడు తక్షణం సమాచారం తెలుసుకొనేందుకు ఈ-వాహన్ ద్వారా గుర్తించడానికి వీలవుతుంది. కనుక ప్రతి ఒక్కరు దీనిని ఉపయోగించుకోవాలి. దీనిపై రవాణాశాఖ తరఫున కూడా అవగాహన కల్పిస్తున్నాం.

-బసిరెడ్డి, డీటీసీ, కడప

ఎస్‌ఎంఎస్ ఇలా చేయాలి...

మీ దగ్గర ఉన్న చరవాణిలో VAHAN అని టైపు చేసి స్పేస్ ఇచ్చి వాహనం రిజిస్ట్రేషన్ నంబరు నమోదు చేసి 7738299899కు సంక్షిప్త సమాచారం పంపితే చాలు.. వెంటనే ఆటు నుంచి వాహన వివరాలు సంక్షిప్త సమాచారం రూపంలో అందుతాయి. వాహనం పేరు, వివరాలు, వాహనం దారుని పేరు, ఆర్టీఏ కార్యాలయం చిరునామా, తదితర వివరాలన్నీ వస్తాయి.

ఆర్మీ ఎంపికల్లో పరుగు తీస్తున్న అభ్యర్థులు





రైతు బిడ్డల రక్షణ సేద్యం

ఆర్మీ ఎంపికల్లో సత్తా చాటుతున్న యువత

ప్రభుత్వ శిక్షణతో మెరుగైన ఫలితాలు

ఇక ఉద్యోగానికి రాత, వైద్య పరీక్షలే మిగిలింది

'అరక పట్టి.. మడక దున్ని.. కలుపు మొక్కలు తీసి ఆరుగాలం కష్టించి దేశానికి అన్నం పెట్టేది రైతు.. అలాంటి రైతు బిడ్డలే రక్షణ సేద్యాన్ని ఎంచుకున్నారు.. సరిహద్దులో కంటికి రెప్పలా కపలా కాస్తూ.. తుపాకులతో పహారా కాస్తూ.. శత్రుమూకలను ఏరివేసే పనికి సన్నద్ధం అవుతున్నారు. జై జవాన్.. జైకిసాన్ అన్న శాస్త్రిగారి నినాదానికి ప్రాణం పోస్తూ మట్టి మనుషులే గట్టి వారని నిరూపిస్తున్నారు. కడపలో జరుగుతున్న జవాన్ల ఎంపికలో పాల్గొన్న వారిలో అత్యధికులు రైతు బిడ్డలే. తల్లిదండ్రులకు సాయంగా ఇన్నాళ్లు వ్యవసాయం చేసిన వీరంతా సరిహద్దులో శత్రుమూకను కూడా పొలంలో కలుపును తొలగించినట్లు నిర్మూలిస్తామంటున్నారు. రెండు దశల్లో విజయం సాధించిన జిల్లా యువత మనసులో మాటా ఇది'

న్యూస్‌టుడే, కడప ఏడురోడ్లు : కడప మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 3వతేదీ నుంచి 9వ తేదీ వరకు సైనిక నియామక ర్యాలీ జరుగుతోంది. సోల్జర్ టెక్నికల్, సోల్జర్ జనరల్ డ్యూటీ, సోల్జర్ ట్రేడ్స్‌మెన్ ఉద్యోగాలకు నియామకాలను చేపడుతున్నారు. కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాలకు చెందిన అభ్యర్థులు ఇందులో పోటీ పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా 154 మంది అభ్యర్థులు కడప జిల్లాలో శిక్షణ పొందారు. వీరికి ఒక్కొక్కరికి శిక్షణకు గాను ప్రభుత్వం రూ.12,600 చెల్లించింది. శిక్షణ అనంతరం ఈ మొత్తంలోనే శిక్షణ పొందిన అభ్యర్థులకు క్రీడాదుస్తులను అందించారు. మొత్తం మీద డిసెంబరు 5 నుంచి జనవరి 1వ తేదీ వరకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన శిక్షణ అభ్యర్థులు ఆర్మీ ఎంపికల్లో రాణించడానికి చాలా ఉపయోగపడింది. అభ్యర్థులు కూడా ఆర్మీలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఇన్నాళ్ల పాటు కఠోర సాధన చేసి తమ సత్తాను చాటుకుంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన రైతు బిడ్డలు సైనిక నియామక ర్యాలీలో రాణిస్తుండడం విశేషం. ఆర్మీ ఎంపికల్లో భాగంగా ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షల్లో అర్హత సాధించారు.



ధ్రువీకరణ పత్రాలు పరిశీలిస్తున్న అధికారులు



నాన్న కల నెరవేర్చాలని..



నా పేరు పి.రామ్మోహన్, మాది వీరపునాయునిపల్లెలోని ఊరుటూరు గ్రామం. అమ్మ లక్ష్మీదేవి గృహిణి. నాన్న చెంద్రాయుడు రైతు. నాన్నకు సైనికులన్నా.. ఆర్మీ ఉద్యోగం అన్న చాలా ఇష్టం. ఆయన ఆశయమే నన్ను ఆర్మీ ఎంపికల వైపు మళ్లించింది. ప్రభుత్వం ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకుని ఫిజికల్ ఫిట్‌నెస్‌లో పాస్ అయ్యాను. రాత పరీక్ష, మెడికల్ పరీక్షల్లో కూడా సత్తాచాటి ఆర్మీ ఉద్యోగం సాధించి నాన్న ఆశయం నెరవేరుస్తాను. రైతుగా నాన్న కొన్నేళ్లుగా కష్టపడుతున్నా.. ఆదాయం ఆటికాడికే ఉంది.. సేద్యం అన్నది నష్టాలు తప్ప లాభాలు కన్పించని విధంగా మారింది. అందుకే సైన్యంలో చేరి పేరుతో పాటు చక్కటి జీతం కూడా పొందవచ్చని ఇటువైపు వచ్చాను.

దేశ సేవ చేయాలని సైన్యంలోకి..



నా పేరు మస్తాన్.. మాది రామాపురం మండలం.. రాయచోటిలోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో ఎంపీసీ చివరి సంవత్సరం చదువుతున్నా.. నాన్న మహబూబ్‌సాబ్ రైతు. అమ్మ మహబూబ్‌చాన్ గృహిణి. నాకు దేశసేవ చేయాలనే ఆశయం చిన్నప్పటి నుంచే ఉండేది. అందుకే కడపలో సైనిక నియామక ర్యాలీ నిర్వహిస్తున్నారని తెలుసుకుని ఆన్‌లైన్‌లో సోల్జర్ జనరల్ డ్యూటీ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్నాను. ఆర్మీ అధికారులు నిర్వహించిన ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షలో అర్హత సాధించాను. మిగతా పరీక్షల్లో కూడా సత్తాచాటి ఆర్మీ ఉద్యోగం పొంది దేశానికి సేవ చేస్తాను. దేశంలో రైతు తర్వాత అంతటి గొప్పతనం సైనికులకే ఉంది. ఇన్నాళ్లు వ్యవసాయం చేసిన నేనే ఇకపై దేశసేవ చేయాలని నిర్ణయించుకున్నా.

నాన్నకు ప్రేమతో కానుకగా..



నా పేరు ఆర్.నాగేంద్ర, మాది రామాపురం మండలంలోని గంగనేరు ప్రాంతం. అమ్మ కాంతమ్మ, నాన్న నాగయ్య రైతు. అమ్మ చనిపోవడంతో నాన్న ఎంతో కష్టపడి పొలం పనులు చేసుకుంటూ నన్ను డిగ్రీ చదివిస్తున్నారు. ప్రస్తుతం రాయచోటిలోని సీఆర్‌రెడ్డి కళాశాలలో డిగ్రీ బీజెడ్సీ రెండో సంవత్సరం చదువుతున్నాను. నాన్న కష్టం చూసి ఉద్యోగం తెచ్చుకోవాలనుకున్నా. సైనిక నియామక ర్యాలీ కడపలో నిర్వహిస్తున్నారని తెలుసుకుని ఆర్మీ ఎంపికలకు దరఖాస్తు చేసుకున్నా. జిల్లా యువజన సర్వీసుల శాఖ-ఏపీఎస్ఎస్‌డీసీ సంస్థల ఆధ్వర్యంలో ఆర్మీ ఎంపికలకు సంబంధించి ఇచ్చిన శిక్షణ నాకెంతో ఉపయోగపడింది. ఆర్మీ ఎంపికల్లో ఫిజికల్ ఫిట్‌నెస్ విభాగంలో పాస్ అయ్యాను. రాత, మెడికల్ పరీక్షలో కూడా సత్తాచాటి ఆర్మీ ఉద్యోగం పొందుతా.

కాపలా కాస్తా.. కష్టం తీరుస్తా



నా పేరు ఎం.బాలాజీ, తిరుపతిలో నివాసం. నాన్న మన్నూరురెడ్డి రైతు, అమ్మ మంగమ్మ గృహిణి. తిరుపతిలో నివాసం అయినప్పటికీ నేను కడప ఆర్ట్స్ కళాశాలలో బీకామ్ మొదటి సంవత్సరం చదువుతున్నాను. పేదరికంతో అన్నను నాన్న చదివించలేకపోయాడు. ఆయన కష్టం చూసిన నేను ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనుకున్నా. అందులో భాగంగా సైనిక నియామక ర్యాలీలో పాల్గొని ఫిజికల్ ఫిట్‌నెస్‌లో పాస్ అయ్యాను. ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఆర్మీ ఎంపికలకు సంబంధించి ఉచిత శిక్షణను 27 రోజుల పాటు తీసుకున్నాను. ఆర్మీ ఎంపికల్లో రాణించేందుకు శిక్షణ ఎంతో ఉపయోగపడింది. మిగిలిన రాత, మెడికల్ పరీక్షల్లో కూడా పాస్ అయ్యి ఆర్మీ ఉద్యోగం సాధించి నాన్న కష్టం తీరుస్తాను.

సైనికులకిచ్చే గౌరవం గొప్పది



నా పేరు బి.జగదీష్. మాది చింతకొమ్మదిన్నె మండలంలోని అగ్రహారం గ్రామం. నాన్న రామచంద్ర రైతు. అమ్మ నాగసుబ్బమ్మ గృహిణి. గత ఏడాది గుంటూరులో జరిగిన ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొన్న. ఛాతి తక్కువగా ఉండడంతో ఫిజికల్ ఫిట్‌నెస్‌లో ఫెయిల్ అయ్యాను. ఈసారి లోపాలను సరిచేసుకుని కడపలో జరిగిన ఆర్మీ ఎంపికల్లో పాల్గొని ఫిజికల్ ఫిట్‌నెస్‌లో పాస్ అయ్యాను. ప్రభుత్వం ఇచ్చిన శిక్షణ నాకు ఎంతో ఉపయోగపడింది. ఆర్మీ ఉద్యోగం సాధించడమే నా లక్ష్యం. ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రతి ఇంట్లో రైతులు ఉన్నట్లే సైనికులు కూడా ఉంటారు.. మన వద్ద అంత అవగాహన లేకున్నా ఇటీవల కాలంలో పోటీ బాగా పెరిగింది. సైనికులకు ఇచ్చే గౌరవ మర్యాదలే నన్ను ఉత్సాహపరిచాయి.

సర్కారు శిక్షణతో సత్తా చాటాను




నా పేరు బి.వెంకటరెడ్డి, మాది రైల్వే కొండా పురంలోని తాళ్ల ప్రొద్దుటూరు. నేను వీఎన్.పల్లెలోని వీఆర్ఎస్ కళాశాలలో ఎంపీసీ చదువుతున్నాను. నాన్న రామాంజనేయరెడ్డి రైతు. అమ్మ శివపార్వతి గృహిణి. ఆర్మీ ఎంపికలు కడపలో జరుగుతాయని తెలుసుకుని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నా. అలాగే ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో డిసెంబరు 5 నుంచి జనవరి 1వ తేదీ వరకు శిక్షణ ఇచ్చారు. ఆర్మీ ఎంపికల్లో నేను రాణించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడింది. మిగిలిన పరీక్షల్లో సత్తాచాటి ఆర్మీ ఉద్యోగం సాధిస్తాను. నాన్నకు తోడుగా వ్యవసాయంలో తోడుగా ఉంటూ పనులు చేసే వాడిని ఇప్పుడు ఎలాగైనా ఉద్యోగం సాధించాలని సాధన చేశాను.



ఆర్మీ ఉద్యోగం పొందాలంటే తొమ్మిది అడుగుల కందకం దూకాల్సిందే..!

గ్యాస్ రాయితీ చెక్ చేసుకోండిలా!!

ఆధార్ అను సంధానం ఉంటేనే రాయితీ



గ్యాస్ బండలను లోడ్ చేస్తున్న దృశ్యం

కడప, (ఎస్బీఐ కాలనీ) న్యూస్‌టుడే

ముడి చమురు ధరల్లో వ్యత్యాసంతో వంటగ్యాస్ సిలిండర్ ధరలో నెలలో రెండు, మూడుసార్లు మార్పులు, చేర్పులు జరుగుతున్నాయి. ఏడాదికి 12 పరిమితికి లోబడి వినియోగదారులకు లభించే ధర పెరగకున్నా నగదు బదిలీ విధానంతో ముందుగా రాయితీ లేకుండా మొత్తం డబ్బులు చెల్లించాల్సి వస్తోంది. ఆ తరువాత చమురు సంస్థలు రాయితీ ధర తీసుకుని మిగతా డబ్బును ఆయా వినియోగదారుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తాయి. ఇది ఎప్పటి నుంచో అమల్లో ఉన్నా.. గతంలో రాయితీ సిలిండర్ ధర, రాయితీ లేని సిలిండర్ ధర మధ్య వ్యత్యాసం తక్కువే ఉండేది, దీంతో చాలా మంది తమ బ్యాంకు ఖాతాలో డబ్బు జమ అయిందీ? లేనిదీ? పెద్దగా పరిశీలించే వారు కాదు. రాయితీ సొమ్ము చిన్న మొత్తం కావడంతో చాలా బ్యాంకులు సంక్షిప్త సందేశం (ఎస్ఎంఎస్)లు వినియోగదారులకు పంపడం లేదు. వినియోగదారులు వారి బ్యాంకు ఖాతా నంబరు గ్యాస్ ఏజెన్సీలో ఇచ్చి నగదు బదిలీ సొమ్ము తమ ఖాతాలో జమ అవుతుందన్న ధీమాతో ఉంటున్నారు. కానీ సరైన సమాచారం కొన్ని, సరైన బ్యాంకు వివరాలు లేక మరికొన్ని బ్యాంకు ఖాతాలో ఉన్న పేరు ఒకలా, గ్యాస్ పుస్తకంలో మరోలా.. ఉన్న సందర్భాల్లో నేటికీ జిల్లాలో రాయితీ డబ్బులు అందని వారు ఉన్నారు. డబ్బులు వారి ఖాతాల్లో జమకావడం లేదు.

ప్రత్యేక సంస్థతో అనుసంధానం..:

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ రాయితీకి సంబంధించి వినియోగదారులకు సొమ్ము చెల్లించేందుకు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) సంస్థకు బాధ్యతలు అప్పగించింది. వినియోగదారుడు గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకోగానే ఎన్‌పీసీఐ సంస్థ సంబంధిత రాయితీ సొమ్మును ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా ఆధార్ అనుసంధాన బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేస్తుంది. గ్యాస్ వినియోగదారుడు చివరిసారి(ఇటీవల) ఏ బ్యాంకులో అయితే ఖాతా తెరుస్తాడో ఆ బ్యాంకు ఆధార్ అనుసంధాన ఖాతాలోనే గ్యాస్‌కు సంబంధించిన రాయితీ సొమ్ము జమ అవుతుంది.

◆ (ఇటీవలే కేంద్ర ప్రభుత్వం రాయితీ విషయంలో వినియోగదారులగందరగోళానికి తెరదించింది. వినియోగదారుడుకి ఎన్ని ఖాతాలున్నా.. వినియోగదారుడు చెప్పిన ఖాతాలోనే రాయితీ జమ చేయాలని భారత విశిష్ట గుర్తింపు సంఖ్య ప్రాధికార సంస్థ (ఉడాయ్) 19.12.2017న బ్యాంకులను ఆదేశించింది)

గ్యాస్ తూకం తగ్గినా, సీల్ లేకుండా సిలిండర్ ఇచ్చినా.. బుక్ చేసిన నిర్ణీత సమయంలో డెలివరీ చేయకపోయినా.. గ్యాస్ డీలర్ మోసం చేసినా.. ఇంకా ఏమైనా సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నెంబరు: 1800 2333 555కు ఫిర్యాదు చేయవచ్చు.

రాయితీ డబ్బులు పడుతున్నాయో.. లేదో? తెలుసుకోండిలా..: గ్యాస్ రాయితీ డబ్బులు బ్యాంకు ఖాతాలో పడుతున్నాయో..? లేదో..? ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలి. మీ చరవాణికి గ్యాస్ సిలిండర్ల బుకింగ్, డెలివరీ సమాచారం వస్తుందంటే మీ చరవాణి ద్వారానే పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. ముందుగా *99*99 హ్యాస్‌కు డయల్ చేయాలి. వెంటనే మీ ఆధార్ నంబరు అడుగుతుంది. దాన్ని నమోదు చేసి ధ్రువీకరరించడానికి 1 నొక్కాలి. అంతే మీ ఆధార్ నెంబరును చూపిస్తూ అది ఏ బ్యాంకు ఖాతాకు అనుసంధానమైందో.. చివరిసారి ఎప్పుడు రాయితీ జమ అయిందో.. వంటి పూర్తి వివరాలు తెలుస్తాయి.

జిల్లాలో గ్యాస్ ఏజెన్సీలు : 55

మొత్తం గ్యాస్ కనెక్షన్లు: 8,75,000

నవాబులేలిన నగరం.. ఉపాధి దొరకడం గగనం

చిత్రం : శ్రీనివాస పట్నాయక్


వైట్‌హౌస్ లాంటి కట్టడం ఒకవైపు.. ఉపాధి కోసం తరగని నిరుద్యోగుల వరుస మరోవైపు.. రాయలేలిన సీమ రతనాల సీమలో నిరుద్యోగుల దుస్థితి ఇది. నవాబుల గడ్డ కడపలో మునిసిపల్ మైదానం వద్ద కన్పించిన దృశ్యమిది. ఇటీవల ఎగ్జిబిషన్ రాకతో ఆకట్టుకునేలా పేక మేడను కట్టారు. అది రాజ మందిరంలా రాజసం ఉట్టిపడేలా ఉండగా మరోవైపు ఆర్మీ ఎంపికలకు వచ్చిన యువత ఇలా వరుస కట్టారు. ఆకట్టుకునే ఆ చిత్రం ఇలా క్లిక్ మంది.



మొదటి శాసనం మనదే కలమల్ల శాసనం

తీయటి తెలుగు భాష ప్రభవించిన పునీత గడ్డకు సాక్ష్యం మన కడప. పలుకు పలికినంతనే మీగడజున్నుల కమ్మదనం అంగటిలో రంగవల్లి చేసే ఆనందం తెలుగుకు సొంతం. ప్రతి ధ్వనికి, ప్రతి స్వరానికి తేడాలేని శాస్త్రీతతో అతికినట్లుండు తెలుగు భాషకు పుట్టినిల్లు కడప. తెలుగు కావ్యం నన్నయ రచించిన భారతంతో ప్రారంభమైతే తెలుగు వాడుక ఉందని తెలిపే మొదటి శాసనం కలమల్ల. ఇది క్రీ.శ.6వ శతాబ్దంలో నాటి రేనాటి చోళుల కాలంనాటిది. ఈ శాసనం కడప జిల్లా కమలాపురం తాలుకాలోని కలమల్లలో బయల్పడింది. మలి శాసనం సైతం మన జిల్లాలోని కమలాపురం తాలూకా ఎర్రగుడిపాడులో దొరకడం విశేషం.

- న్యూస్‌టుడే, కడప సాంస్కృతికం




కలమల్ల శాసనం (మొదటి శాసనం)



వేషభాషలందు.. సంక్రాంతి పసందు

సంక్రాంతి, ఉగాది పర్వదినాల్లో కలసపాడు, కాశినాయన, పోరుమామిళ్ల తదితర ప్రాంతాల్లో రోజుకో పగటి వేషధారణతో పలువురు కళాకారులు అలరిస్తున్నారు. 70 ఏళ్లుగా తమ పూర్వికుల వారసత్వంగా బతుకుబండి సాగిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. - న్యూస్‌టుడే, కలసపాడు



హాయ్! బుజ్జీ!!



బాబోయ్... బాంబ్ సైక్లోన్!

అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

◆ మంచు తుపాన్ అంటే ఏంటసలు?

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

◆ 'బాంబ్ సైక్లోన్' అంటే?

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

◆ దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలో మీటర్లు ఉంటుంది.

◆ బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్న మాట.

◆ ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని దూరం చేసుకోవాల్సిందే

– సిసిరో



నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే
Campaign - కేంపైన్

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?



ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

- పి.గోవిందరెడ్డి, ఇంటర్, బద్వేల్, కడపజిల్లా

జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, ధృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శావైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.

ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్


జవాబు: సుడోకు

3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

చూడండి చెయ్యండి

పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం...
వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ...
అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే?
మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి...
ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!



చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!



కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు







1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.

2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.

3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.

విద్యార్థులు భావ వ్యక్తీకరణ
మెరుగుపరచుకోవాలి

యోవేవి ఉపకులపతి ఆచార్య రామచంద్రారెడ్డి



ప్రాంగణ ఎంపికల్లో ఎంపికైన విద్యార్థులతో అధికారులు

యోవేవి (కడప), న్యూస్‌టుడే: విద్యార్థులు తాము చదువుతున్న విషయంతోపాటు భావనైపుణ్య సామర్థ్యాలను మెరుగు పర్చుకోవాలని యోగి వేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎ.రామచంద్రారెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం యోవేవిలో శ్రీచైతన్య విద్యా సంస్థలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో విశ్వవిద్యాలయానికి చెందిన 70 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఉపకులపతి మాట్లాడుతూ.. యోవేవిలో ఉన్న నైపుణ్యాభివృద్ధి కేంద్రం ద్వారా విద్యార్థులకు వృత్తి పరమైన నైపుణ్యాలు పెంపొందించాలని అధ్యాపకులకు సూచించారు. కోర్సు పూర్తవ్వగానే ఉద్యోగాలు వస్తే వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని ఆయన అన్నారు. ఎంపికయిన విద్యార్థులు ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయంలో నిర్వహించిన శ్రీచైతన్య విద్యాసంస్థల యజమాన్యానికి, యోవేవి ఉపాధి కల్పన విభాగం అధికారులకు ఉపకులపతి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో యోవేవి కుల సచివులు ఆచార్య కె.చంద్రయ్య, ప్రిన్సిపాల్ ఆచార్య కె.సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ప్రాంగణ ఎంపికలో 275 మంది విద్యార్థులు పాల్గొనగా ఇందులో పలువురు తుది రౌండ్‌కు ఎంపికయినట్లు యోవేవి ఉపాధి కల్పన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ వర ప్రభాకర్ తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర సభ్యులు డాక్టర్ చంద్రాఓబుల్‌రెడ్డి, డాక్టర్ సరిత, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి

రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలి ● మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు





కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ప్రభుత్వ కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు.. కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులు, నాయకులు

యోవేవి (కడప), న్యూస్‌టుడే: అభివృద్ధిని కేవలం అమరావతికే పరిమితం చేయకుండా రాష్ట్రం మొత్తాన్ని అభివృద్ధి చేయాలని మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు అన్నారు. శనివారం యోగి వేమన విశ్వవిద్యాలయంలో సైన్స్‌బ్లాక్‌లో రాయలసీమ యునైటెడ్ ఫోర్స్, రాయలసీమ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో రాయలసీమలో హైకోర్టును కేటాయించాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐవైఆర్ కృష్ణారావు మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంత ప్రజలకు ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. దాదాపు చాలా రాష్ట్రాలలో రాజధాని ఒక ప్రదేశంలో హైకోర్టు మరో ప్రదేశంలో ఏర్పాటు చేస్తున్నారన్నారు. కానీ కేవలం రాష్ట్రంలోనే రాజధాని, హైకోర్టును రెండూ ఒకే చోట ఏర్పాటు చేయాలని చూస్తున్నారని తెలిపారు. తమిళనాడు నుంచి రాష్ట్రం విడిపోతున్నప్పుడు నూతన రాజధాని మన రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న సమయంలో శ్రీభాగ్ ఒడంబడికలో పొందుపరుచుకున్న విధంగా రాష్ట్రం మొత్తం ఎందుకు అభివృద్ధి చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన వల్ల అన్ని ప్రాంతాలు నష్టపోతున్నందుకు రాష్ట్రానికి ప్రపంచ బ్యాంకు నుంచి రూ.5 వేల కోట్లు రుణం వస్తుందన్నారు. రాష్ట్రం మొత్తం నష్టపోతున్న సమయంలో మొత్తాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని తెలిపారు. కానీ ఏక పక్షంగా అమరావతిలో రాజధాని నిర్మించడం చాలా దారుణమని, కనీసం హైకోర్టునైనా రాయలసీమలో ఏర్పాటు చేయాలన్నారు. హైకోర్టు లాయర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వివిధ సందర్భాలలో రాయలసీమ ప్రాంత ప్రజలు రౌడీలు, గుండాలు, 1953లో కర్నూలు రాజధాని కాకపోయింటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నత స్థాయిలో ఉండేదని రాయలసీమపై విషం కక్కుతున్నారని మండిపడ్డారు. 1937 నవంబరు 16న జరిగిన శ్రీభాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమలో హైకోర్టు లేదా రాజధానిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ నాయకులు తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి, ఆశోక్‌వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణానది రాయలసీమలో ప్రవహిస్తుందన్న విషయం రాయలసీమ ప్రాంత ప్రజలకు తెలియదు, కారణం కృష్ణా నీళ్లు రాయలసీమకు ఇవ్వకపోవడమేనని చెప్పారు. సీమ ప్రాంతానికి 400 టీఎంసీల నీళ్లు హక్కుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్రతో సరి సమానంగా సీమలో అసెంబ్లీ స్థానాలు పెంచాలన్నారు. తుంగభద్ర, కృష్ణా నదులలో నీళ్ల హక్కుగా ఇవ్వాలన్నారు. రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు రాయలసీమ ద్రోహి అని అన్నారు. రాయలసీమలో ప్రాజెక్టులు పూర్తి చేయండంటే నిధులు లేవనడం ఆశ్చర్యం కలుగుతుందన్నారు. ఎర్రచందనం ద్వారా వస్తున్న నిధులు రాయలసీమకే కేటాయించాలని డిమాండ్ చేశారు. రాయలసీమ ఫోరం అధ్యక్షులు పురుశోత్తం మాట్లాడుతూ.. విభజన చట్టం హామీలను అమలు చేసి సీమలో గుంతకల్లు రైల్వే జోన్, కడపలో ఉక్కు పరిశ్రమ, కర్నూలుకి హైకోర్టు కేటాయించాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. రాయలసీమ విద్యార్థి సమాఖ్యా జిల్లా అధ్యక్షులు హరినాయుడు మాట్లాడుతూ.. చంద్రబాబు రాష్ట్రంలో ఒకే ప్రాంతాన్నే అభివృద్ధి చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర విశ్వ విద్యాలయం, ఎయిమ్స్, ఉర్దూ విశ్వవిద్యాలయం రాయలసీమలో స్థాపిస్తామని మాట తప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చెన్నయ్య, వి.శాస్త్రీ, అడ్వకేట్ పార్థసారధి, రాయలసీమ ఉద్యమకారులు సుజాత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మంచి నాయకులుంటే
సరైన చట్టాలొస్తాయి



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి రాజశేఖర్

అట్లూరు, న్యూస్‌టుడే : ఓటుతో మంచి నాయకున్ని ఎన్నుకున్నప్పుడే మంచి చట్టాలొస్తాయని సిద్దవటం కోర్టు న్యాయమూర్తి రాజశేఖర్ తెలిపారు. అట్లూరు క్రాస్‌రోడ్డులో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. చట్టాలు అనేక విధాలుగా రూపకల్పన చేశారన్నారు. గ్రామాల్లో చిన్న సమస్యలు పెద్దల సమక్షంలో రచ్చబండ మార్గాన పరిష్కారమే ఉత్తమమన్నారు. కోర్టుల్లో విచారణలతో జాప్యం జరుగుతుందన్నారు. రచ్చబండ కార్యక్రమాల్లో పరిష్కారం కాకపోతే కోర్టులు నిర్వహించే లోక్ అదాలత్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. బాల్య వివాహాల సమాచారం పెళ్లి ముహూర్తానికి పోలీసులకు చెబుతున్నారని అంటూ ఇలా చేయడం వల్ల అవమానం, ఖర్చులతో నష్టపోతున్నారని అభిప్రాయపడ్డారు. రెండు రోజుల ముందే తెలిపితే ఇరుకుటుంబాలకు అవగాహన కల్పిస్తామని ఎస్సై మహమ్మద్‌రఫి తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు లక్ష్మిరెడ్డి, ఇమ్మానుయిల్, పోలీసులు, స్థానికులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు పరిసరాలు భేష్

జిల్లా కోర్టును సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి సీవీ.నాగార్జున్‌రెడ్డి

చిన్నచౌకు (కడప)న్యూస్‌టుడే: జిల్లా కోర్టు పరిసర ప్రాంతాలు చాలా భేషుగ్గా ఉన్నాయని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీవీ.నాగార్జున్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి ఆయన జిల్లా కోర్టును పరిశీలించారు. తొలుత జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆయనకు పుష్ప గుచ్ఛాలిచ్చి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. కోర్టు ఆవరణమంతా ఆయన పరిశీలించారు. కోర్టు ఆవరణలో కక్షిదారుల కోసం ఏర్పాటు చేసిన సిమెంటు బల్లలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. అలానే కక్షిదారుల కోసం నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించి చాలా పరిశుభ్రంగా ఉన్నాయని కితాబిచ్చారు. వేసవి కాలం రానున్న దృష్ట్యా కక్షిదారులు, న్యాయవాదులు, ప్రజల కోసం షెడ్లు వేయాలని జిల్లా జడ్జిని ఆదేశించారు. చెట్లు నీడ సరిపోదని చెప్పారు. అనంతరం పోలీసు సబ్ కంట్రోల్ గదిని, శాశ్వత లోక్ అదాలత్ భవనాన్ని పరిశీలించారు. అలానే పలు కోర్టు సముదాయాలను పరిశీలించి దెబ్బతిన్న భవనాలను చూసి మరమ్మతులు చేయించుకోవాలని ఆదేశించారు. కోర్టు పరిసర ప్రాంతాలన్నీ చాలా సుందరంగా తీర్చిదిద్దారని కొనియాడారు. అనంతరం లోక్ అదాలత్ భవనంలో జస్టిస్ సీవీ.నాగార్జున్‌రెడ్డిని జిల్లా న్యాయమూర్తులందరు శాలువ కప్పి జ్ఞాపికను అందచేసి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లా న్యాయవ్యవస్థ బాగా పని చేస్తోందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పని చేయాలని పిలుపునిచ్చారు. 2012 కేసులను చాలా వరకు పరిష్కరించారని చెప్పారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ పనితీరు చాలా బాగుందని కొనియాడారు. క్రిమినల్ కేసులకు సంబంధించిన వారెంట్లను పూర్తి చేయాలన్నారు. న్యాయం కోసం ప్రజలు కోర్టును ఆశ్రయిస్తారని చెప్పారు. అలాంటప్పుడు వారికి మనం స్వచ్ఛమైన న్యాయాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు శ్రీనివాసరావు, అన్వర్‌బాషా, విష్ణుప్రసాద్ రెడ్డి, ప్రసాద్‌రావుతో పాటు పలువురు మేజిస్ట్రేట్లు ప్రభుత్వ న్యాయవాది గుర్రప్పతో సహా పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



కోర్టు భవనాలను పరిశీలిస్తున్న సీవీ.నాగార్జున్‌రెడ్డి



జస్టిస్ సీవీ.నాగార్జున్‌రెడ్డిని సన్మానిస్తున్న జిల్లా న్యాయమూర్తులు

రిమ్స్‌కు రూ.11.86 కోట్ల నిధులు మంజూరు

○ ఆసుపత్రి అధికారుల కష్టానికి ఫలితం

○ జిల్లా ప్రజలకు మరింత మెరుగైన వైద్యం

కడప రిమ్స్, న్యూస్‌టుడే: రిమ్స్‌లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు ఎన్ఏబీహెచ్ నుంచి వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య రూ.11.86 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ గిరిధర్ తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ.. జిల్లాలోని పేద ప్రజలకు అత్యాధునిక వసతులతో కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందన్నారు. ఇకపై రిమ్స్‌లో మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని ప్రజల ఇబ్బందులు తొలగనున్నాయని అన్నారు. వైద్యులు అందిస్తున్న సేవలకు ప్రభుత్వం మంచి గుర్తింపునిచ్చిందని అన్నారు. ఎన్ఏబీహెచ్ ద్వారా రిమ్స్‌లకు నిధులు మంజూరు చేసినందుకు వైద్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి, వైద్య శాఖ ఉన్నతాధికరులకు రిమ్స్ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అధికారులు, వైద్యులు తెలిపారు.



రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ గిరిధర్

ప్రణాళికాబద్ధంగా వ్యవసాయం మేలు

బద్వేలు న్యూస్‌టుడే: రైతులు వ్యవసాయాన్ని వ్యాపారంగా భావించి ప్రణాళికాబద్ధంగా చేసుకుంటే మంచి లాభాలు పొందవచ్చని మాజీ ఎమ్మెల్యే కె విజయమ్మ పేర్కొన్నారు. శనివారం బద్వేలులోని ఎస్‌బీవీఆర్ కళాశాల ఆడిటోరియంలో శ్రీ బిజివేముల వీరారెడ్డి వ్యవసాయ కళాశాల మొదటి వార్షికోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ గిడ్డారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది నుంచి మండలానికి ఒక గ్రామాన్ని దత్తత తీసుకని తమ కళాశాల విద్యార్థులతో పరిశీలన చేయించి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. మరో ముఖ్య అతిథి ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ డాక్టరు టి రమేష్‌బాబు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించటమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమన్నారు. రైతులకు ప్రభుత్వ పరంగా ఎలాంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. కేవీపీ శాస్త్రవేత్త అంకయ్య మాట్లాడుతూ పుట్టగొడుగుల పెంపకం గరించి రైతులకు శిక్షణ ఇస్తామన్నారు. కళాశాల కార్యదర్శి కె రితేష్ కమార్‌రెడ్డి మాట్లాడుతూ రైతలకు సేవలందించేందకు బీవీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్‌బీవీఆర్ ప్రజామిత్రమండలిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. రైతు సదస్సులో భాగంగా వివిధ ప్రైవేట్ కంపెనీలు, రైతలు సులభంగా ఎలాంటి వ్యవసాయ పద్ధతులు అవలంబించాలన్న అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. నూతన వ్యవసాయ పరికరాలు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు. కడప కేవీకే వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌లో చిరుధ్యాన్యాల ప్రాముఖ్యతను గరించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు కె రాజారెడ్డి, బీవీఆర్ విద్యాసంస్థల ప్రతినిధులు కె.రూపక్‌కుమార్‌రెడ్డి, కె లీలాకైవల్య, టీసీఎం నాయుడు, డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టరు బి రామలక్ష్మీరెడ్డి, బసవయ్య, వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టరు జి కరణసాగర్, డా, సునీల్‌కమార్, శ్రీనివాసులు, వీరయ్య, రవికుమార్, స్వర్ణలత, ఏవో సధాకర్‌రెడ్డి, రైతులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కె విజయమ్మ

పోటీలకు సిద్ధమైన యోవేవి ఖోఖో జట్టు

యోవేవి (కడప), న్యూస్‌టుడే: అంతర విశ్వ విద్యాలయం ఖోఖో పోటీలకు యోగి వేమన విశ్వవిద్యాలయం నుంచి శనివారం జట్టును ఎంపిక చేసినట్లు యోవేవి క్రీడా బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామసుబ్బారెడ్డి ప్రకటనలో తెలపారు. ఈ పోటీలు జనవరి 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మైసూరు విశ్వవిద్యాలయంలో జరుగుతాయన్నారు. ఎంపికలో మొత్తం యోవేవి పరిధిలోని ఎనిమిది కళాశాలల నుంచి 31 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. యోవేవి జట్టుకు ఎంపికైన 12 మంది క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నరసింహయాదవ్, కాశీవిశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎంపికైన ఖోఖో జట్టుతో యోవేవి అధికారులు

కాంపన్సేటరీ క్యాజువల్ లీవ్ మంజూరు చేయాలి

కడప విద్య, న్యూస్‌టుడే: జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా జనవరి 7వ తేదీ ఆదివారం రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు పనిదినంగా ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండి విశ్వనాథరెడ్డి, మోపూరి వెంకట శివారెడ్డి, రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్, జిల్లా గౌరవాధ్యక్షుడు శ్రీనివాసులు ప్రకటనలో పేర్కొన్నారు. 1958 మార్చి 1వ తేదీ నాటి ప్రభుత్వ మెమో సంఖ్య 1312 ప్రకారం ఆదివారంతో సహా ఏ ప్రభుత్వ సెలవు దినాలలో అయినా పనిచేస్తే పనిచేసిన రోజుకు సరిపడే రోజుల కాంపెన్సేటరీ సెలవు మంజూరు చేస్తూ సీఎల్ మంజూరు చేసే అధికారి ఉత్తర్వులు ఇవ్వాలని తెలిపారు. ఆదివారం పనిచేస్తున్నందున వెంటనే సంబంధిత అధికారులు కాంపెన్సేటరీ సెలవును మంజూరు చేయాలని పేర్కొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 క్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
- ★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 01:30, సా. 06:30, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవి (ఉ. 09:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
- ★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పేదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు : హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: **బ్రేక్ ఫాస్ట్ షో** - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, **ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్)** - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, **ఉ.9.30: గోరు ముద్దలు** - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, **ఉ.9.45: మమ్మీస్ కిచెన్** - చిల్లీ చీజ్ ఫ్రైస్, **ఉ.11.00: బాబాయ్ హోటల్** - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, **ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని** - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, **మ.12.00, రా.8.30: సూపర్ భీమ్** - గేమ్ షో, **మ.1.00, సా.5.30: అతిథి** - మీ ఇంటింటి నేస్తం, **మ.1.30, రా.10.30: ఆహారవీధిలో** - ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.2.00: చోటా షెఫ్** - టమాటో అటుకులు, **మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు** - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, **మ.2.45: పదండి విందుకు** - ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్)** - మిక్స్డ్ వెజ్ సాగూ, **మ.3.30: కారాలు, పొడులు** - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, **రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - వంకాయ బజ్జీ, **రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు)** - బ్రొకోలి సూప్, **రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో** - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ ముక్కై శివాలయం, పాలక్కాడ్, కేరళ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటీయమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

జెమిని: **ఉదయం:** 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10–30 సినిమా: మురారి.

HBO: **ఉదయం:** 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, **మధ్యాహ్నం:** 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, **సాయంత్రం:** 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 ట్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్మర్ఫ్స్: ది గ్రేటర్ గుడ్.

Star Movies: **ఉదయం:** 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హజెల్, 11-08 ప్రెడేటర్.

Sony PIX: **ఉదయం:** 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

మల్లెలో అధిక దిగుబడికి చర్యలు

మల్లె పూలలో నాణ్యమైన దిగుబడి రావాలంటే మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యానశాఖ విశ్రాంత సంయుక్త సంచాలకుడు వేంపల్లి లక్ష్మిరెడ్డి సూచించారు.

కొమ్మ కత్తిరింపులు: పూలు పూసే రెమ్మల (కొమ్మలు)ను ఎక్కువ సంఖ్యలో పొందేందుకు, తద్వారా అధిక పూల దిగుబడి పొందేందుకు కొమ్మల కత్తిరింపులు తప్పక చేయాలి. కత్తిరింపులు చేసే ముందు మల్లె తోటలకు నవంబరు నుంచి నీరు పారించకుండా మొక్కలను నీటిఎద్దడికి గురిచేసి, వాడబెట్టి ఆకులు రాలే విధంగా చేయాలి. లీటరు నీటికి 3 గ్రాముల పెంటాక్లోరిఫినాల్ లేదా 3 గ్రాములు పొటాషియం అయొడైడ్ మొక్కలపై పిచికారి చేస్తే ఆకులు రాలతాయి. జనవరి మొదటి పక్షం నుంచి ఐదేళ్ల వయస్సు లోపు ఉన్న మల్లె తోటల్లో కొమ్మలను భూమి నుంచి రెండు అడుగులు ఉంచి మిగిలిన భాగాన్ని కత్తిరించాలి.



తవ్వకాలు: కొమ్మల కత్తిరింపులు చేసిన తరువాత తేలికపాటి తడినిచ్చి నేల మెత్తబడేలా చేయాలి. భూమి ఆరిన తరువాత మొక్కల చుట్టూ 30 సెం.మీ. వదిలి నేలను 15 సెం.మీ. లోతుకు తవ్వి వారం రోజులు ఎండనివ్వాలి. తేలిక తడి ఇచ్చి తేమ ఆరిన వెంటనే చెట్ల వరుసల మధ్యలో దున్ని కూడా కలుపు పోయేటట్లు చేయవచ్చు. పూలు పూసినప్పటి నుంచి పూల కోతలు ముగింపు వరకు కనీసం నాలుగైదుసార్లు తవ్వకాలు చేయాలి.

ఎరువులు: అవసరాన్ని మించి ఎరువులు ముఖ్యంగా నత్రజని ఎరువులు వేస్తే శాఖీయ పెరుగుదల ఎక్కువై పూల దిగుబడి తగ్గుతుంది. కత్తిరింపులు చేసిన తరువాత చేసే మొదటి తవ్వకం అయ్యాక వారం రోజులకు ఒక్కో చెట్టుకు 10కిలోల పశువులఎరువు, 500 గ్రాములు వేప లేదా ఆముదం పిండి, 200 గ్రాములు అమ్మోనియంసల్ఫేట్, 200 గ్రాములు సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్, 75 గ్రాములు మ్యూరేట్‌ఆఫ్‌పొటాష్ గాడిలో వేసి మట్టితో మూసి వెంటనే నీటి తడివ్వాలి. ఒక దఫా పూసిన పూలను 10 రోజుల వరకు కోయాల్సి ఉంటుంది. ఇలా కోయడం పూర్తయిన తరువాత 10 రోజులు నీరు పారించకుండా కొద్దిగా వాడబెట్టి, తవ్వి చెట్టుకు 100 గ్రాములు సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్, 100గ్రా. అమ్మోనియంసల్ఫేట్, 50 గ్రాములు మ్యూరేట్ ఆఫ్‌పొటాష్ గాడిలో వేసి మట్టితో కప్పి నీరు పారించాలి. ఈ విధంగా పూత దిగుబడి ఆగిపోయే లోపల నాలుగుసార్లు రసాయన ఎరువులు వేయాలి.

- న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

వ్యవసాయ పరిజ్ఞానం-క్విజ్

1. భారతదేశంలో పత్తి పండించే నల్లరేగడి నేలలు ఏ సమూహం క్రిందకు వస్తాయి?
   ఎ) అల్లూవియల్ సమూహం
   బి) లాటరైట్ సమూహం
   సి) చెర్నోజెమ్ సమూహం
   డి) ఏ సమూహం క్రిందకు రావు - ప్రత్యేకమైనవి
2. క్రింద తెల్పిన మొక్కల్లో కొమ్మ కత్తిరింపుల వల్ల వ్యాప్తి లోకి వచ్చేవి ఏవి?
   ఎ) అరటి బి) కనకాంబరం
   సి) ద్రాక్ష - కార్నేషన్
   డి) మామిడి, పనస, సపోట
3. తెలంగాణ ప్రాంతంలో అడ్సాలి చెరకు నాటుకు అనువైన సమయం ఏది?
   ఎ) ఆగష్టు నుండి సెప్టెంబరు వరకు బి) జనవరి నుండి మార్చి వరకు సి) డిసెంబరు నుండి జనవరి వరకు డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు వరకు
4. ప్రతి సంవత్సరం ఆపిల్‌బేర్ చెట్లకు కొమ్మ కత్తిరింపులు ఎప్పుడు చేయాలి?
   ఎ) జనవరి మాసంలో బి) తొలకరి వర్షాలకు ముందు జూన్ లో
   సి) కొమ్మ కత్తిరింపులు చేయరాదు
   డి) ఏప్రిల్ మాసం
5. రబీ లేదా వేసవి పంటగా కృష్ణా - గోదావరి డెల్టా మరియు ఉత్తర కోస్తా ప్రాంతంలో నువ్వులు విత్తుటకు అనువైన సమయం ఏది?
   ఎ) డిసెంబరు రెండవ పక్షం నుండి జనవరి పదిహేను వరకు బి) జనవరి రెండు, మూడు వారాలు సి) జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటి పక్షం వరకు డి) జనవరి - ఫిబ్రవరి
6. కందలో పక్వదశను గుర్తించడం ఎలా?
   ఎ) ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారి నేలపై పడిపోతాయి బి) వేర్లు దుంప నుండి పైకి వస్తాయి
   సి) ప్రక్క కొమ్మలు వస్తాయి
   డి) ఆకులు తెల్లగా మారిపోతాయి
7. ఖరీఫ్‌సీజన్‌లో బూడిద గుమ్మడి విత్తుటకు అనువైనసమయం ఏది?
   ఎ) మే-జూన్ మొదటి వారము
   బి) ఆగష్టు ఆఖరు వారం నుండి సెప్టెంబరు మొదటి వారం వరకు
   సి) జూన్ నుండి ఆగష్టు రెండో వారము వరకు డి) వర్షారంభం నుండి చలి మొదలయ్యే వరకు, జూన్ నుండి అక్టోబరు
8. కార్కోరస్ కాప్సులారిస్ (జెఆర్‌సి-4444, జెఆర్‌సి-321) కార్కోరస్ ఒలిటోరియస్ (జెఆర్‌ఓ-632) అనునవి ఏ పంట రకాలు?
   ఎ) సంకర వరి బి) సంకర పత్తి
   సి) గోగు డి) జనుము

సమాధానాలు:
1) సి 2) సి 3) ఎ 4) డి 5) ఎ 6) ఎ 7) సి 8) డి

-కూర్పు: **గొంటుముక్కల రామయ్య,** కర్నూలు

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి 5, 2018 విజేతలు

1. బి.రోహిత, గుర్రంగూడ, హైదరాబాద్; 2. డి.రామదుర్గ, గుంటూరు; 3. పి.ఎన్.వి.లక్ష్మి, రాజమహేంద్రవరం; 4. లక్ష్మి, ఒంగోలు; 5. ఎన్.భూలక్ష్మి, కొండ్రుపాడు, ఖమ్మం; 6. ఎం.లక్ష్మి, అనంతపురం; 7. ఆర్.ప్రవీణ, చిన్నవాల్తేరు, వైజాగ్; 8. వి.సునీత, విజయవాడ; 9. కె.అరుణ, నెల్లూరు; 10. ఎన్.రోజా, చిన గంట్యాడ, గాజువాక. విజేతల వివరాలు, ఫొటోలు ఈనాడు డాట్‌నెట్‌లో చూడవచ్చు.

జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు

వేంపల్లె, న్యూస్‌టుడే: జాతీయస్థాయి జూనియర్స్, మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు ఎంపికయ్యారు. ట్రిపుల్‌ఐటీలో ఈ-2, ఎంఎంఈ చదువుతున్న కృష్ణా జిల్లాకు చెందిన నరేంద్ర, ఈ-3 సీఎస్‌ఈ చదువుతున్న శ్రీకాకుళంకు చెందిన పార్వతీశం, ఈ-4 సీఎస్‌ఈ చదువుతున్న అనంతపురానికి చెందిన హరీష్‌కుమార్, ఈ-3 సీఎస్‌ఈ చదువుతున్న చిత్తూరు జిల్లాకు చెందిన శ్రీలక్ష్మి, ట్రిపుల్‌ఐటీ రసాయనశాస్త్ర అధ్యాపకుడు, పవర్ లిఫ్టింగ్ కోచ్ బాలగోవింద్ తివారీ ఎంపికయ్యారు. కృష్ణా జిల్లా జగ్గయ్యపేటలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో వీరు ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 7 నుంచి 12వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్‌లో జరిగే జాతీయస్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీలలో పాల్గొననున్నారు. వీరి ఎంపిక పట్ల డైరెక్టర్ భగవన్నారాయణ, పరిపాలనాధికారి అమరేంద్రకుమార్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



పోటీలకు ఎంపికైన విద్యార్థులతో డైరెక్టర్ భగవన్నారాయణ, కోచ్ బాలగోవింద్ తివారీ

అక్రమ బియ్యం పట్టివేత

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రభుత్వ చౌకదుకాణాల నుంచి అక్రమంగా వెళ్తున్న బియ్యాన్ని రెండో దఫాలో శనివారం జిల్లా పౌరసరఫరాల శాఖాధికారులు స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి కర్నూలు జిల్లాకు చెందిన కొంతమంది వ్యక్తులు చౌక బియ్యాన్ని రవాణా చేస్తుండగా అధికారులు పట్టుకున్నారు. కడప రైల్వే స్టేషన్‌లో సుమారు 23 బస్తాలను ఉంచి రైలు మార్గంలో కర్నూలుకు తరలించేందుకు సిద్ధంగా ఉండగా అందిన సమాచారం మేరకు పౌరసరఫరాలశాఖాధికారి నాగార్జునరెడ్డి నేతృత్వంలోని అధికారుల బృందం దాడులు చేసింది. ఈ విషయాన్ని తెలుసుకున్న అక్రమదారులు బియ్యాన్ని వదిలేసి పరారయ్యారు. స్థానిక రైల్వేపోలీసుల సాయంతో ఆ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.



రైల్వేస్టేషన్‌లో స్వాధీనం చేసుకున్న చౌకబియ్యంతో అధికారులు

చైనా నుంచి పట్టు దిగుమతి నియంత్రణే విజన్-2020 లక్ష్యం

కేంద్ర పట్టుపరిశ్రమ పరిశోధన శిక్షణ కేంద్ర సంచాలకులు డాక్టర్ శివప్రసాద్



మాట్లాడుతున్న సీఎస్‌ఆర్‌టీఐ సంచాలకులు డాక్టరు శివప్రసాద్

రాయచోటిగ్రామీణ, రామాపురం, న్యూస్‌టుడే: చైనా నుంచి మన దేశంలోకి పట్టు దిగుమతులు లేకుండా చేయడమే విజన్-2020 లక్ష్యమని కేంద్ర పట్టు పరిశ్రమ పరిశోధన శిక్షణకేంద్ర సంచాలకులు (మైసూర్) డాక్టర్ శివప్రసాద్ వెల్లడించారు. శనివారం కడప జిల్లా రాయచోటి పట్టు పరిశోధన కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. చైనా నుంచి మనదేశానికి వచ్చే పట్టు దాదాపు తగ్గిపోందన్నారు. 2020 నాటికి చైనా నుంచి పట్టు దిగుమతిని పూర్తిగా నియంత్రించి మనదేశంలోనే అవసరాలకు తగ్గ ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. మైసూరు శిక్షణ కేంద్రంలోకి 8 రాష్ట్రాలు వస్తాయన్నారు. నూతన పట్టుమొక్కలు కనుగొంటున్నామన్నారు. రాబోయే వేసవిలో ఉష్ణోగ్రతలను తట్టుకునేందుకు అనువైన వంగడాలను తయారు చేస్తున్నామన్నారు. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌ల్లోనూ పట్టుసాగు విస్తీర్ణం పెంచుతున్నట్లు చెప్పారు. ఆ రాష్ట్రాల్లో పట్టు సాగు అధికంగా ఉందని, కశ్మీర్‌లో తక్కువగా ఉందన్నారు. మైసూరులోని కేంద్ర పట్టు పరిశోధన కేంద్రంలో 35 రోజుల పాటు ఏటా 5వేల మంది రైతులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. శిక్షణలో రైతులకు రవాణా భత్యం, భోజనం, బస వసతులను అందిస్తామన్నారు. రైతుల్లో చైతన్యం పెరగడంతో సాగు విస్తీర్ణం గతంకంటే మెరుగ్గా ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సూచన మేరకు మైసూరులో రైతులకు శిక్షణ ఇస్తున్నామని ఆ శిక్షణకు అయ్యే వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందన్నారు. మధ్యప్రదేశ్ చెందిన 1,500 మందికి శిక్షణ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పట్టు సాగు ప్రస్తుతం సులభమైందన్నారు. 15 రోజులు పట్టుపరిశ్రమ శాఖాధికారులే పురుగులను మేసి రైతుకు ఇస్తారని, మిగిలిన 22 రోజుల్లోనే రైతుకు పంటసాగుకు వస్తుందన్నారు. ప్రతినెల రూ.30వేల నుంచి రూ.40వేల ఆదాయం వచ్చే వ్యవసాయరంగంలో ఏదీలేదన్నారు. రైతుల ఆసక్తి మేరకు ఏడాదికి 10 పంటలు తీసుకోవచ్చన్నారు. బైవోల్టెన్ పట్టుగుడ్లతో లాభాలు అధికమన్నారు. వాటిని అన్నిరాష్ట్రాల్లో ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. పట్టుదారం నాణ్యతగా తీసే యంత్రాలు గతంలో అందుబాటులో లేవని, ప్రస్తుతం దేశంలో 33 యూనిట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. గతంలో ఎనిమిది కిలోల పట్టుగూళ్లకు కిలోదారం వచ్చేదని, ప్రస్తుతం నూతనంగా కనిపెట్టిన గుడ్లలతో 6.5కిలోల గూళ్లకు కిలో పట్టుదారం వస్తోందన్నారు. ఏడాదిలో దేశం మొత్తం మీద 23 మెట్రిక్ టన్నులు పట్టు ఉత్పత్తి ఉండగా కర్ణాటకలోనే దాదాపు 15 మెట్రిక్ టన్నులు ఉత్పత్తవుతోందని వివరించారు. పరిశోధనలు ఫలిస్తున్నాయని పట్టుసాగులోనున్న ప్రాంతాల్లో కాకుండా కొత్త ప్రాంతాలు, నూతన రైతులను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. సాంకేతికతను ఇతర ప్రాంతాలకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. చైనా పట్టు ధరను ఇంచుమించుకుగా అందుకున్నామన్నారు. చైనా పట్టు కిలో రూ.4,800 ఉండగా మన పట్టు కిలో రూ.4,500 ధర పలుకుతోందన్నారు. పట్టుతీసే యంత్రాలు ఆంధ్రప్రదేశ్‌లో మదనపల్లి, ధర్మవరం, తాడిపత్రిలో ఉన్నాయని, కుప్పం, హిందూపురంలలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వివరించారు. చంద్రికల్లో గూళ్ల చేతితో వేరుచేయకుండా నేరుగా ప్లాస్టిక్ చంద్రికలను యంత్రంలో వేస్తే నిమిషంలో గూళ్లు వస్తాయన్నారు. చేతితో ఏడు నిమిషాల సమయం పడుతోందన్నారు. ప్రతి రైతు దీనిని కొనుగోలు చేయనవసరంలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.16,500 విలువైన యంత్రాన్ని రూ.10,000లు రాయితీ అందిపోందని మిగతా మొత్తాన్ని రైతు భరించాలని చెప్పారు. గ్రామంలో ఓరైతు కొనుగోలు చేస్తే మిగతా రైతులు వాడుకోవచ్చన్నారు. మైసూరు పరిశోధన కేంద్రంలో 35 ప్రాజెక్టులపై పలు పరిశోధనలు చేపడుతున్నట్లు చెప్పారు. ఒక్కొక్క ప్రాజెక్టు పూర్తికావడానికి మూడేళ్ల సమయం పడుతుందన్నారు. కేంద్ర పట్టుపరిశ్రమకు రాయబారిగా ఉన్న మధ్యప్రదేశ్ అటవీ అధికారి ఆర్.ఆర్ ఓకందార్ సలహా మేరకు మధ్యప్రదేశ్‌లోని అటవీప్రాంత సమీపంలోనే మల్బరీ సాగు చేయించడానికి నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అనంతపురం ప్రాంతీయ పట్టుపరిశ్రమ పరిశోధన కేంద్రం సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎం.ఎ.శాంతన్‌బాబు, రాయచోటి పట్టుపరిశోధన కేంద్రం పరిశోధకుడు ఎ.వేణుగోపాల్, ఎస్‌వో మునియప్ప, ఏఎస్‌వో మోహన్‌బాబు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడిగా రామకోటిరెడ్డి



బాధ్యతలు స్వీకరిస్తున్న రామకోటిరెడ్డి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా రామకోటిరెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రం గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు రామకోటిరెడ్డిని పూలమాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో తాను ఛైర్మన్‌గా పనిచేసిన సమయంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, ఇప్పుడు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకుని అన్ని గ్రంథాలయాలకు పక్కా భవనాలు, డిజిటల్ గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో ఏసీ గదులను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో మరింత మేథోశక్తిని పెంపొందించేందుకు ప్రత్యేక పుస్తకాలను అందిస్తామని, త్వరలోనే పాతరిమ్స్‌లో నూతన గ్రంథాలయాన్ని అన్ని హంగులతో నిర్మిస్తామని చెప్పారు. సభ్యులుగా రామబసిరెడ్డి (రామాపురం), సయ్యద్ హమిద్ బుఖారి (కడప) జి.వెంకటేశ్వర (కోడూరు) ఆర్.రామిరెడ్డి నరసింహారెడ్డి (రాజంపేట) బి.పద్మావతమ్మ (పులివెందుల) జింకా సుబ్రమణ్యం (ప్రొద్దుటూరు) ప్రభుత్వం నియమించింది. అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన రామకోటిరెడ్డిని తెదేపా నాయకులు హరిప్రసాద్, గ్రంథాలయ సిబ్బంది, పలువురు నాయకులు అభినందించారు. కార్యక్రమంలో గ్రంథాలయ పాలక మండలి సభ్యుడు జింకా సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ప్రత్యేక గదులు

కొత్తపేట(రాయచోటి) : జిల్లా గ్రంథాలయాన్ని డిజిటల్ లైబ్రరీగా మారుస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జి.రామకోటిరెడ్డి పేర్కొన్నారు. రాయచోటి పట్టణంలోని కొత్తపేటలో ఉన్న ప్రభుత్వ గ్రంథాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. గ్రంథాలయాలను విజ్ఞాన భాండాగారాలుగా తయారు చేస్తామన్నారు. నిరుద్యోగులకు అవసరమైన అన్ని రకాల పుస్తకాలు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. గ్రూపు-1, 2, 3, 4లకు సిద్ధమయ్యే నిరుద్యోగులకు గ్రంథాలయాలలోనే ప్రత్యేక గదులను కేటాయించే ప్రతిపాదనను పెట్టామన్నారు. జిల్లాలో 56 ప్రభుత్వ గ్రంథాలయాలు ఉండగా సుమారు 30 కార్యాలయాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాలలో నడుస్తున్నాయని చెప్పారు. రాయచోటిలోని రెవెన్యూ కాంప్లెక్స్ పరిధిలో ఏడు సెంట్ల స్థలాన్ని గ్రంథాలయానికి కేటాయించడంతో ప్రభుత్వం రూ.25 లక్షలు నిధులు కూడా విడుదల చేసిందన్నారు. గ్రంథాలయాలకు వచ్చే పాఠకులు అవసరమైన పుస్తకాలు, గ్రంథాలయాల పనితీరుపై సందర్శకుల పుస్తకాలలో నమోదు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాలకు అధికారుల కొరత ఉందని పొరుగుసేవల సిబ్బంది కోర్టుకెళ్లడంతో శాశ్వత నియామకాలకు జాప్యం జరుగుతోందన్నారు. ప్రభుత్వం తనపై నమ్మకం నుంచి గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పదవిని కట్టబెట్టిందని చిత్తశుద్ధితో సేవలు అందించి పాఠకులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో గ్రంథాలయ అధికారి పి.జయభారత్‌రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు రాంప్రసాద్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, వెంకటసుబ్బయ్యా, దామోదర్, ఎల్.పీరయ్య పాల్గొన్నారు.

సంస్థ ఎదుగుదలకు యూనియన్లు ఎంతో కీలకం

చిన్నచౌకు(కడప), న్యూస్‌టుడే: ఆర్టీసీ అభివృద్ధికి యూనియన్లు ఎంతో కీలకమని ఆర్టీసీ ఈడీ రామారావు అన్నారు. కడప ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ జోనల్ కొత్త కమిటీని ఎన్నుకున్నారు. జోనల్ కార్యదర్శిగా చెన్నారెడ్డి, జోనల్ ఉపాధ్యక్షులు అహమ్మద్‌తో పాటు పలువురిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కడప జిల్లాలో యూనియన్లు చాలా బలోపేతంగా ఉన్నాయని పేర్కొన్నారు. యూనియన్లు ఆర్టీసీ అభివృద్ధికి దోహదపడుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం చెంగల్‌రెడ్డి, డిప్యూటీ సీటీఎం కిశోర్, ఇబ్రహీం, ఎన్ఎంయూ రాష్ట్ర నాయకులు రమణారెడ్డి, శివారెడ్డి, సుధాకర్, నాగమణి, రామిరెడ్డితో పాటు పలువురు ఉన్నారు.



కొత్తగా ఎన్నికైన జోనల్ నాయకులను అభినందిస్తున్న ఈడీ రామారావు

మోటారు వాహనాలతో కాలుష్యం

వల్లూరు, న్యూస్‌టుడే : రోజురోజుకు పెరుగుతున్న పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందకు మోటారు వాహనాల వాడకం తగ్గించి సైకిల్‌ను వినియోగించాలని కడప ఓఎస్డీ(ఆపరేషన్స్) అద్నాన్ నయీం అస్మి అన్నారు. శ్రీకాకుళం నుంచి వచ్చిన సైకిల్ ర్యాలీని శనివారం ఉదయం తోల్లగంగన్నపల్లె సమీపంలోని వేదాస్ పాఠశాల వద్ద జెడా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఓఎస్డీ మాట్లాడుతూ సైకిల్ తొక్కడం వలన శరీరం దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఇంధన వినియోగం తగ్గి విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని రక్షించుకోవచ్చని, దేశ ఆదాయం పెరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుంచే సైకిల్ తొక్కడం అలవాటు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ కార్యదళం కమాండెంటు బి.వి.రామిరెడ్డి విద్యార్థులకు సూచించారు. మోటారు వాహనం వద్దు సైకిల్ ముద్దు అనే నినాదంతో రేపటి పౌరులైన మీరు పెద్దలకు అవగాహన కల్పించాలని ఏఎస్పీ శ్రీనివాసులురెడ్డి అన్నారు. అనంతరం జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఎస్బీ డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, ఆర్టీపీపీ సీఐ హుస్సేనయ్య, విమానాశ్రయ పోలీస్ బాధ్యుడు అశోక్‌రెడ్డి, వల్లూరు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి, పాఠశాల ఛైర్మన్ శివరామిరెడ్డి, కరస్పాండెంటు దిలీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఓఎస్డీ(ఆపరేషన్స్) అద్నాన్ నయీం అస్మి



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్ఠంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్

2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్‌పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ
డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్

3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి. కె. సారస్వత్
బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూధన్
సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ

4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం. ఎస్. స్వామినాథన్

5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలిసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్


6. ప్రతిష్ఠాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ దిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
డి) పై ముగ్గురూ

8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)



ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్

9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివ రావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2

10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%

11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్

12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
ఎ) 10.93% బి) 12.93%
సి) 14.93% డి) 16.93%

13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్థిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు

15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు అయిదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య

16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
సి) కోహిమా డి) గువహటి

17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్ హార్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
ఎ) ముంబయి బి) బెంగళూరు
సి) విశాఖపట్నం డి) హైదరాబాద్

18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
ఎ) 12.73% బి) 16.73%
సి) 20.73% డి) 24.73%

19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
ఎ) దిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) ముంబయి

20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1–డి	6–డి	11–సి	16–ఎ
2–బి	7–డి	12–బి	17–సి
3–ఎ	8–డి	13–సి	18–డి
4–బి	9–బి	14–బి	19–డి
5–బి	10–ఎ	15–సి	20–బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగావాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్ర ప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్టీలకు రూ. 50 వేలు, ఎస్సీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.

All verbs beginning with shall / will are future tense forms.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH

ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows

9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)

Eg: He has taken poison to commit suicide.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?


A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.

A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.



'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).

Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, but he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of no more than 17.

A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

కాలం చెక్కిన జవాన్లు



పరుగు పోటీలో ఉత్సాహంగా ముందుకు దూసుకెళ్తున్న యువత



అడుగు దూరంలోనే ఆగి.. ఆవేదనలో మునిగి



హమ్మయ్యా.. సాధించా: గుండెలపై అమోద ముద్ర

జక్కన చెక్కిన శిల్పాలను మీరు చూసే ఉంటారు.. కానీ కాలం చేతిలో కూడా కఠిన శిలలు కరిగి ముత్యాల్లా మారతాయంటే నమ్ముతారా.. కానీ ఇది అక్షరాలా నిజం.. అదెలాగంటారా..? కడపలో జరుగుతున్న సైనిక నియామక ఎంపికల్లో పాల్గొనే యువతరాన్ని చూస్తే ఎవరైనా ఇది నమ్మాల్సిందే. వేలల్లో మొదలెట్టి వందల్లో గమ్యాన్ని చేరి.. పదుల సంఖ్యలో ఎంపికవుతున్నారు. కాలాన్ని జయించి.. కదనానికి సై అంటూ రంగంలోకి దూకి.. కఠిన పరీక్షలకు తలొగ్గిన వారే ఇక్కడ జవాన్లుగా ఆమోద ముద్ర వేసుకుంటున్నారు.. ఇక్కడి ఎంపిక విధానాన్ని చూస్తే పగవారు కూడా అయ్యో అనాల్సిందే. ఒక్క అడుగు దూరంలో గమ్యాన్ని చేరకున్నా ఇంటిముఖం పట్టాల్సిందే. కాలాన్ని జయించిన వారు.. కఠిన పరీక్షలకు తలొగ్గి నిలిచిన వారు.. సమయం విలువ తెలిసిన వారు ఇక్కడ విజేతలుగా నిలిచి జయహో యువత.. భళిరా నీ ఘనత అనిపించుకుంటున్నారు. శనివారం నాటి ఎంపిక చిత్రాలివి. - చిత్రాలు : శ్రీనివాస పట్నాయక్

దేశ రక్షణలో భాగస్వాములు కావాలి



జిగ్‌జాగ్ వాక్‌లో అభ్యర్థులు



అభ్యర్థుల వివరాలు కంప్యూటర్‌లో నిక్షిప్తం చేస్తున్న ఆర్మీ అధికారులు

- సైనిక నియామక ర్యాలీకి 3,460 మంది హాజరు
- ముగిసిన సోల్జర్ జనరల్ డ్యూటీ విభాగ ఎంపికలు
- వివరాలు వెల్లడించిన స్టెప్ సీఈవో మమత

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: కడప మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 3న ఆరంభమైన సైనిక నియామక ర్యాలీ శనివారం నాటికి 4వ రోజుకు చేరింది. సోల్జర్ జనరల్ డ్యూటీ, సోల్జర్ టెక్నికల్ విభాగాలకు సంబంధించి అభ్యర్థులకు ఎత్తు, బరువు, ఛాతి కొలతలతో పాటు పలు ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షలను ఆర్మీ అధికారులు చేపట్టారు. అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా వైద్య బృందాన్ని ఏర్పాటు చేశారు. సోల్జర్ జనలర్, సోల్జర్ టెక్నికల్ రెండు విభాగాలకు సంబంధించి గుంటూరు జిల్లా అభ్యర్థులు హాజరు కాగా సోల్జర్ టెక్నికల్ విభాగానికి సంబంధించి అనంతపురం జిల్లా అభ్యర్థులు పోటీపడ్డారు. శనివారం జరిగిన ఈ ఎంపికలకు గుంటూరు, అనంతపురం జిల్లాల నుంచి 3,460 మంది హాజరయ్యారు. అయితే ఆన్‌లైన్‌లో 5,214 మంది దరఖాస్తు చేసుకున్నారు. అంటే 1,754 మంది శనివారం జరిగిన ఎంపికలకు గైర్హాజరయ్యారు. హాజరైన 3,460 మందిలో ఎత్తు పరీక్షలో 340 మంది ఫెయిల్ అయ్యారు. 3,120 మంది పరుగుకు అర్హత సాధించడం జరిగింది. మొత్తం మీద సోల్జర్ జనరల్ డ్యూటీ విభాగపు ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షలు శనివారంతో ముగిశాయి. ఎంపికల్లో ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షల్లో ఎంత మంది అర్హత సాధించారనే విషయాన్ని ఆర్మీ అధికారులు వెల్లడించలేదు.

* దేశ రక్షణలో భాగస్వాములు కావడం మనసుకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని స్టెప్ సీఈవో మమత పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ మైదానంలో జరుగుతున్న సైనిక నియామక ర్యాలీలో స్టెప్ సీఈవో మాట్లాడారు. సైనికులంటే ప్రతి ఒక్కరికీ గౌరవం అని.. అలాంటి ఉద్యోగాలను చేయనున్న మీరంతా అదృష్టవంతులని ఆమె అభ్యర్థులను ఉద్దేశించి అన్నారు. ముఖ్యంగా అభ్యర్థులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఆర్మీ ఎంపికలు పూర్తి పారదర్శకంగా జరుగుతాయన్నారు. దళారుల మాటలు నమ్మి మోసపోయిన అభ్యర్థులు పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షల్లో చక్కటి ప్రతిభ కనబరచి రాత, మెడికల్ పరీక్షలకు అర్హత సాధించాలని ఆమె అభ్యర్థులకు సూచించారు. జిల్లా సైనిక సంక్షేమాధికారి డాక్టర్ ఎం.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. కడపలో సైనిక నియామక ర్యాలీ జరిగేలా చూసిన జిల్లా కలెక్టరుకు కడప జిల్లా అభ్యర్థులందరూ కృతజ్ఞతలు తెలిపాలన్నారు. జిల్లా అధికారులంతా కలిసి సైనిక నియామక ర్యాలీ విజయవంతం అయ్యేలా చూస్తున్నారన్నారు. అభ్యర్థులు స్వశక్తిని నమ్ముకుని సైనిక నియామక ర్యాలీలో సత్తాచాటాలన్నారు. 1.6 కిలోమీటర్ల పరుగు, పుల్‌అప్స్, 9 అడుగుల కందకం దూకుట, జిగ్‌జాగ్ వాక్ తదితర పరీక్షలను ఫిజికల్ ఫిట్‌నెస్‌లో ఆర్మీ అధికారులు చేపడుతున్నారన్నారు. సాధన చేసిన వారు ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షల్లో సులువుగా రాణించగలరన్నారు. ఆత్మవిశ్వాసంతో ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షల్లో అభ్యర్థులు సత్తాచాటాలన్నారు.

నేడు 5 జిల్లాల అభ్యర్థుల రాక

సోల్జర్ టెక్నికల్ విభాగానికి సంబంధించి ఆదివారం 5 జిల్లాల అభ్యర్థులు కడపకు రానున్నారు. చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన అభ్యర్థులు ఆదివారం పోటీపడుతున్నారు. 5 జిల్లాలకు చెందిన అభ్యర్థులు వస్తుండడంతో సుమారు 5 వేలకు పైగా అభ్యర్థులు ఆదివారం జరిగే ఎంపికలకు హాజరు కావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో వాసవీవ్రతం

కడప సాంస్కృతికం, న్యూస్‌టుడే: అహింసా స్వరూపిణి. పరమ కరుణామూర్తి.. అమితవివేకశాలి శ్రీమత్కన్యకాపరమేశ్వరి వ్రతం శనివారం భక్తిశ్రద్ధలతో సాగింది. కడప అమ్మవారి శాలలో ఉదయం 10గంటలకు వ్రత దీక్ష ఘనంగా ప్రారంభమైంది. ఈసందర్భంగా అమ్మవారికి విశేష అభిషేకం, దివ్యఅలంకృతురాలిని చేశారు. 102 మంది దంపతులు 108 గోత్రికుల వంశవృక్షంతో ప్రత్యేకాలంకరణ నిర్వహించారు. వాసవీ మాలధారణ దీక్షాపరులు అమ్మవారి వ్రతంలో పాల్గొని దీక్షతత్వాన్ని అలవరుచుకున్నారు. దివ్యశోభితురాలైన అమ్మవారి స్వరూపాన్ని దర్శించి భక్తజనం తరించారు. కార్యక్రమం ఆర్యవైశ్యయువజన సంఘం ఆధ్వర్యంలో జరిగింది. సంఘ అధ్యక్షులు నాగరాజ, కార్యదర్శి సుదర్శన్ కార్యవర్గం కార్యక్రమంలో పాల్గొన్నారు.



అలంకరణలో అమ్మవారు...



వ్రత దీక్షలో భక్తులు..

నేడు తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా

గోపవరం, న్యూస్‌టుడే: గోపవరం రెవెన్యూ అధికారుల అవకతవకలపై ఆదివారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఎంపీపీ గోపవరం శిరీష పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం కూడా ఇవ్వడంలేదంటూ ఆమె ఆరోపించారు. అధికారుల తీరుకు నిరసనగా తాను స్వయంగా ఈ ధర్నాలో పాల్గొంటున్నట్లు ఆమె తెలిపారు.

8న మండలస్థాయి పోటీలు

తెల్లపాడు (కలసపాడు) : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 8న ఉదయం 10 గంటలకు విద్యార్థులకు మండలస్థాయి పోటీలు నిర్వహిస్తామని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పి.రామకృష్ణారెడ్డి తెలిపారు. 'పర్యావరణ పరిరక్షణ'పై వ్యాసరచన, సమాజసేవపై వక్తృత్వ, స్వామి వివేకానందపై చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తారన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు.

బోధనకు ఇబ్బందులు తొలగించాలి

గానుగపెంట (పోరుమామిళ్ల), న్యూస్‌టుడే: గానుగపెంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో ఎదురవుతున్న పదో తరగతి విద్యార్థుల బోధనకు ఇబ్బందులను తొలగించాలని ఎంపీపీ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గానుగపెంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేంద్రను అడిగి పాఠశాలలోని సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత సంవత్సరంలో హిందీ ఉపాధ్యాయుడు బదిలీపై వెళ్లారు. అప్పటి నుంచి హిందీ బోధన లేకపోవటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డీఈవో హిందీ ఉపాధ్యాయుడ్ని వెంటనే నియమిస్తామని హామీ ఇచ్చారని ఎంపీపీ తెలిపారు.

ఎర్రచందనాన్ని రక్షిద్దాం

టేకూరుపేట (పోరుమామిళ్ల): ఎర్రచందనం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టాస్క్‌ఫోర్సు డిప్యూటీ రేంజర్ దుర్గారాంప్రసాదు, టేకూరుపేట సర్పంచి నగిరి భైరవప్రసాదు తెలిపారు. మండలంలోని టేకూరుపేట గ్రామంలో ఎర్రచందనం అక్రమ రవాణ నిరోధక కార్యదళం ఐజీ కాంతారావు ఆదేశాల మేరకు అవగాహన సదస్సు నిర్వహించారు. అధికారులు శ్రీనివాసరావు, పాపారావు, సుబ్రమణ్యం, రమేష్, అటవీ క్షేత్రస్థాయి అధికారి సుబ్బరాయుడు, ఎఫ్‌బీవో వెంకటరమణ, టేకూరుపేట గ్రామస్థులు పాల్గొన్నారు.

అవకాశాలను మెరుగుపరచుకోవాలి

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించేలా యూనిట్లను నెలకొల్పాలని సీఐ పద్మనాభన్ తెలిపారు. పోరుమామిళ్ల పట్టణంలోని గిరినగర్‌కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వర్షిత రూరల్ సొసైటీ మోడలింగ్ కేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కుటుంబ పోషణకు ఇలాంటి యూనిట్లు ఉపయోగపడతాయని వివరించారు. ఆర్థిక ఆసరా లేని మహిళలకు ఉపాధి కల్పించాలని ఆయన నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పెద్దఓబన్న, సొసైటీ నిర్వాహకులు చందన, పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు వినతి

పోరుమామిళ్ల: సీపీఎస్ రద్దు చేయాలని సీపీఎస్ మండల శాఖ నాయకులు వీరశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తిరువీధి జయరాములకు శనివారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉపాధ్యాయులు రఘునాథ్‌రాజు, గోపాల్, రమేష్, రామసుబ్బయ్య, విజయ, పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: తెలుగునాడు విద్యార్థి సమాఖ్య ముద్రించిన నూతన సంవత్సర కాలమానిని శనివారం మాజీ ఎమ్మెల్యే కె. విజయమ్మ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగునాడు విద్యార్థి సమాఖ్య విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తుండటం అభినందనీయమన్నారు.

శంఖవరం చిన్నోళ్లు..
క్రీడల్లో చిరుతలు

■ రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో మెరుపులు

■ పతకాల సాధనే లక్ష్యంగా సాధన



ఈ చిత్రంలోని బాలిక శంఖవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో 10 తరగతి చదువుతున్న విద్యార్థిని కె.లక్ష్మీదేవి. ఈమె ఏడాదిగా క్రీడా సాధన చేస్తున్నారు. తొలిసారి 2107లో శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 800 మీటర్ల పరుగుపందెంలో తృతీయస్థానంలో నిలిచారు. కమలాపురం, కవలకుంట్ల, కలసపాడులో జిల్లా, జోనల్, మండల స్థాయి 800 మీటర్ల పరుగుపందెంలో ప్రథమస్థానంలో నిలిచి బంగారు పతకాలు, ప్రశంసాపత్రాలు సాధించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడల పోటీలే లక్ష్యంగా సాధన చేస్తున్నట్లు చెప్పారు.

శంఖవరం (కలసపాడు), న్యూస్‌టుడే : మండలంలోని శంఖవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తున్నారు. జోన్, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో వివిధ విభాగాల్లో పాల్గొని గుర్తింపు పొందుతున్నారు. ఈ పాఠశాల గ్రామానికి దూరంగా తిప్పపై ఉంది. ఇక్కడ 6 నుంచి 10 తరగతి వరకు 163 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాల క్రీడా మైదానం అస్తవ్యస్తంగా ఉంది. క్రీడా సామగ్రి కొరత ఉంది. అయినా వ్యాయామ ఉపాధ్యాయుడు రవిచంద్రుడు, ప్రధానోపాధ్యాయుడు కొండిశెట్టి విద్యార్థులు నిరంతర సాధనతో క్రీడాల్లో రాణించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇక్కడి విద్యార్థులు చాలా మంది మండల, జోనల్, జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడా పోటీల్లో రాణించి పతకాలు, కప్పులు సాధించి పాఠశాలకు వన్నె తెస్తున్నారు.



ఈ చిత్రంలోని విద్యార్థిని శంఖవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్.రామతులసి. ఈమె 9 తరగతి చదువుతున్నారు. రెండేళ్లుగా క్రీడాసాధన చేస్తున్నారు. తొలిసారి 2017లో శ్రీకాకుళం జిల్లా పలాసలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ట్రిపుల్‌జంప్‌లో ద్వితీయస్థానం సాధించారు. రజత పతకం సాధించారు. మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని తృతీయస్థానంలో నిలిచారు. కమలాపురంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచి బంగారు పతకం సాధించారు. తల్లిదండ్రులు పట్టాభిరెడ్డి, దుర్గమ్మ, వ్యాయామ ఉపాధ్యాయుడు క్రీడల్లో బాగా ప్రోత్సహిస్తున్నారని రామతులసి తెలిపారు. చదువుల్లో కూడా రాణిస్తున్నట్లు చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ పోటీలే లక్ష్యంగా సాధన చేస్తున్నాని పేర్కొంది. భవిష్యత్తులో పోలీసుశాఖలో ఎస్సై ఉద్యోగం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.



ఈ చిత్రంలోని బాలుడు శంఖవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో 9 తరగతి చదువుతున్న విద్యార్థి పి.శ్రీను. ఈయన ఏడాదిగా క్రీడా సాధన చేస్తున్నారు. తొలిసారి 2017లో కవలకుంట్లలో నిర్వహించిన బద్వేలు జోనల్, కలసపాడులో మండల స్థాయి 1500 మీటర్ల పరుగుపందెంలో ప్రథమస్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడు. కమలాపురంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయి క్రీడలే లక్ష్యంగా సాధన చేస్తున్నట్లు శ్రీను తెలిపారు.

విద్యార్థుల రాణింపునకు కృషి



విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించేందుకు వ్యాయామ ఉపాధ్యాయుడు రవిచంద్రుడుతో పాటు ఉపాధ్యాయులు ప్రత్యేక సహకారం అందిస్తున్నారు. క్రీడా సామగ్రి కొరత, సరైన క్రీడా మైదానం లేకున్నా నిరంతర సాధనతో విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో రాణిస్తూ పాఠశాలకు మంచిపేరు తెస్తున్నారు. జిల్లాధికారులు క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేస్తే విద్యార్థులు అంతర్జాతీయ క్రీడల్లో మెరిసే అవకాశం ఉంది. **- ఎ.కొండాశెట్టి, ప్రధానోపాధ్యాయుడు, శంఖవరం**

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా



విద్యార్థులు క్రీడల్లో జాతీయ, అంతర్జాయస్థాయిలో రాణించేలా తీర్చిదిద్దుతున్నాం. పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించారు. భవిష్యత్తులో ఎక్కువ మంది విద్యార్థులు అన్ని స్థాయి క్రీడల్లో రాణించేలా ప్రత్యేక సాధన చేయిస్తున్నా. క్రీడాసామగ్రి కొరత ఉంది. క్రీడా మైదానం సమస్యను జిల్లాధికారులు పరిష్కరించాలి. దూర ప్రాంతాల పోటీలకు వెళ్లేందుకు ఉపాధ్యాయులు కూడా ఆర్థిక సహకారం అందిస్తున్నారు.

- సి.రవిచంద్రుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు, శంఖవరం

సాధించిన విజయాలు

◆ 2017లో శ్రీకాకుళంలోని పలాసలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థినులు ఎన్.రామతులసి ట్రిపుల్‌జంప్‌లో ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం సాధించారు. ఎ.కవిత షాట్‌పుట్, కె.లక్ష్మిదేవి 800 మీటర్ల పరుగుపందెంలో తృతీయస్థానంలో నిలిచారు.

◆ కమలాపురంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ఎ.కవిత షాట్‌పుట్, ఎన్.రామతులసి ట్రిబుల్‌జంప్‌లో ప్రథమస్థానంలో నిలిచారు. ఎ.లక్ష్మిదేవి 800 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయస్థానంలో నిలిచింది. ఎన్.రామతులసి మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి ట్రిటుల్‌జంప్ పోటీల్లో తృతీయస్థానంలో నిలిచారు.

◆ కవలకుంట్లలో జరిగిన బద్వేలు జోనల్‌స్థాయి పోటీల్లో పి.శ్రీను 1500 మీటర్ల పరుగు, కె.కవిత షాట్‌పుట్‌లో ప్రథమస్థానంలో నిలిచారు. బి.హిమజ 400 మీటర్లు, పి.వెంకటసుబ్బయ్య 1500 మీటర్ల పరుగుపందెంలో ద్వితీయస్థానంలో నిలిచారు. జ్యోతి నరసింహ ట్రిబుల్‌జంప్, పి.జయంతి 200 మీటర్ల పరుగుపందెంలో తృతీయస్థానంలో నిలిచారు. బాలికల విభాగంలో షటిల్‌లో సింగిల్, డబుల్స్‌లో ద్వితీయస్థానంలో నిలిచారు.

◆ 2016లో పోరుమామిళ్లలో జరిగిన జోనల్ క్రీడల్లో షటిల్‌లో ద్వితీయస్థానంలో నిలిచారు. విద్యార్థిని ఎ.జ్యోతి షాట్‌పుట్‌లో ప్రథమ, ఎ.నవీన్ జావలిన్‌త్రోలో ద్వితీయ, ఎ.లక్ష్మీదేవి 400 మీటర్ల పరుగుపందెంలో తృతీయస్థానంలో నిలిచారు. జోనల్‌స్థాయి పైకా క్రీడల్లో ఇ.కవిత షాట్‌పుట్‌లో ప్రథమ, చెన్నారెడ్డిపల్లెలో మండల స్థాయి పైకాలో ఎ.జ్యోతి షాట్‌పుట్‌లో ప్రథమ, ఎ.లక్ష్మిదేవి 400 మీటర్ల పరుగుపందెంలో తృతీయస్థానంలో నిలిచారు.

◆ 2014, 2015, 2016లో కడపలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థులు ఎస్.మహబూబ్‌బాష, ఎ.జ్యోతి పాల్గొన్నారు.

◆ 2015లో బద్వేలులో జోనల్‌స్థాయి క్రీడల్లో విద్యార్థినులు బి.గౌతమి, ఎస్.రాధ బాల్‌బ్యాడ్మింటన్‌లో ద్వితీయ, ఎస్.మహబూబ్ బాషా డిస్కస్‌త్రోలో ప్రథమ, ఎ.నవీన్ జావలిన్‌త్రోలో తృతీయస్థానంలో నిలిచారు. చెన్నారెడ్డిపల్లెలో మండలస్థాయి పైకా క్రీడల్లో ఎస్.మహబూబ్‌బాషా ద్వితీయస్థానంలో నిలిచారు.



క్రీడాకారులతో ప్రధానోపాధ్యాయుడు కొండిశెట్టి, ఉపాధ్యాయులు



త్రోబాల్‌లో తలపడిన విద్యార్థులు

బద్వేలులో మార్కెట్ ధరలు
(నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
టమోటాలు	10
పచ్చిమిరప	32
బెండకాయలు	24
కాకరకాయలు	36
మటిక్కాయలు	30
క్యాబేజీ	30
క్యారెట్	50
దొండకాయలు	30
చిక్కుడు	40
ఉర్లగడ్డ	30
బీరకాయలు	32
ఉల్లిపాయలు	50
వంకాయలు	24
బీట్‌రూట్	80
బంగాళదుంప	20
క్యాలీఫ్లవర్	50
అల్లం	50
కాకరకాయలు	32

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	400
చికెన్	120
100 గుడ్లు	400
డజను గుడ్లు	52
చేపలు	100

తెరపై ఈనాడు

శేఖర్ : ఒక్క క్షణం
కేజీఎన్ :హలో
నౌషాద్ : ఎంసీఏ(మిడిల్ క్లాస్‌అబ్బాయి)
పోరుమామిళ్ళ : శ్రీదేశాయి : ఎంసీఏ,
వెంకటేశ్వరా : హలో

ఎమ్మెల్సీ పర్యటన

చెన్నారెడ్డిపల్లె (కలసపాడు), న్యూస్‌టుడే : మండలంలోని చెన్నారెడ్డిపల్లెలో శనివారం ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కొద్దిరోజుల క్రితం రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆర్టీసీ కండెక్టరు కె.స్వామినాథాన్ని పరామర్శించారు. అదేవిధంగా ఇటీవల మృతి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఒ.జాకోబ్ కుటుంబాన్ని పరామర్శించారు. స్థానికులు కొంతమంది తమ పింఛన్లను అధికారులు తొలగించారని ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను జిల్లాధికారుల దృష్టికి తీసుకెళతానని ఆయన చెప్పారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు ఎం.రామసుబ్బారెడ్డి, మురళి, బ్రహ్మయ్య, కె.రామసుబ్బారెడ్డి, శ్రీరాములురెడ్డి, బ్రహ్మయ్య, ఎం.రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: బద్వేలులోని వెలుగు పాఠశాల వెనుక వైపున గుడిసెలు కాలిపోయిన బాధితులను శనివారం యోవేవి పాలకమండలి సభ్యురాలు ఎన్డీ విజయజ్యోతి పరామర్శించారు. ప్రభుత్వం తరపున తమకు న్యాయం జరిగేలా చూడాలని బాధితులు ఆమెను కోరారు. ఆమె కలెక్టర్‌ను కలిసేందుకు కడపకు వెళ్లారు విలేకరులతో మాట్లాడుతూ అగ్నిప్రమాద బాధితుల విషయంపై కలెక్టర్‌తో మాట్లాడినట్లు చెప్పారు. స్థానికుల్లో అర్హులైన వారికి తప్పకుండా న్యాయం చేస్తామని ఇంటిపట్టాతోపాటు, పక్కా గృహం కూడా మంజూరు చేయిస్తానని కలెక్టర్ తనకు చెప్పినట్లు ఆమె పేర్కొన్నారు. నాయకులు ఆర్‌ఎస్ నాయుడు, పాల్గొన్నారు.

పల్లె కబురు

బద్వేలు గ్రామీణ: ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులను రాత్రి చదువు పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని వాటి యాజమాన్యాలపై జిల్లా విద్యాశాఖాధికారి చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం చిన్ని తెలిపారు. రాత్రి చదువుకు రాని విద్యార్థులను యాజమాన్యం ఇబ్బంది పెడుతన్నారని, పేర్కొన్నారు.

మహిళలు స్వయం ఉపాధితో రాణించాలి

కలసపాడు : మహిళ నిరుద్యోగులు కుట్టు శిక్షణ ద్వారా వృత్తి నైపుణ్యాలను పెంచుకొని స్వయం ఉపాధితో రాణించాలని రెయిన్‌బో ఫౌండేషన్ ప్రతినిధులు వి.వీరరాజు, రాష్ట్ర సమన్వయకర్త కె.లక్ష్మన్‌రాజు తెలిపారు. శనివారం వారు కలసపాడులోని బాస్ స్వచ్ఛందసంస్థ కార్యాలయంలో ఆధ్వర్యంలో మహిళల ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. శిక్షణ పొందుతున్న మహిళలతో పలు అంశాలపై మాట్లాడారు. పలు సూచనలిచ్చారు. సంస్థ అధ్యక్షుడు ఒ.యోహాన్, శిక్షకులు కె.మాణిక్యమ్మ, శైలజ, సమన్వయకర్తలు కె.శేఖర్‌బాబు, వి.తియోతి, మహిళ ప్రతినిధులు రమాదేవి, రాధ పాల్గొన్నారు.

బద్వేలు

కొత్తచెరువులో ఉచిత వైద్యశిబిరం

నందిపల్లె (బద్వేలు గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని కొత్తచెరువు గ్రామంలో జన్మభూమి సందర్భంగా తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా మండల వైద్యాధికారి డాక్టరు చంద్రహాసరెడ్డి రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. చలికాలంలో ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

జన్మభూమి గ్రామసభలు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చూడాలని ఎమ్మెల్యే తిరువీధి జయరాములు తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సర్పంచి హబీబ్ శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఐసీడీఎస్ సీడీపీవో హైమావతి ఆధ్వర్యంలో జడ్పీటీసీ సభ్యురాలు దేశాయి శారదమ్మ గర్భిణులకు సామూహిక సీమంతాలను చేశారు. ఏఐటీయూసీ నాయకులు పిడుగు మస్తాన్ ఆధ్వర్యంలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సమావేశాన్ని అడ్డుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, తహసీల్దారు శేషారామ్‌సింగ్, ఏడీ రెడ్డికుమారి, ఏఈలు నరసింహారెడ్డి, ఆంజనేయప్రసాదు, ఏపీఎం రెడ్డెమ్మ, ఏపీవో శివశంకర్‌రెడ్డి, ఏవో రామాంజనేయులరెడ్డి, సర్పంచి హబీబ్, ఎంపీటీసీ శెట్టెం ప్రతాప్, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

బి.కోడూరు (బద్వేలు గ్రామీణ): ఎంతో అనుభవం, పరిపాలన దక్షత కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన రాష్ట్రానికి గొప్పవరమని ఎమ్మెల్యే టి. జయరాములు తెలిపారు. శనివారం బి.కోడూరు మండలంలోని పాయలకుంటలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ఎంపీపీ బి పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి హరినాథ్, ఎంపీడీవో మల్లన్న, తహసీల్దారు దుగ్గిరెడ్డి, ఏవో చంద్రమోహన్‌రెడ్డి, ఎంఈవో మురళీదేవి, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

బద్వేలు గ్రామీణ: ఎన్టీఆర్ పక్కాగృహాలను సత్వరం నిర్మించుకుంటే బిల్లులు సకాలంలో చెల్లిస్తామని గృహ నిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం బద్వేలు మండలంలోని వీరపల్లె పంచాయతీలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకాధికారి మురహరిరెడ్డి, ఎంపీడీవో వెంకటేష్, తహసీల్దారు మాధవ కృష్ణారెడ్డి, ఉపాధి ఏపీవో జయచంద్ర, వెలుగు ఏపీఎం సుబ్బారెడ్డి, వైద్యాధికారి చంద్రహాసరెడ్డి, ఇతర శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

గోపవరం: రాష్ట్రంలోని రూ. 5 కోట్ల జనాభాకు పారదర్శక పాలనను అందించడమే తెదేపా అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏకైక లక్ష్యమని యోగివేమన విశ్వవిద్యాలయం పాలకమండల సభ్యురాలు, బద్వేలు నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త ఎన్డీ విజయజ్యోతి తెలిపారు. శనివారం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లెలో ఏర్పాటు చేసిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. నోడల్ అధికారి పద్మజ, ఎంపీడీవో ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దారు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల: జన్మభూమి - మాఊరు కార్యక్రమం పురస్కరించుకొని పోరుమామిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రఘురామరాజు ఆధ్వర్యంలో బాలికలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బాలబాలికలకు వివిధ ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బాలికలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. బాలికలు తమ నైపుణ్యాలకు మెరుగులు దిద్ది ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజేతలను ఎంపిక చేశారు.

లింగారెడ్డిపల్లె (కలసపాడు): మండలంలోని లింగారెడ్డిపల్లెలో శనివారం సర్పంచి రంగారెడ్డి అధ్యక్షతన జన్మభూమి మాఊరు గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి శివప్రసాద్, తహసీల్దారు రాజేంద్ర, ఎంపీడీవో బి. మైథిలి, వెలుగు ఏపీఎం గంగార్జున 31 డ్వాక్రా సంఘాలకు రూ. 6.45 లక్షల వడ్డీలేని రుణాలు, 50 మందికి చంద్రన్న బీమా ఉపకార వేతనాలు, 16 మందికి బియ్యం పత్రాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాసులు, ఏవె కృష్ణమూర్తి, ఏఈలు వెంకటరత్నం, ఓబయ్య, ఏపీవో గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బద్వేలు: ప్రతి కుటుంబం మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలిపారు. బద్వేలు పురపాలికలో 15,16వ వార్డులకు సంబంధించి తెలుగుగంగ కాలనీలో శనివారం ఛైర్మన్ పార్థసారధి అధ్యక్షతన జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమానికి ఆమె విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పురపాలిక ఛైర్మన్ పార్థసారధి మాట్లాడుతూ ప్రధాని ఆవాస్ యోజనా పథకం కింద రెండు వేలు ఇళ్లు మంజూరయ్యాయన్నారు. స్థలం లేనివారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర మైనార్టీ ఆర్థికసంస్థ డైరెక్టర్ మహబూబ్‌బాషా మాట్లాడారు. కమిషనర్ శివరామిరెడ్డి, టీపీవో అజయ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి భారతి, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ హేమచంద్ర, పురపాలిక వైస్ ఛైర్మన్ గాజులపల్లె శ్రీదేవి, కౌన్సిలర్లు జిలానిబాషా, వెంకటసుబ్బయ్య, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

గోపవరం: జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని ఎస్.రామాపురంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఎస్.రామాపురం పంచాయతీ పరిధిలోని గ్రామస్థులు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు.

బద్వేలు గ్రామీణ: బద్వేలు మండల జన్మభూమి నోడల్ అధికారికి యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం. విజయకుమార్ శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యారంగ, ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని చెప్పారు. జన్మభూమి కార్యక్రమం ద్వారా విద్యారంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని నోడల్ అధికారికి వినతిపత్రం సమర్పించామని చెప్పారు. సామాజిక భద్రత హరించే కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని తక్షణమే రద్దు చేసి 1980 రివైజ్డ్ పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆర్ రామసుబ్బయ్య, యూటీఎఫ్ నాయకులు శశిధర్, గురుప్రసాద్, పెంచలయ్య, సురేష్‌బాబు, సురేష్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

కాశినాయన: జన్మభూమి మాఊరు కార్యక్రమంలో బాగంగా ఆదివారం ఆరోగ్యం ఆనందం అనే నినాదంపై 5కె రన్ ఉంటుందని ఎంపీడీవో సుజన్‌కుమార్ తెలిపారు.

అట్లూరు: జిల్లాలో వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు పొందిన మండలంలోని సమస్యలను గుర్తించి జిల్లా అధికారుల ముందు ఉంచుతామని మండల ప్రత్యేకాధికారి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. శనివారం అట్లూరు మండలంలోని ముత్తుకూరులో జన్మభూమి మన ఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఐకేపీ ఏపీఎం శివప్రసాదు ముత్తుకూరు పాఠశాలకు తాగునీటిని తోడే మోటారును వితరణ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు శ్యామల, సర్పంచి కుప్పయ్య, తహసీల్దారు రాంభూపాల్‌రెడ్డి, ఎంపీడీవో రెడ్డయ్యానాయుడు తదితరులు పాల్గొన్నారు.


పోరుమామిళ్ల: వినతులు ఇచ్చేందుకు స్థానికుల పోటాపోటీ


పోరుమామిళ్ల: ముగ్గులు వేస్తున్న బాలికలు


బద్వేలు గ్రామీణ: కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్డీ విజయజ్యోతి


పోరుమామిళ్ల: సీమంతాలు చేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు శారదమ్మ, సర్పంచి హబీబ్


కలసపాడు: చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న ప్రత్యేక అధికారి శివప్రసాద్, అధికారులు


బద్వేలు: కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న విజయమ్మ, పార్థసారథి, శివరామిరెడ్డి తదితరులు


అట్లూరు: యంత్రాన్ని వితరణ చేస్తున్న ఏపీఎం శివప్రసాద్


గోపవరం: విద్యార్థికి ఉపకారవేతన పత్రాన్ని అందజేస్తున్న ఎన్డీ విజయజ్యోతి

త్యాగరాజస్వామి ఉత్సవాలు

బద్వేలు.న్యూస్‌టుడే: నాదోపాసన ద్వారా భగవంతుడ్ని తెలుసుకోవచ్చని నిరూపించిన గొప్ప వాగ్గేయకారుడు త్యాగరాజస్వామి అని వేదపండితులు అయిలా వఝల రామకృష్ణశాస్త్రి తెలిపారు. పట్టణంలోని మంగలకాలనీలో శనివారం త్యాగరాజస్వామి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచరత్న కీర్తనల్లో ఎందరో మహానుభావులు.. జగదానందకారక లాంటివి అత్యంత ప్రాచుర్యం పొందాయన్నారు. త్యాగరాజస్వామి ప్రకాశం జిల్లా కంభం మండలం కాకర్ల గ్రామంలోని వైదిక బ్రాహ్మణ కుటుంబంలో రామబ్రహ్మం, సీతమ్మ దంపతులకు 1767లో మే 4వ తేదీన జన్మించారని తెలిపారు. ఆ తరువాత తమిళ రాష్ట్రానికి వలసపోయారన్నారు. త్యాగరాజస్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఊరేగించారు. ఈ వేడుకలలో త్యాగరాజ ఉత్సవ కమిటీ సభ్యులు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై ఫిర్యాదు

కాశినాయన న్యూస్‌టుడే: మద్యం తాగి కార్యాలయ సిబ్బందిని దుర్భాషలాడి కలెక్టర్‌తో దృశ్యమాధ్యమం ద్వారా మాట్లాడుతున్న అధికారులపై చిందులు వేసిన కలసపాడు మండలం మహానందిపల్లెకు చెందిన చెంచిరెడ్డిపై తహసీల్దారు రాతపూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. అధికారులు ఎంత చెప్పిన వినకుండా ఇష్టానుసారం మాట్లాడారని చెప్పారు. ఈ విషయంపై ఎస్.ఐ. వెంకటరమణ వివరణ కోరగా ఫిర్యాదు అందినమాట వాస్తవమేనని , కేసు నమోదు చేస్తామన్నారు.

కొత్తచెరువుకు త్వరలో నీరు

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు మండలంలోని కొత్తచెరువు గ్రామ చెరువుకు త్వరలో నీరందించి బీడు భూములను సాగులోకి తీసుకు రానున్నట్లు ఎమ్మెల్యే జయరాములు తెలిపారు. స్థానిక రాధాకృష్ణ కల్యాణ మంటపంలో శనివారం ఏర్పాటు చేసిన తెదేపా కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గొడుగునూరు కృష్ణ, గోపవరం జడ్పీటీసీ రమణయ్య, తెదేపా బద్వేలు పట్టణ అధ్యక్షులు కొంకుల రాంబాబు, జిల్లా రైతు విభాగం కోశాధికారి వెంకటరమణ, రవి తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు

ఉచితంగా నిత్యావసర వస్తువుల పంపిణీ

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: స్థానిక జ్యోతి మనోస వికాస కేంద్రంలో కృపాయుగం మినిస్ట్రీస్ బ్రదర్ వసంత్‌కుమార్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. శనివారం మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి శింగరయ్య జ్యోతి మనో వికాస కేంద్రాన్ని సందర్శించి దివ్యాంగులను పరామర్శించిన అనంతరం బియ్యం, కందిబేడలు, నూనె తదితర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో కృపాయుగం మినిస్ట్రీస్ సభ్యులు, మనో వికాస కేంద్రం డైరక్టర్ సుధాకర్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు నిత్యావసర వస్తువులను అందజేసిన దాతలు

నేడు విశ్రాంత ఉద్యోగుల అత్యవసర సమావేశం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: స్థానిక పాతబస్టాండ్‌లోని పింఛనుదార్ల భవనంలో విశ్రాంత ఉద్యోగులకు అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్లు గౌరవాధ్యక్షులు పొన్నారి దస్తగిరి, అధ్యక్షులు దేవదానం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆదివారం ఉదయం 10 గంటలకు పింఛనుదార్ల భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి తప్పక హాజరుకావాలని కోరారు.

మైదానాలు నిల్.. క్రీ 'డల్'

● సాధనకు స్థలంలేక నీరుగారుతున్న క్రీడలు

● నత్తనడకన క్రీడా మైదానాల అభివృద్ధి ● నిధులు మంజూరైనా అభివృద్ధిపై నిర్లక్ష్యం



లావనూరు: పాఠశాలలో ఆటలు ఆడుతున్న క్రీడాకారులు

లావనూరు(కొండాపురం), న్యూస్‌టుడే: ప్రభుత్వ బడులను ప్రైవేటు కంటే మిన్నగా తీర్చిదిద్దే దిశగా సర్కారు అడుగులు వేస్తోంది. చదువుతో పాటు క్రీడలు ముఖ్యమేనన్న ఆలోచనతో ప్రభుత్వం చిన్నారులకు ఆటలు చేరువ చేసేందుకు చర్యలు చేపట్టింది. తద్వారా పిల్లలకు మానసికోల్లాసాన్ని ఇవ్వాలని సంకల్పించింది. విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందించేందుకుగాను పాఠశాల మైదానాలను అభివృద్ధితో ఆహ్లాదకర వాతావరణాన్ని అందించాలన్న నిర్ణయంతో ముందడుగు వేసింది. పలు పాఠశాలల్లో విశాలమైన మైదానాలున్నా...అవి పిల్లలు ఆడుకునేందుకు అనువుగా లేని పరిస్థితుల్లో ఉన్నాయి. వ్యాయామ ఉపాధ్యాయులు అరకొర వసతులతోనే విద్యార్థుల్లోని ప్రతిభను తట్టిలేపుతున్న తీరును గుర్తించిన ప్రభుత్వం ఈ పరిస్థితిలో మార్పు తేవాలని నిర్ణయించింది. మైదానాల్లో ప్రత్యేకంగా విద్యార్థులు ఆడుకునేందుకు వీలుగా 'ప్లే ఫీల్డ్స్'ను రూపొందించారు. అందులో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా క్రీడామైదానాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశారు.

మండలంలో మైదానాల అభివృద్ధి పనితీరు...

మండల పరిధిలో 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 3 ప్రాథమికోన్నత పాఠశాలలు, 44 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. వీటిలో పలు పాఠశాలల్లో అరకొరగా క్రీడ మైదానాలు ఉన్నాయి. మరికొన్ని పాఠశాలలు గండికోట జలాశయం పరిధిలో ముంపు జాబితాలో ఉన్నాయి. కొన్ని పాఠశాలల మైదానాలు రాళ్లు రప్పలు, ఎగుడు దిగుడుగా దర్శనమిస్తున్నాయి. ఇక్కడ ఆడుకునే చిన్నారులు ఇబ్బంది పడేవారు. దీంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద క్రీడా మైదానాలను బాగు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. మైదానాల అభివృద్ధికి ఒక్కొక్క పాఠశాలకు రూ.2 లక్షలకు పైగా నిధులు కేటాయించారు. మండల పరిధిలోని బెడుదూరు, కె.సుగుమంచిపల్లె, టి.కోడూరు, కొండాపురం, లావనూరు, తాళ్లప్రొద్దుటూరు ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాలను అభివృద్ధి చేయాలని ఎంపిక చేశారు. వీటిని గుర్తించి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదు. కేవలం ఒక్క లావనూరు పాఠశాలలో మాత్రమే పనులు ప్రారంభించామని అధికారులు చెబుతున్నారు. మిగిలిన పాఠశాలలో ఇప్పటికీ పనులు చేపట్టలేదు. ఫలితంగా చిన్నారులు క్రీడలపట్ల ఆసక్తిని కనబరచలేక పోతున్నారు. మండల పరిధిలోని కొండాపురం, కె.సుగుమంచిపల్లె, తాళ్లప్రొద్దుటూరు పాఠశాలలు గండికోట ప్రాజెక్టు కింద ముంపు జాబితాలో ఉన్నాయి. కనీసం మిగిలిన పాఠశాలల్లోనైనా సంబంధిత అధికారులు స్పందించి ఉపాధిహామీ పథకం కింద మంజూరైన నిధులు వినియోగించి తక్షణం క్రీడా మైదానాలను బాగుచేయాలని క్రీడాకారులు కోరుతున్నారు.



మైదానంలో టెన్నిస్ ఆట ఆడుతున్న విద్యార్థులు

అసంపూర్తి పనులను పూర్తి చేస్తాం..



జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద క్రీడా మైదానాల్లో చేపట్టిన పనులు అసంపూర్తిగా ఉన్న మాట వాస్తవం. అసంపూర్తిగా ఉన్న పనులపై దృష్టిసారించి పూర్తి చేయిస్తాం. క్రీడాకారుల ఇబ్బందులను తొలగిస్తాం. మండలంలో కొన్ని పాఠశాలలు గండికోట ప్రాజెక్టు కింద ముంపు జాబితాలో ఉన్నాయి. చదువుతో పాటు ప్రతి ఒక్కరు క్రీడల పట్ల ఆసక్తి చూపాలి.

- అమర్‌నాథరెడ్డి, ఎంపీడీవో, కొండాపురం.

ప్రణాళిక ప్రకారం చదవాలి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: పరీక్షల్లో విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం చదివితే అధిక మార్కులు సాధించవచ్చని సాధన బ్యాంక్ కోచింగ్ డైరక్టర్ బి.వేంకటేశ్వరరరెడ్డి అన్నారు. శనివారం స్థానిక శ్రీనివాస డిగ్రీ కళాశాల ఆవరణలో వివిధ ఇంటర్మీడియెట్ కళాశాలలకు చెందిన విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. డా.ఎన్.కాళహస్తి, బి.వేంకటేశ్వర రెడ్డి విచ్చేసి విద్యార్థులకు భవిష్యత్ చదువులు, ఉద్యోగ విషయాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణుడు, కరస్పాండెంట్ తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లపట్టీలతో కార్మికుల నిరసన



గేటు ఎదుట నిరసన చేస్తున్న కార్మికులు

ఆర్టీపీపీ(ఎర్రగుంట్ల), న్యూస్‌టుడే: విద్యుత్తు సంస్థల్లో పని చేస్తున్న ఒప్పంద కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని కార్మికసంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆర్టీపీపీ రెండో గేటు వద్ద కార్మిక సంఘాల ఐక్యవేదిక అధ్వర్యంలో శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. కార్మికులు మాట్లాడుతూ.. నల్ల బ్యాడ్జీలతో చేస్తున్న నిరసన 22వ రోజుకు చేరిందని కార్మిక నాయకులు తెలిపారు. ఒప్పంద కార్మికుల న్యాయమైన సమస్యలు ఏళ్ల నుంచి పరిష్కారానికి నోచుకోలేదన్నారు. మూడు వారాల నుంచి వివిధ పద్ధతుల్లో నిరసనలు చేస్తున్నట్టు చెప్పారు. కార్మిక సంఘాల ఐక్యతను యాజమాన్యాలు గుర్తించి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె చేస్తూనే విధులకు హాజరవుతామని వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సాంబశివారెడ్డి, పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, దేవగిరిరెడ్డి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాల జీవోను సవరించాలని వినతి



మంత్రికి సమస్యను విన్నవిస్తున్న కార్మికసంఘాల నాయకులు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: విద్యుత్తు సంస్థలు, సిమెంటు పరిశ్రమల్లో పనిచేస్తున్న ఒప్పంద కార్మికుల కనీస వేతనాల జీవో-11ను సవరించాలని మార్కెటింగ్, గిడ్డింగులశాఖ మంత్రి సి.ఆదినారాణరెడ్డికి కార్మికసంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఆవరణలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి వచ్చిన మంత్రికి రోడ్లు, భవనాల అతిథిగృహంలో అందజేశారు. వారు మాట్లాడుతూ.. జీవో విడుదల చేసి 5 సంవత్సరాలు గడిచినా వేతనాలను సవరిస్తూ నూతన జీవోను విడుదల చేయలేదని తెలిపారు. గతంలో ఒప్పంద కార్మికులకు కనీస వేతనాలు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెంపుదల చేసేవారని వివరించారు. ప్రస్తుతం వేతనాల పెంపుదలపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వారు తెలిపారు. ఒప్పంద కార్మికుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని వేతన సవరణ జీవోపై వెంటనే న్యాయం చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో 21 కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బహిరంగ మల విసర్జనను నిర్మూలిద్దాం

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా బహిరంగ మల విసర్జనను నిర్మూలిద్దామని డీఎస్పీ కె.కృష్ణన్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో బహిరంగ మల విసర్జనపై అవగాహన కార్యక్రమంతో పాటు ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలంటే ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకొని బహిరంగ మల విసర్జనను అరికట్టాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన చేసి అనారోగ్యాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మన ఇల్లు, మన వీధి, మన ఊరు పరిశుభ్రంగా ఉంచుకొని ఉప్పలపాడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదామని తెలిపారు. అనంతరం గ్రామంలో అధికారులు, విద్యార్థులు, ప్రజలు రాజకీయాలకు అతీతంగా పాల్గొని ఇంటింటా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎల్‌సీ ఛైర్మన్ శ్రీనివాసుల్‌రెడ్డి, సీఐ ప్రవీణ్‌కుమార్, పెద్దముడియం ఎస్ఐ హరిప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉప్పలపాడు గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రేషన్‌కార్డు కావాలని అడిగేందుకు వెళితే అడ్డుకున్నారు

కన్నెలూరు(జమ్మలమడుగు), న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి జన్మభూమి గ్రామ సభ చక్కని వేదిక అని అధికారులు, ప్రజాప్రతినిధులు ఉపన్యాసాలు ఇస్తున్నారే తప్ప క్షేత్ర స్థాయిలో పరిస్థితి మరోలా ఉంది. జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని కన్నెలూరు గ్రామంలో శనివారం నిర్వహించిన జన్మభూమి - మా ఊరు గ్రామసభలో అధికారులు తీరే అందుకు నిదర్శనం. సభలో రిమ్స్ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ తాతిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడి వెళ్లిపోయారు. అనంతరం మున్సిపల్ ఛైర్‌పర్సన్ తులసమ్మ మాట్లాడే సమయంలో ఇదే గ్రామానికి చెందిన షాహిద అనే మహిళ తనకు రేషన్‌కార్డు మంజూరు చేయాలని అడిగేందుకు వెళితే... రెవెన్యూ, మున్సిపాలిటీ సిబ్బంది అడ్డుకున్నారు. భర్త కూడా లేడని 20 ఏళ్లుగా కన్నెలూరులోనే ఉంటున్నా కనీసం రేషన్‌కార్డు లేదని విలేకరుల వద్ద వాపోయింది. ఈ విషయాన్ని అడిగేందుకు వెళితే సిబ్బంది అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామంలో చాలా జన్మభూమి గ్రామ సభలు జరిగాయని ఎన్నిమార్లు దరఖాస్తు ఇచ్చినా రేషన్ కార్డు ఇచ్చేవారే లేరని చెప్పారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇస్తామని అందరూ చెబుతున్నారే తప్ప ఎవరికి ఇస్తున్నారని తన బాధను వ్యక్తం చేశారు. గ్రామసభ సందర్భంగా ఆయుర్వేద వైద్యులు వైద్య శిబిరాన్ని నిర్వహించారు.



రేషన్‌కార్డు కోసం వచ్చిన మహిళను పక్కకు తోసేస్తున్న మున్సిపల్ సిబ్బంది

పెద్దపసుపుల పాఠశాలకు ఫిలిం ప్రొజెక్టర్ వితరణ

పెద్దపసుపుల(జమ్మలమడుగు), న్యూస్‌టుడే: మండల పరిధిలోని పెద్దపసుపుల ఆరో వార్డులోని ప్రాథమిక పాఠశాలకు రూ.10 వేల విలువైన ఫిలిం ప్రొజెక్టర్‌ను అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు వై.చంద్రశేఖర్‌రెడ్డి అందజేశారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా ఉప విద్యాశాఖాధికారిణి శ్యామలమ్మ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రొజెక్టర్‌ను ప్రారంభించారు. తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఫిలిం ప్రొజెక్టర్‌తోపాటు సౌండుబాక్సులు అందజేసినట్లు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

జమ్మలమడుగులో మార్కెట్ ధరలు

(నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
టమోటాలు	08
పచ్చిమిరప	25
బెండకాయలు	30
మటిక్కాయలు	35
వంకాయలు	20
బీట్‌రూట్	40
బంగాళదుంప	20
కాకర	30
దొండకాయలు	35
అల్లం	50
చిక్కుడు	30
క్యారెట్	60
ఎర్రగడ్డలు	50
క్యాబేజీ	30
బీరకాయలు	50
బీన్స్	60
ముల్లంగి	30

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	400
చికెన్	200
100 గుడ్లు	380
డజను గుడ్లు	50
చేపలు	100

తెరపై ఈనాడు

సాయిరాం : హలో

టి.పి.ఆర్ : ఒక్క క్షణం

టి.ఎన్.ఆర్ : ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)

ఎర్రగుంట్ల : హేమ: ఎం.సి.ఎ.

వెంకటేశ్వర: 2 కంట్రీస్

జమ్మలమడుగు

నేడు పెద్దదండ్లూరులో జన్మభూమి-మాఊరు కార్యక్రమం

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని పెద్దదండ్లూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల వద్ద గ్రామసభను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నాగరాజు తెలిపారు. గ్రామ సభల్లో ప్రజలకు రేషన్, పింఛన్‌లను పంపణీ చేస్తారని తెలిపారు. లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుంటే అర్హులైన వారికి పంపిణీ చేస్తామన్నారు.

పురపాలికలో మెరుగైన అభివృద్ధి





ఎర్రగుంట్ల : సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆదినారాయణరెడ్డి... జమ్మలమడుగు గ్రామీణ : జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీవో నాగన్న ... జమ్మలమడుగు : జన్మభూమి గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: ఎర్రగుంట్ల పురపాలికగా మార్పు జరిగిన తరువాతనే మెరుగైన అభివృద్ధి జరిగిందని మార్కెటింగ్, గిడ్డంగులశాఖ మంత్రి సి.ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఆవరణలో శనివారం ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడతూ.. జమ్మలమడుగు నియోజకవర్గంలో కలవడంతో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, ఐటీఐ కళాశాలలు వచ్చాయని, నీటి సమస్య తీరిందన్నారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని చెప్పారు. ప్రభుత్వం అందించే సంక్షేమపథకాలు అందకపోతే అధికారులు, ప్రజాప్రతినిధులను నిలదీయాలని సూచించారు. ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నందున రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళుతోందన్నారు. కార్యక్రమంలో పురపాలిక అధ్యక్షుడు హెచ్.ముసలయ్య, కమిషనరు విజయసింహారెడ్డి, తహసీల్దారు బి.మహేశ్వరరెడ్డి, పశువైద్య సహాయ సంచాలకులు రమణారెడ్డి పాల్గొన్నారు.

చిలంకూరు(ఎర్రగుంట్ల) : ప్రభుత్వం పేదలకు అందించే సంక్షేమ పథకాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో శనివారం ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. పేద ప్రజలకు అవగాహన కల్పిస్తే ప్రతి సంక్షేమపథకం సద్వినియోగం చేసుకుంటారని సూచించారు. ఏడాదికి ప్రతి ఒక్కరూ రూ.15 చొప్పున చంద్రన్నబీమా చెల్లిస్తే కుటుంబంలో ఎవరైన ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు, సాధారణ మరణానికి రూ.2 లక్షలు, అంత్యక్రియలకు రూ.5 వేలు అందిస్తారని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు అందాలంటే రేషన్‌కార్డు తప్పకుండా ఉండాలన్నారు. అర్హులైన వారు రేషన్‌కార్డు లేకపోతే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటిస్థలాలు, పింఛన్లు, పక్కాగృహాలు అర్హులైన వారికి రాలేదని కొందరు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం గర్భిణులు, చిన్నారులకు అందించే పౌష్టికాహారాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచి తిమ్మాయమ్మ, ప్రత్యేకాధికారి మధుసూధన్‌రెడ్డి, ఏపీడీ సురేష్, డీఎల్‌పీవో అపూర్వసుందరి, ఎంపీడీవో శివకుమారి, పశువైద్యాధికారి శ్రీధర్‌రెడ్డిపాల్గొన్నారు.

రైతు సంక్షేమాభివృద్ధే చంద్రన్న లక్ష్యం : పీఆర్

తాళ్లప్రొద్దుటూరు(కొండాపురం) : రైతుల సంక్షేమాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ప్రభుత్వ విప్ రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చామలూరు, ఎర్రగుడి, తాళ్లప్రొద్దుటూరు గ్రామ పంచాయతీల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజల కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని వాటిని అర్హత కల్గిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజల చెంతకు పరిపాలన తెచ్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. గ్రామ సభల్లో మండల, గ్రామ స్థాయి అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం చేపట్టిందని సూచించారు.



కొండాపురం : మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ రామసుబ్బారెడ్డి

◆ **అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి పరిహారం.. :** అర్హత కల్గిన ప్రతి ఒక్క నిర్వాసితునికి పరిహారం వస్తుందని ఎవరు ఆందోళన పడవద్దని ప్రభుత్వ విప్ రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. నిర్వాసితుల త్యాగం మరువలేనిదని కోనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం గండికోట మొదటి విడత 14 గ్రామాల నిర్వాసితులకు రూ.479.35 కోట్లు విడుదల చేసి నిర్వాసితులకు వన్‌టైం కింద రూ.6.75 లక్షలు, ఆర్అండ్ఆర్ కోరుకున్న వారికి రూ.3.75 లక్షలు పరిహారం అందించారన్నారు. మిగిలిన 8 గ్రామాల్లో అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి పరిహారం అందిస్తామన్నారు. నిర్వాసితుల పట్ల తెదేపా చిత్తశుద్ధితో ఉందని వివరించారు. నిర్వాసితుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి దేవినేని ఉమామహేశ్వర్‌రావు, ఆర్అండ్ఆర్ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోయామన్నారు. పునరావాస కాలనీలకు మంత్రి ఉమామహేశ్వర్‌రావు, ఆర్అండ్ఆర్ కమిషనర్‌లను తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశానన్నారు. స్థానిక గండికోట నిర్వాసితులు మాట్లాడుతూ.. పునరావాస పరిహారం రూ.10 లక్షలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అనురాధ, సర్పంచి రామసుబ్బారెడ్డి, నారాయణరెడ్డి భాస్కర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకటసుబ్బయ్య, తహసీల్దారు ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీవో అమర్‌నాథరెడ్డితో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



మైలవరం : ఉపకార వేతన పత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీపీ గిరిధర్‌రెడ్డి

పెద్దపసుపుల(జమ్మలమడుగు) : ప్రభుత్వం అందించే పథకాలను అందిపుచ్చుకుని అభివృద్ధి వైపు పరుగులు పెట్టాలని ప్రభుత్వ విప్ రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దముడియం మండలం పెద్దపసుపుల గ్రామంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... గ్రామంలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇళ్ల నిర్మాణాలు, సిమెంటు రోడ్లు, విద్యుత్తు, తాగునీటి సరఫరా, పింఛన్లు, రేషన్ కార్డులు సమకూరుస్తున్నట్లు వివరించారు. గతంలో 92 ఇంకుడు గుంతలు ఏర్పాటు చేశామని, 564 మరుగుదొడ్లు పూర్తయ్యాయని, 93 రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. అర్హులైన వారు ఇంటి స్థలాలు, రేషన్‌కార్డులు, పింఛనుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు జన్మభూమి గ్రామసభ మంచి వేదికని చెప్పారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మెప్మా పీడీ రామ్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో కొండన్న, సీడీపీవో ముంతాజ్‌బేగం, సర్పంచి నాగేశ్వరమ్మ, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు గ్రామీణ : గ్రామ పంచాయతీల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటుచేసి గ్రామాలను పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని ఆర్డీవో నాగన్న పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని శేషారెడ్డిపల్లె, దానవులపాడు గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో అన్ని కుటుంబాల నుంచి చెత్తను, పశువుల పేడను సేకరించి నాణ్యమైన వర్మీకంపోస్టును గ్రామ పంచాయతీల్లో తయారుచేసే విధంగా ప్రభుత్వం వినూత్న పద్ధతికి శ్రీకారం చుట్టిందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామ పంచాయతీలు ఉపయోగించుకోని ఆర్ఎఫ్ఐడీ (రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ డివైస్) పద్ధతి ద్వారా చెత్త సేకరణ కార్యక్రమాన్ని ఆన్‌లైన్ పద్ధతి ద్వారా పర్యవేక్షించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని గ్రామ పంచాయతీల సర్పంచిలు, కమిటీ సభ్యులు, అధికారులు, ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించి సత్ఫలితాలను సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగరాజు, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఈవో చిన్నయ్య, వ్యవసాయాధికారి శివశంకర్‌రెడ్డి, సర్వేయర్ హరి, హౌసింగ్ ఏఈ ఓబులేసు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుధీర్, మండల స్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

మైలవరం : మండల పరిధిలోని తొర్రివేముల, నార్జంపల్లె గ్రామ పంచాయతీల్లో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీపీ గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెదేపా పుట్టిందే పేద ప్రజల కోసమని, వారి కష్టాలను తొలగించి అభివృద్ధి చెందించడమే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుక, ఉపకార వేతనాలు, చంద్రన్న బీమా తదితర పథకాలు పేదలకు వరాలని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు భూపేష్, ప్రత్యేకాధికారి అనిత, ఎంపీడీవో నారాయణరెడ్డి, తహసీల్దార్ షేక్‌మోహిద్దీన్, ఏపీఎం రమణ, ఏపీవో వెంకటసుబ్బయ్య, అధికారులు పాల్గొన్నారు.

విద్యా-వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: ఈ నెల 8, 9, 10 తేదీల్లో జమ్మలమడుగు మండలం గండికోటలో జిల్లాస్థాయి విద్యా-వైజ్ఞానిక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యుడు డేవిడ్‌రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లా నలుమూలల నుంచి ఎస్ఎఫ్ఐ నాయకులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. విద్యారంగంపై ప్రభుత్వం మొండివైఖరికి నిరసనగా భవిష్యత్‌లో జరిగే పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కోరారు.

డివిజన్ కమిటీ ఎన్నిక: విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నూతన డివిజన్ కమిటీని ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు డేవిడ్ రాజ్ చెప్పారు. శనివారం స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ నూతన అధ్యక్షుడిగా అనిల్‌కుమార్, కార్యదర్శిగా వినయ్ కుమార్ ఉపాధ్యక్షులుగా సుమంత్‌రెడ్డి, సుబహాన్‌బాబా, రాజేష్, సురేష్, గురుప్రసాద్, మహేష్‌లతోపాటు సహాయ కార్యదర్శులు, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

ఎస్‌పీఎఫ్ ప్రచార ర్యాలీకి స్వాగతం



ర్యాలీకి స్వాగతం పలుకుతున్న ఎస్సై నరసింహారెడ్డి, ఆర్.ఐ హుస్సేనయ్య

ముద్దనూరు(ఎర్రగుంట్ల), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం(ఎస్‌పీఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార సైకిల్ ర్యాలీ శనివారం ఉదయం ముద్దనూరు చేరుకోవడంతో ఎస్సై నరసింహారెడ్డి, ఆర్టీపీపీ ఎస్‌పీఎఫ్ ఆర్.ఐ హుస్సేనయ్య ఘన స్వాగతం పలికారు. గతనెల 27న శ్రీకాకుళంలో సైకిల్ ర్యాలీ ప్రారంభమైందని ఎస్‌పీఎఫ్ కమాండెంట్ బి.వి రామిరెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజు గంటపాటు సైకిల్ తొక్కితే మధుమేహం, గుండెజబ్బులు, రక్తపోటు తగ్గుతుందన్నారు. ప్రజారోగ్యంపై చైతన్యం తీసుకరావడమే లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో ఓఎస్‌డీ(ఆపరేషన్స్) అద్నన్ నయిం అస్మి, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులరెడ్డి, డీఎస్‌పీ రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలి

చిన్నచౌకు (కడప): కడప జిల్లాలో ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏపీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వర్మ అన్నారు. ఆర్పీపీ ఆధ్వర్యంలో కోటిరెడ్డి కూడలి వద్ద చేస్తున్న దీక్షలు శనివారం 184వ రోజుకు చేరుకున్నాయి. విశాఖపట్నంలో ఉన్న విధంగా కడపలో కూడా ఉక్కు కర్మాగారం నిర్మించాలన్నారు. ఓబయ్య, గోవిందరెడ్డి, జయప్రకాష్, రమణ, మురళీతో పాటు పలువురు ఉన్నారు.

తెరపై ఈనాడు

రవి - హలో, **ప్రతాప్** - 2 కంట్రీస్
రాజా (రహత్) - ప్రాజెక్ట్ **మురళి** - ఒక్క క్షణం,
సుధ-మరణశాసనం, **తాహార్** - సప్తగిరి ఎల్ఎల్బి,
అమీర్ - అడ్వెంచర్ , **రమేష్ :** సారథి, **అప్సర** - జ్యుమంజి **ఎస్ఆర్ సాయిబాబా** - ఎంసీఏ

2018లో నయా పోలీసింగ్

సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల కట్టడి

రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి

కడప నగర పరిధిలోని అన్ని ఠాణాల పరిధిలో గడిచిన 2017లో జరిగిన నేరాల సంఖ్య కాస్త పెరిగాయి. ఎందుకంటే ప్రతి ఒక్క ఫిర్యాదును స్వీకరించి కేసుగా నమోదు చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసుల సంఖ్య పెరిగాయని చెప్పొచ్చు. ముఖ్యంగా చోరీలు బాగా పెరిగాయి. చోరీలతో పాటు రికవరీలు కూడా అదే స్థాయిలో జరగడం విశేషం. విద్యార్థుల ఆత్మహత్యలు పోలీసులను కలవరపెట్టాయి. వీటితో పాటు చిన్నచిన్న ఘర్షణలు ఎక్కువగా జరిగాయి. హత్యలు కలవరం సృష్టించాయి. ముఠా తగాదాలు చోటు చేసుకున్నాయి. 2016లో కన్నా 2017లో నేరాలు పెరిగినట్లు స్వయాన డీజీపీ పేర్కొన్నారు. గత ఏడాదిలో జరిగిన నేరాలన్నీ ఒక ఎత్తయితే కొత్త ఏడాది 2018లో ఈ నేరాలను కట్టడి చేసేందుకు కడప పోలీసు యంత్రాంగం కంకణం కట్టుకుంది. ముఖ్యంగా కొత్త ఏడాది సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం, యువత ఆత్మహత్యలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలను కట్టడి చేసేందుకు నయా పోలీసింగ్‌తో సిద్ధంగా ఉన్నామని బాధ్యులైన అధికారులు చెబుతున్నారు. కొత్త ఏడాదిలో ప్రజలకు ఎలాంటి రక్షణ చర్యలు తీసుకుంటారు.. ఏఏ అంశాలపై దృష్టి పెడతారనే అంశాలపై ఆయా ఠాణాల అధికారుల మాటల్లోనే విందాం.

-కడప నేరవార్తలు, న్యూస్‌టుడే



సాంకేతికతతో ముందడుగు



కొత్త ఏడాదిలో వైట్‌కాలర్ నేరాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాం. మరిన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి చోరీలను తగ్గించేందుకు కృషి చేస్తాం. ముఖ్యంగా కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉదయం, సాయంత్రం వేళల్లో సిబ్బందితో నిఘా పెట్టి మహిళలకు రక్షణ కల్పించే విధంగా కొత్త ప్రణాళికలు రూపొందిస్తాం. చోరీలు జరగకుండా ప్రతి ఒక్కరు ఎల్‌హెచ్ఎంఎస్ వినియోగించుకునే విధంగా చేస్తాం. మరింత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలకు ముకుతాడు వేస్తాం.

- హుసేన్, ఒకటో పట్టణ ఎస్సై, కడప

చరవాణి నంబరు : 9121100511

బెట్టింగ్ జూదంపై ఉక్కుపాదం



2018లో యువతపై ఎక్కువ దృష్టి సారించాం. యువత జల్సాల కోసం చెడు మార్గాల్లో వెళ్తు వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ముఖ్యంగా క్రికెట్ బెట్టింగ్, మట్కా, జూదం, గొలుసు చోరీలు లాంటి కేసుల్లో ఎక్కువగా యువత ఉన్నారు. వారికి అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేస్తాం. మహిళలకు రక్షణ కల్పించేందుకు బ్లూకోల్ట్స్ వ్యవస్థను మరింత కట్టుదిట్టం చేస్తాం. ప్రజలకు 24 గంటల పాటు పోలీసులు అందుబాటులో ఉండే విధంగా, ప్రజల కంటికి పోలీసులు కనిపించే విధంగా కొత్త ఏడాదిలో ప్రణాళికలు ఏర్పాటు చేశాం.

- భాస్కర్‌రెడ్డి, అర్బన్ సీఐ, కడప

చరవాణి : 9121100513

సైబర్ నేరాలపై ప్రచారం



2018లో ముఖ్యంగా సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రత్యేక దృష్టి సారించాం. సైబర్ నేరాలు చాపకింద నీరులా సాగుతున్నాయి. బాధితులు గగ్గోలు పెడుతున్నారు. ఇలాంటి నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తాం. అలానే ప్రతి ఇంటికి ఎల్‌హెచ్ఎంఎస్ ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఉచితంగా కెమెరాలను ఏర్పాటు చేస్తాం. ప్రజల్లో పూర్తి అవగాహన కల్పిస్తాం. కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద బ్లూకోల్ట్స్, రక్షక్ సిబ్బందిచే నిఘా పెంచుతాం. ప్రజలకు ఎల్ల వేళల అందుబాటులో ఉంటాం.

- రామకృష్ణ, చిన్నచౌకు సీఐ, కడప

చరవాణి నంబరు : 9121100520

సాంకేతిక పరిజ్ఞానంతో ముందడుగు



కడప పోలీసు సబ్ డివిజన్ పరిధిలో 2017లో సాంకేతిక పరిజ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. అయితే నేరాలు కూడా బాగా జరిగాయి. ముఖ్యంగా చోరీలు, క్రికెట్ బెట్టింగ్, మట్కా, హత్యలు, తదితర నేరాలు చోటు చేసుకున్నాయి. అన్ని నేరాలను సమర్థంగా ఎదుర్కొన్నాం. ఆకతాయిలు, రౌడీయిజం, లేకుండా చేశాం. వినయకుమార్‌రెడ్డి అనే దొంగను ఎంతో చాకచక్యంతో పట్టుకున్నాం. మట్కా విషయానికొస్తే పెండ్లిమర్రి ఠాణా పరిధిలో సుమారు రూ.25 లక్షలు రికవరీ చేశాం. పలువురు మట్కా బీటర్లను అరెస్టు చేశాం. బ్లూకోల్ట్స్, కమాండ్ కంట్రోల్, రక్షక్, ఎల్‌హెచ్ఎంఎస్ విభాగాలను ప్రారంభించి నేరాలకు తగ్గించాం. సీసీ కెమెరాలను బలోపేతం చేశాం.

■ 2018 కొత్త ఏడాదిలో ఎక్కువగా సైబర్ నేరాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి ఒక్క వీధిలో సీసీ కెమెరాలుండే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. 24 గంటలు పోలీసులు ప్రజలకు కనిపించే విధంగా కృషి చేస్తున్నాం. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఫ్యాక్షన్ గ్రామాల్లో నాకాబందీలు, పికెటింగులు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. ముఖ్యంగా దొంగతనాలు జరగకుండా గట్టి నిఘా ఉంచాం.

- మాసుంబాషా, డీఎస్పీ, కడప

చరవాణి:9121100515

ప్రజా సమస్యలకు పరిష్కారం



కొత్త ఏడాది 2018లో రిమ్స్ పరిధిలో ఉండే ప్రాంతాల్లో పర్యటిస్తాం. అక్కడున్న ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటాం. ముఖ్యంగా తమ పరిధిలో వెనుకబడిన ప్రాంతాలున్నాయి. జూదం, మట్కా లాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పరివర్తన ద్వారా అవగాహన కల్పిస్తాం. నేరాల జోలికి వెళ్తే కలిగే నష్టాలను ప్రజలకు వివరిస్తాం. 24 గంటల పాటు బ్లూకోల్ట్స్ రిమ్స్ పరిధిలో సంచరిస్తుంటాయి.

- పురుషోత్తం రాజు, రిమ్స్ సీఐ, కడప

చరవాణి : 9121100523

సొమ్ము రికవరీపై ప్రత్యేక దృష్టి



2018లో యువత చోరీల్లో పాల్గొనకుండా గట్టి చర్యలు తీసుకుంటాం. చోరీల్లో పోయిన సొమ్మును నయా పైసలతో సహా రికవరీ చేసి బాధితులకు అందే విధంగా కృషి చేస్తాం. క్రికెట్ బెట్టింగ్, మట్కా, జూదం స్థావరాలను గుర్తించి వాటిపై దాడులు చేసి నేరాల సంఖ్యను తగ్గిస్తాం. అంతర్ రాష్ట్ర దొంగలపై ప్రత్యేక నిఘా ఉంచుతాం. మఫ్టీల్లో తిరుగుతూ దొంగలను పట్టుకుంటాం.

- ఈశ్వరరెడ్డి, సీసీఎస్ సీఐ, కడప

చరవాణి: 8328047308

అవగాహనతో అతివలకు భరోసా...



2018లో ముఖ్యంగా మహిళలకు అవగాహన కల్పించేందుకు సిద్ధమయ్యాం. ఎక్కువగా పది, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థినులు ఆకర్షణను ప్రేమ అనుకుని పొరపాటు పడుతున్నారు. దీని వల్ల వారి జీవితాలు నాశనమవుతున్నాయి. అలానే ప్రతి చిన్న విషయానికి ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతోంది. వీటిపై విద్యార్థులకు కళాశాలల వద్ద అవగాహన కార్యక్రమలను నిర్వహించాలని నిర్ణయించుకున్నాం. కొత్త ఏడాదిలో వీటిని అమలు చేస్తాం. ఈవ్‌టీజింగ్, వేధింపులు తదితర వాటిపై అవగాహన కల్పిస్తాం. ఈ మేరకు ప్రణాళికలు రూపొందించాం.

- వాసుదేవన్, మహిళా ఠాణా డీఎస్పీ, కడప

చరవాణి : 9121100535

నేడు 5కే రన్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరి కార్యక్రమాన్ని పురస్కరించుకుని నేడు ఆదివారం నగరంలో 5కే రన్ నిర్వహిస్తున్నట్లు జేసీ-2 శివారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఏడు గంటలకు జరిగే 5కే రన్‌ను రెండు విభాగాలుగా రెండు మార్గాల్లో పయనిస్తారన్నారు. అందులో భాగంగా మున్సిపల్ ప్రధాన పాఠశాల నుంచి నెహ్రూ పార్క్, ఎస్పీ బంగళా, కోటిరెడ్డికూడలి, సాయిబాబా థియేటర్ మీదుగా ఏడురోడ్ల కూడలికి చేరుకుంటుందన్నారు. రెండో విభాగం నగరపాలక ఉన్నత పాఠశాల నుంచి మొదలై కృష్ణా సర్కిల్, గోకుల్ సర్కిల్, ఒకటో పట్టణ పోలీసుస్టేషన్ మీదుగా ఏడురోడ్ల కూడలికి చేరుకుంటుందని ఆసక్తి కల్గిన యువత, వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు విరివిరిగా పాల్గొనాలని ఆయన సూచించారు.

ప్రతిభావంతులకు అవార్డులు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ప్రతి ఏటా జస్టిస్ పీసీ.రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించే అవార్డు కోసం అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ట్రస్టు కన్వీనర్ పాలెం మల్లికార్జునరెడ్డి ప్రకటనలో తెలిపారు. 2018 సంవత్సరానికి గాను ఈ అవార్డును మార్చిలో ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. అవార్డుకు ఎంపికైన వారికి రూ.50 వేల నగదులో పాటు రజత పతకాన్ని బహూకరిస్తామన్నారు. ఈ అవార్డులను న్యాయశాస్త్రం, వైద్యం, ఇంజినీరింగ్, క్రీడలు, సాంస్కృతిక విభాగాలకు చెంది ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన మహిళలు మాత్రమే అర్హులన్నారు. దరఖాస్తులో పూర్తి పేరు, చిరునామా, చదువుకు సంబంధించిన పత్రాలు, తల్లిదండ్రుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలను జతపరచి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల చివరిలోగా పాలెం మల్లికార్జునరెడ్డి, 1/752-1, ద్వారకానగర్, కడప చిరునామాకు ఎంట్రీలను పంపాలన్నారు.

రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా పాకా సురేష్

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: వైకాపా రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన పాకా సురేష్‌ను శనివారం చేనేతల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చేనేతల ఐక్యవేదిక గౌరవాధ్యక్షుడు అవ్వారు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.. చేనేత కుటుంబానికి చెందిన పాకా సురేష్‌కు రాష్ట్ర పదవి లభించడం సంతోషదాయకమన్నారు. ఇతను భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఉన్న చేనేతలకు చేయూతను ఇవ్వాలని ఆయన పాకా సురేష్‌ను కోరారు. గౌరవ సభ్యుడు గోవిందు నాగరాజు, కోకన్వీనరు మురళీకృష్ణ మాట్లాడుతూ చేనేతలకు చేయూతనిచ్చే పార్టీలకు చేనేతలు ఎన్నికల సమయంలో అండగా నిలుస్తారన్నారు. చేనేతలకు అండగా నిలిచేలా కృషి చేయాలని పాకా సురేష్‌ను వారు కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు హరినారాయణ, మల్లికార్జున చేనేత ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో జిల్లా క్రీడా సంఘం

క్రీడల అభివృద్ధికి సహకారం

కడప క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లాలోని క్రీడల అభివృద్ధికి మా వంతు సహకారం అందిస్తామని జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షుడు తోటా కృష్ణ తెలిపారు. శనివారం ఎన్ఆర్ఐ ట్రస్టు భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘం, శాప్ గుర్తింపు మా సంఘానికే ఉందని ఆయన తెలిపారు. జిల్లాలోని క్రీడా సంఘాలలో ఉన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇక నుంచి క్రీడాకారులను, క్రీడా సంఘాలను గందరగోళానికి గురి చేయడం తగదన్నారు. అలాగే మా సంఘం కాలపరిమితి 2019వ సంవత్సరం ఏప్రిల్ వరకు ఉందన్నారు. సమయం ముగిసిన తరువాత ఒలింపిక్ ఎన్నికలకు వెళతామని అన్నారు. అంతేగాకుండా గెలుపోటములతో సంబంధం లేకుండా జిల్లాలోని క్రీడలను అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే సెపక్‌తక్రా క్రీడకు కూడా భారత ఒలింపిక్ సంఘం గుర్తింపు లభించిందన్నారు. తద్వారా జిల్లాలో క్రీడల అభివృద్ధి వేగవంతం చేస్తామన్నారు. ప్రతిభగల క్రీడాకారులను గుర్తించి వారిని జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు. సమావేశంలో ఒంటేరు శ్రీనివాసులు, సునీల్‌కుమార్, నాయబ్‌రసూల్, గోవిందనాగరాజు, జనార్ధన్, విజయభాస్కర్‌రెడ్డి, ప్రసాద్, ప్రతాప్ పాల్గొన్నారు.

మాకు ఉత్వర్వులు అందలేదు

జిల్లా ఒలింపిక్ సంఘం గుర్తింపు విషయమై జిల్లా డీఎస్డీవో కార్యాలయాన్ని సంప్రదించగా మాకు అలాంటి ఉత్తర్వులు ఏవీ అందలేదన్నారు. అంతేగాకుంగా ఇప్పటి వరకు ఇరు సంఘాల్లో ఎవరికి గుర్తింపు ఇచ్చినట్లు మా దృష్టికి రాలేదన్నారు. అలాంటి సమాచారం ఏదైన మా కార్యాలయానికి అందితే పత్రికా సమావేశం ఏర్పాటు చేసి విషయాలను వెల్లడిస్తామన్నారు.

మార్కెట్ ధరలు



కడప రైతు బజారులో కూరగాయల ధరలు (నిన్నటివి).. చికెన్, గుడ్లు, మటన్, చేప ధరలు బయట మార్కెట్‌లో పలికిన ధరలు కూడా అదే రోజువి.

- న్యూస్‌టుడే, కడప వ్యవసాయం

కూర గాయలు	కిలోకు ధర రూపాయల్లో...
టమోటా	06
వంకాయ	14
బెండ	16
మిరప	16
కాకర	20
బీర	16
కాలిఫ్లవర్	34
క్యాబేజి	18
క్యారెట్	50
దొండ	24
బంగాళదుంప	18
ఉల్లిపాయ	44
మటిక	20
దోస	20
సొర	10
చిక్కుడు	20
బీట్‌రూట్	26
బీన్సు	25
ముల్లంగి	18
అల్లం	48



మాంసం ధరలు..

చికెన్ మామూలు	145
చికెన్ స్కిన్‌లెస్	165
గుడ్లు డజను	49
మటన్	480
చేప	80 నుంచి 140

కడప

జన్మభూమి.. మమ: కాంగ్రెస్

కడప గ్రామీణ : జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని అధికారులు మమ అనిపిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నజీర్ అహ్మద్ అన్నారు. శనివారం 25వ డివిజన్ ఆకులవీధిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జన్మభూమి కార్యక్రమాలు తెలుగుదేశం ప్రచారం కోసం నిర్వహిస్తున్నట్లుందని ఆరోపించారు. నాయకులు సత్తార్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


చెమ్ముమియాపేటలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న శ్రీనివాసులురెడ్డి, అధికారులు


సమస్యలు తెలిపేందుకు జన్మభూమికి హాజరైన ప్రజలు

నగరపాలికలో జన్మభూమి-మాఊరు

నగరపాలిక, న్యూస్‌టుడే: కడప నగరంలోని అయిదు వార్డుల్లో శనివారం జన్మభూమి - మాఊరు ఐదో రోజు కార్యక్రమం నగరపాలిక ఆధ్వర్యంలో అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో వార్డుల వారీగా ప్రతిరోజూ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వార్డుల్లోని ప్రజలు ఈ నెల 11వ తేదీ వరకు తమ సమస్యలను అధికారుల దృష్టికి తెస్తే వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. వివిధ రకాల సమస్యలను అధికారులకు తెలియజేశారు. శనివారం 5వ వార్డు అశోక్‌నగర్ ఎంపీపీ పాఠశాలలో, 16వ వార్డు మామిళ్లపల్లె వార్డు కార్యాలయంలో, 25వ వార్డు మున్సిపల్ ప్రాథమిక పాఠశాల 18వ వార్డులో, 35వ వార్డు మున్సిపల్ ఉర్దూ పాఠశాల నకాష్‌లో, 45వ వార్డు జిల్లా పరిషత్ పాఠశాల చెమ్ముమియాపేటలో మొత్తం అయిదు వార్డుల్లో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలు జరిగాయి. వార్డుల్లోని ప్రజలు పెద్ద ఎత్తున తమ సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో నగరపాలక అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నగరంలో నేడు జన్మభూమి

ఆదివారం 7వ వార్డు ప్రాథమిక పాఠశాలలో, 17వ వార్డు తెలుగుగంగ కార్యాలయ మైదానంలో, 26వ వార్డు రామకృష్ణ సమాజం ఎయిడెడ్ పాఠశాల మాసాపేటలో, 18వ వార్డులో, 36వ వార్డు విశ్వభారతి ఎయిడెడ్ పాఠశాల ఇంటర్ నేషనల్ కళ్యాణమండపం ఎదురుగా, 46వ వార్డు సాంఘిక సంక్షేమ వసతిగృహం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నగరపాలక అధికారులు తెలిపారు.

ప్రజా సంక్షేమం కోసమే..

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి ప్రవేశ పెట్టారని అయితే వైకాపా నాయకులు ప్రజలను పక్కదోవపట్టించేందుకు విమర్శిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకుడు దుర్గాప్రసాద్ అన్నారు. నగరంలోని తన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కడప నగరంలో జన్మభూమికి ప్రజల స్పందన లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి తన కుమారుడి కోసం తాంత్రిక పూజలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారని ఆయనకు అంత గత్యంతరం పట్టలేదన్నారు. ప్రజా నాయకుడిగా వెలుగొందుతున్న చంద్రబాబుకు ప్రపంచంలోనే ఒక గుర్తింపు ఉందన్నారు. ముఖ్యమంత్రి త్వరలోనే అర్హులైనందరికీ పక్కా గృహాలు ఇచ్చేందుకు సంకల్పించారని త్వరలోనే సామూహిక గృహ నిర్మాణాలు చేపట్టనున్నారన్నారు. వైకాపా నాయకులకు ప్రభుత్వాన్ని విమర్శించేందుకు ఏ అంశంలేదని ఏరోజుకారోజు అన్నట్లున్నారని ఎద్దేవా చేస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న వైకాపా నాయకులకు రాజకీయ ఆత్మహత్యలు తప్పవన్నారు. సమావేశంలో పలువురు మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరాలు

కడప రిమ్స్, న్యూస్‌టుడే: కడప నగరంలో జరుగుతున్న జన్మభూమి - మా ఊరు కార్యక్రమాల్లో ఆయుష్, యునానీ, హోమియోపతి వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాలు నిర్వహించి వందలాది మంది పేదలకు వైద్యం చేసి మందులు అందించడం జరిగినట్లు వైద్యులు తెలిపారు. శనివారం ఆయుష్, యునానీ ఆధ్వర్యంలో మామిళ్లపల్లెలో, హోమియో వైద్యులు ఇందిరానగర్‌లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వృద్ధులకు, మహిళలకు, చిన్న పిల్లలకు వైద్యం చేసి మందులు అందించినట్లు హోమియో వైద్య కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ సురేంద్రరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆయుష్ వైద్యులు డాక్టర్ సుజనమ్మ, డాక్టర్ నజీమున్నీసా హోమియో వైద్యులు డాక్టర్ అరుణ, డాక్టర్ లక్ష్మీదేవి, డాక్టర్ షాకీర్ హుస్సేన్, వైద్య విద్యార్థులు జోయల్, రవీంద్ర, మమత, రమ్యశ్రీ, నసీముద్దీన్, విజయ తదితరులు పాల్గొన్నారు.




విజేత నిహారిక

నాట్యమయూరి బిరుదు ప్రదానం

కడప విద్య, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని శ్రీలహరి క్లాసికల్ డ్యాన్స్ అకాడమీ ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి కూచిపూడి, భరతనాట్యం, ఫోక్‌డ్యాన్స్, సాంస్కృతిక, నృత్యకళల పోటీలలో కడప భాష్యం విద్యాసంస్థలో నాలుగో తరగతి చదువుతున్న నిహారిక నాట్యమయూరి బిరుదును అందుకుందని పాఠశాల జోనల్ ఇన్‌ఛార్జి రామకృష్ణ, ప్రిన్సిపల్ రాధాకృష్ణ తెలిపారు. తమ విద్యార్థిని నిహారిక పోటీలలో మొదటి బహుమతి సాధించిందన్నారు. శనివారం స్థానిక పాఠశాల ఆవరణలో అభినందన సభ ఏర్పాటు చేసి విజేతను సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖైదీల ఆరోగ్యానికి పెద్దపీట

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కేంద్ర కారాగారంలో ఉన్న ఖైదీల ఆరోగ్యానికి పెద్దపీట వేశామని కేంద్ర కారాగార పర్యవేక్షణాధికారి లక్ష్మీనర్సయ్య అన్నారు. శనివారం నగరంలోని పలు ప్రైవేటు వైద్యశాలల ఆధ్వర్యంలో జైలులో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో కన్ను, ముక్కు, చెవి, ఎముకలు, దంత వైద్యపరీక్షలతో పాటు వివిధ రకాల జబ్బుల వైద్య పరీక్షలు చేపట్టారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. చాలా మంది ఖైదీలు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ.. రెండేళ్ల నుంచి కేంద్ర కారాగారంలో ఎలాంటి వైద్యశిబిరాలను నిర్వహించలేదన్నారు. ఖైదీల సూచన మేరకు నగరంలోని పలు ప్రైవేటు వైద్యశాలలకు చెందిన వైద్యులు ముందుకు వచ్చి వైద్యశిబిరం నిర్వహిస్తామని చెప్పడంతో ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. మంచి స్పందన లభించిందన్నారు. కేంద్ర కారాగారంలో ఉన్న 30 పడకల ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని జబ్బులకు వైద్యం అందచేస్తున్నామని పేర్కొన్నారు. వైద్యశిబిరంలో వైద్యులు శ్రీధర్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్, సురేంద్రబాబు, రెడ్డిప్రసాద్, చంద్రశేఖర్‌రెడ్డి, సుదీంద్రతో పాటు కేంద్రకారాగార వైద్యులు శ్రీనివాసులు, శ్రీదేవి, డిప్యూటీ పర్యవేక్షణాధికారులు వెంకటరాజు, నాయక్‌తో పాటు సిబ్బంది ఉన్నారు.



కమలాపురం

10న విద్యార్థినులకు ముగ్గుల పోటీలు

కమలాపురం, న్యూస్‌టుడే : పట్టణంలోని పీవీఎస్ఆర్ఎం జూనియర్ కళాశాల ఆవరణలో 8 నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థినులకు ఈనెల 10న ఉదయం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థినులు సోమవారం సాయంత్రంలోపు విద్యార్హత పత్రాలతో వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి రూ. 2,016, రూ. 1,516, రూ. 1,016 అందజేస్తామన్నారు.

బకాయిల పరిష్కారానికి మేళా

కమలాపురం, న్యూస్‌టుడే : మొండిబకాయిల పరిష్కారానికి స్థానిక స్టేట్ బ్యాంకులో ఈ నెల 8, 9, 10 తేదీల్లో మేళా నిర్వహిస్తున్నట్లు బ్యాంకు మేనేజర్ గంగరాజు తెలిపారు. బకాయిలు చెల్లించలేని వారికి వడ్డీపై రాయితీ ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు కమలాపురంలో 5కె రన్

కమలాపురం, న్యూస్‌టుడే : స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి ఆదివారం ఉదయం ప్రారంభించే 5కె రన్‌కు మండలంలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత హాజరు కావాలని ఎంఈవో ఇబ్రహీం తెలిపారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా 5కె రన్ నిర్వహిస్తున్నామన్నారు. పంచాయతీ కార్యాలయం నుంచి కడప-తాడిపత్రి ప్రధాన రహదారిలోని మూడురోడ్ల కూడలి వరకు 5కె రన్ ఉంటుందని చెప్పారు.

ఉపకార వేతనాల పంపిణీ

స్పందనకు వందనం





ఈనాడులో ప్రచురితమైన కథనం.. ఉపకార వేతనాలు అందజేస్తున్న ఏపీఎం జగదీశ్వరి



కర్రపై లాగిన విద్యుత్తు తీగలు

కమలాపురం, న్యూస్‌టుడే : స్వయం సహాయ సంఘాల్లోని మహిళల పిల్లలను చదువులో ప్రోత్సహించడానికి అభయహస్తం, ఆమ్ ఆద్మీ యోజనా పథకం ద్వారా ఉపకార వేతనాలు ఇచ్చేవారు. సర్కారు బడుల్లో చదివే 9, 10, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఏడాదికి రూ. 1200 చొప్పున రెండేళ్లు ఉపకారవేతనాలు ఇవ్వాలి. చంద్రన్న బీమా పథకం వచ్చిన తర్వాత ఉపకార వేతనాల పంపిణీని నిలుపుదల చేశారు. పుస్తకాలు, పెన్నులు కొనడానికి ఇబ్బందులు పడేవారు. ప్రతి అవసరానికి తల్లిదండ్రులపై ఆధారపడాల్సి వచ్చేది. సమస్యపై 'ఉపకారమేదీ?' శీర్షికన డిసెంబరు 21న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి వెలుగు అధికారులు స్పందించారు. క్లస్టర పరిధిలోని 7,710 మందికి ఉపకార వేతనాలు మంజూరు చేశారు. మంజూరైన చెక్కులను జన్మభూమి గ్రామసభల్లో ఐకేపీ అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేస్తున్నారు.

కర్రపై తీగలతో ప్రమాదం

సమస్య : ఎల్లారెడ్డిపల్లెలోని ప్రాథమిక పాఠశాలకు వెళ్లే దారిలో కర్రపై విద్యుత్తు తీగలు లాగారు. విద్యార్థులు, గ్రామస్థులు నిత్యం అదే దారిలో తిరుగుతుంటారు. ప్రమాదవశాత్తు తీగలు తెగి కిందపడితే ప్రమాదం ముంచుకొచ్చినట్లే. ప్రమాదం జరగక ముందే విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేయాలి.

- రవి, ఎల్లారెడ్డిపల్లె

సమాధానం : ఎల్లారెడ్డిపల్లె గ్రామ పాఠశాల సమీపంలో స్థానికులు కర్రలు ఏర్పాటు చేసుకుని తీగలు లాక్కున్న విషయం మా దృష్టికి వచ్చింది. స్తంభాలు ఏర్పాటు చేయడానికి అంచనాలు వేసి పంపుతున్నాం. మంజూరైన వెంటనే ఏర్పాటు చేసి సమస్య లేకుండా చూస్తాం.

- వేణుగోపాల్, ఏఈ, విద్యుత్తుశాఖ, కమలాపురం.

తొలగిన పిచ్చిమొక్కలు



పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్న రంపతాడు పంచాయతీ కార్యాలయ పరిసరాలు

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పాలకులు, ఉన్నతాధికారులు పదే పదే చెబుతున్నారు. పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచిస్తున్నారు. అధికారులు ఉంటున్న పరిసరాలు మాత్రం అధ్వానంగా ఉంటున్నాయి. రంపతాడు, ఇసుకపల్లె, నాగాయపల్లె పంచాయతీ కార్యాలయాల పరిసరాలు పిచ్చిమొక్కలతో దర్శనమిచ్చేవి. కార్యాలయానికి వచ్చేవారు అసౌకర్యానికి గురయ్యేవారు. సమస్యపై 'ఇదేనా స్వచ్ఛభారత్' శీర్షికన నవంబరు 19న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు స్పందించారు. రంపతాడు, ఇసుకపల్లె పంచాయతీ కార్యాలయాల ముందున్న పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు.



పిచ్చిమొక్కలు తొలగించడంతో పరిశుభ్రంగా ఇలా..

శ్రీనగర్ కాలనీలో పోలెండ్ దేశస్థులు

కమలాపురం, న్యూస్‌టుడే : వెబ్‌సైట్ కోచ్ సర్ఫింగ్‌లో ద్వారా దేశ, విదేశాలకు చెందిన వారు పేర్లు నమోదు చేసుకున్నారు. మండలంలోని శ్రీనగర్‌కాలనీకి చెందిన తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దివాకర్‌రెడ్డి వెబ్‌సైట్ కోచ్ సర్ఫింగ్‌లో పేరు నమోదు చేసుకున్నారు. ఇలా పేరు నమోదు చేసుకున్న వారు ఒక దేశం నుంచి మరో దేశానికి వెళ్లినప్పుడు అక్కడి సభ్యుల చరవాణికి సమాచారం వెళుతుంది. అతిథులకు వారు ఆశ్రయం కల్పించాలి. పోలెండ్ దేశానికి చెందిన ఆంద్రూ, అలెక్స్‌లు భారతదేశానికి వచ్చారు. పేర్లను నమోదు చేసుకున్నవారిని కలుస్తూ ఇక్కడి పరిస్థితులను, ఆచారాలను తెలుసుకుంటూ వచ్చారు. శనివారం కమలాపురానికి చేరుకుని దివాకర్‌రెడ్డిని కలిశారు. ఇక్కడి పరిస్థితులు, ఆచార వ్యవహారాల గురించి తెలియజేయడంతో వారు ఆనందించారు. ఆదివారం కోల్‌కతకు వెళ్లనున్నట్లు ఆంద్రూ, అలెన్స్ తెలిపారు. నెల రోజులు దేశమంతా తిరుగాలని ఇండియాకు వచ్చినట్లు చెప్పారు.



పోలెండ్ దేశస్థులతో దివాకర్‌రెడ్డి

కమలాపురంలో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
మటిక	26
టమోటా	10
బీన్స్	40
దొండకాయలు	28
క్యారెట్	50
కాలీఫ్లవర్(ఒకటి)	12
కాకరకాయలు	30
పచ్చిమిర్చి	26
వంకాయలు	28
బెండకాయలు	26
ఉర్లగడ్డలు	26
చిక్కుడు	28
బీట్రూట్	40
అల్లం(పాతది)	60
అల్లం(కొత్తది)	50
ముల్లంగి	28
బీరకాయలు	32
అలసంద	28
ఎర్రగడ్డలు	50
మునగకాయలు (నాలుగు)	12
నిమ్మకాయలు (డజను)	10
అనప	30
కరివేపాకు(కట్ట)	10
కొత్తిమీర(కట్ట)	10

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	440
చికెన్	160
చికెన్ స్కిన్‌లెస్	180
నాటుకోడి స్కిన్	350
గుడ్లు(డజను)	60
చేపలు	150

తెరపై ఈనాడు

కమలాపురం :
ప్రదీప్ : ఒక్కక్షణం
చెన్నూరు : కృష్ణ : అదిరింది
కడపలో.. రవి - హలో, **ప్రతాప్ -** 2 కంట్రీస్, **రాజా (రహత్) -** ప్రాజెక్ట్, **మురళి -** ఒక్క క్షణం, **సుధ -** ఆక్సిజన్, **తాహర్ -** సప్తగిరి ఎల్ఎల్‌బి, **అమీర్ -** టైగర్ జిందా హై, **రమేష్ :** ఎంసీఏ, **అప్సర -** రాజుగారి గది-2, **ఎస్ఆర్ సాయిబాబా -** ఎంసీఏ

'జన్మభూమితో ప్రజలకు ఒరిగేదేమీ లేదు'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం, న్యూస్‌టుడే : జన్మభూమి- మా ఊరు కార్యక్రమంతో ప్రజలకు ఒరిగేదేమి లేదని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. శనివారం వైకాపా స్థానిక కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలో 20 వేల మందికి పింఛన్లు, 14వేల బియ్యం పత్రాలు ఇస్తున్నామని ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. లక్షల మంది అర్హులున్నట్లు ప్రజా సాధికార సర్వేలో తేలిందన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులు బియ్యంకార్డులు, పింఛన్లు, పక్కాగృహాలు మంజూరు చేయిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు తిరస్కరించిన నాయకులతో జన్మభూమి సభలు నిర్వహిస్తున్నారని, ఇవేమైనా తెదేపా సమావేశాలా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పులివెందులలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి హాజరై ఓడిపోయిన నాయకులు, రౌడీషీటర్లను పక్కన పెట్టుకుని గ్రామసభ నిర్వహించారని విమర్శించారు. 2016 రబీలో పంటలు సాగు చేసి బీమా ప్రీమియం చెల్లించిన 3150 మంది దరఖాస్తులను చిన్నచిన్న కారణాలతో తిరస్కరించారన్నారు. తప్పులుంటే వెంటనే పంపించి ఉంటే సరిచేసుకునే వారని, బీమా మంజూరు సమయంలో ఇలా చేయడంతో రైతులు ఆందోళనలో పడ్డారన్నారు. సంక్రాంతిలోగా పంట నష్టపోయిన రైతులందరికీ బీమా ఇవ్వకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వైకాపా నాయకులు ప్రసాద్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఎంవీ సుబ్బారెడ్డి, పీవీ కృష్ణారెడ్డి, ఎన్‌సీ పుల్లారెడ్డి, మునిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోనాయపల్లెలో వైద్యశిబిరం



వైద్యసేవలు అందిస్తున్న వైద్యాధికారిణి అర్చన

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే : మండల పరిధిలోని కోనాయపల్లెలో జ్వరాలు ప్రబలినట్లు ఫిర్యాదులు అందడంతో శనివారం పెండ్లిమర్రి పీహెచ్‌సీ ఇన్‌ఛార్జి వైద్యాధికారిణి అర్చన ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. 35 మంది జ్వరపీడితులకు వైద్యసేవలు అందించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. మంచంలో లేవలేని స్థితిలో ఉన్నవారి ఇళ్ల వద్దకే వెళ్లి చికిత్సలు అందించారు. జ్వరపీడితుల నుంచి రక్తనమూనాలు సేకరించి పరీక్షకు పంపారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై స్థానికులకు అవగాహన కల్పించారు.

అదుపు తప్పితే... ప్రమాదం

నిత్యం ఎక్కడో ఒకచోట వాహన ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అందులో ద్విచక్ర వాహన ప్రమాదాలు అధికం. ప్రమాదాల సంఖ్య తగ్గించడానికి రవాణా, పోలీసుశాఖల అధికారులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. అయినా వాహన చోదకుల్లో మార్పురావడం లేదు. నిబంధనలు అతిక్రమిస్తూనే ఉన్నారు. కోరి ప్రమాదాన్ని తెచ్చుకుంటున్నారు. చెన్నూరు సమీపంలో ద్విచక్రవాహనంలో ఐదుగురు ప్రయాణిస్తుండగా 'న్యూస్‌టుడే'కి చిక్కిన చిత్రం.

-న్యూస్‌టుడే, చెన్నూరు



ద్విచక్ర వాహనంపై ప్రమాదకరంగా ఐదుగురు ప్రయాణం

మైదుకూరు

కష్టపడి చదివితే ఉజ్వల భవిత

ఖాజీపేట, న్యూస్‌టుడే : విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నతస్థాయికి చేరుకుంటారని, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని వ్యక్తిత్వ వికాస నిపుణుడు వింప్ డైరెక్టరు విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక టీచర్సు కాలనీలోని రెయిన్‌బో పాఠశాల కరస్పాండెంటు తవ్వా సుధాకర్‌రెడ్డి, డైరెక్టరు ఎస్.సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పదో తరగతి విద్యార్థులకు గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించారు. విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెంపొందుట, ఆత్మవిశ్వాసం, పరీక్షల్లో ఒత్తిడి జయించడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. గణిత ప్రతిభా పరీక్షలో కె.దివ్య దుర్గ(ప్రొద్దుటూరు గౌతం పాఠశాల), రేవంత్ కుమార్ రెడ్డి(శాంతినికేతన్ పాఠశాల, మైదుకూరు), జి.శివసాయి(టీవీఎస్ఎం పాఠశాల మైదుకూరు) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు నగదు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందిచారు. అకడమిక్ డైరెక్టరు టి.లీలావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి పూజలు

ఖాజీపేట, న్యూస్‌టుడే : కోటంగురవాయపల్లెలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలవిరాట్టును పూలతో అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు రంగాచార్యుల ఆధ్వర్యంలో అభిషేకాలు, సహస్రనామార్చన, సుప్రభాతసేవ తదితర పూజలు చేశారు. అన్నమయ్య సంకీర్తనలు ఆలపించారు.

ఆక్రమణలతో... కాల్వలు కనుమరుగు

పెరుగుతున్న రాజకీయ జోక్యం ○ చోద్యం చూస్తున్న యంత్రాంగం





సాయినాథపురంలో ఉర్దూ పాఠశాల వద్ద వంకను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు.. మూలబాటలో కంపచెట్లతో నిండిన కడ్డీలొంక

మైదుకూరు, న్యూస్‌టుడే : భూముల విలువ పెరగడంతో ఆక్రమణలు జోరందుకున్నాయి. కాస్తా ఖాళీజాగా కనిపిస్తే కబ్జా చేస్తున్నారు. చివరికి పంట, మురుగునీటి కాల్వలను, వంకలను సైతం వదలడం లేదు. ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. అక్రమార్కులకు రాజకీయ నాయకులు అండగా నిలుస్తున్నారు. మైదుకూరు పట్టణంలో వంకలు, పంట కాలువల ఆక్రమణ జోరుగా సాగుతోంది. పెరుగుతున్న రాజకీయ జోక్యంతో అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. పట్టణానికి మురుగు కాలువలుగా ఉపయోగపడుతున్న కాల్వలు ఎక్కడికక్కడ మూసుకుపోతున్నాయి. భవిష్యత్తులో మురుగు ప్రవాహానికి ఇబ్బందులేతలెత్తే అవకాశం ఉన్నా పట్టించుకునేవారు కరవయ్యారు. వంకల అభివృద్ధికి నిధులు ఖర్చు చేసేందుకు పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపినా.. సమగ్ర ప్రణాళికను రూపొందించినా అమలుకు నోచుకోక పోవడంతో ఆక్రమణలకు మరింత ఊతమిచ్చినట్లు అయ్యింది. సాయినాథపురంలోని ఉర్దూ పాఠశాల వద్ద ఎర్రచెరువు అలుగువంకను ఆక్రమిస్తూ ఇంటినిర్మాణం చేపట్టారు. శనివారం జరిగిన జన్మభూమి మాఊరు గ్రామసభలో స్థానికులు అధికారుల దృష్టికి తెచ్చారు. గతంలో బద్వేలురోడ్డులో ఉప్పొంకలో రాతిగోడ నిర్మాణం చేస్తుండగా స్థానికులు అందించిన సమాచారంతో అధికారులు ఆక్రమణను అడ్డుకున్నారు. అనకుంట ఇప్పటికే ఆక్రమణకు గురైంది. వంక కుచించుకు పోవడంతో భారీ వర్షాలు నమోదైన సమయంలో బద్వేలు, కడపరోడ్లలోకి నీరు పొంగి ప్రవహించింది. తాజాగా వంకపైనే కొందరు దుకాణాలను ఏర్పాటు చేశారు. గతంలో కేసీకాలువ ఆయకట్టుగా ఉన్న సాయినాథపురంలో పంట కాలువలు ఉండేవి. ఎక్కడికక్కడ ఆక్రమించారు. పాలకవర్గం ఎన్నికైన తర్వాత ఛైర్మన్ రంగసింహ దృష్టికి పంటకాలువల ఆక్రమణ విషయాన్ని స్థానికులు తీసుకొచ్చారు. ఏళ్లు గడుస్తున్నా ఎలాంటి చర్యలు కనిపించలేదు.

అనుమతి తెలిపినా కనిపించని చర్యలు

పట్టణంలో కడ్డీలొంక, ఉప్పొంక, అనకుంట వంకల అభివృద్ధి కోసం రూ.5 లక్షల చొప్పున ఖర్చు చేసేందుకు పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపినా అధికారులు అమలు చేయలేకపోయారు. చేసిన నిర్మాణాలు బుట్టదాఖలైనా ప్రశ్నించే సభ్యులు కరవయ్యారు. ఖాజీపేటలోని పేరారెడ్డికొట్టాలు వద్ద 2015 జూన్7న నిర్వహించిన జన్మభూమి మాఊరు గ్రామ సందర్భంగా తెదేపా నియోజకవర్గ బాధ్యుడు పుట్టా సుధాకర్‌యాదవ్ కోరిక మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పురపాలికకు రూ.5 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వంకల ఆధునికీకరణ కోసం సమగ్ర ప్రణాళికను తయారు చేయించినా తిలోదకాలు పలికారు. రూ.కోటి నిధులతో సిమెంటు రోడ్లు, మురుగు కాలువలు నిర్మించారు. వంకలను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మురుగునీటి ప్రవాహానికి ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. ఆక్రమణలపై కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డిని వివరణ కోరగా ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటామన్నారు. అందిన ఫిర్యాదులను పట్టణ ప్రణాళిక అధికారితో తనిఖీ చేయిస్తాను. ఆక్రమణ జరిగి ఉంటే తొలగించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు దువ్వూరులో 5కె రన్

దువ్వూరు, న్యూస్‌టుడే : దువ్వూరు పోలీస్‌స్టేషన్ నుంచి క్రీస్తురాజపురం జాతీయ రహదారి వరకు ఆదివారం 5కె రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఎ.వి.రమణారెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, తొమ్మిది, పదో తరగతుల విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

రుణాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు

ఖాజీపేట, న్యూస్‌టుడే : ఓ ప్రైవేట్ కంపెనీలకు చెందిన నిర్వాహకులు కొందరు గ్రామాలకు వెళ్లి తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పిస్తామంటూ మహిళలను మోసగించిన సంఘటన ఖాజీపేట మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని బాలానగర్, చెముళ్లపల్లె, కొత్తపేట, పాటిమీద పల్లె తదితర గ్రామాలకు చెందిన మహిళలు ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.2500 వరకు వసూలు చేశారని బాధితులు వాపోయారు. రుణాలు ఇవ్వడంతో పాటు తీసుకున్న మొత్తానికి కుక్కర్లు, ఫ్యాన్లు, ఇంటికి అవసరమైన వస్తువులు ఇస్తామని చెప్పాడంతో తాము డబ్బు చెల్లించినట్లు చెప్పారు. చెప్పిన సమయానికి వస్తువులు ఇవ్వలేదని, అనుమానం వచ్చి అడిగితే సరైన సమాధానం చెప్పడం లేదని వాపోయారు. బాధిత మహిళలు శనివారం పోలీసులను ఆశ్రయించారు. మండల వ్యాప్తంగా సుమారు 200 మంది ఇలా మోసపోయినట్లు తెలిసింది. ఈ విషయమై ఎస్సై హాజివలిని వివరణ కోరగా బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేయాల్సి ఉందన్నారు.



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

వాసవీక్లబ్ మండలశాఖ అధ్యక్షునిగా సుమంత్

మైదుకూరు, న్యూస్‌టుడే : వాసవీక్లబ్ మైదుకూరు మండల శాఖ అధ్యక్షునిగా సూరే సుమంత్ ఎన్నికయ్యారు. ప్రస్తుత అధ్యక్షుడిగా ఉన్న ఉమ్మిడిశెట్టి సతీష్ పదవీకాలం ముగియడంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వాసవీక్లబ్ డిప్యూటీ గవర్నర్ తల్లం సుధాకర్ ఆధ్వర్యంలో ఎంపిక నిర్వహించారు. స్థానిక అమ్మవారిశాలలో నియామక పత్రాలను అందజేశారు. క్లబ్ ప్రధానకార్యదర్శిగా పి.గోపాల్, కోశాధికారిగా కటకం వెంకటసుబ్బయ్యను ఎంపిక చేశారు. ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు నేతిరెడ్డెయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు దొంతు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



నియామక పత్రాలను అందజేస్తున్న ప్రతినిధులు

ఆయకట్టుకు అందని సాగునీరు

చాపాడు, న్యూస్‌టుడే : కేసీకాల్వ చాపాడు ఛానల్ కింద ఆయకట్టుకు సాగునీరు సక్రమంగా అందడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఏటా చాపాడు ఛానల్ ఒకటో నంబరు కాల్వకు డిసెంబరులో సాగునీరు అందుతుంది. ఈసారి వర్షాలు ఆలస్యంగా రావడంతో కాల్వకు నీటి విడుదలలో జాప్యం జరిగింది. ఏటా మాదిరిగానే ఎగువ ప్రాంతంలో పైర్లన్నీ గట్టెక్కాక దిగువకు నీటిని విడుదల చేస్తారు. కాల్వ వెంట అక్రమ గండ్లు, మోటార్లు ఏర్పాటు చేసుకుని కొందరు నీటిని అక్రమంగా వినియోగించుకుంటున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో కాల్వ పూడికతో నిండిపోయింది. ఇదివరకు రెండుసార్లు నాగులపల్లె, ఖాదర్‌పల్లె రైతులు సొంత డబ్బుతో కాల్వలో పూడిక తీయించారు. ప్రొద్దుటూరు మండలం బొజ్జవారిపల్లె, ఉప్పరపల్లె రైతులు కాల్వ వెంట పైపులు ఏర్పాటు చేసి నీటిని అక్రమంగా వినియోగించుకుంటున్నారు. ఫలితంగా సాగునీరు కిందికి రావడంలేదు. ఆలస్యంగా వరినాట్లు వేసిన రైతులు నీటితడులు అందించడానికి అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి దిగువకు నీరందేలా చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. సమస్యపై కేసీకెనాల్ ఇంజినీరు నరసింహారావును వివరణ కోరగా శుక్రవారం మధ్యాహ్నం రాజోలి వద్ద 600 క్యుసెక్కులు నీరు వదిలారని సమస్య ఉండదని చెప్పారు.



ఉప్పరపల్లె వద్ద కాల్వలో పైపులు అమర్చి అక్రమంగా నీటివాడకం



ఖాదర్‌పల్లెవద్ద కాల్వలో ఐదు రోజులుగా కనిపించని సాగునీరు

పల్లె కబుర్లు

డయాంఖాన్‌పల్లె : డయాంఖాన్‌పల్లె నుంచి పత్తూరు వెళ్లే దారంతా చిత్తుకాగితాలతో దర్శనమిస్తుంది. చెత్త నిల్వ చేయడానికి పంచాయతీ అధికారులు కుండీలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్తకుండీలు ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



చెత్తా చెదారంతో దర్శనమిస్తున్న పత్తూరు రహదారి

రావులపల్లె : రావులపల్లె సమీపంలో చెరువు గట్టుపైకి వెళ్లే దారిలో కల్వర్టుకు రక్షణగోడ కరవైంది.. వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు పొలాల వద్దకు వెళ్లాలంటే ఇక్కట్లుకు గురవుతున్నారు. కల్వర్టుకు ఇరువైపులా రక్షణగోడ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు విన్నవిస్తున్నారు.

బెస్తకాలనీ : పత్తూరు సమీపంలోని బెస్తకాలనీలో వీధి దీపాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. దీపాలు మరమ్మతుకు గురై నెలలవుతున్నా కొత్తవి ఏర్పాటు చేయలేదు. పంచాయతీ అధికారులు స్పందించి దీపాలు ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

పూసలకొట్టాలు : గ్రామ శివారు వీధుల్లో కుళాయిలకు బిరడాలు లేక నీరంతా వృథా అవుతోంది. ఫలితంగా తాగునీరు సరిగా అందడంలేదు. పంచాయతీ అధికారులు స్పందించి కుళాయిలకు బిరడాలు అమర్చి నీటి వృథా జరగకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.


-ఖాజీపేట, న్యూస్‌టుడే

మైదుకూరులో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
టమోటాలు	5
పచ్చిమిరప	30
బెండకాయలు	40
మటిక్కాయలు	40
వంకాయలు	40
బీట్‌రూట్	60
బంగాళదుంప	30
కాకర	40
క్యాలీఫ్లవర్	40
అల్లం	60
చిక్కుడు	40
క్యారెట్	60
ఎర్రగడ్డలు	50
క్యాబేజీ	50
మునక్కాయలు	80
బీన్స్	60
దొండ	30
ముల్లంగి	40

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	440
చికెన్	140
100 గుడ్లు	410
డజను	60
చేపలు	100

తెరపై ఈనాడు

విజయ్ : ఎంసీఏ,
భారత్ : ఒక్కక్షణం
ఖాజీపేట :
రాజ్: ఆక్సిజన్

మైదుకూరు

నేడు గుడిపాడులో గ్రామసభ

గుడిపాడు(దువ్వూరు), న్యూస్‌టుడే : మండల పరిధిలోని గుడిపాడు, భీమునిపాడు గ్రామాల్లో ఆదివారం జన్మభూమి- మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎ.వి.రమణారెడ్డి తెలిపారు. ప్రజలు తమ సమస్యను గ్రామసభ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలనీ సూచించారు.

గ్రామసభలతో సమస్యలకు పరిష్కారం


బియ్యంకార్డు అందిస్తున్న వార్డుసభ్యురాలు వెంకటసుబ్బమ్మ, పురపాలిక ఛైర్మన్ రంగసింహ, అధికారులు


చాపాడు : గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దారు


బ్రహ్మంగారిమఠం : పత్రాలను అందజేస్తున్నన పుట్టా సుధాకర్‌యాదవ్, జడ్పీటీసీ సభ్యుడు రామగోవిందరెడ్డి

మైదుకూరు, న్యూస్‌టుడే : జన్మభూమి- మాఊరు గ్రామసభల్లో సమస్యలను పరిష్కరిస్తున్నట్లు పురపాలిక ఛైర్మన్ సి.ఎన్.రంగసింహ అన్నారు. శనివారం పట్టణంలోని 13, 14 వార్డుల్లో వార్డు సభ్యురాళ్లు పాశం వెంకటసుబ్బమ్మ, పందిటి వెంకలక్షుమ్మ అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించేందుకు గ్రామసభలు చక్కటి వేదికలన్నారు. అర్హులకు పింఛన్లు, బియ్యం కార్డులు అందజేస్తోందని, అర్హత ఉండి ఎవర్కికైనా అందకపోతే గ్రామసభలో దరఖాస్తులు అందజేయాలన్నారు. మేధా కళాశాల విద్యార్థినులు బాలికా విద్య, స్త్రీ సంక్షేమం గురించి వివరించారు. పురపాలిక కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, ప్రజారోగ్య అధికారి శ్రీనివాసరెడ్డి, ఉప తహసీల్దారు నజీర్‌అహ్మద్, వైద్యాధికారి మల్లేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరత్నమ్మ, తెదేపా నాయకులు పాశం మారుతి, పి.పెద్దయ్య, నాయబ్‌రసూల్, గిరి, రేనాటి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

వ్యవసాయరంగానికి పెద్దపీట

బ్రహ్మంగారిమఠం(మైదుకూరు) : వ్యవసాయరంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ రైతులకు విలువైన సేవలు అందిస్తోందని వ్యవసాయశాఖ అడిషనల్ డైరెక్టర్ విజయలక్ష్మి అన్నారు. వ్యవసాయశాఖ అమలు చేసే పథకాల గురించి రైతులు తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శనివారం బ్రహ్మంగారిమఠం మండలం పలుగురాళ్లపల్లెలో సర్పంచి పుట్టా పోలమ్మ అధ్యక్షతన జన్మభూమి- మాఊరు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.300కోట్లతో ఉన్న వ్యవసాయ ప్రణాళికను వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.800 కోట్లతో రూపొందించినట్లు చెప్పారు. బయోమెట్రిక్ విధానంతో ఎరువులు, విత్తనాల పంపిణీలో అక్రమాలు అరికట్టడానికి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. తెదేపా నియోజకవర్గ బాధ్యుడు పుట్టా సుధాకర్‌యాదవ్ మాట్లాడుతూ పలుగురాళ్లపల్లెకు రూ.30కోట్లతో 137 కేవీ విద్యుత్తు ఉప కేంద్రం నిర్మిస్తున్నట్లు చెప్పారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సిబ్బంది, వైద్యులను నియమించడానికి చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారిణి ఉమాసుందరిని కోరారు. చౌదరివారిపల్లె నుంచి బద్వేలుకు వెళ్లే రహదారిని రూ.10 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. జడ్పీటీసీ సభ్యుడు రామగోవిందరెడ్డి, ప్రత్యేక అధికారి కృష్ణయ్య, తహసీల్దారు దామోదర్ రెడ్డి, ఎంపీడీవో జగదీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన బియ్యం ఇవ్వాలని వినతి

వనిపెంట(మైదుకూరు) : పాఠశాలలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని శనివారం పప్పనపల్లెలో జరిగిన గ్రామసభలో ఉపాధ్యాయులు అధికారులను కోరారు. చెర్లోపల్లె, పప్పనపల్లె పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామసభకు హాజరై పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజరు నాగరాజు, తహసీల్దారు నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. సరఫరా చేసే బియ్యం పరిమాణం కచ్చితంగా ఉండేలా చూడాలని కోరారు.

ఖాదర్‌పల్లె(చాపాడు) : ఏదైనా సమస్యపై వినతిపత్రం ఇస్తే దాన్ని ధ్రువీకరించినట్లు తప్పనిసరిగా అనుమతి పత్రం తీసుకోవాలని తహసీల్దారు పుల్లారెడ్డి తెలిపారు. శనివారం నాగులపల్లెలో జరిగిన జన్మభూమి మాఊరు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపథకానికైనా అర్హత ఉంటే తప్పకుండా ఫలితం ఉంటుందన్నారు. ఖాదర్‌పల్లె గ్రామసభలో ఎంపీడీవో రామదాసు బృందం పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం కింద పంట కాల్వ పూడికతీత పనులు చేయమంటే స్పందన లేదని రైతులు ఆరోపించారు. బియ్యంకార్డులు, జాబ్‌కార్డులు అర్హులకు అందలేదని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సర్పంచులు నాయబ్‌రసూల్, ఓబులేసు, మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, స్థానిక నాయకులు ప్రభాకర్‌రెడ్డి, జైనుల్లా పాల్గొన్నారు.

దువ్వూరు : వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జన్మభూమి పరిశీలకురాలు, రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ కమిషనర్ విజయలక్ష్మి అన్నారు. చల్లబసాయపల్లెలో శనివారం తహసీల్దారు రవిశంకర్‌రెడ్డి అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంటువ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి వ్యాధుల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. మాతాశిశు మరణాలను నివారించి ఆడపిల్లల నిష్పత్తిని పెంచాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. వైద్యాధికారి బి.కిరణ్‌కుమార్, ఆరోగ్యవిస్తరణాధికారులు శివరామయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దువ్వూరు : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీడీవో ఎ.వి.రమణారెడ్డి అన్నారు. చిన్నశింగనపల్లె గ్రామంలో శనివారం జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులందరికి పక్కాగృహాలు, బియ్యంకార్డులు మంజూరు చేస్తోందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ కానుకలు, బియ్యంకార్డులు, పక్కాగృహాల మంజూరు పత్రాలు అందజేశారు. సర్పంచి జయచక్రధర్‌రెడ్డి, గృహనిర్మాణ శాఖ ఏఈ వీరన్న, ఉపతహసీల్దారు జ్యోతిరత్నకుమారి, ఏవో ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి

పత్తూరు(ఖాజీపేట): ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహిస్తోందని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి అన్నారు. శనివారం పత్తూరు గ్రామంలో సర్పంచి సారె రామలక్షుమ్మ అధ్యక్షతన జరిగిన గ్రామసభకు హాజరైన రెడ్యం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. తెదేపా మండల కన్వీనర్ రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి సూర్యప్రకాశ్‌రావు, ఎంపీటీసీ సభ్యురాలు గడ్డం పుల్లమ్మ. నాయకులు నిగినేని పుల్లయ్యనాయుడు, రామానాయుడు, పిచ్చినాయుడు, అధికారులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

దువ్వూరు, న్యూస్‌టుడే : అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్సలు చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైంది. శనివారం తెదేపా నియోజకవర్గ బాధ్యుడు పుట్టా సుధాకర్‌యాదవ్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు మంజూరు పత్రాలు అందజేశారు. దువ్వూరు గ్రామానికి చెందిన ఎస్.రవణమ్మకు రూ.26,500, నేలటూరు గ్రామం టేకూరు చిన్నసుబ్బన్నకు రూ.78,000 మంజూరైనట్లు చెప్పారు. మైదుకూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ పి.వి.ప్రతాప్‌నాయుడు, ఎ.శ్రీనివాసులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బోదకొట్టం దగ్ధం

చాపాడు, న్యూస్‌టుడే : మండలంలోని తిప్పిరెడ్డిపల్లె గ్రామంలో పామిడి ఓబన్నకు చెందిన బోదకొట్టం దగ్ధమైంది. ఒంటరిగా నివాసముంటున్న ఓబన్న ఇంటిలో శనివారం రాత్రి విద్యుత్తు తీగలు తగులుకుని రేగిన మంటలు బోదకొట్టంపై పడడంతో అగ్ని ప్రమాదం జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. మంటలకు ఇంటిలో ఉన్న వాయుబండ పేలడంతో మంటలు దట్టంగా వ్యాపించాయి. ప్రొద్దుటూరు పట్టణం నుంచి అగ్నిమాపక వాహనం వచ్చి మంటలను అదుపుచేయడంలో ప్రమాదం తప్పింది. ఇంట్లోని దుస్తులు, నిత్యావసర వస్తువులు కాలిబూడిదయ్యాయి. అధికారులు స్పందించి ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నారు.

గడ్డివాములు దగ్ధం

దువ్వూరు, న్యూస్‌టుడే : మండల పరిధిలోని సి.బయనపల్లె గ్రామంలో పెట్రోలు బంకు పక్కన శనివారం ప్రమాదవశాత్తు నిప్పంటుకుని ఆర్.వెంకటసుబ్బయ్య, వెంకటరమణకు చెందిన గడ్డి వాములు దగ్ధమయ్యాయి. మంటలను ఆర్పేందుకు స్థానికులు చేసిన ప్రయత్నం ఫలించలేదు. మైదుకూరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సమీపంలోనే వేరుసెనగ కాయల వాములు ఉన్నాయి. వాటికి మంటలు వ్యాపించి ఉంటే ఎక్కువ ఆస్తి నష్టం జరిగేదని స్థానికులు తెలిపారు.


మంటలను ఆర్పుతున్న స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఖాజీపేట, న్యూస్‌టుడే : ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని, సహకార సంఘాల ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు అందజేస్తోందని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. కోటంగురువాయపల్లెలోని అగ్రహారం సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా గంగవరం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుట్టా సుధాకర్‌యాదవ్, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, తెదేపా మండలశాఖ అధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతం కోసం ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందన్నారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే రాయితీ అందుతుందన్నారు. బస్టాండు కూడలి నుంచి సహకార సంఘ కార్యాలయ వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. సహకార సంఘం మాజీ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, నాయకుడు పుల్లయ్యనాయుడు, ఇట్టెం శ్రీరాములయాదవ్ పాల్గొన్నారు.


వేంకటేశ్వరస్వామి ఆలయంలో పుట్టా, రెడ్యం

తపాలా కార్యాలయంలో అందని సేవలు

చాపాడు, న్యూస్‌టుడే : రిజిస్టర్ పోస్టు చేయాలన్నా, స్టాంపులు కావాలన్నా, ఎక్కడికైనా పార్శిల్లు పంపాలన్నా చాపాడు తపాలా కార్యాలయానికి వెళితే వెనక్కు రావల్సిందే. మండల కేంద్రంలో ఉన్న బ్రాంచి కార్యాలయాన్ని ఉపతపాలా కార్యాలయంగా మార్చి ఏడేళ్లవుతున్నా సేవలు మెరుగుపడలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. డీఎడ్, బీఎడ్, ఇంజినీరింగ్ కళాశాలలు, ప్రభుత్వ విద్యాసంస్థలకు చెందిన పార్శిల్స్ పంపేందుకు వస్తే నిరాకరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కార్యాలయం ఉదయం 8.30గంటలకు తెరవాల్సి ఉండగా, సిబ్బంది గంటకు పైగా ఆలస్యంగా వస్తున్నారని అంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తపాలాశాఖలో అన్ని సేవలు సక్రమంగా అందేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు. సమస్యపై పోస్టు మాస్టర్ వేదవతిని వివరణ కోరగా ప్రభుత్వం ఏపనిచేయాలన్నా ఆన్‌లైన్ ద్వారా చేయిస్తోందని, అంతర్జాలం సరిగా పని చేయక జాప్యం జరుగుతుండటంతో వెనక్కు పంపాల్సి వచ్చిందని చెప్పారు.

విరిగిన స్తంభంతో ప్రమాదం

చాపాడు, న్యూస్‌టుడే : అన్నవరం పొలాల్లోని విద్యుత్తు స్తంభాన్ని ప్రైవేటు బస్సు ఢీకొని విరిగిపోయింది. ఈనెల 2న రాత్రి ఈ ప్రమాదం జరిగింది. విరిగిన స్తంభానికి విద్యుత్తు నియంత్రిక అలానే ఉంది. దీంతో ప్రమాదం పొంచి ఉంది. స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు లేవు. సమస్యపై విద్యుత్తుశాఖ మండల ఇంజినీరు వరప్రసాద్‌రెడ్డిని వివరణ కోరగా దెబ్బతిన్న స్తంభం పక్కన ఇప్పటికే కొత్త స్తంభం పాతించామని, నియంత్రికను కొత్త స్తంభానికి ఏర్పాటు చేసి సమస్య లేకుండా చూస్తామని చెప్పారు.


విరిగిపోయిన స్తంభానికి ప్రమాదకరంగా విద్యుత్తు నియంత్రిక

ప్రొద్దుటూరు

పురపాలక స్థలం ఆక్రమణ

ప్రొద్దుటూరు పురపాలిక న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులో శివాలయం పక్కన నందిని క్లాత్ మర్చంట్ భవన నిర్మాణాలపై స్థానికుల నుంచి అధికారులకు ఫిర్యాదులు అందాయి. పురపాలకకు చెందిన ప్రొద్దుటూరు-1 మురుగు కాల్వకు సంబంధించిన స్థలాన్ని ఆక్రమించి కట్టడాన్ని నిర్మిస్తున్నారని పట్టణ ప్రణాళిక సంచాలకులు ఇచ్చిన ప్రణాళికకు భిన్నంగా నిర్మిస్తున్నారని శని వారం పురపాలక కౌన్సిల్ విపక్షనేత మురళీధర్‌రెడ్డి మూడో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ మేరకు టీపీవో శివగురుమూర్తి, సర్వేయరు వేంకటేశ్వర్లు, టీపీఎస్ శిరీష నిర్మా ణంలోని భవనాలను పరిశీలించారు. భవనం ప్రణాళిక పటం ఆధారంగా కొలతలు తీశారు. ఈ సందర్భంగా టీపీవో మాట్లా డుతూ పురపాలికకు సంబంధించిన మురుగు కాల్వ పక్కన రెండు సెంట్ల స్థలాన్ని ఆక్రమించి నందిని క్లాత్ మర్చంట్ భవ నాలను నిర్మిస్తున్నారన్నారు. భవనం ముందు భాగంలో సెల్లా రుకు దారిని ఏర్పాటు చేయాలని, అలా చేయకుండా మురుగు కాల్వ పక్కన సెల్లారుకు ప్రవేశ ద్వారం ఏర్పాటు చేయడానికి గుంత తవ్వారు. ఇది ప్లాన్‌కు విరుద్ధమని ఆయన తెలిపారు. మొదట్లో జీ+3 భవనాలకు అనుమతి తీసుకున్నారు. ఇందులో వాహన పార్కింగ్ కోసం సెల్లారు, ఉప సెల్లారు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఒక్క సెల్లారు మాత్రమే ఏర్పాటు చేశార న్నారు. జీ+3 కాకుండా మార్పు చేసుకున్నారన్నారు. పురపా లక స్థలాన్ని ఆక్రమించి నిర్మించడంతో తేడాలు కనిపించాయి. బీపీఎస్ రద్దుకు సిఫార్సు చేస్తామన్నారు. దీన్ని పోలీసులు కూడా పర్యవేక్షించారు.



కొలతలు తీస్తున్న టీపీవో, సర్వేయరు

కృష్ణయ్యను విమర్శించడం తగదు



నిరసన తెలుపుతున్న బీసీ విద్యుత్తు ఉద్యోగులు

మైదుకూరు రోడ్డు (ప్రొద్దుటూరు) న్యూస్‌టుడే: బీసీ జాతీయ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యను విమర్శించడం తగదని ప్రొద్దుటూరులో శనివారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో నాయకులు తెలిపారు. బీసీ విద్యుత్తు ఉద్యో గుల జిల్లా అధ్యక్షుడు జైరాం యాదవ్ మాట్లాడుతూ బీసీ విద్యుత్తు ఉద్యోగుల మాజీ అధ్యక్షుడు పొలాకి శ్రీనివాసు రావు, మాజీ కార్యదర్శి పరిస వేంకటేశ్వరరావు కృష్ణయ్య రాజకీయాలకు వెళ్లిపోయారని బీసీలకు న్యాయం చేయటంలే దని చెప్పటం సరికాదన్నారు. కార్యక్రమంలో డివిజన్ బీసీ విద్యుత్తు ఉద్యోగుల అధ్యక్షుడు డీఎన్ మూర్తి, కార్యదర్శి కృష్ణా యాదవ్, నాగరాజు, లక్ష్మీనారాయణ బాబు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు శనగ పంట బీమా మంజూరు



ట్రాక్టర్‌తో మందు పిచికారి చేస్తున్న రైతు (పాతచిత్రం)

మైదుకూరు రోడ్డు (ప్రొద్దుటూరు) న్యూస్‌టుడే: మండల పరిధిలో 2016-17 సంవత్సరానికి సంబంధించి రబీ సీజన్‌కు పంట బీమా పరిహారం మంజూరైంది. గత ఏడాది రబీ సీజన్‌లో రైతులు ఎకరాకు రూ. 330 చొప్పున బీమా ప్రీమియం చెల్లించారు. గతేడాది వర్షా భావ పరిస్థితుల వల్ల శనగ పంట దిగుబడి పూర్తి తగ్గి పోయింది. వర్షం సకాలంలో కురవనందున పంట ఎండి పోతుండంతో రైతులు ట్రాక్టర్ల ట్యాంకర్లతో నీటిని తోలు కుని పంటను కాపాడుకున్నారు. చివరకు తెగుళ్ల మూలంగా నష్టపోవాల్సి వచ్చింది. నాలుగు దఫాలుగా మందులు పిచికారి చేశారు. ట్రాక్టర్లతో నీటిని తోలడంతో రైతులకు ఖర్చులు పెరిగి నష్టాలపాలయ్యారు. ఈ నేప థ్యంలో రైతులకు 2016 రబీ సీజన్‌లో శనగ పంటకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద పరిహారం మంజూరు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి సాగర్ కుమార్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని వ్యవసాయ అధికారులు ఎంపీఈవోల సహాయంతో ఈ పంట నమోదు చేసి నష్టాన్ని అంతర్జాలంలో ఉంచారు. మండల పరిధిలోని 2,214.8 హెక్టార్ల పంటకు 1219 మంది రైతులకు బీమా మంజూరైంది. బీమా మంజూరు అవటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి కానుక అందినట్లు భావిస్తున్నారు.

సంతోషంగా ఉంది



నా పేరు సుబ్బారెడ్డి. మాది బొల్లవరం గ్రామం. 11 ఎకరాలు సొంత భూమి, 49 ఎకరాలు కౌలుకు తీసుకుని పంట సాగు చేశాను. సొంత పొలంలో సాగుచేసిన పంటకు బీమా చెల్లించా. శనగ పంట దిగుబడి పూర్తిగా తగ్గింది. ఎంపీఈవోలు పంటను పరిశీలించి బీమా ప్రీమియం చెల్లించాలని సలహా ఇచ్చారు. వారి సలహా 2016లో బీమా ప్రీమియం చెల్లించా. ప్రస్తుతం బీమా పరిహారం అందింది. ఎంతో సంతోషంగా ఉంది. మాకు సక్రాంతి పండుగలా ఉంది

- సుబ్బారెడ్డి రైతు

రైతులు సంతోష పడుతున్నారు.

మండలంలో చాలా మంది రైతులు శనగ పంట దిగుబడి తగ్గిపోవడంతో ఆందోళనకు గురయ్యారు. 2016 రబీ సీజన్‌లో రైతులు పంటకు బీమా చెల్లించారు. బీమా గురించి అవగా హన లేని వారికి ఎంపీఈవోల సహాయంతో నచ్చజెప్పాం. బీమా నమోదు చేయించాం. బీమా పరిహారం మంజూరు అవ డంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

- మండల వ్యవసాయ అధికారి సాగర్ కుమార్ రెడ్డి

తాళ్లమాపురం సమస్యలపై నిరసన గళం



బియ్యంపత్రాన్ని అందజేస్తున్న నియోజకవర్గ నోడల్ అధికారి సరస్వతి



తాళ్లమాపురం జన్మసభ వేదికపై దరఖాస్తుదారులను నియంత్రిస్తున్న పోలీసులు

తాళ్లమాపురం (ప్రొద్దుటూరు గ్రామీణ), న్యూస్ టుడే: మండల పరిధిలోని తాళ్లమాపురంలో శనివారం ఏర్పాటు చేసిన జన్మభూమి సభలో స్థానిక సమస్యలు చాన్నాళ్లుగా ఎందుకు పరిష్కరించడంలేదని వైకాపాకు చెందిన ఎంపీటీసీ సభ్యుడు వీరారెడ్డి అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల్లో జన్మభూమి కమిటీలకే తుది నిర్ణయమంటూ మండిపడ్డారు. దీంతో అర్హులకు తీరని అన్యాయం జరుగుతోందని చెప్పారు. తమ పరిశీలనలో అర్హులైతే వాటికి ఆమోదం తెలుపుతా మని తహసీల్దారు వెంకటరెడ్డి, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం బదులి చ్చారు. తాళ్లమాపురంలో ప్రధాన రోడ్డు గుంతలతో అధ్వానంగా ఉందన్నారు. మూలవారిపల్లెలో ఒకే కుటుంబంలో ఇద్దరు దివ్యాంగు లుంటే ఒక్కరికి కూడా పింఛను ఇవ్వకపోవడంపై సర్పంచి బాలద స్తగిరి, వైకాపా నేత సాంబశివారెడ్డి ఆందోళన వ్యక్తపరిచారు.

కల్లూరులో

మండల పరిధిలోని కల్లూరులో ఏర్పాటు చేసిన జన్మభూమి సభలో లబ్ధిదారులకు సంక్షేమ పత్రాలను నియోజకవర్గ నోడల్ అధికారి సరస్వతి, మండల నోడల్ అధికారి అజయ్‌కుమార్ చేతు లమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలకు సంబంధించి విద్యార్థుల నృత్యం, కోలాటం ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఉప సర్పంచి నిరంజన్‌రెడ్డి, పశువైద్యాధికారిణి టి.శ్రీలక్ష్మి, ఏఈ వేంకటేశ్వర్లు, భాస్కర్‌రెడ్డి, రాజారామ్మోహన్‌రెడ్డి, ఎంఈవో సావిత్రి, ఉపాధి హామీ ఏపీవో జగదీష్‌రెడ్డి, వెలుగు ఏపీఎం సుజాత, సీఆర్పీ భాస్కర్, సాక్షరభా రత్ ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, విద్యుతు ఏఈ రాజబాబు, సర్వేయరు గురివిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, ర. భ ఏఈ కంబ గిరి, తదితరులు పాల్గొన్నారు.

నేడే పరుగు పందెం పోటీలు

రాజుపాళెం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ఆదివారం జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా పరుగుపందేల పోటీలు నిర్వహించనున్నట్లు ఈవోఆర్డీ షాకీర్ తెలిపారు. ఈ పోటీల్లో వయస్సుతో నిమిత్తం లేకుండా అందరూ పాల్గొని ప్రతిభను ప్రదర్శించి ప్రభుత్వ ప్రోత్సాహక బహుమతులు పొందాలని కోరారు. పాల్గొనదలచిన వారు ఉదయం 8 గంట లకు గ్రామంలోని రామాలయం వద్దకు రావాలని కోరారు.

పంటల బీమా మంజూరులో కొత్త చరిత్ర

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పౌరసరఫరా సంస్థ ఛైర్మన్ మల్లేల లింగారెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాలకు రూ. 24 కోట్ల ఫసల్‌బీమా మంజూరు చేసిందని ఈ విషయంలో సీఎం చంద్రబాబునాయుడు కొత్త చరిత్ర సృష్టించారని ఆయన పేర్కొన్నారు. రైతులు ఊహించినదాని కంటే ఎకరాకు రూ.8 వేల నుంచి రూ. 16 వేల వరకు మంజూరైందన్నారు. రాజు పాళెం మండలానికే రూ. 18 కోట్ల బీమా సొమ్మును విడుదల చేయడం హర్షించదగిన విషయమన్నారు. ప్రస్తుతం మండలం లోని చౌడూరు, కామనూరు, పెద్దశెట్టిపల్లె, ప్రొద్దుటూరు, రామే శ్వరం, గోపవరం, కల్లూరు బొల్లవరం రెవెన్యూ గ్రామాలకు దాదాపు 1219 మంది రైతులకు 2215 హెక్టార్ల శనగపంటకు రూ. 6.5 కోట్లు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు.

రబీకి ఫసల్‌బీమా మంజూరు

మైదుకూరు రోడ్డు (ప్రొద్దుటూరు): 2016-17 సంవత్సరం రబీకి సంబంధించి శనగ పంటకు మండల పరిధిలోని కొన్ని గ్రామాలకు సుమారు రూ. 6.50 కోట్ల ప్రధాన మంత్రి ఫసల్ బీమాయోజన మంజూరైనట్లు శనివారం మండల వ్యవసాయ అధికారి సాగర్ కుమార్ రెడ్డి తెలిపారు. బీమా పొందిన కొందరు రైతులు వివరాలు తెలుసుకునేందుకు మండల వ్యవ సాయ కార్యాలయానికి వచ్చారు. బీమా పొందిన రైతులకు సాగర్ కుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు.

సేవా దృక్పథం అవసరం



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎస్ దేవకుమార్


వైఎంఆర్ కాలనీ (ప్రొద్దుటూరు): విద్యార్థులు చదువుతో పాటు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని అనంతపురం జేఎన్ టీయూ ఎన్.ఎస్.ఎస్. ప్రధాన అధికారి ఎం.ఎల్.ఎస్ దేవకు మార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక వాగ్దేవి ఇంజినీరింగు కళా శాలలో జిల్లాస్థాయి యువజనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం జిల్లాలో వివిధ కళాశాలలకు చెందిన 250 మంది విద్యార్థులు వక్తృత్వ, వ్యాసరచన, రంగుల పోటీలు, ప్రకటన చిత్ర, నృత్య ప్రదర్శన, క్విజ్ తదితర పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొం దిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపల్ జగదీశ్వర్‌రెడ్డి, కరస్పాండెంట్ హుస్సే న్‌రెడ్డి, డైరెక్టర్ బాబాజీ, అధికారులు నవీన్‌కుమార్, రాజు, బాలాంజనేయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
పచ్చిమిరప	30
టమోటాలు	10
బెండకాయలు	50
మటిక్కాయలు	42
వంకాయలు	30
బీట్‌రూట్	50
బంగాళదుంప	30
కాకర	50
క్యాలీఫ్లవర్ (ఒక పువ్వు)	50
అల్లం	70
చిక్కుడు	40
క్యారెట్	70
ఎర్రగడ్డలు (పాతవి)	50
ఎర్రగడ్డలు (కొత్తవి)	66
క్యాబేజీ	42
మునక్కాయలు	50
బీన్స్	120
దొండ	30

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	420
చికెన్	150
చికెన్ స్కిన్‌లెస్	160
నాటుకోడి మాంసం	320
100 గుడ్లు	500
చేపలు	130

తెరపై ఈనాడు

బీవీఎస్ : ఇద్దరి మధ్య 18, **వెంకటేశ్వర :** ఎంసీఏ **సుధ :** హలో **అర్చన :** జై లవకుశ **ఆరవేటి :** అడ్వెంచర్ **శ్రీసాయిరాజేశ్వరి సినీహబ్ :** ఒక్క క్షణం, జ్యూమన్‌జి, 2 కంట్రీస్

ప్రొద్దుటూరు

విజేతలకు బహుమతులు

వైఎంఆర్ కాలనీ (ప్రొద్దుటూరు), న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు గాంధీరోడ్డులోని బీ మార్టులో వేయి రూపాయల సరకులు కొనుగోలు చేసిన వినియోగదారులకు లక్కీ కూపన్ల ప్రక్రియను జనవరి ఒకటి నుంచి 5వ తేదీ వరకూ నిర్వహించారు. ఇందులో విజేతలుగా వినోద్‌కుమార్, హరికృష్ణ, వేణుగోపాల్, శ్రావణి, వెంకట సుబ్బారెడ్డి నిలిచారు. ఈ సందర్భంగా వారికి శనివారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భూమిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, గురుమహేష్ రెడ్డి, వెంకట మరళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వల అవకాశాలు



జ్యోతి వెలిగిస్తున్న కళాశాల కార్యదర్శి లక్ష్మి, తదితరులు

వైఎంఆర్ కాలనీ (ప్రొద్దుటూరు), న్యూస్‌టుడే: ప్రతిభ కలిగిన ఫార్మసీ విద్యార్థులకు మంచి అవకాశాలున్నాయని శ్రీనివాస ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటిక్ సైన్సెస్ కళాశాల ఛైర్మన్ చౌడయ్య పేర్కొన్నారు. శనివారం కళాశాలలో ఫార్మా-డి విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 60 వరకూ ఫార్మసీ కళాశాలలు నడుస్తున్నాయని తెలిపారు. ఫార్మసీ-డి కోర్సు ఇంచుమించు ఎంబీబీఎస్‌తో సమానమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాఠ్యాంశాలపై అవగాహన కలిగి ఉంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి విద్యార్థి నడుచుకోవాలన్నారు. తమ కళాశాల విద్యార్థులకు మొదటి సంవత్సరం నుంచే ప్రభుత్వ ఆసుపత్రిలో శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి లక్ష్మి, ప్రిన్సిపల్ మురళీధర్, వైస్ ప్రిన్సిపల్ వేణుగోపాల్, అసోషియేట్ ప్రొఫెసర్ రంగనాయకులు, ఫార్మాసిస్టు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

కనిపించని చిత్రాలు.. ఆందోళనలో లబ్ధిదారులు

ప్రొద్దుటూరు పురపాలిక న్యూస్‌టుడే: 'జన్మభూమి-మా ఊరు' సభల్లో పంపిణీ చేస్తున్న బియ్యం పత్రాల్లో లబ్ధిదారుని కుటుంబ సభ్యుల చిత్రాలు కనిపించలేదు. ఖాళీగా బియ్యం పత్రాలు మంజూరయ్యాయి. దీంతో బియ్యం పత్రాలు చెల్లుబాటులోకి వస్తాయో లేవోనని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రొద్దుటూరు పట్టణ, మండలానికి బియ్యం పత్రాలు 2,275 మంజూరయ్యాయి. వీటిని జన్మభూమి సభల్లో ప్రజాప్రతినిధులు అర్హులైన పేదలకు పంపిణీ చేస్తున్నారు. ఈ విషయమై డిప్యూటీ తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి వివరణకోరగా దరఖాస్తు చేసుకునే సమయంలో లబ్ధిదారుడు ఫొటో ఇచ్చి ఉండరు... అయినా లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్ చేసి ఉంటాం. అందుకేకొన్ని పొటోలేకుండా బియ్యం పత్రాలు వచ్చాయన్నారు. మళ్లీ ఫొటో తీసుకు వస్తే ఆన్‌లైన్‌లో అప్‌లోడు చేసి ఇస్తామని తెలిపారు.



లబ్ధిదారుల చిత్రాలు లేని బియ్యం పత్రాలు

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

EP No. 66/2016 in DRK No. 201/2014

మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రొద్దుటూరు.

- పిటీషనరు / DHr

Vs

JDR No.3 : యర్రమాసు బాబ్జి, తండ్రి వై.సుబ్బన్న, వయస్సు 37 సంוలు, కాంట్రాక్టర్, సాకిన్, D.No. 25/636, వసంతపేట, ప్రొద్దుటూరు, కడప జిల్లా.

- రెస్పాండెంట్ / JDR 3

వేలం నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింద తెలుపబడిన షెడ్యూలు దాఖలా ఆస్తులను **30.01.2018**వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటలలోపు పైకోర్టు నందు వేలం పాట జరుపబడును. అట్టి వేలం పాట నందు పాల్గొనదలచిన వారు పైతేదీన, పైనతెల్పిన గంటలకి పైకోర్టు నందు హాజరై వేలం పాట పాడుకొనవచ్చును.

SCHEDULE -1

Site bearing plot no. 76 of Sri Raghavendra Colony, situated interior of Korrapadu Road, Gopavaram Panchayathi, Proddatur Mandal, Proddatur Sub-District, Proddatur Registration District, Kadapa District, in Servey No. 675/1, 675/2, 673, pyki 0.05 1/2 Cents or 0.022 Hectors of Proddatur Village fields. After Sub-Division on the above Servey Numbers has been changed as Servey no. 675/1B, Servey No. 675/2A, Servey No. 675/2B, Servey No. 675/2C, Servey No. 675/2D, Servey No. 675/2A2 and Servey No. 673/113.
Measurements:
East : Site bearing Plot No. 75
West : Site bearing Plot No. 77
North : Site bearing Plot No. 102
South : Road with a width of 36 links
Within these boundaries
East to West : 59 1/2 links or 11.969 meters, **North to South :** 92 1/2 links or 18.609 meter with all easementary rights

Dhr Value Rs. 5,00,000/-
Amin Value Rs. 7,00,000/-
SRO Value Rs. 4,53,000/-

SCHEDULE -2

R.C.C. house along with first floor bearing Door No. 25/635 and open site situated in Pulla Reddy Satram Street of Vasanthapeta, Proddatur Town, Proddatur Municipality, Proddatur Sub -District, Kadapa District and the same is bounded by:
East : By the open site along with the house of Rameswaram Syman
West : Public Rastha
North : House bearing Door No. 25/634 belonging to Jinka Chennamma
South: Joint Wall of the house bearing D.No. 25/636 belonging to Yerramachu Guru Lakshmi
Ad measuring **East to West:** 32 feet or 9.760 meters and **North to South :** 19 1/4 feet or 5.871 meters of site and out of this the R.C.C. house measuring, **East to West :** 28 feet or 8.534 meters and **North to South :** 19 1/4 feet or 5.871 meters. The measurements of A.C.C. Varanda house is **East to West:** 10 feet or 3.048 meters and **North to South :** 19 1/4 feet or 5.871 meters including doors, current meter, meter wiring, Dwarabandanalu and etc.,

DHr Value Rs. 10,00,000/-
Amin Value Rs. 15,00,000/-
S.R.O. Value Rs. 9,53,000/-

వేలం తేదీ : 30.01.2018

Note : షెడ్యూల్ నెం. 2 గల ఆస్తి కరూర్ వైశ్యా బ్యాంక్, ప్రొద్దుటూరు వారికి రూ. 8,68,320/- మరియు దాని వడ్డీదేకీలకు మార్ట్‌గేజ్ ఉన్నందున సదరు మార్ట్‌గేజ్‌కు లోబడి వేలం జరుగును.

"By order of the Court"
V.లాలుసాహెబ్, B.A., B.L.,
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

ఐడిబిఐ బ్యాంక్ | రిటైల్ అసెట్స్ సెంటర్ గవర్నర్‌పేట్, విజయవాడ. | సంప్రదించవలసిన ఫోన్ నం.లు: **0866-6644703, 08564-242261**

ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 **(SARFAESI Act, 2002)** లోని సెక్షన్ 13(2) ప్రకారం నోటీసులో తెలిపిన మొత్తమును సదరు నోటీసులో స్వీకరించిన/ప్రచురించబడిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలు/పూచీకత్తుదార్లు/తనఖాదారులను కోరడమైనది. ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు సదరు ఋణాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున **SARFAESI Act, 2002** సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారాలతో అధీకృత అధికారి తనఖాపెట్టిన ఆస్తులను దిగువ తెలిపిన తేదీన స్వాధీనం చేసుకొనియున్నారు. ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి మరియు ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమావళి 2002 (నిబంధనలు) యొక్క సంబంధిత నియమావళితో కూడిన సదరు చెప్పిన చట్టం నియమావళి ద్వారా సంక్రమించిన అధికారాలతో తనఖా ఆస్తులను విక్రయించుటకు బ్యాంకు నిర్ణయించినది మరియు క్రింద సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం నిమిత్తం సంబంధిత రూల్స్‌తో చదువుకోవలసిన సదరు చట్టం యొక్క నిబంధనల క్రింద ఇ-వేలం ద్వారా విక్రయించబడును. వెబ్‌సైట్: **https://idbi.auctiontiger.net** నందు ఏర్పరచిన ప్లాట్‌ఫారం ద్వారా క్రింది సంతకందారుచే అమ్మకం నిర్వహించబడును.

ఋణగ్రహీతల పేర్లు మరియు ఆస్తుల సంక్షిప్త వివరములు:

1) ఋణగ్రహీతలు: శ్రీ పాములేటి వరకాల, తండ్రి వి.పెద్ద నరసింహులు, శ్రీమతి లక్ష్మీదేవి వరకాల, భర్త పాములేటి వరకాల, నివాసం: ఫ్లాట్ నం.లు 101 & 106, వైట్ హౌస్, బ్లాక్-ఎ, మోడమీదిపల్లి (గ్రా), కొత్తపల్లి పంచాయతీ, జేమ్స్ కొట్టాల ఏరియా, ప్రొద్దటూరు, ఆంధ్రప్రదేశ్-516360.

డిమాండ్ నోటీస్ తేది: 30-11-2015 — **భౌతిక స్వాధీనతా తేది: 09-11-2017**

బకాయి: తేది: 10-10-2015 నాటికి **రూ.15,53,355/- (పదిహేను లక్షల యాభై మూడు వేల మూడు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే)** మరియు తేది: 11-10-2015 నుండి వర్తించు వడ్డీ, అయిన ఖర్చులు మరియు చార్జీలతో సహా.

ఆస్తి వివరములు: (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.6287/2012, రెక్టిఫికేషన్ డీడ్ నం.4876/2014 మరియు రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నం.6082/2014 ప్రకారం **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్**కు తనఖాపెట్టిన ప్రకారం **శ్రీ పాములేటి వరకాల**కు చెందినది) **షెడ్యూల్-ఎ:** భూమి మరియు దానిపై అన్ని కట్టడాలలో అవిభాజ్య వాటాతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లా, ప్రొద్దటూరు తాలూకా/తహశీల్, కొత్తపల్లి పంచాయతీ, మోడమీదిపల్లి గ్రామం వద్ద గల సర్వే నం.214/బి1, 212/ఎ1లో గల 9400.32 చ.అ.లు లేదా 1044.48 చ.గ.ల విస్తీర్ణపు భూమి మొత్తం ఖాళీ సైట్‌లో దామాషాగా ఉండి మొదటి అంతస్తు, ఫ్లాట్ నం.101, వైట్‌హౌస్, బ్లాక్-ఎ లో అపార్ట్‌మెంట్‌కు అనుబంధంతో 34.50 చ.గ.ల విస్తీర్ణపు అవిభాజ్య వాటా యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** అంకిరెడ్డిపల్లి వరలక్ష్మీదేవి మరియు ఇతరుల స్థలం, దక్షిణం: భూమిరెడ్డి గంగిరెడ్డి మరియు ఇతర విక్రయించన ప్లాట్స్, **తూర్పు:** 30 అ.ల వెడల్పు ఉమ్మడి రాస్తా, **పశ్చిమం:** చెవిటిపల్లి సుబ్బారెడ్డి స్థలం. **షెడ్యూల్-బి:** షెడ్యూల్-ఎ మొత్తంలో వైట్‌హౌస్, బ్లాక్-ఎ ప్రతిపాదిత అపార్ట్‌మెంట్‌లో భూమి అవిభాజ్య వాటా ఇందులో పైన 34.50 చ.గ.ల షెడ్యూల్-ఎలో భాగంగా ఉన్న ఆస్తి. ఈ అవిభాజ్య పోర్షన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లా, ప్రొద్దటూరు తాలూకా/తహశీల్, కొత్తపల్లి పంచాయతీ, మోడమీదిపల్లి గ్రామంలో గల సర్వే నం.214/బి1, 212/ఎ1, జేమ్స్‌పేట ఏరియా, వార్డ్ నం.10లో గల కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ సదుపాయంతో సహా 1100 చ.అ.ల విస్తీర్ణపు మొదటి అంతస్తులోని ఫ్లాట్ నం.101కి అనుబంధంగా ఉంది. **సరిహద్దులు: ఉత్తరం:** ఓపెన్ కారిడార్ మరియు ఫ్లాట్ నం.106, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** ఫ్లాట్ నం.102 తరువాత ఓపెన్ టు స్కై, **పశ్చిమం:** ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.20,00,000/- | **ధరావతు : రూ.2,00,000/-** | **కనీస బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-**

బిడ్లు సమర్పించుటకు ఆఖరి తేది మరియు సమయం: 14 ఫిబ్రవరి, 2018, సాయంత్రం 4:00 గంటల వరకు

ఇ-వేలం తేది & సమయం: 15 ఫిబ్రవరి, 2018, ఉదయం 10.30 ని.ల నుండి ఉదయం 11.30 ని.ల మధ్య

2) ఋణగ్రహీతలు: శ్రీమతి లక్ష్మీదేవి వరకాల, భర్త పాములేటి వరకాల & శ్రీ పాములేటి వరకాల, తండ్రి వి.పెద్ద నరసింహులు, నివాసం: ఫ్లాట్ నం.లు 101 & 106, వైట్ హౌస్, బ్లాక్-ఎ, మోడమీదిపల్లి (గ్రా), కొత్తపల్లి పంచాయతీ, జేమ్స్ కొట్టాల ఏరియా, ప్రొద్దటూరు, ఆంధ్రప్రదేశ్-516360.

డిమాండ్ నోటీస్ తేది: 30-11-2015 — **భౌతిక స్వాధీనతా తేది: 09-11-2017**

బకాయి: తేది: 10-10-2015 నాటికి **రూ.18,66,544/- (పద్దెనిమిది లక్షల అరవై ఆరు వేల ఐదు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు తేది: 11-10-2015 నుండి వర్తించు వడ్డీ, అయిన ఖర్చులు మరియు చార్జీలతో సహా.

ఆస్తి వివరములు: (రిజిస్టర్డ్-సేల్ డీడ్ నం.9672/2012, రెక్టిఫికేషన్ డీడ్ నం.4877/2012 మరియు ఎంఒఇ తేది 09 డిసెంబర్ 2014 ప్రకారం ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన ప్రకారం శ్రీ లక్ష్మీదేవి వరకాలకు చెందినది) **షెడ్యూల్-ఎ:** భూమి మరియు దానిపై అన్ని కట్టడాలలో అవిభాజ్య వాటాతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లా, ప్రొద్దటూరు తాలూకా/తహశీల్, కొత్తపల్లి పంచాయతీ, మోడమీదిపల్లి గ్రామం వద్ద గల సర్వే నం.214/బి1, 212/ఎ1లో గల 9400.32 చ.అ.లు లేదా 1044.48 చ.గ.ల విస్తీర్ణపు భూమి మొత్తం ఖాళీ సైట్‌లో దామాషాగా ఉండి మొదటి అంతస్తు, ఫ్లాట్ నం.106, వైట్ హౌస్, బ్లాక్-ఎ లో అపార్ట్‌మెంట్‌కు అనుబంధంతో 34.50 చ.గ.ల విస్తీర్ణపు అవిభాజ్య వాటా యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** అంకిరెడ్డిపల్లి వరలక్ష్మీదేవి మరియు ఇతరుల స్థలం, **దక్షిణం:** భూమిరెడ్డి గంగిరెడ్డి మరియు ఇతర విక్రయించన ప్లాట్స్, **తూర్పు:** 30 అ.ల వెడల్పు ఉమ్మడి రాస్తా, **పశ్చిమం:** చెవిటిపల్లి సుబ్బారెడ్డి స్థలం. **షెడ్యూల్-బి:** షెడ్యూల్-ఎ మొత్తంలో వైట్‌హౌస్, బ్లాక్-ఎ ప్రతిపాదిత అపార్ట్‌మెంట్‌లో భూమి అవిభాజ్య వాటా ఇందులో పైన 34.50 చ.గ.ల షెడ్యూల్-ఎలో భాగంగా ఉన్న ఆస్తి. ఈ అవిభాజ్య పోర్షన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లా, ప్రొద్దటూరు తాలూకా/తహశీల్, కొత్తపల్లి పంచాయతీ, మోడమీదిపల్లి గ్రామంలో గల సర్వే నం.214/బి1, 212/ఎ1, జేమ్స్‌పేట ఏరియా, వార్డ్ నం.10లో గల కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ సదుపాయంతో సహా 1080 చ.అ.ల విస్తీర్ణపు మొదటి అంతస్తులోని ఫ్లాట్ నం.106కి అనుబంధంగా ఉంది. **సరిహద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నం.101(బ్లాక్-బి) తరువాత ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు కారిడార్ మరియు ఫ్లాట్ నం.101, తూర్పు: ఫ్లాట్ నం.105 తరువాత ఓపెన్ టు స్కై, పశ్చిమం: ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.18,00,000/- | **ధరావతు : రూ.1,80,000/-** | **కనీస బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-**

బిడ్లు సమర్పించుటకు ఆఖరి తేది మరియు సమయం: 14 ఫిబ్రవరి, 2018, సాయంత్రం 4:00 గంటల వరకు

ఇ-వేలం తేది & సమయం: 15 ఫిబ్రవరి, 2018, ఉదయం 11.30 ని.ల నుండి మధ్యాహ్నం 12.30 ని.ల మధ్య

నియమ నిబంధనలు: **(1)** వేలం బ్యాంకు ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ **M/s ఆక్షన్ టైగర్** ద్వారా వెబ్ పోర్టల్: **https://idbi.auctiontiger.net**లో నిర్వహించబడుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్డు ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ షరతులు మరియు నిబంధనలు ఇ-వేలం టెండరు డాక్యుమెంట్ వెబ్‌సైట్ **https://idbi.auctiontiger.net**లో లభిస్తాయి లేదా వివరములకు **parthiv@auctiontiger.net**కు లేదా **ap@auctiontiger.net**కు ఇ-మెయిల్ చేయగలరు. **సంప్రదించు నం. 9979543878. (2)** చెల్లుబాటైన ఐడి, పాస్‌వర్డ్ కలిగిన మరియు **"విజయవాడ"** లేదా **"ప్రొద్దటూరు"**లో చెల్లించబడేలా **"IDBI బ్యాంక్ లిమిటెడ్"** పేరున డిడి/పే ఆర్డర్ రూపంలో బయానా మొత్తం చెల్లించినట్లు నిర్ధారించిన బిడ్డర్లు మాత్రమే ఇ-వేలము ప్రక్రియలో పాల్గొనుటకు అర్హులు. **(3)** సఫలీకృత బిడ్డరు యొక్క ధరావతు **(EMD)** పాక్షిక అమ్మకం ప్రతిఫలంగా ఉంచబడుతుంది. సఫలీకృతులు కాని బిడ్డర్ల ధరావతు వాపసు చేయబడుతుంది. ధరావతుకు ఎటువంటి వడ్డీ చెల్లించబడదు. సఫలీకృత బిడ్డరు అధీకృత అధికారిచే అంగీకరించబడిన బిడ్ ధరలో 25% మొత్తాన్ని అప్పటికే చెల్లించిన ధరావతు సర్దుబాటు చేస్తూ అదే రోజున జమ చేయవలెను. మరియు మిగిలిన 75% అమ్మకపు ధరను అమ్మకపు రోజు నుండి 15వ రోజున లేదా ఆలోపు లేదా అధీకృత అధికారి పూర్తి విచక్షణ మేరకు లిఖితపూర్వకంగా అంగీకరించి పడిగించబడిన వ్యవధిలోపు డిపాజిట్ చేయవలెను. ఒకవేళ సఫలీకృత బిడ్డరు వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు పాటించడంలో విఫలమైనా లేదా ఏ విధమైన, ఏదైనా డిఫాల్ట్‌కు పాల్పడినా ఎటువంటి ముందస్తు ప్రకటన లేకుండానే ధరావతు మరియు అంతవరకు డిపాజిట్ చేసిన మొత్తము సొమ్ము జప్తు చేయబడుతుంది. డిఫాల్టింగ్ బిడ్డరు, ఆస్తుల మీద లేదా తరువాత ఏదేని భాగం మీద అన్ని క్లెయిమ్‌లను కోల్పోతారు. దీని నిమిత్తం సదరు ఆస్తి తదుపరి విక్రయించబడవచ్చును. **(4)** అమ్మకము బ్యాంక్ యొక్క ధృవీకరణకు లోబడి ఉంటుంది. **(5)** సఫలీకృత బిడ్డరు నుంచి పూర్తి వేలం అమ్మకం సొమ్ము అందిన మీదట సదరు చట్టం యొక్క నిబంధనల ప్రకారం అధీకృత అధికారి అమ్మకపు పత్రాన్ని జారీచేస్తారు. అమ్మకపు పత్రాన్ని జారీ చేసిన మీదట వేలం అమ్మకం పూర్తి చేయబడుతుంది. మరియు అమ్మకం పత్రం యొక్క రిజిస్ట్రేషన్ కొరకు అధీకృత అధికారి బాధ్యత వహించరు. తరకు అవసరమైనచో అమ్మకపు పత్రాన్ని రిజిష్టరు చేయించుకోవడం సఫలీకృత బిడ్డరు యొక్క బాధ్యత. **(6)** సఫలీకృత బిడ్డరు తనకు అవసరమైనచో అమ్మకపు పత్రాన్ని రిజిష్టరు చేయించుకోవడానికి స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు సంభవనీయ ఖర్చులు, వగైరాలను భరించవలెను. సఫలీకృత బిడ్డరు చట్ట ప్రకారం మరియు ఆదాయ పన్ను చట్టాల ప్రకారం వర్తించు విధంగా చట్టబద్ధ బకాయిలు/పన్నులు/ఫీజులు ఏవేని ఉన్నట్లయితే అవన్నీ మరియు అపరిష్కృతంగా ఉన్న విద్యుత్ చార్జీలు, నీటి చార్జీలు, మెయింటనెన్స్ చార్జీలు వగైరా గురించి తమ సొంత విచారణ చేసుకోవలసిందిగా బిడ్డర్లకు తెలియజేయడమైనది. **(7)** ఎట్టి కారణం తెలుపకనే టెండరు లేదా అన్ని ఆఫర్లను అంగీకరించు లేదా తిరస్కరించు హక్కును మరియు వేలాన్ని రద్దుపరచు లేదా ఎడ్జార్న్ చేయు లేదా వాయిదా వేయు హక్కు మరియు ఎట్టి ముందస్తు నోటీసు లేకుండానే ఈ అమ్మకం నియమ నిబంధనలలో వేటినైనా మార్పుచేయుటకు సర్వహక్కులు అధీకృత అధికారికి కలవు. **(8)** సెక్యూర్డ్ క్రెడిటార్, **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్** తరఫున **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అది అలానే"** స్థితిలో మరియు **"ఏది ఎట్టి పునర్విమర్శకు మరియు ఫిర్యాదు లేని"** ప్రాతిపదికన పైన తెలిపిన ఆస్తులు విక్రయించబడతాయి. **(9)** ఔత్సాహిక బిడ్డర్లకు ఆస్తి యొక్క టైటిల్ డీడ్స్ మరియు ఎన్‌కంబ్రెన్స్‌ల గురించి తమ స్వంత స్వతంత్ర మదింపు / విచారణ చేసుకొను స్వేచ్ఛ కలదు. బిడ్డును దాఖలు చేయడం ద్వారా బిడ్డరు వాస్తవంగా తనిఖీ చేసుకున్నారా లేదా వెరిఫై చేశారా లేదా అనే దానితో లేకుండా ఆస్తుల స్థితి, సంబంధిత డాక్యుమెంట్లు, సమాచారం వగైరా గురించిన పూర్తి పరిజ్ఞానం బిడ్డరు కలిగి ఉన్నట్లు భావించబడుతుంది. బిడ్డర్లు వారి సంతృప్తి మేరకు మరియు అట్టి అవసరార్థం సెక్యూర్డ్ ఆస్తులను తనిఖీ చేసుకున్నారని మరియు ఆమోదించారని భావించబడుతుంది. బిడ్డర్లు బిడ్స్ దాఖలు చేయడానికి ముందుగా వారి స్వంత ప్రయోజనం మేరకు మరియు స్వంత ఖర్చులతో ఆవరణ ఏరియాను మరియు ఏదేని ఇతర సంబంధిత సమాచారాన్ని వెరిఫై చేసుకొనవచ్చును. బిడ్డరు అసెట్స్/ ఆస్తుల పేర్లు, వివరాలు, వివరణలు, పరిమాణాలు, నాణ్యతలు, స్పెసిఫికేషన్లు, కొలతలు, సరిహద్దులు మరియు వాటిని ఆనుకొని ఉన్న వాటి గురించి స్వయంగా సంతృప్తి చెందారని మరియు అసెట్స్/ ఆస్తుల వివరములను మరియు వాటి స్థితిని పోల్చడం ద్వారా ఎట్టి తేడా లేదా వ్యత్యాసాన్ని పరిగణలోకి తీసుకోకుండా తనచే కొనుగోలు చేయబడిన అసెట్స్/ ఆస్తులను బిడ్డరు పొందినట్లు లేదా వాటి ఉనికిని ఆమోదించినట్లు భావించబడుతుంది. పైన తెలిపిన పేరాలో ఏదేని అంశానికి సంబంధించిన ఎట్టి బాధ్యతను అధీకృత అధికారి స్వీకరించరు. **(10)** అమ్మకం కొరకు అందిన మరియు / లేదా అంగీకరించబడిన ఆఫర్లను బదిలీ చేయవీలులేదు. **(11)** ఈ విషయానికి సంబంధించిన ఏవేని వివాదాలు **"విజయవాడ"** లేదా **"ప్రొద్దటూరు" లోని న్యాయస్థానాల న్యాయ పరిధిలోకి మాత్రమే వస్తాయి. (12)** పైన తెలిపిన ఋణగ్రహీతలు/ హామీదార్లు/ తనఖాదార్లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లని రూల్ 6(2) & 9(1)ల ప్రకారం ఈ పత్రికా ప్రకటన 30 రోజుల నోటీసుగా జారీ చేయడమైనది. **(13)** ఆస్తులను **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నం.5/502, గ్రౌండ్ ఫ్లోర్, గాంధీరోడ్, ప్రొద్దటూరు. ఫోన్: 08564242261/63, ముందస్తు అనుమతితో తేది: 08-01-2018 నుండి తేది: 09-02-2018** ఏవైనా పనిదినములలో **ఉ. 11 గం.ల నుండి సా. 4 గం.ల వరకు తనిఖీ చేసుకోవచ్చును.**

తేది: 07 జనవరి, 2018, ప్రదేశం: ప్రొద్దటూరు — **సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్**

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని **ఈనాడుతో** పాటు అనేక పత్రికలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ **'న్యూస్‌టుడే'**కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన **యువతీ యువకులు** కావలెను.

అర్హత : డిగ్రీ; **వయస్సు : 35 సంవత్సరాల లోపు**

అభిరుచి : వార్తల రూపంలో ప్రజాసమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన. స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక-రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండేతత్వం కలిగి ఉండాలి. ఆసక్తి ఉన్న విశ్రాంత ఉద్యోగులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హత, నైపుణ్యాలను బట్టి ఎంపిక చేయడం జరుగుతుంది.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు

ప్రొద్దుటూరు టౌన్, రాజుపాలెం గ్రామీణ

సరళమైన తెలుగులో రాయగల నేర్పు; లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహనశక్తి, నేర్పు పరిశీలనకు అర్హత పరీక్ష **09-01-2018 (మంగళవారం)** ఉదయం **11.00** గంటలకు నిర్వహిస్తున్నాం. ఆసక్తిగల అభ్యర్థులు ఈ కింది చిరునామాలో రాత పరీక్షకు హాజరు కాగలరు.

చిరునామా : ఈనాడు ప్రధాన కార్యాలయం, గూడూరు గ్రామం, ఆలంఖాన్‌పల్లి రోడ్, కడప జిల్లా.

పులివెందుల

ప్రభుత్వ బడులపై నమ్మకం పెరగాలి

బలపనూరు(సింహాద్రిపురం), న్యూస్‌టుడే: ప్రభుత్వ బడులపై ప్రజల్లో నమ్మకం పెరగాలని, అందుకు తగ్గట్టుగానే బడిలో చదివే ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొనేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు అశ్వర్థనారాయణరెడ్డి అన్నారు. శనివారం బలపనూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి దాతల సాయంతో పాఠశాలలో ఏర్పాటైన వసరులను తెలియజేశారు. విద్యార్థుల్లో గతంలో కంటే మెరుగైన ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. పాఠశాల హెచ్‌ఎం భాస్కరరెడ్డి మాట్లాడుతూ బోధనలో ఉపాధ్యాయుల లోపాలుంటే వెంటనే తెలియజేయాలని పిల్లలు, తల్లిదండ్రులకు సూచించారు.

పంటల బీమా ఇచ్చేదెన్నడు?

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామసభలు నిర్వహించిన ప్రతిసారి పంటల బీమాకు సంబంధించి వినతిపత్రం ఇస్తున్నామే కాని ఇంతవరకు వాటిపై ఎలాంటి సమాచారం ఇవ్వలేదంటూ వై.కొత్తపల్లె గ్రామ సర్పంచి షెక్షావలీ విమర్శించారు. శనివారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆమె స్థానిక వైకాపా నాయకుడు భాస్కరరెడ్డితో కలిసి 2012, 2014కు సంబంధించిన పంటల బీమా జాప్యంపై వినతిపత్రాన్ని తహసీల్దారుకు అందించారు. ఇలా ఎన్నిసార్లు ఇచ్చినా ఫలితం ఉండటం లేదని, అలాంటప్పుడు ఈ సభలు ఎందుకంటూ వారు అక్కడి నుంచి వెనుదిరి వెళ్లారు. అంతకు ముందు జన్మభూమి కమిటీ సభ్యుడు మధుసూదన్‌రెడ్డి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో కోటీశ్వరులకు పింఛన్లు ఇస్తున్నారు కానీ పేదలకు ఇవ్వడం లేదని ఇకనైనా అందరికీ అందేలా చూడాలని సూచించారు. అలాగే కసనూరు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో పలువురు రైతులు పంటలబీమా అందకపోవడంపై అధికారులకు వినతి పత్రం అందించారు.

జగన్‌ను విమర్శించే హక్కు తెదేపా, కాంగ్రెస్ నేతలకు లేదు


వేంపల్లెలో మాట్లాడుతున్న వైకాపా నేతలు

వేంపల్లె, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు పాదయాత్ర చేపట్టిన ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు తెదేపా, కాంగ్రెస్ పార్టీ నేతలకు లేదని వైకాపా మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీఎస్ షెక్షావలీ పేర్కొన్నారు. వేంపల్లెలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఇది చూసి ఓర్వలేకే తెదేపా, కాంగ్రెస్ నేతలు జగన్‌పై నిందారోపణలు చేస్తున్నారన్నారు. జగన్‌పై విమర్శలు చేస్తే ఆయా పార్టీలలో తమ ప్రాధాన్యత పెరుగుతుందన్న ఉద్దేశ్యంతోనే సదరు నేతలు ఇలా చేస్తున్నారని పేర్కొన్నారు. పులివెందుల ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నేత తులసిరెడ్డి జగన్‌ను విమర్శించడం తగదన్నారు. మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి నిసార్‌బాషా, వైకాపా మండల ప్రచార కమిటీ కన్వీనర్ బాబాషరీఫ్, మండల మైనార్టీ సెల్ కార్యదర్శి పూల కాలేష, మండల సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు మునేష్, మండల ట్రేడ్ యూనియన్ కన్వీనర్ అంజి, వైకాపా మైనార్టీ సెల్ కన్వీనర్ అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దు

సింహాద్రిపురం: దివ్యాంగులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని జిల్లా భాజపా మాజీ అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక పాఠశాల వద్ద వికలాంగుల సంఘం అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి కసనూరు గ్రామానికి చెందిన దివ్యాంగుడు వేణుగోపాల్‌కు ఆర్థికసాయాన్ని అందించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలను అందించారు. పాఠశాల హెచ్‌ఎం రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి


పులివెందుల గ్రామీణ: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు


పులివెందుల: మాట్లాడుతున్న నంద్యాల హేమాద్రిరెడ్డి


వేంపల్లె: చంద్రన్న బీమా బాండును పంపిణీ చేస్తున్న అధికారులు

భద్రంపల్లె(తొండూరు), న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకే జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నామని మండల ప్రత్యేకాధికారి జయరామయ్య అన్నారు. మండల పరిధిలోని భద్రంపల్లె, పాలూరు గ్రామాల్లో శనివారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందేలా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండల తహసీల్దారు వెంకటసుబ్బయ్య మాట్లాడారు. సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి ఏళ్లు గడుస్తున్నా పరిష్కరించలేదని అధికారులపై గ్రామస్థులు మండిపడ్డారు. గ్రామ నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకోగా అక్కడే ఉన్న ఎస్సై శ్రీనివాసులు ఆపారు. మండల అధికారులు, గ్రామ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందేలా చూడండి

వేల్పుల(వేముల): ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని ఎంపీపీ లింగాల ఉషారాణి అన్నారు. శనివారం వేల్పులలో జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీపీ హాజరై మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందడంలేదన్నారు. నిజమైన అర్హులకు పథకాలను అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రత్యేకాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే వినతులను స్వీకరించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. తహసీల్దారు చిన్నయ్య, ఎంపీడీవో శివరాంప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం రేషనుకార్డులను పంపిణీ చేశారు. ఎంఈవో రామ్మోహన్‌రెడ్డి, వైద్యాధికారి శ్రీధర్‌రెడ్డి, ఏవో శ్రీవాణి, పశువైద్యాధికారి శ్రీవాణి, గృహనిర్మాణశాఖ ఏఈ శ్రీనివాసులు, ఏపీవోలు గంగరాజు, గురురాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఇ.కొత్తపల్లె(పులివెందుల గ్రామీణ): ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అక్రమ్‌బాషా, తహసీల్దారు ఎల్‌వీ ప్రసాద్‌లు పేర్కొన్నారు. మండలంలోని ఇ.కొత్తపల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు శనివారం గ్రామసభ నిర్వహించారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, తదితర వాటి కోసం గ్రామస్థులు అర్జీలు సమర్పించారు. పోషకాహార ప్రదర్శన, వైద్యశిబిరం నిర్వహించారు. సంక్రాంతి కానుకలు, రేషనుపత్రాలు అందజేశారు. పంచాయతీరాజ్ ఏఈ రఘురామిరెడ్డి, ఉపాధి ఏపీవో గంగాభవాణి, ఏపీఎం హరిప్రసాద్, బీమామిత్ర సావిత్రి, ఉప సర్పంచి సూర్యనారాయణ, సింగిల్ విండో అధ్యక్షుడు నీలకంఠారెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, పశుసంవర్ధక శాఖ జేడీ జయకుమార్, ఏపీడీ నాగరాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పులివెందుల: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందడుగు వేయాలని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నంద్యాల హేమాద్రిరెడ్డి అన్నారు. స్థానిక పాత రవీంద్రనాథ్ హైస్కూల్‌లో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, పేదప్రజల అభ్యున్నతే ధ్యేయంగా తెదేపా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పులివెందుల ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలోమెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్యపరికరాలు, వైద్యనిపుణులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. వైకాపా కౌన్సిలర్ వరప్రసాద్ మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం సత్ఫలితాలను ఇవ్వలేదన్నారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్లకు దరఖాస్తులు చేసుకున్నా మంజూరు చేయకపోవడంతో ప్రజలు విసిగిపోయారని చెప్పారు. పురపాలిక కమిషనర్ మధుసూదన్‌రెడ్డి, జన్మభూమి కమిటీ పట్టణ అధ్యక్షుడు పుచ్చాప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పురపాలిక డీఈ దస్తగిరి, మెప్మా అధికారి రవి తదితరులు పాల్గొన్నారు.

లింగాల: మండలంలోని మురారిచింతల, అంబకపల్లె గ్రామాల్లో శనివారం జన్మభూమి-మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి పురుషోత్తం మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. సామూహిక సీమంతాలు చేసి, చంద్రన్న కానుకలు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఎంపీడీవో సురేంద్రనాథ్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

వేంపల్లె: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టిందని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులురెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పాములూరు, అయ్యవారిపల్లెల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. చంద్రన్న బీమా బాండ్లు, ఉపకార వేతనాలు, రేషనుకార్డులు, సంక్రాంతి కానుకలను అందజేశారు. తహసీల్దారు ప్రభాకరరెడ్డి, ఎంపీడీవో వెంకటరమణయ్య, ఎంఈవో ప్రభావతి, ఏవో జోత్స్న, వెలుగు ఏపీఎం ఖాదర్‌వలీ, పశువైద్యాధికారి రాధిక, సర్పంచులు మధుప్రభాకరరెడ్డి, లక్ష్మీదేవి, నారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధుసూదన్ పాల్గొన్నారు.


వేముల: బియ్యం పత్రాలను పంపిణీ చేస్తున్న అధికారులు


పులివెందుల గ్రామీణ: నృత్యం చేస్తున్న విద్యార్థినులు


తొండూరు: ప్రదర్శనగా వెళ్తున్న విద్యార్థులు

పులివెందులలో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ.)
టమోట	5
ఉల్లిగడ్డలు	40
బంగాళదుంపలు	20
బెండకాయలు	30
వంకాయలు	20
క్యారెట్	60
ముల్లంగి	30
మిరపకాయలు	30
కాకర	40
చిక్కుడు	40
బీన్స్	30
మటిక్కాయలు	40
బీట్రూట్	40

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	420
స్కిన్‌లెస్ (చికెన్)	180
100 గుడ్లు	380
డజను	54
చేపలు	100

తెరపై ఈనాడు

సుజాత : హలో
శ్రీనివాస: 2 కంట్రీస్ ,
లక్ష్మి : ఒక్కక్షణం
మారుతి :ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
వేంపల్లె :
వేంకటేశ్వర- ఎంసిఏ,
తిరుమల - మాయామహల్
నూర్జహాన్ - ఒక్క క్షణం

చెన్నై పర్యటనలో విద్యార్థులు


చెన్నైలోని మెరినా బీచ్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: హిమకుంట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం కడప నగరం నుంచి ప్రత్యేక విమానంలో చెన్నై చేరుకొన్నారు. దాత రమేష్‌రెడ్డి సహకారంతో పోటీ పరీక్షల్లో సత్తాచాటిన విద్యార్థులతో కలిసి పాఠశాల ఉపాధ్యాయులు అంతా కలిసి విమానంలో చెన్నై తరలివెళ్లారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత సమాధి, మెరీనా బీచ్ ప్రాంతాల్లో పర్యటించి, సైన్స్ మ్యూజియంను సందర్శించామని పాఠశాల హెచ్‌ఎం రామకృష్ణయ్య తెలిపారు. ఇలాంటి పర్యటన వల్ల విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతోందని ఆయన చెప్పారు.

నేడు 5కె రన్

వేంపల్లె, న్యూస్‌టుడే: వేంపల్లెలో ఆదివారం 5కె రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటరమణయ్య తెలిపారు. ఉదయం 6.30 గంటలకు స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నుంచి ఆర్టీసీ బస్టాండు మీదుగా కడప బైపాస్‌రోడ్డు వరకు 5కె రన్ ఉంటుందని, అధికారులు, ప్రజలు, విద్యార్థులు హాజరు కావాలని ఆయన కోరారు.

సింహాద్రిపురం: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6.30 గంటలకు 5కె రన్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కృష్ణమూర్తి తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు.

వర్మీకంపోస్టు కేంద్రానికి భూమిపూజ

భద్రంపల్లె(తొండూరు), న్యూస్‌టుడే: గ్రామాల్లో పడేసిన వ్యర్థపదార్థాలను ఒకచోట వేసి వర్మీకంపోస్టు ద్వారా ఎరువును తయారు చేయవచ్చునని వ్యవసాయశాఖ జేడీ ఠాగూర్‌నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని భద్రంపల్లె గ్రామంలో వర్మీకంపోస్టు కేంద్రానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి గ్రామంలోని వ్యర్థ పదార్థాలు, చెత్తతో ఎరువును తయారుచేయవచ్చని సూచించారు. దీని ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధితోపాటు, గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపడుతుందని సూచించారు. అనంతరం భద్రంపల్లెలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. కార్యక్రమంలో ఉపాధి అధికారులు, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న వ్యవసాయశాఖ జేడీ ఠాగూర్‌నాయక్

పులివెందుల

ప్రధానమంత్రి సహాయనిధి మంజూరు

పులివెందుల, న్యూస్‌టుడే: జిల్లా పరిధిలో వివిధ ప్రాంతాల్లో నివసిస్తూ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యసేవలు చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత లేని బాధితులకు ప్రధానమంత్రి సహాయనిధి కింద శనివారం రూ.4.50 లక్షలు నిధులు మంజూరైంది. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చొరవతో వెన్నుముక వ్యాధితో బాధపడుతున్న ప్రొద్దుటూరుకు చెందిన షాదిక్‌హూస్సేన్‌కు రూ.1.50లక్షలు, కర్నూలుకు చెందిన రఘురామయ్య లివర్ వ్యాధితో బాధపడుతుండడంతో వైద్యసేవల కోసం రూ.3 లక్షలు మంజూరైంది. ఈ మేరకు బాధిత కుటుంబసభ్యులు ఎంపీ అవినాష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

కష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు..


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

వెలిదండ్ల (లింగాల), న్యూస్‌టుడే: విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు సాగినప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని లయోలా డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు అమల్‌రాజు పేర్కొన్నారు. లయోలా ల్యాప్ట్ అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం వెలిదండ్ల ఉన్నత పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడానికి నిరంతరం కష్టపడి చదవాలని సూచించారు. కళాశాల విద్యార్థులు చంద్రలేఖ, వసంత, అమల బృందం వేసిన 'చదువుల కోసం ఆరాటం' నాటిక అలరించింది. అనంతరం సినిమా పాటలకు నృత్యాలు చేశారు. ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గౌస్, ఉపాధ్యాయులు, కల్చరర్ కోఆర్డినేటరు వసంతకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు


వివిధ నాయకుల వేషధారణలలో చిన్నారులు

పాములూరు(వేంపల్లె), న్యూస్‌టుడే: మండలంలోని పాములూరులో శనివారం అంగన్వాడీ కేంద్రం చిన్నారులు వేసిన వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. అంగన్వాడీ నిర్వాహకురాలు బీఎస్ లక్షుమ్మ నేతృత్వంలో చిన్నారులు భరతమాత, గాంధీజీ, మదర్‌థెరిస్సా తదితరుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ రత్నకుమారి, చంద్రలీల, తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే పాఠశాలల అభివృద్ధి

అచ్చవెల్లి(పులివెందుల గ్రామీణ), న్యూస్‌టుడే: యాజమాన్య కమిటీ సభ్యులు, ఉపాధ్యాయుల సమష్టి కృషితోనే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి సాధ్యం అవుతుందని ప్రధానోపాధ్యాయుడు రఘునాథరెడ్డి అన్నారు. మండల పరిధిలోని అచ్చవెల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల ఆవాస ప్రాంత విద్యా ప్రణాళికపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా ప్రణాళికపై హాజరైన వారితో చర్చించారు. ఈ శిక్షణకు అచ్చవెల్లి ప్రాథమిక, హరిజనవాడ, ఎర్రిపల్లె, ఉలిమెళ్ల, పెద్దరంగాపురం, రచ్చుమర్రిపల్లె, పలు పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు, యాజమాన్య కమిటీ సభ్యులు హాజరయ్యారు.


ప్రసంగిస్తున్న ప్రధానోపాధ్యాయుడు రఘునాథరెడ్డి

ఘనంగా త్యాగరాజన్ ఆరాధనోత్సవం


పులివెందుల: త్యాగరాజన్ చిత్రపటాన్ని పురవీధుల్లో ఊరేగిస్తున్న నాయీబ్రాహ్మణులు


సింహాద్రిపురం: నివాళి అర్పిస్తున్న బీటెక్ రవి, తదితరులు

పులివెందుల, న్యూస్‌టుడే: స్థానిక పాత సంతమార్కెట్‌లో వెలసిన ఆంజనేయస్వామి ఆలయం ప్రాంగణంలో శనివారం సంగీత విద్వాంసుడు త్యాగరాజన్ ఆరాధనోత్సవం ఘనంగా నిర్వహించారు. నాయీబ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు నాగభూషణం ఆధ్వర్యంలో ఆరాధనోత్సవం సందర్భంగా పురవీధుల్లో త్యాగరాజన్ చిత్రపటాన్ని ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు నరసింహులు, బ్రహ్మయ్య, రామాంజనేయులు, నాగార్జున, రవిశంకర్, కొండయ్య, మునయ్య, రమణ, శివనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం: సంగీత విద్వాంసుడు త్యాగరాజన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శనివారం నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి ఉత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం నాయీబ్రాహ్మణ సభ్యులతో ఆయన మాట్లాడుతూ పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు అవసరం ఉన్న వారు జన్మభూమి సభలో దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. త్యాగరాజన్ చిత్రపటానికి పత్యేక అలంకరణ చేసి ప్రత్యేక వాహనంలో గ్రామోత్సవం నిర్వహించారు. తహసీల్దారు కార్యాలయం వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయం నుంచి గ్రామంలోని ప్రధాన వీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రఘునాథరెడ్డి, మారెడ్డి జోగిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు వేముల శివశంకర్, హరి, తిరుపాలు, టి.రామచంద్రుడు, వి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జన్మభూమి సభల్లో రాజకీయాలు మాట్లాడడం తగదు

వేంపల్లె, న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామసభల్లో రాజకీయాలు మాట్లాడడం తగదని వేంపల్లె సర్పంచి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. పులివెందులలో ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన జన్మభూమి సభలో ఎంపీ అవినాష్‌రెడ్డి వ్యవహరించిన తీరు సరిగా లేదని ఆయన పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జన్మభూమి సభ ప్రజల సమస్యలు చర్చించేందుకే కానీ రాజకీయాలు మాట్లాడేదానికి కాదన్నారు. అందుకే ఈ సభలో ముఖ్యమంత్రి అభివృద్ధి గురించే మాట్లాడారు కానీ ఏ ఒక్కరిపై విమర్శలు చేయలేదన్నారు. ఎంపీ రాజకీయాలు మాట్లాడి ఏదో జరిగిపోయినట్లు ఎవరికెవ్వరికో ఫిర్యాదులు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రిపై వైకాపా నేతలు విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. మండల తెదేపా ప్రధాన కార్యదర్శి సాంబశివారెడ్డి, షేక్‌వలీ, కొండయ్య, సాదక్‌వలీ, రవీంద్రనాథరెడ్డి, హరి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సర్పంచి విష్ణువర్ధన్‌రెడ్డి

ఘనంగా సంక్రాంతి పర్వదిన వేడుకలు


భోగి మంటలు వెలిగిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్ హైమావతి

పులివెందుల, న్యూస్‌టుడే: ఈనెల 14వ తేదీన సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముందస్తుగా స్థానిక నారాయణ పాఠశాలలో శనివారం సంక్రాంతి పండగ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో వివిధ రకాల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. భోగి మంటలు వెలిగించారు. దీంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

చక్రాయపేట, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని విద్యార్థులు పేర్కొన్నారు. శనివారం స్థానిక జూనియర్ కళాశాల నుంచి ఓబులనాయునుపల్లె గ్రామం వరకు ప్రిన్సిపల్ శంకరయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ శంకరయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, శుద్ధిజలాలు, మరుగుదొడ్లు, వీధిదీపాలు లాంటి మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని పేర్కొన్నారు. అధ్యాపకుడు సాయిరామ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రవికుమార్, రాజేంద్ర, ఆదిలక్ష్మి, శ్రీదేవి, ద్రాక్షాయణి, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి

పులివెందుల, న్యూస్‌టుడే: అంధులమని నిరుత్సాహం పడకుండా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని మాజీ ఎమ్మెల్యే పురుషోత్తమరెడ్డి అన్నారు. శనివారం స్థానిక వికలాంగుల కార్యాలయంలో అంధుల లిపి ప్రదాత లూయీ బ్రెయిలీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అంధులకు ఉచితంగా నిత్యవసర సరకులు, కార్యాలయానికి మైక్‌సెట్‌ను వితరణగా అందజేశారు. లూయీ బ్రెయిలీని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


లూయీకి నివాళి అర్పిస్తున్న ప్రతినిధులు

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం


కార్యకర్తలకు పార్టీ కండువా వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందుల ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీనివాసులరెడ్డి అన్నారు. తొండూరు మండలం ఇనుగలూరు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరే కార్యక్రమాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. వారందరికి ఆయన పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమని, భాజపా పాలనలో అభివృద్ధి జరిగిందేమీ లేదని పేర్కొన్నారు. నాయకుడు విశ్వనాథ, కార్యకర్తలు పాల్గొన్నారు.

8 నుంచి వేంపల్లెలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

వేంపల్లె: సంక్రాంతి పండగను పురస్కరించుకొని వేంపల్లెలో ఈనెల 8వ తేదీ నుంచి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో పోటీలు జరుగుతాయని, విజేతలకు రూ.20116, రూ.10116, రూ.5116 అందజేస్తామన్నారు. 9849437964, 9885793945 నెంబర్లకు ఫోన్ చేసి తమ జట్ల పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

రాజంపేట

కోదండరాముడికి అభిషేకాలు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఏకశిలానగరిలో కొలువైన కోదండ రామాలయంలో శనివారం సుప్రభాత సమయంలో వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించారు. ఉషోదయం వేళ ఆలయ ఉప కార్యనిర్వాహణాధికారి ఎం.లక్ష్మణ్‌నాయక్ రఘురాముడికి పట్టువస్త్రాలు, పుష్పాలు, ఫలాలు సమర్పించారు. గర్భాలయంలో సీతా రామలక్ష్మణుల మూర్తులకు అభిషేకాలు చేసి పట్టువస్త్రాలు, పుష్ప మాలికలు, ఆభరణాలతో సుందరంగా అలంకరించారు.




జగదభిరాముడికి అభిషేక సామగ్రి సమర్పిస్తున్న డిప్యూటీ ఈవో లక్ష్మణ్‌నాయక్

వైభవంగా లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణం

మాధవరం-I (సిద్దవటం), న్యూస్‌టుడే : మాధవరం-1 గ్రామంలోని బంగారుపేటలో శనివారం శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక సీతారాములస్వామి ఆలయంలో గోవిందమాల ధరించిన భక్తులు స్వామివారికి కల్యాణ వేడుకలు జరిపించారు. ఈసందర్భంగా తితిదేకు చెందిన వేదపండితులు స్వామివారికి వివిధ రకాల పూజలు చేశారు. ఉత్సవ విగ్రహాలను అలంకరించి భక్తుల సమక్షంలో వైభవంగా కల్యాణం నిర్వహించారు. సాయంత్రం బంగారుపేట నుంచి ఎస్‌కేఆర్‌నగర్, మాధవరం, వెంకటేశ్వరపురం, రామకృష్ణాపురం, పార్వతీపురం మీదుగా స్వామివారి ఊరేగింపు ఘనంగా ప్రదర్శించారు.





కల్యాణ వేడుకలకు హాజరైన భక్తులు

ప్రత్యేక అలంకరణలో లక్ష్మీ వేంకటేశ్వరుల ఉత్సవమూర్తులు

డీబీఎఫ్ బాధ్యుడిగా వెంకటరమణ


సుండుపల్లి, న్యూస్‌టుడే : దళిత బహుజన పార్టీ రాజంపేట నియోజకవర్గ బాధ్యుడిగా సుండుపల్లి మండలం పెద్దినేనికాలువ గ్రామం రెడ్డివారిపల్లెకు చెందిన డి.వెంకట్రమణను నియమిస్తూ పార్టీ జాతీయ అధ్యక్షుడు వి.కృష్ణస్వరూప్ ఉత్తర్వులు జారీచేశారు. ఈసందర్భంగా వెంకటరమణ శనివారం సుండుపల్లిలోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

రాజంపేటలో మార్కెట్ ధరలు

(నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
టమోటాలు	10
పచ్చిమిర్చి	20
వంకాయలు	20
బీట్రూట్	30
ఉర్లగడ్డ	20
క్యారెట్	60
బీన్స్	30
చిక్కుడు	30
క్యాబేజీ	20
ఎర్రగడ్డలు	40-50
అల్లం	60
బెండకాయలు	32
మటిక్కాయలు	30
కాకర	30
బీరకాయలు	32



మాంసం ధరలు

	కిలో (రూ)
పొట్టేలు మాంసం	420-480
చికెన్	
బాయిలర్(లైవ్)	100
బాయిలర్ స్కిన్	160
బాయిలర్ స్కిన్‌లెస్	180
నాటుకోడి లైవ్	300
నాటుకోడి స్కిన్	350-380

తెరపై ఈనాడు

సుదర్శన్ : హలో, **ఎన్‌ఎస్ఆర్ :** ఎంసీఏ **పీవై :** 2కంట్రీస్, **బీఎస్ :** ఒక్క క్షణం, **సమద్ :** పైసా వసూల్ **నందలూరులో : విజయ్‌భాస్కర్ :** హలో

గొంతు తడపని జలమణి

- పనిచేయని పరికరాలు.. మరమ్మతులపై నిర్లక్ష్యం
- విద్యార్థులకు తప్పని తాగునీటి వెతలు
- నిరుపయోగంగా సామగ్రి.. పట్టించుకోని అధికారులు



బోరు నీరే దిక్కు

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా రూ.కోట్లు కుమ్మరిస్తున్నాయి. పేద విద్యార్థులకు సురక్షిత జలాలు అందించాలన్న సదాశయంతో నాలుగేళ్ల కిందట 'జలమణి' పథకానికి ఆర్భాటంగా శ్రీకారం చుట్టారు. ఇందుకోసం మొదటి విడతలో తాగునీటి సమస్య జఠిలంగా ఉన్న విద్యాలయాలను ఎంపిక చేశారు. నీటిని శుద్ధిచేసే యంత్ర పరికరాలను అమర్చారు. కొన్నాళ్లు బాగానే పనిచేశాయి. తర్వాత సాంకేతిక లోపాలతో మొరాయించాయి. మరమ్మతులు చేయించకపోవడంతో రెండేళ్లుగా మూలనపడ్డాయి. వాటిని బాగు చేయించి వినియోగంలోకి తీసుకొచ్చే ప్రయత్నం ఎవరూ చేయడం లేదు. ఫలితంగా చిన్నారులకు గుక్కెడు రక్షిత నీరు కరవే.



రాచపల్లిలో పనిచేయని పరికరాలు



కొత్త మాధవరంలో నిరుపయోగం



కొత్తమాధవరంలో రోజూ కొనుగోలు చేయాల్సిందే

మంటపంపల్లె (ఒంటిమిట్ట), న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శుద్ధినీటిని అందివ్వాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన జలమణి పథకాలు మూలకు చేరాయి. మరమ్మతుల్లేక ఏళ్ల తరబడి నిరుపయోగంగా మారాయి. ఒంటిమిట్ట మండల పరిధిలో నాలుగు ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 2017- 18 విద్యా సంవత్సరానికిగాను 1,213 మంది పేద విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఒక్కచోట కూడా రక్షిత నీటి వసతి లేదు. నాలుగేళ్ల కిందట చేతి పంపులు, గొట్టపు బావుల్లో నీరు అందుబాటులో ఉండేది. భూగర్భంలో జలమట్టాలు తరిగిపోవడంతో నీటిలో ఉప్పులు, జవుకుల శాతం అధికంగా ఉండేది. తాగేందుకు అనువుగా లేకపోవడంతో 'జలమణి' పథకం కింద జడ్పీ ఉన్నత పాఠశాలల్లో శుద్ధి పరికరాలను ఏర్పాటు చేశారు. ఆరంభంలో కొన్నాళ్లు బాగానే పనిచేశాయి. తర్వాత నిర్వహణకు నిధుల కొరత తలెత్తింది. గుత్తపత్రాలు ఆహ్వానించి పనులు చేయించిన గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ అధికారులు ఆ తర్వాత పాఠశాలల్లో అమర్చిన పరికరాలు ఎలా పనిచేస్తున్నాయని అటువైపు తొంగి చూడలేదు. క్రమేణా అవి నిరుపయోగంగా మారాయి. పాఠశాల కమిటీ, ఉపాధ్యాయులు కూడా వాటిని బాగుచేయించే యత్నం చేయలేదు.

● ఒంటిమిట్ట జడ్పీ ఉన్నత పాఠశాలలో 197 మంది బాలురు, 223 మంది బాలికలు ఉన్నారు. ఇక్కడ మూడేళ్ల కిందట ఏర్పాటు చేసిన జలమణి యంత్రం సాంకేతిక లోపాలతో పనిచేయడం లేదు. వినియోగంలోకి తీసుకురావాలనే ఆలోచన ఎవరికీ తట్టలేదు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న బోరులో వస్తున్న ఉప్పుల నీటినే తాగాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. పైగా ఒక్కోసారి నీరు అందుబాటులో లేకపోవడంతో పిల్లలు బయటికి వెళ్లాల్సి వస్తోంది.

● రాచపల్లె పాఠశాలలో 243 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. ఇక్కడ కూడా జలమణి పరికరాలు వాడకంలో లేవు. పిల్లలకు బోరు నీరే దిక్కయింది. కొత్తమాధవరంలో 293 మంది పిల్లలు ఉన్నారు. వీరంతా సొంత ఖర్చులు, ఉపాధ్యాయుల సాయంతో ప్రతి రోజు రక్షిత నీటిని ప్రైవేటు వ్యాపారుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. రెండేళ్లుగా డబ్బు వెచ్చించి కొనాలంటే ఇబ్బందిగా ఉందని పేద విద్యార్థులు వాపోతున్నారు. మంటపంపల్లె పాఠశాలలో 257 మంది ఉండగా ఎక్కడా అదే పరిస్థితి.

పరికరాలు నిరుపయోగం



మా బడిలో 240 మందికి పైగా చదువుకొంటున్నారు. విద్యార్థులకు రక్షిత నీరు సరఫరా చేసేందుకు జలమణి పథకంలో పరికరాలను అమర్చారు. మొదట కొన్నాళ్లు పనిచేశాయి. తాగునీరు రుచిగా ఉండేది. తర్వాత ఏమైందోగాని పనిచేయట్లేదు. ఇంతవరకు వాటిని బాగు చేయలేదు. రెండేళ్లుగా సామగ్రి నిరుపయోగంగా ఉంది. ప్రస్తుతం బోరులో వస్తున్న నీరు తాగలేక ఇబ్బందిపడుతున్నాం. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలి. రక్షిత నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలి.

- పల్లె జయచంద్రారెడ్డి, పదో తరగతి విద్యార్థి, రాచపల్లె


మరమ్మతులు చేయలేదు



మా పాఠశాలలో 420 మంది విద్యాభ్యాసం చేస్తున్నారు. జలమణి పథకంలో భాగంగా మా బడిలో అమర్చిన పరికరాలు మూడేళ్లుగా అసలు పనిచేయట్లేదు. మరమ్మతులు చేయించలేదు. గత్యంతరం లేక అందుబాటులో ఉన్న నీటినే తాగుతున్నాం. ఒక్కొక్కసారి నీటి సమస్య వస్తుంది. దీంతో అవస్థలు తప్పడం లేదు.

- పొన్నోలు ప్రసాద్, పదో తరగతి, జడ్పీ ఉన్నత పాఠశాల, ఒంటిమిట్ట

కొనుగోలు చేస్తున్నాం



మా పాఠశాలలో ఏర్పాటు చేసిన జలమణి సామగ్రి వృథాగా ఉంది. బోరునీటిలో ఉప్పుల శాతం అధికంగా ఉండటంతో తాగలేకపోతున్నాం. ప్రతిరోజు సెక్షనుకు ఒక శుద్ధినీటి డబ్బాను కొనుగోలు చేస్తున్నాం. అందరికీ రోజుకి 10 క్యాన్లు నీరు కావాలి. నిత్యం ఇలా కొనాలంటే కష్టంగా ఉంది.

- చెరువుపల్లి ప్రవల్లిక, తొమ్మిదో తరగతి విద్యార్థిని, జడ్పీ ఉన్నత పాఠశాల, కొత్తమాధవరం

దృష్టిసారిస్తాం



జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో ఇదివరకు జలమణి పథకంలో రక్షిత జలాలు అందించేందుకు పరికరాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అవి పనిచేయట్లేదని చెబుతున్నారు. వాస్తవమేంటో తెలుసుకుంటా. ఎందుకు పనిచేయలేదో సమాచారం తెప్పించుకొంటా. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకొంటాం.

- పి.విద్య, ఏఈ, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ, ఒంటిమిట్ట

మొక్కలతో ఆహ్లాదం.. ఆనందం

రాజంపేట, న్యూస్‌టుడే : మొక్కలను నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు ఆహ్లాదం.. ఆనందం సమకూరుతాయని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. సహారా ఇండియా పరివార్ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్వోబీపై ఇరువైపులా ఉన్న నడకదారిపై ఏర్పాటు చేసిన కుండీల్లో శనివారం 200 మొక్కలు నాటారు. ఆర్డీవో వి.వీరబ్రహ్మం, డీఎస్పీ లక్ష్మీనారాయణ, సహారా ఇండియా ఆంధ్ర, తమిళనాడు ఏరియా మేనేజర్ సుధీర్‌రెడ్డితో కలిసి మేడా మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్వోబీపై పచ్చదనంతో పాటు అందం కోసం ఆర్డీవో చొరవ తీసుకుని సహార ఇండియా ద్వారా కుండీలన సమకూర్చడం హర్షణీయమన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ర.భ.శాఖ కార్యాలయం నుంచి బ్రాహ్మణపల్లి వరకు 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పురపాలిక కమిషనర్ ఎన్.వి.రమణారెడ్డి, డీఈ శ్రీనివాసులు, తహసీల్దారు నరసింహులు, ఎంఈవో చెంగల్‌రెడ్డి, సహారా ఇండియా స్థానిక మేనేజర్ విశ్వనాథ్‌రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సి.సుధాకర్, పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చమర్తి సురేష్‌రాజు, పార్టీ నాయకులు మనుబోలు వెంకటసుబ్బయ్య, వెంకటేశ్వర్లనాయుడు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



ఆర్వోబీపైన కుండీల్లో మొక్కలను నాటుతున్న ప్రభుత్వ విప్ మేడా, ఆర్డీవో, డీఎస్పీ, సహారా ఇండియా ఏరియా మేనేజర్ సుధీర్‌రెడ్డి తదితరులు

త్రుటిలో తప్పిన ప్రమాదం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఆధ్యాత్మిక దివ్యక్షేత్రం ఒంటిమిట్ట కోదండ రామాలయంలో శనివారం త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. ఆలయంలో దక్షిణ ద్వారం, రంగమండపం మధ్యలో ఇనుప రేకులతో చలువ పందిరిని ఏర్పాటు చేశారు. దాశరథి దర్శనం కోసం వచ్చే భక్తులు కాసేపు సేద తీరేందుకు ఈ ఏర్పాట్లు చేశారు. ఇక్కడ కోతుల తాకిడి ఎక్కువగా ఉంది. శనివారం మధ్యాహ్నం కొన్ని కోతులు రేకులపై గట్టిగా ఎగిరాయి. దీంతో రెండు పైపుల జాయింట్ ఊడి పోయింది. గొట్టానికి కట్టిన తాడు ఒక్కసారిగా తెగిపోయింది. దీంతో పైపు పెద్ద శబ్దంతో కింద పడిపోయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. సమీపంలో ఉన్న భద్రతా సిబ్బంది గుర్తించి పైపును పక్కన పెట్టారు.

యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా సురేంద్రనాథరెడ్డి

సుండుపల్లి, న్యూస్‌టుడే : యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా ఎం.సురేంద్రనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రఫీక్‌ఖాన్, ఉపాధ్యక్షులుగా సుభహాన్, వెంకటరమణ, ఆర్థిక కార్యదర్శిగా ప్రసాదరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని మండల అధ్యక్షుడు తెలిపారు. గౌరవాధ్యక్షుడిగా నరేంద్రరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా వై.శ్రీధర్‌రెడ్డి, జిల్లా కౌన్సిలర్లుగా నాగేశ్వరరావు, హబీబుల్లా ఎంపికయ్యారని వెల్లడించారు.

రాజంపేట

కళాశాలకు మరింత వన్నె తేవాలి

రాజంపేట, న్యూస్‌టుడే : రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు జిల్లాలో ప్రత్యేక గుర్తింపు ఉందని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం శనివారం ప్రిన్సిపల్ రమణరాజు అధ్యక్షతన జరిగింది. ప్రిన్సిపల్ ఎస్.వి.రమణరాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.600 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

వీరబల్లి, న్యూస్‌టుడే : నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో రూ.600 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి చెప్పారు. గురప్పగారిపల్లిలో శనివారం జరిగిన జన్మభూమి- మాఊరు గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగి హాజరయ్యారు. రైతులకు మంజూరైన రాయితీ ట్రాక్టర్లను పంపిణీ చేశారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పకు సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ప్రతి డ్వాక్రా మహిళకు రూ.10 వేలు ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందని తెదేపా జిల్లా మహిళా మండలి అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి పేర్కొన్నారు. ఎంపీపీ స్వప్న, ఎంపీటీసీ ప్రభావతి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నరసింహులు, నోడల్ అధికారి మురళీధర్‌రెడ్డి, తహసీల్దార్ ఎం.వి.నారాయణరెడ్డి, తెదేపా మండలశాఖ అధ్యక్షుడు గాలివీటి వీరనాగిరెడ్డి, మాజీ అధ్యక్షుడు రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.



వీరబల్లి : గురప్పగారిపల్లిలో రాయితీ ట్రాక్టర్‌ను లబ్ధిదారుకు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్



సిద్దవటం : రేషన్‌కార్డుల కోసం తహసీల్దారును ప్రశ్నిస్తున్న గ్రామస్థులు



మంటపంపల్లెలో మాట్లాడుతున్న ఆర్డీవో వీరబ్రహ్మం

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

పాటూరు (నందలూరు) : ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని ఎంపీపీ మేడా పద్మజ కోరారు. పాటూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో గ్రామ సర్పంచి జలకం లక్ష్మీదేవి అధ్యక్షతన శనివారం జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు మేడా విజయ భాస్కరరడ్డి, జడ్పీటీసీ సభ్యుడు శివరామరాజు, నోడల్ అధికారి శ్రీనివాసులు, ఎంపీడీవో మల్లీశ్వరి, తహసీల్దారు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం తనిఖీ చేశారు.



సుండుపల్లి : భాగంపల్లి గ్రామసభలో జన్మభూమి గ్రామ సభలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

పండుగలా జన్మభూమి- మాఊరు

కూచివారిపల్లె (రాజంపేట) : జన్మభూమి- మాఊరు కార్యక్రమం పండుగలా సాగుతోందని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. రాజంపేట మండలం కూచివారిపల్లె ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు, విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన గంగిరెద్దులాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తహసీల్దారు నరసింహులు, తెదేపా మండలాధ్యక్షుడు సుబ్రహ్మణ్యంనాయుడు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చమర్తి సురేష్‌రాజు, భాజపా నాయకులు విజయేంద్రనాయుడు, వివిధశాఖల అధికారులు, స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సమస్యలపై అధికారుల నిలదీత

సిద్దవటం : మండలంలోని వంతాటిపల్లె గ్రామంలో శనివారం నిర్వహించిన జన్మభూమి- మాఊరు గ్రామసభలో స్థానికులు పలు సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. వంతాటిపల్లె, ఎస్.రాజంపేట గ్రామాల్లో శనివారం సర్పంచులు వెంకటసుబ్బమ్మ, పద్మావతి అధ్యక్షతన జన్మభూమి- మాఊరు గ్రామసభలు నిర్వహించారు. వంతాటిపల్లె గ్రామసభలో పలువురు స్థానికులు మాట్లాడుతూ రేషన్‌కార్డుల మంజూరుకోసం నాలుగేళ్లుగా దరఖాస్తులు చేసుకున్నా ఎందుకు మంజూరు చేయడం లేదని తహసీల్దారును నిలదీశారు. రేషన్‌కార్డులు లేకపోవడంతో మరుగుదొడ్లు, పక్కాగృహాలు మంజూరవ్వడం లేదని వాపోయారు. తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో జయసింహ, మరికొన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి పల్లెలో మౌలిక వసతులు

మంటపంపల్లె (ఒంటిమిట్ట), న్యూస్‌టుడే : గ్రామీణాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు రాజంపేట ఆర్డీవో వి.వీరబ్రహ్మం పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మంటపంపల్లె గ్రామంలో జన్మభూమి- మాఊరు గ్రామసభ నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ పల్లె ప్రాంతాల్లో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. ఎంపీటీసీ సభ్యురాలు విజయమ్మ, సర్పంచి డి.నారాయణ, ఈఈ కృష్ణారెడ్డి, ప్రత్యేక అధికారి ఎంసీ కృష్ణయ్య, డీఈ సత్తార్ హుసేన్, తహసీల్దారు శిరీష, ఎంపీడీవో వెంకటప్రసాద్, ఏవో కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి

భాగంపల్లి (సుండుపల్లి), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని తహసీల్దారు ఎం.వి.సుబ్రహ్మణ్యంరెడ్డి పేర్కొన్నారు. సుండుపల్లి మండలంలోని భాగంపల్లిలో శనివారం నిర్వహించిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో తహసీల్దారు మాట్లాడారు. సమావేశంలో చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఉపకార వేతనాలు, కొత్త రేషన్ పత్రాలు పంపిణీ చేశారు.

గుండ్లపల్లి (సుండుపల్లి) : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం చేపట్టిందని మండల నోడల్ అధికారి రంగయ్య పేర్కొన్నారు. జన్మభూమి మన ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం గుండ్లపల్లిలో జరిగిన గ్రామ సభ నిర్వహించారు. ఎంపీడీవో సుధాకరరెడ్డి, సర్పంచి లక్షుమమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ

వీరబల్లి, న్యూస్‌టుడే : అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పక్కాభవనాలు నిర్మిస్తోందని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గురప్పగారిపల్లిలో రూ.5 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ కేంద్ర భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మేడా మాట్లాడుతూ అంగన్వాడీలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందన్నారు. చిన్న పిల్లలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందజేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో 80 శాతం అంగన్వాడీ కేంద్రాలకు పక్కాభవనాలు మంజూరు చేయించినట్లు చెప్పారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా మహిళా అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, మండల పార్టీ అధ్యక్షుడు గాలివీటి వీరనాగిరెడ్డి, నాయకులు అమరేశ్వరరాజు, సుధాకర్‌రాజు, రాజశేఖర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

వీరబల్లి, న్యూస్‌టుడే : క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎస్సై లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. వీరబల్లిలోని జడ్పీ పాఠశాల ఆవరణలో దివంగత మాజీ ఎమ్మెల్యే గాలివీటి విశ్వనాథరెడ్డి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న మండల క్రికెట్ టోర్నీని శనివారం ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడలను స్నేహభావంతో ఆడాలన్నారు. ఘర్షణ వాతావారణం నెలకొనే పరిస్థితులు రాకుండా మెలగాలన్నారు. నిర్వాహకులు కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. మాజీ ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఏటా సంక్రాంతిని పురస్కరించుకుని క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ రాజేంద్రనాథ్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు దస్తగిరెడ్డి, ఉత్తమ ఉపాధ్యాయుడు వి.శ్రీనివాసులు, పీడి వేణుమాదవ్‌రాజు పాల్గొన్నారు.

వైభవంగా అన్నదాన వార్షికోత్సవం

భువనగిరిపల్లె (రాజంపేట), న్యూస్‌టుడే : రాజంపేట మండలం ఊటుకూరు పంచాయతీ పరిధిలోని భువనగిరిపల్లె కొండపై ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం అన్నదాన వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి 14 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలను నిర్వహించారు. రాజంపేట మండలం, పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు.



పూజలందుకుంటున్న లక్ష్మీనరసింహస్వామి

పాఠశాలకు రూ.15 వేల విరాళం

సిద్ధారెడ్డిగారిపల్లి (సుండుపల్లి), న్యూస్‌టుడే : సుండుపల్లి కస్తూర్బాగాంధీ పాఠశాలలో దాతల సహకారంతో జరుగుతున్న అభివృద్ధిని గుర్తించిన పెయింటర్ యహ్యా తనవంతు సాయంగా రూ.15 వేల నగదును విరాళంగా అందించారు. స్థానిక అబ్దుల్ కలాం సేవా సమితి ద్వారా ఈ మొత్తాన్ని శనివారం ఎస్సై నరసింహారెడ్డి, పాఠశాల సిబ్బందికి అందజేశారు. పాఠశాలలో జరుగుతున్న పెయింటింగు పనులకు ఈ మొత్తం వినియోగించాలని కోరారు. సిద్ధారెడ్డిగారిపల్లెకు చెందిన యహ్యా గృహాలకు రంగులు వేసే పనిచేస్తుంటారు.

బస్సు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

సిద్దవటం, న్యూస్‌టుడే : కడప- చెన్నై జాతీయ రహదారిపై సిద్దవటం మండలంలోని చాముండేశ్వరీపేట వద్ద శనివారం ఆర్టీసీ అద్దెబస్సు ఢీకొనడంతో గాదినేని చెన్నయ్య తీవ్రంగా గాయపడ్డారు. సిద్దవటం మండలం పెద్దపల్లె పంచాయతీలోని మిట్టపల్లె గ్రామానికి చెందిన చెన్నయ్య శనివారం సాయంత్రం మాధవరం నుంచి భాకరాపేటకు ద్విచక్రవాహనంపై వెళుతుండగా చాముండేశ్వరీపేట వద్ద కడప నుంచి తిరుపతికి వెళుతున్న ఆర్టీసీ అద్దెబస్సు ఎదురుగా వచ్చి ఢీకొంది. ప్రమాదంలో ఆయన కాలికి తీవ్ర గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారని పోలీసులు పేర్కొన్నారు.

రాయచోటి

ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు

రాచపల్లి(రామాపురం), న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు తీసుకురావడానికి జన్మభూమి- మా ఊరు గ్రామసభలు ఏర్పాటు చేసిందని జేసీ-1 నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని రాచపల్లి పంచాయతీలో శనివారం ఏర్పాటు చేసిన జన్మభూమి- మా ఊరు సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాయచోటి నియోజకవర్గ బాధ్యుడు ఆర్.రమేష్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమ పథాకలు అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దారు దేవలానాయక్, ఎంపీడీవో అబ్దుల్ రహీం, లక్కిరెడ్డిపల్లి మార్కెటింగు కమిటీ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, తెదేపా మండలశాఖ అధ్యక్షుడు యర్రబోలు శేఖర్, వెంకటరమణారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, శివారెడ్డి, గంగిరెడ్డి, చాన్‌బాషా, మహేశ్వరరాజు పాల్గొన్నారు.


రామాపురంలో మాట్లాడుతున్న జేసీ-I నాగేశ్వరరావు

వేధింపులపై కేసు నమోదు

చిన్నమండెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చాకిబండ గ్రామానికి చెందిన షేక్ ఆస్మా ఫిర్యాదుపై ఆమె భర్త, అత్తలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆస్మాకు చిత్తూరు జిల్లా కలికిరికి చెందిన మహ్మద్‌రఫితో 2007లో పెళ్లి జరిపించారు. పెళ్లి సందర్భంగా బంగారంతో పాటు రూ.2లక్షల కట్నం ఇచ్చినట్లు వివరించారు. కొంతకాలం వీరి దాంపత్యం సజావుగానే సాగింది. ముగ్గురు పిల్లలు కలిగారని తెలిపారు. గత 8 నెలలుగా భర్త, అత్తలు నీవు బాగాలేవని తిడుతూ, కొడుతూ శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని వివరించారు. పలుమార్లు పెద్దలు పంచాయతీలు చేసినా ఫలితం లేకపోవడంతో శనివారం చిన్నమండెం పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసిందన్నారు. ఆస్మా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై నాగరాజ తెలిపారు.

వెలిగల్లు నీటిని మళ్లించాలి

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని దప్పేపల్లె గ్రామ పంచాయతీకి వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా కాలువను ఏర్పాటు చేయాలని సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, ఏపీ రైతు సంఘం నాయకులు బి.శంకర్‌రెడ్డి రైతులతో కలసి శనివారం దప్పేపల్లెలో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాన్ని వారు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా దప్పేపల్లె, కోనంపేట, బా.యర్రగుడి గ్రామాలకు నీటిని మళ్లించాలని వారు నినాదాలు చేశారు. అనంతరం దేవేంద్రరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

పూర్తవని పూతలు.. గుత్తేదారులకు బిల్లులు


❖ పట్టించుకోని అధికారులు ❖ లబోదిబోమంటున్న లబ్ధిదారులు


గొల్లపల్లెలో మరుగుదొడ్డికి పూతలు చేయకుండా బిల్లులు మార్చుకున్న దృశ్యం

సంబేపల్లె, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కింద ప్రజలకు మరుగుదొడ్లను మంజూరు చేసింది. అయితే వీటిని అధికారులు లబ్ధిదారులకు ఇవ్వకుండా గుత్తేదారులకు ఇచ్చారు. పనులు దక్కించుకున్న గుత్తేదారు గోడలు నిర్మించి రేకులు, తలుపు వేసి వదిలేశారు. బయటివైపు మాత్రం పూతలు వేయకుండా వదిలేశారు. ఈ పరిస్థితి ఎక్కడో కాదు సంబేపల్లె మండలం ప్రకాశ్‌నగర్ కాలనీ పంచాయతీ గొల్లపల్లెలో నెలకొంది. ఈ ఊరిలో 30 మరుగుదొడ్లు మంజూరయ్యాయి. వీటి నిర్మాణం కోసం కొంతమంది లబ్ధిదారులు మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు గుంతలను తీసుకున్నారు. ఆలస్యం చేస్తున్నారనే నెపంతో అధికారులు జిల్లా అధికారుల ఒత్తిడి మేరకు గుత్తేదారుకు అప్పగించారు. గుంతలు తీసుకున్న లబ్ధిదారునికి ఒక్క రూపాయి బిల్లు చెల్లించలేదు. మొత్తం యూనిట్ వ్యయాన్ని గుత్తేదారునికే ఇచ్చారు. కనీసం పనులు పూర్తి చేసి అయినా ఉంటే లబ్ధిదారులు బాధపడే వారు కాదు. గుత్తేదారు ఇష్టం వచ్చినట్లు చేసినా అధికారులు మాత్రం మరుగుదొడ్డికి చెల్లించాల్సిన మొత్తం అతని ఖాతాలో జమచేశారు. పూర్తయిన వాటిని కేటాయించిన ప్రత్యేకాధికారి సమ్మతిస్తేనే అంటేను బిల్లులు చెల్లించాల్సి ఉంది. అయినా అధికారులు చూశారో లేదో అర్థం కావడం లేదు. చాలా వరకు మరుగుదొడ్లకు వాడిన సిమెంటు ఊడిపోతుందని లబ్ధిదారులు పేర్కొంటున్నారు.



పూతలు చేయకుండా వదిలేసిన మరుగుదొడ్డి

ఏం చేయాలో అర్థం కావడం లేదు



మాకు సంబంధించిన మరుగుదొడ్డి మాకే అప్పజెప్పి ఉంటే బాగుండేది. వాటిని గుత్తేదారులకు అప్పగించడం వల్ల ఇష్టం వచ్చినట్లు నిర్మించారు. లోపలి భాగంలో పూతలు వేసి వెలుపలి భాగంలో అలాగే వదిలేశారు. ఇదేమని అడిగితే నాకు నష్టం వస్తుంది. అందుకే వదిలేశా. ఇక మీరే పూతలు చేయించుకోండని చెబుతున్నట్లు లబ్ధిదారుడు పేర్కొంటున్నారు. **-మల్లయ్య లబ్దిదారుడు.**

అధికారులు ఎలా బిల్లులు చేశారు



అధికారులు పూర్తయిన వాటిని పరిశీలించి బిల్లులు చేయాల్సి ఉంది. అలాంటిది పరిశీలించకుండా ఎలా బిల్లులు గుత్తేదారుకు అందించారో అర్థం కావడం లేదు. గుత్తేదారుని అడిగితే మీకు ఇష్టం వచ్చినచోట చెప్పుకోపోండని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. **-సుబ్బయ్య లబ్ధిదారుడు, గొల్లపల్లె.**

ఈ విషయమై ఎంపీడీవో రమేష్‌బాబును వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శి ఎంబుక్ చేశారు. అందుకే నేను బిల్లు మంజూరు చేశానని పేర్కొన్నారు.

మోటకట్లలో 'నివాసి' సినిమా చిత్రీకరణ

సంబేపల్లె : కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలోని మోటకట్ల సమీపంలో శనివారం సాయంత్రం నివాసి సిమాకు సంబంధించిన ట్రాఫిక్ సన్నివేశాన్ని డైరెక్టర్ సతీష్‌రేగళ్ల, నిర్మాత కేఎన్ రావ్, సంగీతం చరణ్‌ఆజయ్ హీరో శేఖర్‌వర్మతో కలిసి కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. ట్రాఫిక్ నియంత్రణ చేయడం ఎలా అన్న అంశాన్ని జాతీయ రహదారిలో పోలీసులతో కలిసి ఈ సన్నివేశాన్ని చేశారు. ఈ చిత్రీకరణ తిలకించడానికి సమీప గ్రామాల ప్రజలతో పాటు రహదారిలో వెళ్లే ప్రయాణికులు కొద్దిసేపు సన్నివేశం వద్ద నిలబడి చూసి వెళ్లారు. ఈ సిమాలో హీరోయిన్లు విభయ, విద్య ఉన్నట్లు డైరెక్టర్ తెలియజేశారు.


హీరో శేఖర్‌వర్మతో ట్రాఫిక్ పోలీసు

దంతాల సంరక్షణపై శ్రద్ధ తప్పనిసరి

రాయచోటిగ్రామీణ, న్యూస్‌టుడే: దంత సంరక్షణపై విద్యార్థులు శ్రద్ధ చూపాలని వైద్యురాలు సుజాత పేర్కొన్నారు. శనివారం శిబ్యాల పంచాయతీలోని ఆదర్శ పాఠశాలలో జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్యశిబిరంలో మాట్లాడారు. రోజుకు రెండు పూటలా దంతాలు శుభ్రం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. దంతక్షయంతో ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. జన్మభూమి సందర్భంగా దంత పరీక్షలు చేయించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ హేమలతా కృష్ణవేణి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి నవీన్‌కుమార్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


దంత పరీక్షను చేస్తున్న వైద్యురాలు సుజాత

గ్రంథాలయాల అభివృద్ధే ధ్యేయం

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: జిల్లాలోని అసంపూర్తిగా ఉన్న గ్రంథాలయాలన్నిటినీ పూర్తిచేసి అభివృద్ధే ధ్యేయమని జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జి.రామకోటిరెడ్డి పేర్కొన్నారు. శనివారం భాధ్యతలు స్వీకరించిన అనంతరం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 56 గ్రంథాలయాలున్నాయన్నారు. వాటిలో 30 కిపైకా బవనాలు లేవున్నారు. త్వరలో వాటిపై దృష్టి పెట్టి సొంత భవనాలను ఏర్పాటు చేయించి భాధ్యతనాదేనన్నారు. అనంతరం పాఠ్యపుస్తకాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె గ్రంథాలయ అధికారి సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెదేపా నియోజకవర్గ బాధ్యుడు ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి రామకోటిరెడ్డిని అభినందించారు.


లక్కిరెడ్డిపల్లె గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జి.రామకోటిరెడ్డి

రంగవల్లుల పోటీలు

రాయచోటిగ్రామీణ, : పట్టణంలోని ఎన్జీవోకాలనీలోని సన్‌రైజస్ పాఠశాలలో సంక్రాంతిని పురస్కరించుకొని శనివారం మహిళలకు రంగవల్లులు, మ్యూజికల్ ఛైర్ పోటీలు నిర్వహించినట్లు ఆ పాఠశాల డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. న్యాయనిర్ణేతగా జడ్పీబాలికల పాఠశాల హెచ్‌ఎం ఐ.వరలక్ష్మి వ్యవహరించారన్నారు. విజేతలకు బహుమతులు అందించామన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో ఒత్తిడి దూరం

గాలివీడు, న్యూస్‌టుడే: ఒత్తిడి లేని విద్యకు క్రీడలే మూలమని ప్రధానోపాధ్యాయుడు బి.రెడ్డెన్న పేర్కొన్నారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జన్మభూమి-మాఊరులో భాగంగా పాఠశాలల్లో క్రీడా పోటీలు నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీ వెంకటేశ్ నాయక్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. ఎగువగొట్టివీడు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు ఏర్పాటు చేశారు. హెచ్‌ఎం శివభాస్కర్, పీడీ చక్రపాణి ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించారు. మరుగుదొడ్లపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.


గాలివీడు: ఎగువగొట్టివీడు జడ్పీ పాఠశాల విద్యార్థులు పిరమిడ్ విన్యాసాలు

మెగా న్యాయవిజ్ఞాన సదస్సుకు ఏర్పాట్లు

రాయచోటిగ్రామీణ, గాలివీడు, న్యూస్‌టుడే: రాయచోటి, గాలివీడు మండలాల్లోని 10 గ్రామపంచాయతీల్లోని పరిధిలో ఒకే వేదికపై ఈనెలలో పెద్దఎత్తున న్యాయవిజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేపడుతున్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి యు.యు.ప్రసాద్ సదస్సు ఏర్పాటు కోసం శనివారం రాయచోటి, గాలివీడు మండలాల్లోని పలు గ్రామాల్లో పర్యటించారు. జాతీయ న్యాయసేవాధికారి సంస్థ ఆదేశాల మేరకు జిల్లాలో ఇదివరకు ఎప్పుడు నిర్వహించని విధంగా పెద్ద సదస్సును ఏర్పాటుకు సన్నాహాలు చేపడుతున్నారు. 10 గ్రామ పంచాయతీలకు అనువుగా ఉన్న గ్రామాన్ని ఎంపిక చేయనున్నారు. రాయచోటి-గాలివీడు ప్రధాన రహదారిలో రాయచోటి మండలంలోని మాధవరం, యండపల్లె గ్రామాల్లో ఏదోఒక చోట న్యాయవిజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడానికి ఆయా గ్రామాలను పరిశీలించారు. అన్ని శాఖల అధికారులతో కనీసం 2 వేల మందిని సదస్సుకు వచ్చేలా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో చేపడుతున్నారు. 20-25 తేదీల మధ్య సదస్సుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

గ్రామాల్లో గుర్తించిన సమస్యలివే:

రాయచోటి మండలంలోని గొర్లముదివీడు, యండపల్లె, కాటిమాయకుంట, వరిగెపాపిరెడ్డిపల్లె, మాధవరం పంచాయతీల్లో అధికంగా బాల్యవివాహాలు, మహిళల అక్రమరవాణా, గల్ఫ్‌ఏజెంట్ల ద్వారా మోసపోయిన మహిళలు, వ్యవసాయం, ఉపాధి లేకపోవడం, పౌష్టికాహార లోపం, వయోజనవిద్య అవసరం, జీవనోపాధులు లేకపోవడం, భూవివాదాలు, పట్టాదారు, టైటిల్‌డీడ్‌లు అందకపోవడం, తక్కువ అక్షరాస్యత, సదరమ్ పత్రాలు అందకపోవడం, దివ్యాంగులకు అందే పథకాల్లోని సమస్యలను గుర్తించారు. వ్యసనాలకు బానిసలైన వారిలో మార్పు తేవడం, ఎస్సీ, ఎస్టీ చట్టాలు, వాటివినియోగం తదితర అంశాలపై చర్చించనున్నారు.

❖ గాలివీడు మండలంలోని ఎగువగొట్టివీడు, గోరాన్‌చెర్వు, ప్యారంపల్లె, గోపనపల్లె, గాలివీడు పంచాయతీల్లోనూ ఇవే సమస్యలను గుర్తించారు. పలు పథకాలపై అవగాహన కల్పించి పలు సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే పరిష్కార చర్యలు తీసుకోనున్నారు. దాదాపు 30 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులను పిలిపించనున్నారు. మాధవరం, యండపల్లె గ్రామాల వద్ద రెండు, మూడెకరాల చదునైనా పొలాల్లో సేమియానాలు వేసి అవగాహన సదస్సులు ఏర్పాటుచేయనున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి యు.యు.ప్రసాద్ తెలిపారు.

లక్కిరెడ్డిపల్లె: త్వరలో చేపట్టునున్న న్యాయ విజ్ఞాన సదస్సును విజయవంతం చేయాలని జిల్లాన్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి యూ యూ. ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక న్యాయాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గాలివీడు, రాయచోటి మండలాలలోని అన్ని గ్రామ పంచాయతీలను ఎంపికచేసి ఒకేచోట పెద్ద ఎత్తున న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. న్యాయవాదులు అందుకు సహకరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో న్యాయమూర్తి రాజశేఖర్, న్యాయవాదులు ఎంఎల్ రామచంద్రారెడ్డి, చెన్నకృష్ణ, బాలాజిరెడ్డి, రెడ్డెన్న, నాగేశ్వర్‌రావు, న్యాయాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాభివృద్ధితోనే దేశ పురోగతి


డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్న సీఐ మహేశ్వర్‌రెడ్డి

రాయచోటి, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధితోనే దేశం అన్నింటా ముందుకు వెళ్తుందని పట్టణ సీఐ డి.మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో శనివారం డిజిటల్ తరగతి గదులను ఆయన ప్రారంభించారు. మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఇచ్చిన స్ఫూర్తితో పట్టణంలోని ప్రధాన పాఠశాలలను దత్తత తీసుకున్నామన్నారు. ఎస్సైలు రమేష్‌బాబు, మైనుద్దీన్, మహమ్మద్‌రఫీ, ప్రధానోపాధ్యాయులు వెంకటశివారెడ్డి, ఉపాధ్యాయులు యువరాజ్‌నాయుడు, రహిమాన్, జాకీర్, మహబూబ్‌బాషా, చంద్రయ్య, నాగేశ్వర్ రాజు, సయ్యద్ రెహమాన్, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

రాయచోటి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: పర్యావరణంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శ్రీవెంకటేశ్వర కళాశాల ప్రిన్సిపల్ సహదేవరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం పంచాయతీలోని గంగమ్మ ఆలయ ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు.

జన్మభూమి సభలో ఉద్రిక్తత

ప్రభుత్వ పథకాలపై ఎమ్మెల్యే, నేతల వాగ్వాదం



లక్కిరెడ్డిపల్లె: రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న ఆర్డీవో దేవేంద్రరెడ్డి



సంబేపల్లె: మాట్లాడుతున్న జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి



రాయచోటి: గ్రామసభలో వాగ్వాదానికి దిగిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

కె.రామాపురం(రాయచోటి), న్యూస్‌టుడే: రాయచోటి పట్టణం కె.రామాపురంలో శనివారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామ సభ రసాబసగా కొనసాగింది. సభకు హాజరైన నేతల ప్రసంగాల మధ్య తేడాలు రావడంతో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సభలో తొలుత ఎమ్మెల్యే జి.శ్రీకాంత్ రెడ్డి ప్రసంగిస్తూ పథకాలను అర్హులకు అందచేయాలని చెప్పుకొచ్చారు. ఆయన ప్రసంగం ముగియగానే మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి ప్రసంగిస్తూ ప్రభుత్వ పథకాలను వల్లె వేశారు. ఎమ్మెల్యే మైకు తీసుకుని రాబోయే 30 ఏళ్లు, 40 ఏళ్ల చరిత్రలు, గొప్పలు చెప్పడం ప్రజలకు అవసరం లేదని, ఇప్పుడు చెప్పింది చేసి చూపించండి చాలంటూ మాట్లాడడం మొదలు పెట్టారు. రమేష్‌కుమార్‌రెడ్డి జోక్యం చేసుకోవడంతో ఇరువురి మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. కనీసం వెలిగల్లు నుంచి తెచ్చిన నీటిని ఈ రోజుకు అందరికి ఇవ్వలేని దుస్థితిలో పనులు చేయించారని ఆరోపించారు. చేయాల్సిన అభివృద్ధిపై ఏనాడైనా ముఖ్యమంత్రి, మంత్రులను కలిసి నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేశారా? అంటూ రమేష్‌రెడ్డి తీవ్ర స్వరంతో వాదనకు దిగారు. ఇంతలోనే తెదేపా నేత సుగవాసి ప్రసాద్‌బాబు జోక్యం చేసుకుని కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా పురపాలికలో అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేసి రోడ్లు వేశారా అంటూ ఎమ్మెల్యేని నిలదీశారు.

సభ మధ్యలోనే ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి లేచి వెళ్లిపోయారు. అనంతరం పురపాలిక కమిషనర్ బి.ప్రసాద్‌రాజు వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేశారు. సమావేశంలో పురపాలిక ఛైర్‌పర్సన్ నసీబూన్ ఖానం, 15, 16, 17, 18 వార్డుల కౌన్సిలర్లు రెడ్డెమ్మ, రమాదేవి, సహదేవ, ఆనందరెడ్డి, పి.మదన్‌మోహన్‌రెడ్డి, రషీద్, వైస్‌ఛైర్మన్ ఇందాదుల్లా, పురపాలిక డీఈ సుబ్రహ్మణ్యం, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఎస్.కె.హుస్సేన్, మార్కెట్‌కమిటీ ఛైర్మన్ గాజుల ఖాదర్‌బాషా, డీఈ గురుమూర్తి, డాక్టరు రెడ్డెన్న, తెదేపా జిల్లా నాయకులు రవీంద్రయాదవ్, మనోహర్, కొప్పల గంగిరెడ్డి, అతావుల్లా, ఖాదర్‌వలీ పాల్గొన్నారు.

సంబేపల్లె: ప్రజల కోసమే జన్మభూమి-మాఊరు కార్యక్రమమని డీపీవో ఖాదర్‌బాషా పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఎంపీడీవో రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి సర్పంచి నాగేశ్వరనాయుడు మాట్లాడారు. ప్రత్యేకాధికారి సావిత్రి, తహసీల్దార్ చంద్రమ్మ, మండలశాఖ అధ్యక్షుడు చిన్నరెడ్డెయ్య యాదవ్ పాల్గొన్నారు.

రాయచోటి: పట్టణంలోని సిబక్తుల్లా కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం జన్మభూమి గ్రామసభలో కాలనీ వాసులు ఇచ్చిన వినతుల మేరకు కాలనీని ఆయన సందర్శించారు.

బోరెడ్డిగారిపల్లి(గాలివీడు): ప్రభుత్వం అమలు చేస్తున్న జన్మభూమి- మా ఊరు సభలు పవిత్ర యజ్ఞంలా సాగుతున్నాయని జన్మభూమి- మా ఊరు రాష్ట్ర పరిశీలకుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ అదనపు డైరెక్టరు వినయ్‌చంద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని బోరెడ్డిగారిపల్లిలో శనివారం జరిగిన జన్మభూమి సభలో ఆయన పాల్గొన్నారు. జడ్పీ అదనపు సీఈవో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జన్మభూమి సభలు విజయవంతంగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సురేంద్రారెడ్డి, ఎంపీడీవో వెంకటసుబ్బయ్య, ఎంఈవో డీసీ పెంచలయ్య పాల్గొన్నారు.

దిగువగొట్టివీడు(చిన్నమండెం): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నారని మండల తెదేపా అధ్యక్షుడు బి.నరసింహారెడ్డి పేర్కొన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని దిగువగొట్టివీడులో గ్రామసభ నిర్వహించారు. అనంతరం ప్రత్యేకాధికారి గుణశేఖరపిళ్లై, తహసీల్దారు మల్లికార్జున, ఎంపీడీవో జీవీ రమణారెడ్డి, సర్పంచి శ్రీదేవి, ఎంపీటీసీ సభ్యుడు ప్రతాపనాయుడు పాల్గొన్నారు.

గొర్లముదివీడు(రాయచోటి గ్రామీణ): సంక్షేమపథకాలు పేదలకు అందించడానికే జన్మభూమి-మాఊరు సభను చేపట్టినట్లు ప్రత్యేకాధికారి లక్ష్మీకాంతమ్మఅన్నారు. శనివారం గొర్లముదివీడులో చేపట్టిన జన్మభూమి- మాఊరు సదస్సులో తెదేపా మండల అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచి జిలానీబాషా, తహసీల్దారు మదుసూధన్ రెడ్డి, ఎంపీడీవో సోమశేఖర్, ఎంఈవో రామకృష్ణమూర్తి పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె: రాష్ట్రంలోని ప్రతి గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ధ్యేయమని ఆర్డీవో దేవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని దప్పేపల్లె పంచాయతీలోని కస్పాలో మండల ప్రత్యేక అధికారి, ఏపీడీ శివప్రసాద్, తహసీల్దారు వెంకటరమణ, ఎంపీడీవో రవికుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

◆ సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని ఆపస్ జిల్లా కోశాధికారి నరసింహులు పేర్కొన్నారు. మండల పరిధిలోని దప్పేపల్లె పంచాయతీలో జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్‌రెడ్డికి ఆపస్ ఉద్యోగ సంఘం నాయకులతో వినతి పత్రం అందజేశారు.

సమదుస్తుల పంపిణీ



విద్యార్థులకు సమదుస్తులు పంపిణీ చేస్తున్న ఎస్సై మంజునాథ

గాలివీడు, న్యూస్‌టుడే: ఇష్టమైన చదువును ఆసక్తి చదువుకోవాలని ఎస్సై పార్నపల్లి మంజునాథ పేర్కొన్నారు. స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలలో శనివారం జన్మభూమి- మా ఊరులో భాగంగా సమరూప దుస్తులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎస్సై మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిడి లేకుండా చదువులు సాగించాలన్నారు. పోలీసుల సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఇ.అనిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

టెండర్ ప్రకటన

శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం, రాయచోటి, కడప జిల్లా.

ఈ దిగువ కనబరచిన పనులను చేయుటకు సీలు వేసిన టెండర్లు రిజిస్టర్ కాంట్రాక్టర్లు (దేవాదాయ శాఖ మరియు ఏ ఇతర డిపార్టుమెంట్లలోనైనా రిజిస్టర్ కాబడినవారు) 21.01.2018 తేదీ సాయంత్రం 4 గంటల లోపల దేవస్థాన కార్యాలయంలో ఉంచిన టెండరు బాక్సులో వేయవలెను. అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు కార్యనిర్వహణ అధికారి హాజరైన టెండరుదారుల సమక్షంలో సీలు వేసిన టెండర్లు తెరువబడును. టెండర్ షెడ్యూళ్ళ కొరకు 13.01.2018వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకొనవలెను. దరఖాస్తుతో పాటు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్, ఇ.యం.డి., టెండరు సెట్టు వెల డి.డి.లు ఇవ్వవలెను. టెండరు సెట్టు 17.01.2018 నుండి 20.01.2018వ తేదీ వరకు దేవస్థానం కార్యాలయంలో పొందవచ్చును. ఇ.యం.డి. మరియు టెండర్ సెట్టు వెల కార్యనిర్వహణాధికారి, శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం, రాయచోటి పేరున డి.డి.లు తీయవలెను. ఏ కారణము తెలుపకనే ఏ ఒక్క టెండరును లేక అన్ని టెండరులను నిరాకరించుటకు దేవస్థానము అధికారులకు అధికారం కలదు. ఎట్టి పరిస్థితులలోను టెండరు సెట్టు వెల వాపసు ఇవ్వబడదు, మరియు హిందూ మతమునకు చెందిన వారు మాత్రమే సదరు టెండరు వేయుటకు అర్హులు.

వ. సం.	పని వివరము	అంచనా మొత్తం	ఇ.యం.డి.	టెండరు సెట్టు వెల	పని పూర్తి చేయు కాలం	కాంట్రాక్టు తరగతి
1	బ్రహ్మోత్సవాలు 2018, 11 రోజులకు ఎలక్ట్రికల్ డెకరేషన్ 20 అడుగుల కటౌట్‌లు వేయుట.	1,00,000/-	2,500.00	1,000.00	11.2.2018 నుండి 21.2.2018 వరకు 11 రోజులు	5వ తరగతి
2	బ్రహ్మోత్సవాలు 2018, 11 రోజులకు చలువ పందిళ్ళు, జనరేటర్లు, స్టేజులు వేయుట.	80,000/-	2,050.00	1,000.00	11.2.2018 నుండి 21.2.2018 వరకు 11 రోజులు	5వ తరగతి
3	మూడు అంతస్తుల రాజగోపురానికి రంగులు, రూములకు, ప్రహరీ గోడకు సున్నము పూతలు వేయుట.	1,30,000/-	3,250.00	1,000.00	15 రోజులు ఫిబ్రవరి 7వ తారీఖు లోపల వేయవలెను.	5వ తరగతి

తేదీ : 6.1.2018

సం॥ శ్రీమతి టి.మంజుల, కార్యనిర్వహణాధికారిణి,
శ్రీ వీరభద్రస్వామి దేవస్థానము, రాయచోటి.

బోధనోపకరణాలతోనే ఉత్తమ విద్యాబోధన సాధ్యం



ప్రదర్శనను తిలకిస్తున్న ఛాత్రోపాధ్యాయులు

డైట్(రాయచోటి), న్యూస్‌టుడే: పాఠశాలల్లో బోధనోపకరణాలతోనే ఉత్తమ విద్య బోధన సాధ్యమని డైట్ ప్రిన్సిపల్ చంద్రయ్య పేర్కొన్నారు. స్థానిక డైట్ కేంద్రంలో శనివారం జరిగిన ప్రథమ సంవత్సర ఛాత్రోపాధ్యాయులు రూపొందించిన వినూత్న బోధనోపకరణాల ప్రదర్శన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. తరగతి గదిలో నాలుగు గోడల మధ్య బల్లలపై విద్యా బోధన చేయడం ద్వారా కొంత వరకే జ్ఞాన సముపార్జన కలుగుతుందన్నారు. ఎన్‌సీసీ కోఆర్డినేటర్ జయరాంనాయుడు మాట్లాడుతూ వంద సార్లు చెప్పడం కంటే ఒక విషయాన్ని బోధనోపకరణం ద్వారా ఒక్కసారి వివరించినా విద్యార్థులు సులభంగా మెదడుకు ఎక్కించుకోగలన్నారు. విషయాల మధ్య అంతర్గత సంబంధాన్ని తెలుసుకోడానికి ఛాత్రోపాధ్యాయులు రూపొందించిన బోదనోపకరణాలు ఉపకరిస్తాయన్నారు. అన్ని సబ్జెక్టులను బోధనోపకరణాల ద్వారా విద్యార్థులకు విద్యను అందించవచ్చని ఆంగ్ల అధ్యాపకుడు పరశురాం పేర్కొన్నారు. విద్యార్థుల్లో బట్టీ విధానాన్ని రూపుమాపి నిరంతర సమగ్ర మూల్యాంకణ విద్యా విధానానికి ఈ పరికరాలు చక్కగా ఉపయోగపడతాయని అధ్యాపకుడు గిరిబాబుయాదవ్ పేర్కొన్నారు. మట్టి, ఇసుక, ధారం, గుళక రాళ్లు, ఐస్, అగ్గి పుల్లలు, వివిధ రకాల విత్తనాలు వంటి పదార్థాలతో తయారు చేసిన బోధనోపకరణాలను ప్రదర్శనకు తీసుకొచ్చారు. నవధాన్యాలతో నవ్యాంధ్ర ప్రదేశ్ చిత్రం ఆహూతులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో అధ్యాపకులు, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

అనాథ వృద్ధురాలిని చేరదీసిన పోలీసులు

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలోని కొత్తపేటలో ఒంటరిగా వదిలేసిన వృద్ధురాలిని శనివారం పోలీసులు గుర్తించారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఎస్సై రమేష్‌బాబు, సిబ్బంది ఆమెను స్టేషన్‌కు తీసుకొచ్చారు. వివరాలు ఆరా తీసినా ఆమె కుటుంబికుల సమాచారం అందించలేదని, కేవలం పేరు నాగమ్మ అని మాత్రమే సమాధానం ఇచ్చిందని ఎస్సై పేర్కొన్నారు. కుటుంబికులే ఆమెను గుట్టు చప్పుడు కాకుండా తీసుకొచ్చి వదిలేసి వెళ్లి ఉంటారని అనుమానిస్తున్నామన్నారు.



పోలీసుల చేరదీసిన వృద్ధురాలు నాగమ్మ